epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-1-2018 బుధవారం సంపుటి :23 సంచిక : 333 పేజీలు :16 వెల : 5.00

పాలన ప్రక్షాళన!

30 మంది ఐఎఎస్‌లపై బదలీ వేటు

వివాదాస్పద కలెక్టర్లు, కీలక పోస్టుల్లో ఉన్నవారు సైతం బదలీ



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి2: ప్రభుత్వ పాలనలో ప్రక్షాళన చేసేందుకు టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయం తీసుకున్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంరోజే ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈమేరకు సీనియర్లు, జూనియర్లు అని చూడకుండా 30కు పైగా అధికారులపై బదిలీ వేటువేశారు. వచ్చే 2019 అసెంబ్లీ ఎన్నికల వరకు ఈ కొత్త టీమ్‌తోనే పాలన సాగించనున్నారు. వివాదస్పద కలెక్టర్లను, ఒకేచోట చాలాకాలంగా కీలక పోస్టుల్లో ఉన్నవారిని బదిలీ చేయగా, ప్రాధాన్యతలేని పోస్టులో ఉన్నవారిని సైతం ఉన్నత పోస్టుల్లోకి బదిలీ చేశారు. పశుసంవర్ధక శాఖలోని ప్రభుత్వ ప్రధాన ప్రత్యేక కార్యదర్శి సురేష్‌చందను రాష్ట్ర ఆర్థిక కమిషన్ సభ్య కార్యదర్శిగా, రెవెన్యూలోని ప్రభుత్వ ప్రధాన ప్రత్యేకకార్యదర్శి బిఆర్ మీనాను నూతనంగా ≫2



హైకోర్టు విభజనకు కేంద్రం ఆమోదం

జూన్ 2 నుంచి 2 కోర్టులు

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినం నుంచే వేర్వేరుగా రెండు రాష్ట్రాల హైకోర్టులు కార్యకలాపాలు మొదలు పెట్టనున్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం రాష్ట్ర హైకోర్టు విభజనకు కేంద్ర న్యాయ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది.

ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం విభజనకు నాంది

రాబోయే ఆరు నెలల్లో ప్రక్రియ పూర్తి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి2: ఎట్టకేలకు కేంద్రం రాష్ట్రంలోని ఉమ్మడి హైకోర్టును విభజన చేసేందుకు అడుగులు వేస్తోంది. తాజాగా వారం రోజుల క్రితం పార్లమెంట్‌లో టిఆర్ఎస్ ఎంపీలు చేసిన ఆందోళన ఫలించింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినం నుంచే వేర్వేవేరుగా రెండు రాష్ట్రాల హైకోర్టులు కార్యకలాపాలు మొదలు పెట్టనున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం రాష్ట్ర హైకోర్టు విభజనకు కేంద్ర న్యాయ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. త్వరలో రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. దానికి అనుగుణంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చర్యలు చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టును అక్కడి రాజధాని అమరావతికి తరలించేందుకు కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే అక్కడస్థల పరిశీలన జరుగుతుందని పార్లమెంట్‌లో కేంద్ర న్యాయశాఖ మంత్రి రవి శంకర్ ప్రసాద్ తెలిపారు కూడా. అయితే,ఏపి హైకోర్టు విభజన జరిగితే, ఏపిలో హైకోర్టును తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు భవనాలను సమకూరుస్తామని ఎపి సిఎం చంద్రబాబు ముందుకు వస్తూ కేంద్రానికి లేఖ రాశారు. ఏపిలోభవనాలు లేకపోతే, అప్పటి వరకు హైదరాబాద్ లోనే వేరే భవనంలో హైకోర్టును ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది కూడా. హైకోర్టు విభజన ప్రక్రియ త్వరగా ప్రారంభం కావాలని, దానికి స్పష్టమైన తేదీని ప్రకటించాలని ఎంపీలు పార్లమెంట్‌లో డిమాండ్ చేశారు కూడా. కానీ కేంద్ర మంత్రి సుప్రీం కోర్టు పరిధిలో ఉందంటూ మొదట్లో చెప్పినా, తర్వాత విభజన ప్రక్రియ చేపట్టేందుకు హామీ ఇచ్చారు. కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇద్దరు ముఖ్యమంత్రులు కెసిఆర్,చంద్రబాబు కలిసి కూర్చోని హైకోర్టువిభజనతో పాటు రాష్ట్రవిభజన సమస్యలన్నీ పరిష్కరించుకోవాలని, అందుకు కేంద్రం సహకరిస్తుందని ఆయన పార్లమెంట్‌లో చెప్పారు. అదే రోజు సభలో కేంద్ర రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ త్వరలోనే ఏపిలో తాత్కాలిక హైకోర్టు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం భవనాలు ఎంపిక చేసి హైకోర్టు నివేదిక ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తమకు సమాచారం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు తెలంగాణకే చెందుతుందని స్పష్టం చేశారు. హైకోర్టు ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వ ప్రకటన నిర్దిష్టంగా ఉండాలని టిఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత జితేందర్‌రెడ్డి కోరారు. నిర్దిష్ట గడువుతో కూడిన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త హైకోర్టు ఏర్పాటయ్యే దాకా కోర్టు ఉద్యోగాల్లో ప్రమోషన్లు నిలిపేయాలని కోరారు. మొత్తంగా కేంద్రం ముందుకు వచ్చింది. జూన్ 2వతేదీ నుంచి 2 హైకోర్టులు ఉండేలా చర్యలు చేపట్టనుంది.

గజల్ కాదు..

'గలీజ్' శ్రీనివాస్!

పాట వెనుక శృంగారం ఆట



తన వద్ద పని చేసే యువతిని లైంగికంగా వేధిస్తూ దొరికిన గాయకుడు

అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

అతడి వికృత చేష్టలపై మీడియా ఎదుట రోదించిన బాధితురాలు

హైదరాబాద్ (పంజాగుట్ట), జనవరి 2 ప్రభాతవార్త: ఓ యువతిని లైంగికంగా వేదించారన్న ఆరోపణలతో ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్‌ను నగరంలోని పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గజల్ శ్రీనివాస్ కార్యాలయంలో పనిచేసే ఓ యువతిని ఆయన శారీరకంగా, మానసికంగా వేదిస్తున్న ఆరోపణలపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 354, 354ఏ, 509ల కింద కేసు నమోదు చేసి న్యాయ స్థానంలో హాజరుపర్చగా ఆయనకు ఈ నెల 12వరకూ రిమాండ్ విధించారు. ఇక పోలీసులు, బాదితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఓ ప్రత్యేక గాయకునిగా పేరు సంపాదించుకున్న గజల్ శ్రీనివాస్ పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ క్రమంలో దేశంలోని దేవాలయ పరిరక్షణ కోసం సేవ్ ది టెంపుల్ పేరుతో ఒక సంస్థను నడుపుతున్నారు. ఇందుకోసం ఒక రేడియో స్టేషన్‌ను ప్రారంభించారు. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీలో ఈ కార్యాలయం ఉంది. ఇందులో గత కొద్ది నెలలుగా ఒక యువతి ≫2



రూ.1000 కోట్ల గోల్‌మాల్!

మనీ సర్క్యులేషన్ మాఫియా ఆగడాలు

సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్ పేరిట అమాయకులు, చిరు వ్యాపారులకు టోకరా

దేశ వ్యాప్తంగా 50 లక్షల మంది నుండి వెయ్యి కోట్ల రూపాయలు పైగా స్వాహా చేసిన నేరగాళ్లు

తెలుగు రాష్ట్రాల్లో 25 లక్షల మంది బాధితులు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: ఇదో ఘరానా మోసం. ఒకచోట కాదు రెండు చోట్ల కాదు. సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్ పేరిట ఏకంగా దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో అమాయకులు, చిరు వ్యాపారులను నిండా ముంచి వెయ్యి కోట్ల రూపాయలకు పైగా స్వాహా చేసిన బడా నేరగాళ్ల గోల్‌మాల్ బాగోతం ఇది. పోలీసుల నిషేధం పుణ్యమాని దశాబ్దం క్రితమే కనుమరుగయ్యిందనుకున్న మనీ సర్క్యులేషన్ మాఫియా కొత్త పంథాలో మోసాలకు తెరలేపింది. ఈ మోసానికి సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్ అనే ముద్దు పేరు పెట్టి అమాయకులు, చిరు వ్యాపారులే లక్ష్యంగా వసూళ్ల పర్వానికి శ్రీకారం చుట్టింది. ఈ ముఠాల బారిన పడ్డ వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు 25 లక్షల మంది వరకు వుండగా ఇక్కడి వారు పోగొట్టుకున్న సొమ్ము రమారమి 100 కోట్ల రూపాయలకు పైగానే వుంటుందని అంచనా. ఈ ముఠాల్లో రెండు ముఠాలను ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పోలీసులు తాజాగా అరెస్టు చేసి విచారణ చేబట్టినా పెద్దగా సమాచారం ఏమీ లభించలేదని తెలుస్తోంది. ఈ ముఠాల అరాచకాలపై తెలుగు రాష్ట్రాలకు చెందిన పోలీసు విభాగాలు ఆరా తీయసాగాయి.

మనీ సర్క్యులేషన్ మాఫియా ఆగడాల గురించి తెలియని వారండరు. పదేళ్ల క్రితం ఉమ్మడి ఎపితో పాటు దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఈ మాఫియా చెలరేగి పోయి అమాయకులను, చిరు వ్యాపారులను నిండా ముంచి వందల కోట్ల రూపాయలను దండుకున్న వైనం విదితమే. ఇందుకుగానూ ఈ మాఫియాకు చెందిన కొందరు తెలివిగా రంగంలో దిగి ఏదో ఒక వ్యాపారం ప్రారంభిస్తారు. చవకగా వస్తువులను అమ్మడం ప్రారంభిస్తారు. ఆనక ఒక లాటరీ టికెట్టు అమ్ముతారు. ఈ టికెట్టు కొన్నవారు మరో ముగ్గురి చేత లాటరీ టికెట్లు అమ్మాల్సి వుంటుంది. ఆ ముగ్గురు తలా ముగ్గురి చేత. ఆ తరువాత ఆ తరువాత వచ్చే తొమ్మిది మంది తలా ముగ్గురి చేత టికెట్లు విక్రయించాల్సి వుంటుంది. ఈ క్రమంలో మొదటి వరుసలో వున్న వారికి లాభాలు వచ్చి పడగా చివరి వరుస వారికి గుండుసున్నా తప్ప ఏమీ మిగలదు. ఇదే సమయంలో చవకగా వస్తువులు అమ్మే వారు కూడా రాత్రికి రాత్రి బిచాణా ఎత్తేసిన ఉదంతాలు వున్నాయి. ఈ క్రమంలోనే పలు విదేశీ ఔషధ కంపెనీలు కూడా ఈ వ్యవస్థలో అడుగిడి భారత్‌లోని పలు నగరాలలో అమాయకులను నిండా ముంచాయి. చవకగా మందులు ఇస్తామని నమ్మించే ఔషధ కంపెనీలతో పాటు అన్ని రోగాలను నయం ≫2



మంగళవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ కొత్త చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా

ఇ శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి2: తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన ఫైలుపై మంగళవారం టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతకం చేశారు. చైర్మన్‌గా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గణపూర్‌కు చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకమయ్యారు. సభ్యులుగా బోయిళ్ల విద్యా సాగర్(సూర్యపేట జిల్లా నూతనకల్ మండలం ఎడవల్లి), ఎం.రాంబాల్ నాయక్(రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పోడగుట్ట తండా),కుర్సం నీలాదేవి(ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రాయగూడ), సుంకపాక దేవయ్య (హైదరాబాద్ నగరంలోని రాంనగర్), చిలకమర్రి నర్సింహ (శంషాబాద్ మండలం ముచ్చింతల) నియామకమయ్యారు.



మంగళవారం హైదరాబాద్‌లో మందకృష్ణను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు

మందకృష్ణ దీక్ష ప్రారంభం.. అరెస్టు

48 గంటల పాటు దీక్షకొనసాగుతుంది

వేధింపులు, అరెస్టులు మాని దళితుల, మాదిగ హృదయాలను గెలుచుకోవాలి: మందకృష్ణ మాదిగ

హైదరాబాద్ (బౌద్ధనగర్), జనవరి 2, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మంగళవారం నగరంలోని ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యాలయం వద్ద యుద్ధ వాతావరణం నెలకోంది. జరుగుతన్న పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్ట భద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 24 సంవత్సరాలుగా పోరాటం చేస్తుంది. అందులో భాగంగా ఇటీవల హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడిలో అమరురాలైన భారతిమాదిగ మృతితో ≫2

కెజివిబిలకు కొత్త భవనాలు

అక్టోబర్‌లోగా నిర్మాణం.. విద్యార్థులకు హెల్త్ కిట్ల పంపిణీ

అన్ని పాఠశాలల్లో ఒకే మెనూకు చర్యలు: మంత్రి కడియం



మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్న డిప్యూటీ సిఎం కడియం

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో 198 కోట్ల రూపాయల వ్యయంతో 61 ఆకాడమిక్ బ్లాక్‌లు, 34 నూతన భవనాలను నిర్మించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీలోపు వీటికి శంకుస్థాపనలు చేయాలన్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి భవనాలను పూర్తి చేయాలని అధికారులకు మంత్రి గడువు విధించారు. తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బా విద్యాలయాలు దేశంలోనే అత్యుత్తమయంగా ఉన్నాయన్నారు. వీటిని మరింత పటిష్టం చేయాలన్నారు. ఈ విద్యాలయాలతో పాటు మోడల్ స్కూల్స్, విద్యాశాఖ గురుకుల విద్యాలయాల్లోని విద్యార్థులు వసతులు, హెల్త్ కిట్ల పంపిణీ, మౌలిక వసతుల కల్పన పట్ల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్,ఆచార్యతో పాటు విద్యాశాఖకు చెందిన ఇతర అధికారులతో మంత్రి సమీక్షించారు. కేజీవీబీలు, మోడల్ స్కూళ్లు, విద్యాశాఖ గురుకుల విద్యాలయాల్లో మొత్తంగా లక్షా మూడువేల మంది విద్యార్థులున్నారని తెలిపారు. ≫2

హెచ్ 1బి వీసా గడువు పొడిగింపు రద్దు

వేలాది భారత్ టెక్కీలకు ఇక్కట్లు



వాషింగ్టన్,జనవరి2,ప్రభాతవార్త: కొత్తసంవత్సరం ప్రారంభంలో భారత టెక్కీలకు చేదువార్త. హెచ్1బి వీసా గడువును పొడిగిచటానికి ట్రంప్ ప్రభుత్వం నిరాకరించింది. గత ఆరు సంవత్సరాలుగా హెచ్1బి వీసాతో అమెరికాలో ఉంటూ దాని గడువు పొడిగింపు కోసం, గ్రీన్ కార్డుకోసం దరఖాస్తు చేసుకున్న వేలాది భారతీయ టెక్కీల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. ప్రతీ ఏడాదీ అమెరికా అధికారులు 85వేలకు పైగా హెచ్1బి వీసాల గడువును పొడిస్తారు.తద్వారా వేలాది మంది గ్రీన్ కార్డుకోసం దరఖాస్తు చేసుకుంటారు. ఇప్పుడు ట్రంప్ నిర్ణయంతో వేలాది మంది భారతీయులు వెనక్కి రావాల్సి వస్తుంది.



రాజకీయ విప్లవం సాధిస్తా

-రజనీకాంత్


ఇప్పటి రాజకీయం మారితేనే రాబోయే తరాలకు మేలు

మూడు లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు

12లో

వారం - వర్జ్యం

3-1-2017 బుధవారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, పుష్యమాస శుక్లపక్షం
బ.విదియ రా. 12.37
పునర్వసు ఉ.8.49
పుష్యమి రా. తె.6-7
రా. ప.12.00-1.30
యమ. ఉ. 7.30-9.00
వ. మ.3-55 ల 5-20వ



అంతరిక్షంలో జీవ కణం?

అంతరిక్షకేంద్ర పరిసరాలలో బాక్టీరియా!

శాంపిల్ సేకరించటంలో ఇబ్బందులు

డిఎన్ఎని వేరుచేసి పోల్చితే జీవం గుట్టు రట్టు

వార్త, సైన్స్‌డెస్క్: మనిషిని పోలిన మనుషులు ఏడుగురు ఉంటారు అంటారు. ఇప్పుడు శాస్త్రవేత్తలు ఆ మిగిలిన ఆరుగురు కోసం ఈ అనంత విశ్వాన్ని శోధిస్తున్నట్లున్నారు. నెలకో గ్రహ సముదాయాలును కనుక్కోని వాటి తీరు తెన్నులు చూసి జీవం ఉందని ప్రకటించేసి ఆనక.. కాదులేండి అనేస్తున్నారు. మొన్నటికి మొన్న కుజ గ్రహంలో జీవం ఉండటం ఖాయమన్నారు. ఆతర్వాత అక్కడ చాలా కష్టం అన్నారు. ఇప్పుడు తాజాగా ఎక్కడెక్కడో కాదు.. భూమికి సుమారు 435 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న అంతర్జాతీయ అంతరిక్షకేంద్రం పరిసర వాతావరణంలో గుర్తు తెలియని బ్యాక్టీరియాని కనుగొన్నారు.నిజానికి దీన్న గత ఏడాది సెప్టెంబరులోనే కనుగొన్నారు. కానీ ఇది ఎక్కడి నుండి ఎక్కడికి వెళతోంది లేదా చాలా కాలంగా మనకు తెలియకుండా అంతరిక్ష ంలో ఉంటోందా?? అని కనుగొనే పనిలో పడ్డారు. మన భూమిమీద మొదట జీవం బ్యాక్టీరియా రూపంలోనే ఏర్పడిందని ఇప్పటికీ శ్రాస్తవేత్తల అంచనా. ఇప్పుడు కనుగొన్న బ్యాక్టీరియా సాంపిల్స్ సేకరిస్తే...ఆ బ్యాక్టీరియాలో డిఎన్ఎను వేరుచేసి.. దాని జన్యు సరిళి క్రమాన్ని మ్యాపింగ్ చేసి మన డిఎన్ఎలతో పోలి్చ చూస్తేగాని విశ్వంలో జీవం ఎలా ఏర్పడిందన్న దానికి కనీసం ఓ క్లూ అయినా దొరుకుతుందని శాస్త్రవేత్తలు తపన పడుతూ ఉన్నారు. ఇప్పుడు వారి ముందున్న సమస్య అంతా ఐయస్ఐయస్ దగ్గర కనుగొన్న బ్యాక్టీరియా సాంపిల్‌ను సేకరించటం. దాన్ని పట్టటం కోసం గతంలో ఐయస్ఐయస్‌లో ఉంది ఎన్నో రికార్డులు బద్దలుకొట్టిన ప్రఖ్యాత బయోకెమిస్టు పెగ్గి వైట్సన్ ప్రస్తుతం అక్కడున్న వారితో కలసి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారట. అందరికీ బెస్టాఫ్ లక్ చెబుదాం.

కొత్త భవనాలు

వీరందరికీ ఈ నెల 9వ తేదీలోపు హెల్త్ కిట్లను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ కిట్లను నాలుగు దఫాలుగా 12 నెలలకు సరిపడే విధంగా మూడు నెలలకొకసారి పంపిణీ చేయాలన్నారు. ఈ హెల్త్ కిట్లను బాలురు, బాలికలకు పంపిణీ చేస్తున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. బాలికలకు అవసరమయ్యే సామాగ్రితో బాలికల హెల్త్ కిట్స్, బాలురకు కావాల్సిన సామాగ్రితో బాలుర హెల్త్ కిట్స్ రూపొందించి అందించనున్నట్లు వివరించారు. లక్ష మందికి ఈ హెల్త్ కిట్ల కోసం ఏటా 12 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా కేజీబీవీలలో ఇలా ఐటి కిట్స్ అందించడం లేదని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. హెల్త్ కిట్స్‌తో పాటు కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, విద్యా శాఖ గురుకులాల్లో దేశంలో ఎక్కడ లేని విధంగా మరెక్కడా అందించడం లేదన్నారు. ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి అన్ని విద్యా సంస్థల్లో ఒకే రకమైన మెనూను విద్యార్థులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ మెనూలో ఉదయం ఆరు గంటలకే 250 మిల్లీమీటర్ల పాలు తర్వాత బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం అందిస్తున్నామన్నారు. నెలకు4 సార్లు చికెన్, రెండు సార్లు మటన్, ప్రతిరోజు గుడ్డు, నెయ్యి కూడా అందించనున్నట్లు తెలిపారు. మంచి పోషకాహారం లభించే విధంగా మెనూను శాస్త్రీయబద్ధంగా రూపొందించినట్లు తెలిపారు. ఇక కేజీబీవీలలో 95 భవనాలలో 61 అకాడమిక్ బ్లాక్‌లు, 34 కొత్త కేజీబీవీల భవనాల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. ఆయా పనులను ఆన్‌లైన్‌లో రోజువారీగా సమీక్షించాలని అధికారులను సూచించారు. పదోతరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని జిల్లాల వారీగా కలెక్టర్ల నేతృత్వంలో జిల్లా లోని ప్రధానోపాధ్యాయులు, స్పెషలాఫీసర్లతో పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు, మార్కులు సాధించేలా సమీక్షలుండాలన్నారు.

పాలన ప్రక్షాళన!

ఏర్పడిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి ఎస్‌పి సింగ్ ఆదేశాలు మొదట జారీ చేశారు.తర్వాత మరో 28 మందిని బదిలీ చేస్తూ రెండో ఉత్తర్వును జారీ చేశారు. ఐఏఎస్‌ల బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి.

పేరు	పాత పోస్ట్	కొత్త పోస్ట్
1.సురేష్ చంద	స్పెషల్ సిఎస్, పశుసంవర్ధఖ శాఖ	మెంబర్ సెక్రటరీ, స్టేట్ ఫైనాన్స్ కమిషన్
2.బి.ఆర్.మీనా	స్పెషల్ సిఎస్, రెవెన్యూ	కార్యదర్శి,ఎస్సీ,ఎస్టీ కమిషన్
3.రాజేశ్వర్ తివారీ	స్పెషల్ సిఎస్, మెడికల్	స్పెషల్ సిఎస్, రెవెన్యూ
4.ఎ.శాంతికుమారి	సిఎం ముఖ్యకార్యదర్శిగా కొనసాగింపు	ముఖ్యకార్యదర్శి, మెడికల్(అదనం)
5.అరవింద్‌కుమార్	రెసిడెంట్ కమిషనర్,తెలంగాణ భవన్,ఢిల్లీ	ముఖ్యకార్యదర్శి,మున్సిపల్
6.జి.అశోక్‌కుమార్	ముఖ్యకార్యదర్శి,బీసీ వెల్ఫేర్	రెసిడెంట్ కమిషనర్, న్యూఢిల్లీ
7.బి.వెంకటేశం	కార్యదర్శి,టూరిజం కల్చర్	ముఖ్యకార్యదర్శి,బీసీ వెల్ఫేర్(అదనం)
8.నవీన్ మిట్టల్	ముఖ్యకార్యదర్శి, మున్సిపల్	కమిషనర్,కాలేజియేట్ ఎడ్యుకేషన్
9.ఆర్.వి.చంద్రవదన్	కమిషనర్,ఎక్సైజ్	కమిషనర్,విపత్తు నిర్వహణ
10.సోమేష్‌కుమార్	ముఖ్యకార్యదర్శి	కమిషనర్,ఎక్సైజ్
11.సందీప్ కుమార్ సుల్తానియా	కార్యదర్శి,ఆర్థిక శాఖ	కార్యదర్శి, పశుసంవర్ధక శాఖ
12.అనిత రాజేంద్ర	కార్యదర్శి,హోమ్	కమిషనర్,బీసీ వెల్ఫేర్
13.సయ్యద్ ఒమర్ జలీల్	కార్యదర్శి,మైనారిటీ వెల్ఫేర్	కలెక్టర్, వికారాబాద్
14.దాన కిషోర్	ఎండీ,హెచ్ఎండబ్ల్యు	కార్యదర్శి, మైనారిటీ వెల్ఫేర్
15.డాక్టర్ క్రిస్టినా జె.చొంగ్తు	ఎండి,టూరిజం కార్పొరేషన్	కమిషనర్, ట్రైబల్ వెల్ఫేర్
16.డాక్టర్ జ్యోతి బుద్ద ప్రకాశ్	పోస్టింగ్ కోసం వేయిటింగ్	కార్యదర్శి,ఎస్సీ డవలప్‌మెంట్
17.వాకాటి కరుణ	డైరెక్టర్,పబ్లిక్ హెల్త్,	డైరెక్టర్,సిసిఎల్ఏ
18.డాక్టర్ కె.ఇలంబర్తి	పోస్టింగ్ కోసం వేయిటింగ్	కార్యదర్శి, ఇన్ఫర్మేషన్ కమిషన్
19.ఎం.చంపాలాల్	పోస్టింగ్ కోసం వేయిటింగ్	జాయింట్ సెక్రటరీ, సైనిక్ వెల్ఫేర్
20.ఎంఆర్ఎం రావు	జాయింట్ సెక్రటరీ	కలెక్టర్, నిజామాబాద్
21.ఎ.శ్రీ దేవసేన	కలెక్టర్,జనగామ్	కలెక్టర్,పెద్దపల్లి
22.అనితా రామచంద్రన్	కలెక్టర్,భువనగిరి	జనగామ్ కలెక్టర్ ఇన్‌చార్జ్
23.ఎ.మురళీ	కలెక్టర్,జయశంకర్ భూపాలపల్లి	డైరెక్టర్,స్టేట్ ఆర్చీవ్స్
24.భారతి హోలికెరీ	కలెక్టర్,మెదక్	అడిషనల్ కమిషనర్,జిహెచ్ఎంసి
25.డాక్టర్ ప్రీతి మీనా	కలెక్టర్,మహబూబాబాద్	డైరెక్టర్,ఏయిడ్స్ కంట్రోల్
26.కిల్లు శివకుమార్ నాయుడు	జాయింట్ కలెక్టర్,మహబూబ్‌నగర్	కార్యదర్శి,స్టేట్ ప్లానింగ్ బోర్డు
27.కెకె సుదంరావు	కార్యదర్శి సిసిఎల్ఎ	ఓఎస్డీ, తెలంగాణ భవన్,ఢిల్లీ
28.సిక్తా పట్నాయక్	సబ్ కలెక్టర్, బోదన్	అడిషనల్ కమిషనర్ జిహెచ్ఎంసి
29.ముషారఫ్ అలీ ఫరూఖీ	సబ్ కలెక్టర్,మెట్‌పల్లి	అడిషనల్ కమిషనర్,జిహెచ్ఎంసి
30.అనురాగ్ జయంతి	పోస్టింగ్ కోసం వేయిటింగ్	సబ్ కలెక్టర్,బోదన్
31.గౌతమ్ పోత్రు	పోస్టింగ్ కోసం వేయిటింగ్	సబ్‌కలెక్టర్,మెట్‌పల్లి
32.పమేలా సప్తపదిజ	పోస్టింగ్ కోసం వేయిటింగ్	సబ్ కలెక్టర్,భద్రాచలం
33. రాహుల్ రాజ్	పోస్టింగ్ కోసం వేయిటింగ్,	బెల్లంపల్లి,సబ్ కలెక్టర్
34. మాణిక్‌రాజు		మెదక్,కలెక్టర్ ఇన్‌చార్జ్
35.లోకేశ్‌కుమార్		మహబూబాబాద్ కలెక్టర్ ఇన్‌చార్జ్,

వార్తాఫలం

మేషం: నీచులతో, దుర్మార్గులతో కలహానికి అవకాశం మాత్రమే కాదు, కొన్ని నష్టాలకు కూడా అవకాశం. కొత్త సామాగ్రిని కొనుగోలు చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

వృషభం: కొన్నిచోట్ల ధనహానికి అవకాశం. కుటుంబ సమస్యలు. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

మిథునం: కుటుంబ సమస్యలకు అవకాశం. వ్యాపారం తగ్గుట. రుణాలు తీర్చడంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం. చేపట్టిన పనుల్లో విజయం పొందుతారు.

కర్కాటకం: కుంటుంబ సౌఖ్యాలను అనుభవిస్తారు. అధికార కోపాలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు. మనోవ్యధలకు అవకాశం.

సింహం: విందువినోదాల్లో పాల్గొంటారు. విశేషారోగ్యం, ప్రమోషన్స్ కొన్ని శారీరక సమస్యలకు అవకాశం. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

కన్య: ఆరోగ్యం బాగుంటుంది. భోజనసౌఖ్యంతో ఆనందంగా గడుపుతారు. ప్రమోషన్స్, కొన్ని అనారోగ్య సమస్యలకు అవకాశం. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి.

తుల: ఉద్యోగాభివృద్ధి, విలాస జీవిత విశేషాలు దారిద్ర్య సమస్యలకు అవకాశం. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు, లాభసాటిగా సాగుతాయి.

వృశ్చికం: యత్నకార్య జయం, బంధుమిత్ర వైరానికి అవకాశం. మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. రుణాలు తీరుస్తారు.

ధనుస్సు: శుభకార్య ప్రాప్తి. ఆరోగ్యదాయకం. సంతాన విషయ చర్చలకు అవకాశం. రుణాలు చేస్తారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

మకరం: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం.

కుంభం: వృత్తివ్యాపారంలో సామాన్య లాభాలను పొందుతారు. శత్రువులపై విజయాన్ని పొందుతారు. సంతానాభివృద్ధి, ధర్మరక్షణ, వ్యాపారంలో లాభాలను పొందుతారు.

మీనం: బంధుమిత్ర వైరానికి అవకాశం. అనుకోని ఆపదలు. వాహన యోగం, రుణాలు తీరుస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

దీక్ష ప్రారంభం.. అరెస్టు

ఎంఆర్‌పిఎస్ ఉద్యమం మరింత యుద్ధ వాతావరణానికి దారితీసింది. భారతి మాదిగ సంస్మరణ సభ అనంతరం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాప అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అరెస్టు అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఎంఆర్‌పిఎస్, అనుబవద సంఘాలు ఆందోళన కార్యక్రమాలు ఉదృత్తంగా చేపడుతున్నవి. అందులో భాగంగా జరుతున్న పార్లమెంట్ శతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గికరణ బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్దత కల్పించాలని, కెసిఆర్ అఖిల పక్షంతో ఢిల్లీకి పొయి కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ నగరంలో (మంగళవారం) నేటినుండి ఉపవాస దీక్షలు చేయాలని నిర్ణయించింది. దీక్షలకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కొరినప్పటికి ప్రభుత్వం అందుకు అనుమతి నిరాకరించి. దీంతో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పార్శిగుట్టలోని ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యలయంలో ఉపవాస దీక్షచేయడానికి సాయంత్రం పూనుకున్నారు. దీక్షను నిర్వీర్యం చేయడానికి అప్పటికే పార్శిగుట్ట ఎంఆర్‌పిఎస్ కార్యాలయం చుట్టూ వేల సంఖ్యలో పోలీసులు బలగాలు మోహరించారు. నగరంలోని ప్రతి పోలీస్‌స్టేషన్ నుంచి ఇద్దరు ఎస్సైలు 10 మంది పోలీసులు అడిషనల్ డిసిపి, ఏసిపి స్థాయి అధికారులతో పాటు సివిల్, టాస్క్‌ఫోర్స్, ఎస్‌బి, స్పెషల్ పార్టీ పోలీసులు వేలసంఖ్యలో అక్కడికి చేకున్నారు. కృష్ణమాదిగ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో అనేకోణంలో పోలీసులు అప్పటికే కార్యాలయం లోపలికి చేరుకున్నారు. అయినప్పటికి మందకృష్ణ నాయకత్వంలో దీక్షను కోనసాగించడానికి వారు సిద్దమయ్యారు. ఈ సందర్భంగా కార్యలయంలో విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడారు. జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ నెల 5లోపు ఎస్సీ వర్గికరణ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలలో ప్రవేశపెట్టి వర్గికరణకు చట్ట భద్దత కల్పించాల్సిన భాద్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వంపైన ఉందని పేర్కొన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ అఖిల పక్షాన్ని తీసుకుని ఢిల్లీకి వెల్లి కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచి పార్లమెంట్‌లో వర్గికరణ బిల్లును పాస్‌చేయించాలని విజ్ఞప్తి చేశారు. నేటి నుండి ఈ నెల 5వ తేదీ వరకు (48 గంటల వరకు) ఉపవాస దీక్ష కోనసాగుతుందని తెలిపారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టకపోతే హైకోర్టు విభజన కోసం పార్లమెంట్ ఉభయ సభలలో టిఆర్ఎస్ పార్టి నాయకులు ఏవిదంగా కోట్లాడారో అదేవిదంగా కోట్లాడాలన్నారు. యూపిఏ (కాంగ్రెస్ పార్టి) అధికారంలో ఉన్నపుడు మద్దతు ఇచ్చిన బిజేపి తాము అధికారంలోకి వస్తే 100 రోజులలో బిల్లు పాస్‌చేస్తామని తెలిపి ముడున్నర సంవత్సరాలు కావస్తున్నా ఆదిశాగా ముందుకు పొవడంలేదని మండిపడ్డారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్‌చేయకపోతే ఈ నెల 5న ఏపి, తెలంగాణ బిజేపి కార్యాలయాల వరకు ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 4న అన్ని జిల్లా, మండల, గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద శాంతియుత పద్దతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, 5న ప్రధాన రహదారులను దిగ్బందించాలని ఎంఆర్‌పిఎస్, అనుబంద సఘాలకు ఆయన తెలిపారు.



మంగళవారం న్యూఢిల్లీలో పిఎంఒ అధికారులు, ఎస్పీజి సిబ్బందికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రధాని మోడీ

ఏపిలోని 4జిల్లాల్లో కొత్త మండలాలు ఏర్పాటు

అమరావతి, జనవరి2 ప్రభాతవార్త: ఏపిలోని 4జిల్లాల్లోని అర్బన్ మండలాలను విభజించి కొత్త మండలాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కృష్ణా జిల్లా విజయవాడ అర్బన్ మండలాన్ని 4 కొత్త మండలాలుగా విభజించింది. అవి విజయవాడ తూర్పు,విజయవాడ పశ్చిమ, విజయవాడ ఉత్తరం, విజయవాడ మధ్య మండలాలుగా ఉంటాయి. గుంటూరు జిల్లాలోని గుంటూరు మండలాన్ని గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ మండలాలుగా విభజించింది. అలాగే నెల్లూరు జిల్లాలోని నెల్లూరు మండలాన్ని నెల్లూరు అర్బన్, నెల్లూరు రూరల్‌గా విభజించింది. ఇక కర్నూలు జిల్లాలోని కర్నూలు మండలాన్ని విభజించి కర్నూల్ రూరల్, కర్నూలు అర్బన్ మండలాలుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది.

రూ.1000 కోట్ల గోల్‌మాల్!

చేస్తామని చెప్పిన జపాన్ పరుపుల కంపెనీలు, లండన్‌కు చెందన ఓ కారు కంపెనీ ఇండియాలో మోసాలకు తెరలేపాయి. అయితే అప్పట్లో సిఐడి అధికారులు ఈ తరహా మోసాలపై కఠినంగా వ్యవహరించడంతో వీటికి ఫుల్‌స్టాప్ పడింది. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి పోయింది. దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో లక్షలాది మంద వందల కోట్ల రూపాయలను పోగొట్టుకుని లబోదిబోమని పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కూడా బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేక పోయారు. వీటికి సంబంధించి వేలాది కేసులు దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో ఇప్పటికీ ఆయా కోర్టుల్లో కొనసాగుతున్నాయి. ఇదంతా గతం. ఇక వర్తమానం విషయానికి వస్తే గడచిన రెండేళ్లుగా సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్ పేరిట ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన నేరగాళ్ల మాఫియాగా ఏర్పడి అమాయకులను, చిరు వ్యాపారులను నిండా ముంచుతున్నారు. మొదట ఇంటర్‌నెట్ లేదా సోషల్ మీడియాలో ఈ మాఫియా ముఠాకు చెందిన వారు అమాయకులకు, చిరు వ్యాపారులకు తెలివిగా ఎర వేస్తారు. లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే నెలకు మూడు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు ఆదాయం సమకూరేలా చేస్తాం అంటు ఆకర్షనీయమైన ప్రకటనలు ఇస్తారు. ఇది నిజమని నమ్మే కొందరు సదరు నేరగాళ్ల చెప్పినట్లుగా వారు చెప్పే బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తారు. దీని తరువాత అసలు మోసానికి తెరలేస్తుంది. మొదట్లో ఐదారు నెలలు ముందుగా చెప్పినట్లు చెల్లింపులు చేస్తారు. ఆ తరువాత ఒక్కో సభ్యుడు కనీసం ముగ్గురి నుంచి ఐదుగురు సభ్యులను చేర్పించి, వారిచేత తలా లక్ష రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు డిపాజిట్లు చేయించాలని మెలిక పెడతారు. ఇందులో నుంచి కూడా కొంత కమీషన్ ఇస్తామని చెబుతారు. ఇది కూడా నిజమని నమ్మే అమాయకులు మాఫియా ముఠాలకు సంబంధించిన వ్యక్తులు చెబుతున్నట్లుగా వేలాది మందిని సభ్యులుగా చేర్పిస్తూ వారు కోరినంత సొమ్మును అప్పచెబుతున్నారు. అయితే ఇంత కాలం అంతా సవ్యంగా సాగుతుండగా ఆరేడు నెలలుగా సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్‌లో వున్న సభ్యులకు చెల్లింపులు ఆగిపోయాయి. దీనిపై ఈ నెట్ వర్క్‌లో సభ్యులుగా వున్న వారు కొద్ది రోజులు మౌనంగా వున్నా తమ సహచరుల ఒత్తిళ్ల భరించలేక పోలీసులను ఆశ్రయించసాగారు. దీనిపై దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలలో పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు కూడా వున్నాయి. సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్ వ్యాపారంలో నిండా మునిగిన వారు దేశ వ్యాప్తంగా 50 లక్షల మంది వుండగా ఇందులో తెలుగు రాష్ట్రాలకు సంబంధించి 25 లక్షల మంది వరకు వున్నారని అంచనా. సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్‌లో పాల్గొన్న మాఫియా ముఠాల సభ్యులు దేశ వ్యాప్తంగా పది వేల మంది వరకు వుంటారని అంచనా. ఈ ముఠా ఇప్పటి వరకు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసిందని, ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు వంద కోట్ల రూపాయలకు పైగానే వుంటుందని భావిస్తున్నారు. కాగా ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్న కొన్ని ముఠాలను ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడంతో తొలిసారిగా ఈ గోల్‌మాల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఈ ముఠాలపై తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ధైర్యం చేసి ముందుకు వచ్చి ఫిర్యాదులు ఇవ్వసాగారు. దీనిపై ఇరు రాష్ట్రాల సిఐడి అధికారులు ఉత్తరప్రదేశ్ పోలీసులతో ఇప్పటికే మాట్లాడి సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్ ముఠా కార్యకలాపాల గురించి ఆరా తీస్తున్నారు. ఈ ముఠాల బారినపడ్డ వారు ఒకవేళ ఫిర్యాదు చేయకున్నా నేరగాళ్ల వద్ద వున్న సమాచారం ఆధారంగా విచారించాలని పోలీసులు నిర్ణయించారు.

'గలీజ్' శ్రీనివాస్!

రేడియో జాకీ (ఆర్‌జే)గా పనిచేస్తోంది. అయితే గత కొద్ది నెలలుగా శ్రీనివాస్ ఆమెను లొంగదీసుకునేందుకు పలు విధాలుగా ప్రయత్నించాడు. ఆమె చేత బాడీ మసాజ్ చేయించుకోవడమే కాకుండా నగ్నంగా నిలబడాలని, తనతో బయటకు రావాలంటూ వేదిస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 29న బాధిత యువతి పక్కా ఆధారాలతో పోలీసులను ఆశ్రయించింది. గజల్ శ్రీనివాస్ తనను ఏ విదంగా వేదించాడో కార్యాలయంలోని సీసీ ఫుటేజ్‌ను, గజల్ పంపిన మెసేజ్‌లు, ఇతర వీడియో క్లిప్పింగ్‌లతో సహా పోలీసులకు అందజేసింది. దీంతో పోలీసులు గజల్ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి మంగళవారం ఉదయం ఆయన నివాసంలోనే అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా ఆయనకు ఈనెల 12 వరకూ జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. దీంతో ఆయనను పోలీసులు చంచల్‌గూడ జైల్‌కు తరలించారు.

వికృత చేష్టలు భరించలేకపోయా: బాధితురాలు

కార్యాలయంలో పనిచేసినన్ని రోజులు గజల్ శ్రీనివాస్ ప్రవర్తన నరకాన్ని చవిచూపించిందని బాదితురాలు మీడియా ఎదుట రోదిస్తూ వివరించింది. గత ఎనిమిది నెలలుగా గజల్ ప్రతినిత్యం నన్ను శారీరకంగా వాడుకునేందుకు శతివిదాల ప్రయత్నించాడని ఆరోపించింది. అందుకు అదే కార్యాలయంలో పనిచేసే పనిమనిషి పార్వతి సహకరించేదని, గజల్ శ్రీనివాస్ వద్దకు వెళ్ళమని ఒత్తిడి తెచ్చేదని పేర్కొంది. అంతేకాకుండా కార్యాలయాన్ని బెడ్‌రూంగా మార్చుకొని పలువురు అమ్మాయిలను తీసుకొచ్చుకునేవాడని తెలిపింది. ఇతని వికృత చేష్టలపై గజల్ భార్యకు కూడా పలు మార్లు తెలిపినట్లు వాపోయింది. తాను చెప్పినట్లు వినకపోతే భవిష్యత్ ఉండదని, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ కూడా ఇవ్వనంటూ బెదిరించేవాడని, దీంతో ఏం చేయాలో అర్థంకాక అన్ని వేదింపులను దిగమింగుకొని పనిచేసినట్లు తెలిపింది. చివరికి తనతో కాళ్ళు పట్టించుకున్నాడని, ఎదురుగా కూర్చోబెట్టుకొని అసభ్యకరమైన సంభాషణలు చేసేవాడని బాధితురాలు ఏడుస్తూ మీడియాకు వివరించింది. చివరికి ఏం చేయాలో తోచక ధైర్యంగా ఆయన వికృత చేష్టలను వీడియోలో రికార్డు చేసి పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపింది. ప్రతి మహిళకు ఈ సంఘటన కనువిప్పు కావాలని, ముఖ్యంగా కార్యాలయాల్లో పనిచేసే మహిళలు ఇలాంటి వెధవల పట్ల అప్రమత్తంగా ఉండి పోలీసులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించింది.



ఓ యువతితో గజల్ శ్రీనివాస్ ఉన్నట్లుగా మంగళవారం మీడియాలో హల్‌చల్ చేసిన వీడియోలోని ఓ దృశ్యం

పక్కా ఆధారాలతోనే అరెస్ట్ చేశాం: పంజాగుట్ట ఏసిపి విజయ్‌కుమార్

తనను లైంగికంగా, మానసికంగా గజల్ శ్రీనివాస్ వేదిస్తున్నారని ఓ మహిళ పక్కా ఆదారాలతో ఫిర్యాదు చేయడంతో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశామని పంజాగుట్ట ఏసిపి విజయ్‌కుమార్ తెలిపారు. గజల్ శ్రీనివాస్ అరెస్ట్ అనంతరం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. బాదితురాలు నగరంలో ఓ హాస్టల్ ఉంటూ గజల్ శ్రీనివాస్‌కు చెందిన రేడియోలో పనిచేస్తుందని చెప్పారు. తాను మానసికంగా, లైంగికంగా వేదింపులకు గురయ్యానని ఫిరా ్యదు చేయడమే కాకుండా సంబందిత ఆడియో, వీడియో రికార్డులను కూడా అందించింది. బాదిత మహిళ సమర్పించిన వీడియో దృశ్యాలు, అన్ని ఆధారాలను పరిశీలించాకే కేసు నమోదు చేశామని చెప్పారు. దీంతో మంగళవారం ఉదయం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. శ్రీనివాస్‌కు అనుకూలంగా ఓ మహిళా అటెండర్ వ్యవహారించిందని బాదితురాలు ఫిర్యాదులో పేర్కొందని ఆమెపై కూడా కేసు నమోదు చేసినట్లు ఏసిపి తెలిపారు.

ఆరోపణలు అవాస్తవం: గజల్ శ్రీనివాస్

తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని శ్రీనివాస్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో మీడియాతో మాట్లాడారు. ఆత్మసా క్షిగా చెబుతున్నాను, నేను మహిళను గౌరవించే వ్యక్తినన్నారు. లైంగికంగా వేదిస్తున్నానని తనపై ఆరోపణలు చేస్తున్న మహిళ ఎందుకు తప్పుడు ఫిర్యాదు చేసిందో అర్థం కావడం లేదన్నారు. ఫిర్యాదు చేసిన మహిళనే తాను వద్దన్నా మసాజ్ చేసిందని అంతేకాని ఆమె పట్ల తనకు ఎలాంటి చెడు ఉద్దేశం లేదని చెప్పుకొచ్చారు.

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:134 DrawDate on:02/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 532789
2nd Prize Rs.7,000/- 23880
3rd Prize Rs.3,500/-
04503 15262 19820 26076 28179
31156 45204 62084 98900 99072
4th Prize Rs.200/-
0701 1309 1602 2675 2796 4198 6400
7169 9382 9635
5th Prize Rs.100/-
1243 2136 2669 4183 6068 6439 6602
6868 7576 7678
6th Prize Rs.50/-
0068 1184 2027 4163 5920 7222 8863
0107 1418 2059 4333 6021 7385 8885
0233 1432 2291 4385 6024 7456 8905
0246 1472 2661 4593 6122 7538 8957
0251 1481 2724 4653 6196 7770 9093
0289 1523 2869 4759 6275 7821 9203
0325 1554 2925 4795 6449 8033 9210
0437 1578 3287 4805 6489 8097 9352
0500 1609 3354 4853 6568 8111 9688
0551 1744 3400 5130 6650 8241 9919
0683 1806 3420 5231 6751 8416
0753 1825 3469 5497 6793 8461
0801 1841 3691 5558 7159 8489
0983 1975 3816 5595 7218 8553
1145 2005 4103 5862 7221 8707

KUIL SERIES
1st Prize Rs.50,000/- 229414
2nd Prize Rs.7,000/- 72542
3rd Prize Rs.3,500/-
04892 13076 18453 24297 29748
31206 52424 56175 82646 98314
4th Prize Rs.200/-
0373 2466 3245 3346 3410 3510 3605
4841 4887 9571
5th Prize Rs.100/-
0253 0831 1279 2374 2628 2730 6672
7410 8148 8411
6th Prize Rs.50/-
0053 1832 3044 4470 5799 7241 8868
0132 1982 3073 4827 5865 7260 8971
0544 2057 3104 4851 5929 7444 9365
0566 2236 3170 5039 5978 7596 9372
0577 2445 3329 5049 5980 7737 9456
0889 2571 3450 5069 6007 7816 9509
0995 2605 3489 5230 6061 8012 9513
1031 2620 3504 5348 6240 8105 9621
1157 2803 3635 5355 6411 8274 9701
1188 2818 3817 5407 6651 8305 9893
1377 2821 3944 5504 6660 8368
1391 2928 4079 5541 6778 8371
1681 2999 4293 5662 6885 8406
1691 3022 4373 5671 6961 8500
1706 3033 4446 5793 7230 8600

ROSA DEER SUPER TUESDAY
Draw No:134 DrawDate on:02/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 796327
2nd Prize Rs.7,000/- 96987
3rd Prize Rs.3,500/-
12916 14059 21605 37743 67444
69646 76837 91521 93829 99616
4th Prize Rs.200/-
0180 0835 1130 1858 4964 5323 5438
7769 8186 9722
5th Prize Rs.100/-
1337 1788 2280 3814 4095 5381 6680
7130 8850 9591
6th Prize Rs.50/-
0007 0865 2504 4149 5826 7488 9077
0059 1453 2516 4194 5952 7901 9124
0114 1478 2619 4282 5982 8090 9126
0119 1543 2635 4493 6003 8254 9407
0252 1622 2663 4683 6040 8387 9417
0360 1640 3009 4696 6048 8390 9525
0401 1749 3192 4816 6313 8422 9624
0417 1775 3250 4821 6483 8426 9663
0560 1845 3371 4960 6545 8469 9714
0616 1887 3401 5183 6616 8477 9811
0709 1958 3499 5193 6818 8609
0711 2220 3549 5290 7091 8618
0788 2325 3613 5580 7257 8643
0796 2327 3679 5711 7365 8766
0853 2499 3875 5808 7450 9061

DEER SERIES
1st Prize Rs.50,000/- 972856
2nd Prize Rs.7,000/- 82670
3rd Prize Rs.3,500/-
01129 04906 08690 19959 60441
67694 68457 77626 87490 91244
4th Prize Rs.200/-
0064 1895 2346 2772 4402 5817 6198
7497 7848 8953
5th Prize Rs.100/-
0782 0982 3386 4218 4266 4809 7797
8911 9356 9457
6th Prize Rs.50/-
0070 1409 3131 4978 6052 7568 9098
0095 1412 3344 5022 6241 7583 9323
0178 1794 3447 5160 6558 7749 9562
0207 1992 3620 5177 6711 7835 9643
0299 2180 3738 5200 6746 7923 9705
0375 2248 3906 5236 6831 7979 9773
0382 2310 3952 5353 6836 8269 9790
0423 2567 4010 5491 6901 8339 9814
0688 2614 4108 5611 6943 8342 9938
0714 2744 4325 5665 7020 8369 9986
0783 2784 4336 5682 7073 8425
0941 2808 4414 5694 7075 8816
1103 2822 4488 5726 7154 8924
1180 2845 4671 5742 7284 8999
1313 2972 4773 5760 7421 9018

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:134 DrawDate on:02/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 939241
2nd Prize Rs.7,000/- 77616
3rd Prize Rs.3,500/-
01920 41424 47120 53265 56659
65206 76786 78008 85916 91014
4th Prize Rs.200/-
1071 1711 2184 2640 5249 6167 6541
9235 9665 9940
5th Prize Rs.100/-
1160 1210 1819 2186 4013 5451 5757
6216 7682 9618
6th Prize Rs.50/-
0116 1673 3384 5266 6378 8311 9383
0278 1951 3570 5305 6447 8313 9497
0451 2009 3571 5326 6462 8351 9527
0584 2130 3988 5377 6503 8362 9529
0619 2172 4029 5425 6525 8379 9536
0821 2387 4142 5502 6553 8424 9611
0875 2388 4353 5566 6609 8428 9678
0951 2671 4476 5630 7110 8520 9736
1058 2758 4601 5796 7111 8565 9834
1069 2838 4788 5877 7124 8676 9958
1171 2876 4812 5878 7519 8883
1365 2887 4881 5903 7578 8935
1401 3057 5044 5904 7663 9002
1531 3242 5076 6111 7674 9006
1651 3359 5138 6300 8298 9181

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 163320
2nd Prize Rs.7,000/- 52346
3rd Prize Rs.3,500/-
29224 32074 36493 40238 57974
59757 69363 74728 78548 91450
4th Prize Rs.200/-
0173 0521 2281 2486 3112 7705 8032
8484 9066 9911
5th Prize Rs.100/-
1040 1361 1662 1890 1927 4842 5908
7740 8027 9358
6th Prize Rs.50/-
0094 2565 3796 5066 6276 7791 9004
0177 2658 3834 5083 6431 7856 9046
0240 2751 3872 5121 6852 8009 9174
0300 2865 3889 5132 6922 8063 9426
0348 2872 4062 5241 7005 8102 9467
0570 2873 4239 5369 7080 8162 9515
0590 2941 4308 5490 7227 8177 9689
0603 2962 4410 5571 7362 8183 9805
0642 3109 4464 5593 7517 8355 9909
0829 3163 4551 5668 7564 8465 9968
0918 3266 4572 5850 7567 8545
1048 3388 4628 5864 7606 8634
1487 3434 4811 5879 7681 8893
1590 3501 4995 5943 7704 8972
1892 3683 5017 6008 7768 8996

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:134 DrawDate on:02/01/18

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 222796
2nd Prize Rs.7,000/- 00644
3rd Prize Rs.3,500/-
11549 18527 35088 49895 56372
63320 79763 83811 90903 97670
4th Prize Rs.200/-
1196 2058 4162 4210 4888 6875 6941
7001 8163 8225
5th Prize Rs.100/-
0151 0462 0778 1132 4184 4737 6249
6810 7274 8323
6th Prize Rs.50/-
0113 1268 3094 4711 6402 7605 9357
0138 1330 3103 4725 6549 7711 9397
0201 1411 3159 4744 6612 7736 9491
0214 1629 3289 5166 6613 7822 9563
0672 1631 3414 5427 6630 8193 9612
0775 1800 3503 5591 6685 8203 9644
0860 2274 3651 5775 6794 8206 9681
0872 2326 3753 5886 6824 8418 9751
0962 2479 3879 5915 6913 8462 9806
0963 2515 4107 5991 7197 8515 9930
0974 2654 4199 6022 7204 8516
0984 2771 4214 6110 7255 8829
0992 2790 4467 6168 7378 8989
1123 2924 4665 6194 7441 9315
1187 3082 4667 6369 7598 9350

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 045304
2nd Prize Rs.7,000/- 47762
3rd Prize Rs.3,500/-
02674 20324 21436 24548 42789
46848 49434 61964 68064 97683
4th Prize Rs.200/-
0725 0886 1074 2739 2895 3721 5237
5746 7503 9855
5th Prize Rs.100/-
1476 1559 1946 2577 3312 4751 5375
7408 7943 8173
6th Prize Rs.50/-
0145 1896 3264 4765 6173 7912 9332
0216 1911 3390 4856 6193 7946 9403
0534 1987 3463 5118 6257 8049 9406
0752 2039 3465 5232 6291 8089 9505
0765 2207 3554 5271 6465 8135 9674
1220 2300 3560 5338 6481 8222 9818
1300 2306 3578 5379 6586 8291 9903
1328 2309 3774 5538 6709 8439 9904
1427 2426 3937 5542 6925 8510 9920
1430 2512 4056 5650 6930 8754 9921
1444 2569 4139 5651 7112 8909
1547 3039 4155 5733 7192 8984
1550 3071 4360 5776 7788 9010
1719 3228 4387 5807 7793 9042
1865 3235 4528 6078 7882 9084

పవన్ కల్యాణ్ మాటలకు నిలకడలేదు

- మొన్ననే తిట్టుకున్నారు, ఇప్పుడు పొగుడుకుంటున్నారు
- కెసిఆర్‌తో భేటీపై టి.జాక్ చైర్మన్ కోదండరామ్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొంటున్నారు



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: శత్రువులుగా వ్యవహరించిన సిఎం కెసిఆర్ పవన్ కల్యాణ్ ఇప్పుడు ఆప్తులయ్యారనీ, నిన్న మొన్నటిదాకా ఒకరికొకరు తిట్టుకుని ఇప్పుడు పొగుడుకుంటున్నారని తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొ.కోదండరామ్ అన్నారు. పవన్ కల్యాణ్ మాటలలో నిలకడలేదనీ, ఆయన తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా గురించి వాస్తవాలు తెలుసుకుని ఆ తరువాత మాట్లాడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మంగళవారం కోదండరాం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం చత్తీస్‌గడ్ నుంచి ఎక్కువ ధరకు ఎందుకు కొనుగోలు చేస్తున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యుత్ విషయంలో గతంతో పోలిస్తే ఎలాంటి మార్పు లేదనీ, నిరుడి కంటే ఈ సంవత్సరం విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ కొనుగోళ్లు పారదర్శకంగా ఉండాలనీ, రానున్న రోజుల్లో విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి వెళతాయని చెప్పారు. ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు విద్యుత్ కొంటున్నారంటే ఏదో మతలబు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్‌ను ఎక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నామనీ, దాని వలన రాష్ట్రంలో ఉత్పత్తి తగ్గిందన్నారు. మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్‌ను ఉపయోగించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం విద్యుత్ సరఫరాలో అనుసరిస్తున్న విధానం వల్ల రానున్న రోజులలో విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి వెళతాయన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల రాష్ట్రంలో భూగర్భ జలాలు పడిపోతాయన్నారు. అలాగే, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. చాలా చోట్ల ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణకు చెందిన నాలుగో తరగతి ఉద్యోగులను వెంటనే స్వరాష్ట్రానికి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 50 మార్కుల విధానాన్ని ఎత్తివేయాలనీ, టెట్ రాసిన ప్రతీ ఒక్కరికీ అవకాశం ఇవ్వాలని కోరారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకే కాదు, ప్రభుత్వానికి కూడా నష్టమేననీ, ఈ సొమ్ము ప్రభుత్వాల వద్ద ఉంటే సంక్షేమ పథకాలకు వాడుకోవచ్చన్నారు. పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాలు సీపీఎస్ విధానాన్ని అమలు చేయడం లేదనీ, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు సీపీఎస్ విధానాన్ని తొలగించడానికి అధ్యయనం చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1.2 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భద్రత లేని పీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

పిఏఫ్ జమ చేయని ఆర్టీసీ!

16 నెలలుగా రూ.400 కోట్లు బాకీ

సమన్లు పంపిన భవిష్య నిధి అధికారులు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: కార్మికుల భవిష్యనిధి ఖాతాల్లో జమ చేయాల్సిన సొమ్మును ఆర్టీసీ తన ఖజానాలో జమ చేసుకుంది. 16 నెలల సొమ్మును రూ.400.67 కోట్లను సంస్థ అవసరాలకు వినియోగించుకోంది. పిఎఫ్ అధికారులు తాజాగా సమన్లు జారీ చేయడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది. తెలంగాణలోని సుమారు 54 వేల మంది ఆర్టీసీ కార్మికుల నుంచి ఆర్టీసీ ప్రతినెల పీఎఫ్ వసూలు చేస్తుంది. దీనికి మరో అంతమొత్తాన్ని యాజమాన్యం కలపాలి. యాజమాన్య వాటాలో 8.33% కార్మికుల ఫించను పథకానికి చెల్లిస్తారు. మిగిలిన సొమ్మును కార్మికుల వాటాకు కలిపి పిఎఫ్‌కు జమ చేయాలి. ఈ మొత్తాన్ని ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేసి దానిలో జమ చేసే వెసులుబాటును పిఎఫ్ శాఖ ఆర్టీసికి ఇచ్చింది. అయితే ఫించను పథకం సొమ్మును చెల్లిస్తున్నా..మిగిలిన మొత్తాన్ని ట్రస్ట్ ఖాతాల్లో జమ చేయకుండా సంస్థ అవసరాల కోసం వాడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీకల్లోతు అప్పుల్లో ఉన్నప్పుడు మొదలైన ఈ పద్ధతి ఇటీవల కాలంలో ఆర్థికంగా ఆర్టీసీ కుదుటపడుతున్నా కొనసాగుతుండటం విశేషం. ట్రస్టు సొమ్ములో జమ కావటం లేదని గుర్తించిన పిఎఫ్ అధికారులు లేఖలు రాసినా ఆర్టీసీ పట్టునట్లుగానే వ్యవహరిస్తుంది. ఈ నేపథ్యంలో 2016 సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు జమ చేయాల్సిన రూ.400.67 కోట్లు ట్రస్టు ఖాతాలో జమ కాలేదని గుర్తించిన పీఎఫ్ శాఖ ఆర్టీసీ సమన్లు జారీ చేసింది. కార్మికులు హాజరుపట్టి నగదు పుస్తకాలతో వ్యక్తిగతంగా హాజరుకావాలని పేర్కొంది. 16 నెలలుగా పిఎఫ్ చెల్లించకపోవడం ఆర్టీసీ దివాళకోరుతనానికి నిదర్శమని ఆర్టీసీ యూనియన్ నాయకులు విమర్శిస్తున్నారు.

తిరుమలకొండపై స్వల్ప రద్దీ

తిరుమల, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదురోజుల నుంచి అటూఇటూ పెరిగిన భక్తుల రద్దీ మంగళవారం మోస్తరుగానే వుంది. మంగళవారం సాయంత్రం 6గంటలకు వైకుంఠం-2లో 15కంపార్టుమెంట్లు నిండి 5గంటలు సర్వదర్శం సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రం 6గంటలవరకు సుమారు 46,968వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. అర్ధరాత్రికి 62వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ప్రతి ఒక్కరికీ మహాలఘుదర్శనంలో స్వామివారిని దర్శించుకునేలా చూస్తున్నారు. భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం 3.04కోట్ల రూపాయలు చేకూరింది.

కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడం గగనమే!

- పనిచేయని సర్వర్లు.. ఎప్పుడూ మొరాయింపులే
- ఉన్న ఓట్లను పరిశీలించకుండానే తొలగింపు
- క్షేత్రస్థాయిలో కనిపించని తనిఖీలు



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల సవరణ, కొత్త ఓటర్ల నమోదు అస్తవ్యస్థంగా మారింది. క్షేత్రస్థాయిలో సిబ్బంది తనిఖీలు చేయకుండానే ఓట్లను తొలగించుకుంటూ పోతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఓటరు లిస్టులో ఉండి, స్థానికంగా అక్కడే ఉంటున్నవారికి ఇబ్బందులు తప్పడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించామని, ప్రతి ఇంటికి తిరిగి తనిఖీలు చేస్తున్నామంటూ పేర్కొంటున్నారు. కానీ ఫలితం మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. అర్హులైన వారి పేర్లను రాష్ట్ర వ్యాప్తంగా తొలగిస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది ఓటర్లు నమోదు చేసుకుంటున్నారు. నిర్లక్ష్యం కారణంగా ఓటర్లను తొలగించుకుంటూ పోతున్నారు. ప్రతి యేటా ఇదే సమస్యలు తప్పడం లేదు. ఒకేసారి ఒక నెంబర్‌రుతో ఓటరు ఐడి వస్తే, రెండుమూడు నెలలు తిరగకుండానే మరో నెంబరుతో ఓటరు తీసుకోవడంపై ఇబ్బందులు తప్పడం లేదు. చట్ట సభలకు తమతమ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి, దేశ పౌరునిగా గుర్తింపు ఉండటానికి అతి కీలకమైనది ఓటు హక్కు. ఈ ఓటు హక్కుకు ఓటరు కార్డు ఎంతో కీలకమైంది. కానీ ఈ ఓటు హక్కు విషయంలో తీవ్ర నిర్లక్ష్యం తాండవం చేస్తుంది. ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకోవడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన పాలనా యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యహరించడం వల్ల ఆశించిన ఫలితం రావడం లేదు. పైగా ప్రతి ఎన్నికల సమయంలోనూ ప్రజలు తమ పేర్లు ఓటర్ల జాబితాలో గల్లంతు కావడాన్ని ప్రస్తావిస్తున్నా... ఓటర్ల సవరణ సందర్భంగా అధికారులు పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేకపోవడం వల్ల లోటుపాట్లు సరిదిద్దడంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోవడంతో పరిస్థితిలో మార్పుకనబడటంలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఏర్పడుతుండగా జంటనగరాల్లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఓటర్ల సవరణలోనూ ఇదే లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓటర్ల సవరణ సంబంధించి ఒక్కోక్కసారి ఒక్కోవిధంగా సమస్యలు వస్తున్నాయి. పలు ప్రాంతాలలో మృతి చెందిన వారి ఓట్లు కనిపిస్తే, మరికొన్ని ప్రాంతాలలో బతికి ఉన్నవారి ఓట్లు కనిపించడం లేదు. మరికొన్ని సార్లు కాలనీలకు కాలనీలు గల్లంతు అవుతున్నాయి. ఒక ఇంట్లో ఇద్దరు ఓట్లు ఉంటే అందులో ఒకరిది గల్లంతులు అవుతుండగా, మరొకసారి ఇద్దరికి ఓట్లు కనిపించకుండా పోతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఓటర్ల సవరణ ఒక పద్ధతి ప్రకారం చేయడం లేదు. గడిచిన ఐదారు సంవత్సరాలుగా ఓటర్ల సవరణ ఎప్పుడూ చేసినా ఖచ్చితంగా చేశారన్న దాఖలాలులేవు. ప్రజలతోపాటు రాజకీయ నాయకుల నుంచి నిరసనలు వస్తూనే ఉన్నాయి. సవరణ చేస్తున్న ప్రతి సారి గగనంగా మారింది. ఎన్నికల ముందు రాజకీయ నాయకులు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ తరువాత దాన్ని పట్టించుకోరు. హైదరాబాద్ జిల్లాలో 41లక్షల మంది ఓటర్లు ఉండగా, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో 82లక్షల ఓటర్లు ఉన్నారు. 24 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 82,66,775 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 44,09,648 మంది, మహిళలు 38,55,813 ఉన్నారు. ఇక ఇతరులు 1314 మంది ఉన్నారు. ఇటీవల హైదరాబాద్ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల చేసిన ఓటర్ల సవరణ నిర్లక్ష్యంగా చేశారన్న ఆరోపణలు వెళ్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలకు పైగా ఓటర్ల పేర్లు గల్లంతైనట్లు తెలిసింది.

కొత్తగా ఓటరు నమోదు కష్టమే

తమ ఓటరు గల్లంతైందని కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని నిర్ణయించి ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి పూర్తి వివరాలు అందించిన తరువాత సర్వరు పనిచేయకపోవడమో, ఇతర సాంకేతిక సమస్యలంటూ చూపిస్తున్నాయి. ఎప్పుడు సర్వరు పనిచేస్తుందో తెలియడం లేదు. పాత ఓటర్లను తొలగిస్తున్న అధికారులు కొత్తగా పేరు నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదు.

జాతీయ మెడికల్ కమిషన్ బిల్లుపై పెల్లుబికిన నిరసన

తెలంగాణ-ఎపిలో ప్రైవేట్ ఆసుపత్రుల బంద్

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకురానున్న జాతీయ మెడికల్ కమిషన్ బిల్లుపై తెలుగు రాష్ట్రాలలో నిరసన పెల్లుబికింది. వైద్య వృత్తికి నష్టం కలిగించే ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలన్న డిమాండ్‌తో మంగళవారం ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు స్వచ్ఛందంగా వైద్య సేవలను నిలిపి వేశాయి. ప్రస్తుతం ఉన్న ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (ఐఎంఏ) స్థానంలో జాతీయ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు శుక్రవారం ఈ బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం ప్రవేశపెట్టడంతో వైద్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలు ఈ బిల్లును తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి జాతీయ మెడికల్ కమిషన్ బిల్లును నివేదిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్ లోక్‌సభలో తెలిపారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లోపు కమిటీ నివేదిక ఇవ్వాలని కోరతామని చెప్పారు. బిల్లును పార్లమెంటరీ స్లాండింగ్ కమిటీకి నివేదిస్తామని కేంద్ర మంత్రి ప్రకటించడంతో వైద్యులు ఆందోళన విరమించారు. కాగా, జాతీయ మెడికల్ కమిషన్ బిల్లుపై రాజ్యసభలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా రాజ్యసభలో స్పష్టం చేశారు. వైద్య వృత్తికి, దేశానికి ఈ బిల్లువల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు అంశంపై అఖిల భారత వైద్య సంఘంతో విస్తృతంగా చర్చించామనీ, బిల్లుపై వారి మనసులో ఉన్న సందేహాలను దూరం చేశామని చెప్పారు. వైద్య వృత్తికి, దేశానికి మేలు చేయనున్నందునే బిల్లును తీసుకు వస్తున్నామనీ, అఖిల భారతీయ వైద్య సంఘం చెప్పింది విన్నామనీ, మా అభిప్రాయాలను కూడా వారికి వివరించామని నడ్డా తెలిపారు.

ఎన్ఎంసితో వైద్య వృత్తిలో విలువలకు తిలోదకాలు: డా.నర్సింగారెడ్డి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకురాదలచిన జాతీయ మెడికల్ కమిషన్‌తో వైద్య వృత్తిలో విలువలకు తిలోదకాలు ఇచ్చినట్లేనని ఇండియన్ మెడికల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.నర్సింగారెడ్డి అన్నారు. ఇప్పటి వరకు వైద్యులతో ఎన్నికలు నిర్వహించి సంఘాన్ని ఏర్పాటు చేశామనీ, దీని స్థానంలో వైద్య వృత్తిని నిర్వీర్య పరిచేలా జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు ఉందని పేర్కొన్నారు. ఈ బిల్లులో గవర్నింగ్ బాడీ ఏర్పాటు మొదలుకుని వైద్య కళాశాలలకు అనుమతి ఇవ్వడం వంటి అన్ని అంశాలపై లోపాలలో కూడుకుని ఉందనీ, దీనిని వెంటనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పవన్ కల్యాణ్ మాటలకు నిలకడలేదు

- మొన్ననే తిట్టుకున్నారు, ఇప్పుడు పొగుడుకుంటున్నారు
- కెసిఆర్‌తో భేటీపై టి.జాక్ చైర్మన్ కోదండరామ్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొంటున్నారు



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: శత్రువులుగా వ్యవహరించిన సిఎం కెసిఆర్ పవన్ కల్యాణ్ ఇప్పుడు ఆప్తులయ్యారనీ, నిన్న మొన్నటిదాకా ఒకరికొకరు తిట్టుకుని ఇప్పుడు పొగుడుకుంటున్నారని తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొ.కోదండరామ్ అన్నారు. పవన్ కల్యాణ్ మాటలలో నిలకడలేదనీ, ఆయన తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా గురించి వాస్తవాలు తెలుసుకుని ఆ తరువాత మాట్లాడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మంగళవారం కోదండరాం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం చత్తీస్‌గడ్ నుంచి ఎక్కువ ధరకు ఎందుకు కొనుగోలు చేస్తున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యుత్ విషయంలో గతంతో పోలిస్తే ఎలాంటి మార్పు లేదనీ, నిరుడి కంటే ఈ సంవత్సరం విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ కొనుగోళ్లు పారదర్శకంగా ఉండాలనీ, రానున్న రోజుల్లో విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి వెళతాయని చెప్పారు. ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు విద్యుత్ కొంటున్నారంటే ఏదో మతలబు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్‌ను ఎక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నామనీ, దాని వలన రాష్ట్రంలో ఉత్పత్తి తగ్గిందన్నారు. మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్‌ను ఉపయోగించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం విద్యుత్ సరఫరాలో అనుసరిస్తున్న విధానం వల్ల రానున్న రోజులలో విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి వెళతాయన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల రాష్ట్రంలో భూగర్భ జలాలు పడిపోతాయన్నారు. అలాగే, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. చాలా చోట్ల ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణకు చెందిన నాలుగో తరగతి ఉద్యోగులను వెంటనే స్వరాష్ట్రానికి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 50 మార్కుల విధానాన్ని ఎత్తివేయాలనీ, టెట్ రాసిన ప్రతీ ఒక్కరికీ అవకాశం ఇవ్వాలని కోరారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకే కాదు, ప్రభుత్వానికి కూడా నష్టమేననీ, ఈ సొమ్ము ప్రభుత్వాల వద్ద ఉంటే సంక్షేమ పథకాలకు వాడుకోవచ్చన్నారు. పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాలు సీపీఎస్ విధానాన్ని అమలు చేయడం లేదనీ, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు సీపీఎస్ విధానాన్ని తొలగించడానికి అధ్యయనం చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1.2 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భద్రత లేని పీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

జాతీయ మెడికల్ కమిషన్ బిల్లుపై పెల్లుబికిన నిరసన

తెలంగాణ-ఎపిలో ప్రైవేట్ ఆసుపత్రుల బంద్

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకురానున్న జాతీయ మెడికల్ కమిషన్ బిల్లుపై తెలుగు రాష్ట్రాలలో నిరసన పెల్లుబికింది. వైద్య వృత్తికి నష్టం కలిగించే ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలన్న డిమాండ్‌తో మంగళవారం ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు స్వచ్ఛందంగా వైద్య సేవలను నిలిపి వేశాయి. ప్రస్తుతం ఉన్న ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (ఐఎంఏ) స్థానంలో జాతీయ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు శుక్రవారం ఈ బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం ప్రవేశపెట్టడంతో వైద్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలు ఈ బిల్లును తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి జాతీయ మెడికల్ కమిషన్ బిల్లును నివేదిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్ లోక్‌సభలో తెలిపారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లోపు కమిటీ నివేదిక ఇవ్వాలని కోరతామని చెప్పారు. బిల్లును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి నివేదిస్తామని కేంద్ర మంత్రి ప్రకటించడంతో వైద్యులు ఆందోళన విరమించారు. కాగా, జాతీయ మెడికల్ కమిషన్ బిల్లుపై రాజ్యసభలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా రాజ్యసభలో స్పష్టం చేశారు. వైద్య వృత్తికి, దేశానికి ఈ బిల్లువల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు అంశంపై అఖిల భారత వైద్య సంఘంతో విస్తృతంగా చర్చించామనీ, బిల్లుపై వారి మనసులో ఉన్న సందేహాలను దూరం చేశామని చెప్పారు. వైద్య వృత్తికి, దేశానికి మేలు చేయనున్నందునే బిల్లును తీసుకు వస్తున్నామనీ, అఖిల భారతీయ వైద్య సంఘం చెప్పింది విన్నామనీ, మా అభిప్రాయాలను కూడా వారికి వివరించామని నడ్డా తెలిపారు.

ఎన్ఎంసితో వైద్య వృత్తిలో విలువలకు తిలోదకాలు: డా.నర్సింగారెడ్డి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకురాదలచిన జాతీయ మెడికల్ కమిషన్‌తో వైద్య వృత్తిలో విలువలకు తిలోదకాలు ఇచ్చినట్లేనని ఇండియన్ మెడికల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.నర్సింగారెడ్డి అన్నారు. ఇప్పటి వరకు వైద్యులతో ఎన్నికలు నిర్వహించి సంఘాన్ని ఏర్పాటు చేశామనీ, దీని స్థానంలో వైద్య వృత్తిని నిర్వీర్య పరిచేలా జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు ఉందని పేర్కొన్నారు. ఈ బిల్లులో గవర్నింగ్ బాడీ ఏర్పాటు మొదలుకుని వైద్య కళాశాలలకు అనుమతి ఇవ్వడం వంటి అన్ని అంశాలపై లోపాలలో కూడుకుని ఉందనీ, దీనిని వెంటనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పిఎఫ్ జమ చేయని ఆర్టీసీ!

16 నెలలుగా రూ.400 కోట్లు బాకీ
సమన్లు పంపిన భవిష్య నిధి అధికారులు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: కార్మికుల భవిష్యనిధి ఖాతాల్లో జమ చేయాల్సిన సొమ్మును ఆర్టీసీ తన ఖజానాలో జమ చేసుకుంది. 16 నెలల సొమ్మును రూ.400.67 కోట్లను సంస్థ అవసరాలకు వినియోగించుకోంది. పిఎఫ్ అధికారులు తాజాగా సమన్లు జారీ చేయడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది. తెలంగాణలోని సుమారు 54 వేల మంది ఆర్టీసీ కార్మికుల నుంచి ఆర్టీసీ ప్రతినెల పీఎఫ్ వసూలు చేస్తుంది. దీనికి మరో అంతమొత్తాన్ని యాజమాన్యం కలపాలి. యాజమాన్య వాటాలో 8.33% కార్మికుల ఫించను పథకానికి చెల్లిస్తారు. మిగిలిన సొమ్మును కార్మికుల వాటాకు కలిపి పిఎఫ్‌కు జమ చేయాలి. ఈ మొత్తాన్ని ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేసి దానిలో జమ చేసే వెసులుబాటును పిఎఫ్ శాఖ ఆర్టీకి ఇచ్చింది. అయితే ఫించను పథకం సొమ్మును చెల్లిస్తున్నా..మిగిలిన మొత్తాన్ని ట్రస్ట్ ఖాతాల్లో జమ చేయకుండా సంస్థ అవసరాల కోసం వాడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీకల్లోతు అప్పుల్లో ఉన్నప్పుడు మొదలైన ఈ పద్దతి ఇటీవల కాలంలో ఆర్థికంగా ఆర్టీసీ కుదుటపడుతున్నా కొనసాగుతుండటం విశేషం. ట్రస్టు సొమ్ములో జమ కావటం లేదని గుర్తించిన పిఎఫ్ అధికారులు లేఖలు రాసినా ఆర్టీసీ పట్టునట్లుగానే వ్యవహరిస్తుంది. ఈ నేపథ్యంలో 2016 సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు జమ చేయాల్సిన రూ.400.67 కోట్లు ట్రస్టు ఖాతాలో జమ కాలేదని గుర్తించిన పీఎఫ్ శాఖ ఆర్టీసీ సమన్లు జారీ చేసింది. కార్మికులు హాజరుపట్టి నగదు పుస్తకాలతో వ్యక్తిగతంగా హాజరుకావాలని పేర్కొంది. 16 నెలలుగా పిఎఫ్ చెల్లించకపోవడం ఆర్టీసీ దివాళాకోరుతనానికి నిదర్శమని ఆర్టీసీ యూనియన్ నాయకులు విమర్శిస్తున్నారు.

తిరుమలకొండపై స్వల్ప రద్దీ

తిరుమల, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదురోజుల నుంచి అటూఇటూ పెరిగిన భక్తుల రద్దీ మంగళవారం మోస్తరుగానే వుంది. మంగళవారం సాయంత్రం 6గంటలకు వైకుంఠం-2లో 15కంపార్టుమెంట్లు నిండి 5గంటలు సర్వదర్శం సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రం 6గంటలవరకు సుమారు 46,968వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. అర్ధరాత్రికి 62వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ప్రతి ఒక్కరికీ మహాలఘుదర్శనంలో స్వామివారిని దర్శించుకునేలా చూస్తున్నారు. భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం 3.04కోట్ల రూపాయలు చేకూరింది.

కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడం గగనమే!

- పనిచేయని సర్వర్లు.. ఎప్పుడూ మొరాయింపులే
- ఉన్న ఓట్లను పరిశీలించకుండానే తొలగింపు
- క్షేత్రస్థాయిలో కనిపించని తనిఖీలు



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల సవరణ, కొత్త ఓటర్ల నమోదు అస్తవ్యస్థంగా మారింది. క్షేత్రస్థాయిలో సిబ్బంది తనిఖీలు చేయకుండానే ఓట్లను తొలగించుకుంటూ పోతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఓటరు లిస్టులో ఉండి, స్థానికంగా అక్కడే ఉంటున్నవారికి ఇబ్బందులు తప్పడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించామని, ప్రతి ఇంటికి తిరిగి తనిఖీలు చేస్తున్నామంటూ పేర్కొంటున్నారు. కానీ ఫలితం మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. అర్హులైన వారి పేర్లను రాష్ట్ర వ్యాప్తంగా తొలగిస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది ఓటర్లు నమోదు చేసుకుంటున్నారు. నిర్లక్ష్యం కారణంగా ఓటర్లను తొలగించుకుంటూ పోతున్నారు. ప్రతి యేటా ఇదే సమస్యలు తప్పడం లేదు. ఒకేసారి ఒక నెంబర్‌రుతో ఓటరు ఐడి వస్తే, రెండుమూడు నెలలు తిరగకుండానే మరో నెంబరుతో ఓటరు తీసుకోవడంపై ఇబ్బందులు తప్పడం లేదు. చట్ట సభలకు తమతమ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి, దేశ పౌరునిగా గుర్తింపు ఉండటానికి అతి కీలకమైనది ఓటు హక్కు. ఈ ఓటు హక్కుకు ఓటరు కార్డు ఎంతో కీలకమైంది. కానీ ఈ ఓటు హక్కు విషయంలో తీవ్ర నిర్లక్ష్యం తాండవం చేస్తుంది. ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకోవడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన పాలనా యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యహరించడం వల్ల ఆశించిన ఫలితం రావడం లేదు. పైగా ప్రతి ఎన్నికల సమయంలోనూ ప్రజలు తమ పేర్లు ఓటర్ల జాబితాలో గల్లంతు కావడాన్ని ప్రస్తావిస్తున్నా... ఓటర్ల సవరణ సందర్భంగా అధికారులు పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేకపోవడం వల్ల లోటుపాట్లు సరిదిద్దడంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోవడంతో పరిస్థితిలో మార్పుకనబడటంలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఏర్పడుతుండగా జంటనగరాల్లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఓటర్ల సవరణలోనూ ఇదే లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓటర్ల సవరణ సంబంధించి ఒక్కోక్కసారి ఒక్కోవిధంగా సమస్యలు వస్తున్నాయి. పలు ప్రాంతాలలో మృతి చెందిన వారి ఓట్లు కనిపిస్తే, మరికొన్ని ప్రాంతాలలో బతికి ఉన్నవారి ఓట్లు కనిపించడం లేదు. మరికొన్ని సార్లు కాలనీలకు కాలనీలు గల్లంతు అవుతున్నాయి. ఒక ఇంట్లో ఇద్దరు ఓట్లు ఉంటే అందులో ఒకరిది గల్లంతులు అవుతుండగా, మరొకసారి ఇద్దరికి ఓట్లు కనిపించకుండా పోతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఓటర్ల సవరణ ఒక పద్దతి ప్రకారం చేయడం లేదు. గడిచిన ఐదారు సంవత్సరాలుగా ఓటర్ల సవరణ ఎప్పుడూ చేసినా ఖచ్చితంగా చేశారన్న దాఖలాలులేవు. ప్రజలతోపాటు రాజకీయ నాయకుల నుంచి నిరసనలు వస్తూనే ఉన్నాయి. సవరణ చేస్తున్న ప్రతి సారి గగనంగా మారింది. ఎన్నికల ముందు రాజకీయ నాయకులు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ తరువాత దాన్ని పట్టించుకోరు. హైదరాబాద్ జిల్లాలో 41లక్షల మంది ఓటర్లు ఉండగా, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో 82లక్షల ఓటర్లు ఉన్నారు. 24 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 82,66,775 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 44,09,648 మంది, మహిళలు 38,55,813 ఉన్నారు. ఇక ఇతరులు 1314 మంది ఉన్నారు. ఇటీవల హైదరాబాద్ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల చేసిన ఓటర్ల సవరణ నిర్లక్ష్యంగా చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలకు పైగా ఓటర్ల పేర్లు గల్లంతైనట్లు తెలిసింది.

కొత్తగా ఓటరు నమోదు కష్టమే

తమ ఓటరు గల్లంతైందని కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని నిర్ణయించి ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి పూర్తి వివరాలు అందించిన తరువాత సర్వరు పనిచేయకపోవడమో, ఇతర సాంకేతిక సమస్యలంటూ చూపిస్తున్నాయి. ఎప్పుడు సర్వరు పనిచేస్తుందో తెలియడం లేదు. పాత ఓటర్లను తొలగిస్తున్న అధికారులు కొత్తగా పేరు నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదు.

ఏదీ అజమాయిషీ?

ఒక్కో క్రీడకు రెండు మూడు సంఘాలు
ఒలంపిక్ సంఘం గుర్తింపు లేని అసోషియేషన్లు బోలెడు
అయోమయానికి గురవుతున్న తల్లిదండ్రులు

హైదరాబాద్,జనవరి 2, ప్రభాతవార్త: వారు తలచుకుంటే నగరస్థాయిలో కూడా ప్రతిభ చాటలేని క్రీడాకారులను రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతారు. అంతటిస్థాయిలో తామే తీర్చిదిద్దుతామని తల్లిదండ్రుల ముందు గొప్పలు ప్రదర్శిస్తారు. కానీ సవాల్ ఎదురైప్పుడు సదరు క్రీడాకారుడు తామరాకుపై నీటిబొట్టులా జారిపోతారు. అప్పటిదాకా సాధించిన సర్టిఫికేట్లు ,మెడల్స్ దేనికీ పనికిరావనే విషయం అప్పటికి స్పష్టమౌతుంది. దాంతో చేసేదేమిలేక అటు తల్లిదండ్రులు ఇటు క్రీడాకారులు నివ్వెరపోయి ఉండిపోతారు. ఇలా పిల్లలను, తల్లిదండ్రులను మాయమాటలతో ముంచే వారు నగరంలో చాలామందే ఉన్నారు. క్రీడా ఏదైనా దానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. దానికంటూ ఓ అసోషియేషన్, కొందరు సభ్యులు ఉంటారు. కానీ నగరంలో చాలా అసోషియేషన్లకు ప్రత్యేక గుర్తింపు లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదో ఒక క్రీడా సంఘం ఏర్పాటు చేయడం, దానిపేరు మీద క్రీడలు నిర్వహించి డబ్బులు దండుకోవండం పరిపాటిగా మారింది. అయా అసోషియేషన్లపై అజమాయిషీ లేకపోవడం వల్లే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఒక్కో క్రీడకు సంభందించి ఒక్కో అసోషియేషన్ మాత్రమే ఉండేది. జిల్లాల్లో సంబంధిత క్రీడలకు అసోషియేషన్ వారే బాధ్యత వహించేవారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత చాలా అసోషియేషన్లు రెండుగా విడిపోయాయి. కొన్ని క్రీడలకు సంభందించి ఒలంపిక్ సంఘాల గుర్తింపు పొందిన రాష్ట్ర అసోసియేషనునకు అనుగుణంగా జిల్లా అసోషియేషన్లు నడవాలి. అయితే ప్రస్తుతం నగరంలో ఏగుర్తింపు లేకుండా రిజిస్టేషన్ చేయించుకొని అసోసియేషన్లు న్విహిస్తున్నట్లు సమాచారం. ఆ అసోషియేషన్‌ల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే వారిచ్చిన సర్టిఫికేట్లు,మెడల్స్ చెప్పుకోవడానికే తప్ప దేనికి ఉపయోగం లేదంటున్నారు క్రీడా నిఫుణులు. అలాంటి అసోషియేషన్లను నమ్మి మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు.

అయోమయంలో తల్లిదండ్రులు

ఒక్కో క్రీడకు సంభందించి రెండు మూడు సంఘాలు ఉండటంతో అసలు ఏఅసోషియేషన్ వారు క్రీడలు నిర్వహిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. అసలు అసోషియేషన్‌కు గుర్తింపు ఉన్నదీ లేనిదీ తెలియక క్రీడాకారుల తల్లిదండ్రులు గందరగోళానికి గురవుతున్నారు. కొందరు అసోషియేషన్లవారు ఇదే అదునుగా భావించి అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రీడాకారుల తల్లిదద్రులు మాత్రం ఏది అసలు అసోషియేషన్ అనే విషయం తెలయకు క్రీడలు నిర్వహించినా అక్కడ ఎంట్రీ ఫీజులు,ఖర్చులు చెల్లించి తమ పిల్లలను పోటీలకు పంపుతున్నారు. ఈఅసోషియేషన్లపై పూర్తి అజమాయిషీ లేకపోవడం వల్లనేఇలాంటి ఇబ్బందులకు గురవుతున్నారనీ, అధికారులు స్పందించి అసోషియేషన్లపై స్పష్టత తీసుకురావాలని క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడాకారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కార్పొరేట్ స్కూళ్లకు రాజమార్గం

- తిరుమలరావు కమిటీ నివేదిక పక్కదారి - ఫీజులు నిర్ణయించకుండా అడ్మిషన్లకు అనుమతులు
- పాత పద్ధతిలోనే లక్షల్లో డొనేషన్ల దండుకుంటున్న సంస్థలు - ప్రభుత్వ తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: నగరంలో కార్పొరేట్ స్కూళ్ల ఆగడాలకు ప్రభుత్వం కళ్లెం వేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశపడితే విద్యాశాఖ వారి ఆశలపై నీళ్లచల్లి పాతపద్దతిలోనే లక్షల రూపాయల ఫీజులు దండుకునేందుకు రాజమార్గం చూపించింది. ఇష్టానుసారంగా ఫీజుల వసూలపై వేసిన ప్రొఫెసర్ తిరుమలరావు కమిటీ నివేదికను పక్కపెట్టి అడ్మిషన్లు తీసుకోవచ్చని పేర్కొనడం చూస్తూంటే ప్రైవేటు సంస్థలకే ప్రభుత్వం వంతపాడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. అంతేగాకుండా ప్రతి ఏటా 10శాతం ఫీజులు పెంచుకోవాలని తిరుమల కమిటీ సూచించదని పేర్కొనడం మరింత దారుణమని, భవిష్యత్తులో పేద విద్యార్థులు ఉన్నత చదువులపై వెళ్లకుండా కుట్రలు చేస్తుందంటున్నారు.నగరంలో చిన్న,చిన్న ప్రైవేటు పాఠశాలల మినహాయిస్తే కార్పొరేట్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పాఠశాల్లో ఎల్‌కేజీ, యూకేజీ, ఒకటో తరగతి ప్రవేశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ఈవిషయం అదికారులతో సహా అందరికి తెలిసిందే. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ప్రీప్రైమరీ అడ్మిషన్ల వ్యవహారంలో దారుణ.ప్రైవేటు పాఠశాల్లో ప్రాథమిక స్ధాయిలోనే ఫీజులను నియంత్రించకపోతే తర్వాత సాధ్యంకాదనే వాదనలు వినిపిస్తున్నాయి. మహానగరంలో చిన్నారుల ప్రవేశాలకు డొనేషన్ల రూపంలో రూ.2 లక్షల డిమాండ్ చేస్తున్నారు.మంగళవారం నుంచే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్లితే అదిరిపోయేలా ఫీజుల వివరాలు చెబుతున్నారు. డొనేషన్, నెలవారీగా ఫీజు, పుస్తకాలకు, మెటిరియల్‌కు, రవాణా చార్జీలు, పరీక్ష ఫీజులు కలిపితే ఎల్‌కేజీ విద్యార్థికి జూబ్లీహిల్స్‌లో ఉన్న ఒకార్పొరేట్ స్కూళ్లలో రూ.3లక్షలవరకు చెల్లించాలని యాజమాన్యం చెప్పినట్లు స్దానిక వ్యాపారి వెల్లడించారు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో స్కూళ్లల్లో ఫీజులు ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు.నేటి నుంచి 8వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఆ తర్వాత 9, 10 తేదీలలో హెడ్మాష్టర్, ప్రిన్సిపాల్ ద్వారా దరఖాస్తుల పరిశీలన జరపాలన్నారు. 11వ తేదీన పాఠశాల పరిధిలో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసి 12వ తేదీన ప్రవేశాలకు అర్హులైన వారి జాబితా ప్రదర్శించాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటో నుంచి ఆశగా చూస్తున్న ఫీజుల నియంత్రన ఆంశం ఈవిద్యాసంవత్సరంలో అమలయ్యేది ఉత్తమాటలేనని తేలిపోయింది.ఎంతో హడావుడిగా ప్రభుత్వం తిరుమలరావు కమిటీ సూచనల మేరకు ఏస్దాయిలో ఫీజులు తీసుకోవాలో కమిటీ నివేదికను పరిశీలించి చెబుతామని పేరొ్కనవి అమలు కానీ విషయమేని తేలిపోయింది.ఇప్పటికే పలు కార్పొరేట్ స్కూళ్ల ప్రవేశాలు షూరు కావడంతో తిరుమల కమిట నివేదిక విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టడానికేనని విషయమని పలువురు విమర్శిస్తున్నారు.

వార్త

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.

-నెహ్రూ

ఆత్మరక్షణలో పాకిస్థాన్

కొంత కాలం కొందరిని మోసం చేయవచ్చు. అందరిని కొంత కాలం మోసం చేయవచ్చు. కానీ ఎల్లకాలం అందరినీ మోసం చేయడం అనేది సాధ్యమయ్యేపనికాదు. కొంతకాలం వాస్తవాలు కప్పిపెట్టి దగా చేసేందుకు ప్రయత్నం చేసినా అది తాత్కాలికమే. ఏనాటికైనా అది బయటపడక తప్పదు. పాకిస్థాన్ విషయంలో అమెరికాకు అదే జరిగింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ బయటకు కపట నాటకాలు ఆడుతూ పాకిస్థాన్ చేస్తున్నమోసాన్ని ఎట్టకేలకు అమెరికన్లు గుర్తించారు. ఈ విషయంలో భారత్ ఎన్నోసార్లు అమెరికా అధినేతలను హెచ్చరించినా అంతగా పట్టించుకున్న దాఖలాలు కన్పించలేదు. పాక్ ఉగ్రవాద స్థావరాలకు స్వర్గధామంగా మారిందనేఅంశాన్ని భారత్ పలుమార్లు అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన ఆధారాలతో సహా వెల్లడించింది. అయినా భారత్ వాదనకు మద్దతు లభించలేదు. ఒకటి రెండేళ్లుకాదు దాదాపు ఏడు దశాబ్దాలకుపైగా ఇది జరుగుతూనే ఉన్నది. ఇన్నాళ్లకు, ఇన్నేళ్లకయినా అమెరికా అధినేతలు జరుగుతున్న వాస్తవాన్ని గుర్తించారు. స్వయంగా అమెరికా అధ్యక్షుడే ఈ విషయాన్ని బయటపెడుతూ ఇంతకాలం తాము అందిస్తున్న కోట్లాది డాలర్లను ఉగ్రవాద సంస్థలను పెంచిపోషించడానికి ఉపయోగిస్తున్నారనే విషయాన్ని గుర్తించామని పాకిస్థాన్‌కు చేస్తున్న సహాయాన్ని ఆపివేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రకటించడంతో ఒక్కసారిగా పాకిస్థాన్ నెత్తిన పిడుగు పడ్డట్టు అయింది. ఇప్పుడే కాదు అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు తీసుకున్నతర్వాత ఇదే అంశంపై పలుమార్లు సలహాల రూపంలో సూచిస్తూ హెచ్చరించినా పాక్ తీరులో మార్పురాలేదు. ఇప్పుడు నేరుగా ఆయన పాకిస్థాన్‌పై ఎక్కుపెట్టారు.

వాస్తవంగా రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత ఆసియాలోని రెండు నిరుపేద దేశాలకు అమెరికా తనవంతు సహాయం అందించాలని ముందుకు వచ్చింది. అందులో లాభనష్టాలను కూడా బేరీజు వేసుకొని పాకిస్థాన్‌కు సహాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నది. నిధుల సహాయమే కాదు సైనిక శిక్షణ, సామాగ్రి కేటాయింపు, నిఘాసేవలు, తదితర సహాయాలు అన్నింటిని1945 నుంచే ప్రారంభించారు. ఆ తర్వాత అమెరికా పాకిస్థాన్ మధ్య 1954లో రక్షణ సహకార ఒప్పందం కుదిరింది. పదేళ్లలో దాదాపు యాభై కోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని డెబ్భైకోట్ల డాలర్ల సైనిక సహాయాన్ని అమెరికా అందించింది. ఈ ఆర్థిక సహాయాన్ని మరోకపక్క సైనిక శిక్షణతదితర కార్యక్రమాలను ఉపయోగించుకొని పాకిస్థాన్అన్నిరంగాల్లో బలపడేందుకు శక్తిమేరకు ప్రయత్నం చేసింది. అందులో చాలా వరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు. అయితే రెండుమూడు సందర్భాల్లో తాత్కాలికంగా ఈ సహాయాన్ని అమెరికా ఆపినా ఆ తర్వాత కొనసాగించింది. భారతదేశం పోఖ్రాన్‌లో జరిపిన అణుపరీక్షలతో ఒత్తిడికి గురైన పాకిస్థాన్ తాము కూడా అణ్వాయుధాలను సమకూర్చుకునే ఎత్తుగడలను ప్రారంభించింది. రహస్యంగా యురేనియం శుద్ధి కేంద్రాన్ని పాక్ నిర్మిస్తున్నదని గుర్తించిన అమెరికా 1979లో తాము అందిస్తున్న సహాయాన్ని మరోకసారి నిలిపివేసింది. అప్పటికే ఉన్న ఉగ్రవాదసంస్థలు ఈ చర్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మక్కాలో గ్రాండ్‌మాస్క్‌పై దాడిలో అమెరికాపాత్ర కూడా ఉందన్న వార్తలతో ఇస్లామాబాద్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాన్ని దహనం చేశారు. దీంతో ఇరుదేశాలబంధం ముగిసిపోయిందనుకున్నా ఏదో ఒకరూపంలో సహాయసహకారాలు అమెరికా అందిస్తూనే ఉన్నది. కానీ 1980 నుండి సహాయాన్ని తగ్గించడం ప్రారంభించింది. 1998లో మరింత కోత విధించారు. అమెరికా సోవియెట్ దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత ఈ విషయంలో శ్రద్ధ తగ్గిపోయిందని చెప్పొచ్చు. కానీ 2001 సెప్టెంబరులో అమెరికాపై ఉగ్రవాదులదాడి తర్వాతఆఫ్ఘనిస్థాన్‌లో ఆల్‌ఖైదా తాలిబన్లను నియంత్రించడం కోసం మళ్లీ అమెరికా పాకిస్థాన్‌కు చేయూతనిస్తూ సైనికసహాయం పెద్దఎత్తునే అందించింది. దాంతో తాలిబన్, ఆల్‌ఖైదాలపై అమెరికావిజయం సాధించినా ఉగ్రవాదులు తరచుగా దాడులు కొనసాగిస్తూనే వచ్చారు. దీంతో అమెరికన్ నిఘా విభాగాలు ఇచ్చిన నివేదికలతో కొంత మార్పువచ్చింది. పాకిస్థాన్ రహస్యంగా ఈ ఉగ్రవాదులకు సహకరిస్తుందనే అనుమానం ఈ నిఘా విభాగాల నివేదికలతో మరింత బలపడింది. ఇక దీనికితోడు అబుదాబాద్‌లో ఒక ఇంటిలో అత్యంత రహస్యంగా తలదాచుకున్న ఆల్‌ఖైదా అగ్రనేత ఒసామా బిన్ లాడెన్‌నుపకడ్బందీ ప్రణాళికతో అమెరికా మట్టుపెట్టింది. పాకిస్థాన్‌లో రహస్యంగా తలదాచుకున్న బిన్ లాడెన్‌ను ఆ ప్రభుత్వానికి తెలియకుండా ఆ దేశపు నిఘా విభాగాల అంచనాలకు అందకుండా అమెరికన్లు లాడెన్‌ను మట్టుపెట్టడానికి పన్నిన వ్యూహానికి ప్రపంచవ్యాప్తంగా మద్దతు లభించింది. మరోకపక్క భారత్, అమెరికా మధ్య దౌత్యసంబంధాలు మరింత బలపడడం రెండు దేశాల మధ్య అణు ఒప్పందాలు కుదరడంతో పాకిస్థాన్ క్రమేపీ చైనా వైపు మొగ్గుచూపడం ప్రారంభించింది.

ఏదిఏమైనా ట్రంప్ హెచ్చరికలతో పాకిస్థాన్ ఆత్మ రక్షణలో పడినట్టే చెప్పొచ్చు. పాక్ విదేశాంగ మంత్రి కవాజా ఆసిఫ్ ప్రధాని షాహిద్ అబ్బాసీతో అత్యవసరంగా సమావేశం అయ్యారు. తమ వాదనను ప్రపంచానికి వినిపించేందుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. అయితే అమెరికా అందిస్తున్న ఆర్థిక, సైనిక సహాయం అర్ధంతరంగా నిలిపివేస్తే పాకిస్థాన్ ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుంది. ఇప్పటికే అందిం చాల్సిన 1627.87కోట్ల ఆర్థికసహాయాన్ని అమెరికా పెండింగ్‌లో పెట్టడమే కాక దీన్ని పూర్తిగా రద్దు చేస్తామనే అమెరికా సంకేతాలు పాకిస్థాన్‌ను ఆత్మరక్షణలో పడేస్తున్నాయి.

"భావ వ్యక్తీకరణలో భాష ఎప్పుడూ అడ్డంకి కావద్దు. వ్యక్తీకరించే భాష సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలి."



ప్రధాన మంత్రి నరేంద్రమోడి

"సీమాంతర ఉగ్రవాదం, ఆపేంతవరకు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడే ప్రసక్తి లేదు."



కేంద్ర విదేశాంగశాఖ మంత్రి సుష్మాస్వరాజ్

ప్రజావాక్కు



విద్యాశాఖ దృష్టి సారించాలి

తెలంగాణలోని పట్టణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు ఎనిమిది నుంచి పదేళ్లపాటు ఒకే చోట పాతుకుపోయి ఉన్నారు. విధులు సక్రమంగా నిర్వహిస్తూ, విద్యా పరిమళాలను వెదజల్లే ఉపాధ్యాయులు ఎన్నాళ్లపాటు ఒకే పాఠశాలలో పనిచేసినా పర్వాలేదు. పాఠశాల నిధులను దుర్వినియోగపరుస్తూ జూనియర్ టీచర్లపై పెత్తనం చెలాయిస్తూ, పాఠాలు బోధించక బలాదూర్‌గా తిరుగుతున్న ఉపాధ్యాయులను బదిలీ చేయకుండా ఉంచడంసరికాదు. విద్యాశాఖ దీన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు. ఏకొన్ని స్కూళ్లను నిశితంగా పరిశీలించినా పరిస్థితి స్పష్టమైపోతుంది. అధికారులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలి. వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి.

జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

కొత్త చట్టంతో డిపాజిట్లలో మార్పులు

మధ్యతరగతి వర్గం, విశ్రాంత ఉద్యోగులు తమ ఆదాయంలో కొంత భాగం పొదుపు చేసి బ్యాంకుల్లో డిపాజిట్లు చేసుకోవడం రివాజు. అయితే ఈ వర్గం వారి ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ పేరిట కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న కొత్త చట్టం ఉండబోతోందన్న కథనాలను పత్రికలలో చదివి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇదివరకు బ్యాంకులు దివాలా తీస్తే డిపాజిటర్లకు 15 రోజులలోపు లక్ష రూపాయల వరకు బీమా రూపంలో రుసుం లభించేది. అయితే కొత్త చట్టం ప్రకారం బ్యాంకులు దివాల తీస్తే మొత్తం డిపాజిట్ కోల్పోక తప్పదని తెలుస్తోంది. బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లకు ఇప్పటివరకు లభిస్తున్న గ్యారంటీని ఇక మీదట కొత్తచట్టం ప్రకారం రిజర్వుబ్యాంకు ఉపసంహరించుకోబోతోంది. అంటే ఇకమీదట ప్రైవేట్ బ్యాంకులతోపాటు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వుండే డిపాజిట్లకు కూడా ఎలాంటి భరోసా ఉండదన్న మాట! ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ఈ విధమైన ప్రజావ్యతిరేక చట్టాలతో ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేయడం మంచిదికాదు.

సి.ప్రతాప్, శ్రీకాకుళం

గుజరాత్‌లో దెబ్బతిన్న బిజెపి

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అనేక స్థానాలలో ఓటమి పాలయింది. సాక్షాత్తు ప్రధాన మంత్రి సొంత ఊరిలో సైతం ఆ పార్టీ ఓటమిని చవి చూసింది. 150 స్థానాల్లో గెలుస్తున్నామని చెప్పిన వారు కనీసం 100 స్థానాల్లో అయినా గెలువలేకపోయారు. చావు తప్పి కన్నులొట్ట బోయినట్టుగా 99 స్థానాల్లో గెలిచినది ఓట్లు చీలకుండా ఉండి ఉంటే బిజెపికి ఆ మాత్రం స్థానాలు కూడా దక్కి ఉండేవి కావు. అధికార పగ్గాలను చేపట్టగలిగేది కాదు. అయితే మెజార్టీ తగ్గటానికి గల కారణాలు ఏమిటోనని బిజెపి నాయకులు ఆలోచించడం లేదు.

ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

కలుషితమవుతున్న వాగు జలాలు

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో ఉన్న అనేక రైస్ మిల్లుల నుండి వెలువడే వ్యర్థజలాలను చిత్రపరక వాగులోనికి మళ్లించి తద్వారా వాగు జలాలను కలుషితం చేస్తున్న జిల్లా యంత్రాంగం నిర్లిప్తధోరణి అవలంభిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా రైస్ బాయిల్డ్ చేసిన వ్యర్థజలాలను పైపులైన్లతో వాగులలోనికి అనధికారికంగా మళ్లించడం వలన వాగులోని నీరు కలుషితం కావడంతోపాటు భూమిలోనికిఇంకి పరిసరప్రాంతాలలోని బావులు, బోర్లలోని నీరు తాగలేనిపరిస్థితి నెలకొంది. వందలాది మూగ జీవులు వాగులోని వ్యర్థజలాలను తాగి మృత్యువాతపడుతున్నా యి. అసలే ఫ్లోరైడ్‌తో నిండివున్న ఈ జలాలు మరింత కలుషితం అవడంవలన ప్రజలకు తీవ్రఅనారోగ్యం కలుగచేస్తున్నాయి. పర్యావరణ నిబంధనలప్రకారం మిల్లులో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసి రైస్‌బాయిల్డ్ జలాలను భూమిలోనికి పంపించాలి కాని పర్యవేక్షణ లోపం కారణంగా ఈ నిబంధనలు ఎక్కడాఅమలు కావడంలేదు.

సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

రహదారులను అభివృద్ధిపరచాలి

రోడ్లపై బాధ్యతారహితంగా వాహనాలను నడుపుతూ, దారిన పోయేవారి ప్రాణాలు తీయడం ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయింది. ట్రాఫిక్ సిగ్నల్స్ ఖాతరు చేయకపోవడం, రాంగ్‌రూట్లలో ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, స్పీడ్ లిమిట్స్‌ను అతిక్రమించడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వంటి కారణాల వలన ప్రతిరోజు వేలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నందున కూడా ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో రెండేళ్లుగా పార్లమెంట్ ఆమోదంకోసం ఎదురుచూస్తున్న రాడ్‌సేఫ్టీ బిల్లుపై అన్ని రాజకీయపక్షాలు మద్దతుప్రకటించాలి. ప్రభుత్వం పన్నెండువేల కోట్ల వ్యయంతో రహదారులను అభివృద్ధి చేసే ప్రణాళికను సత్వరం అమలు చేయాలి. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపేవారికి కఠిన శిక్షలుపడాలి.

ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

జనం మేల్కోవాలి

మనుధర్మం మళ్లీ అధర్మాన్ని మోసుకుంటూ నెమ్మదిగా అడుగులు వేస్తోంది. సమాజంలో స్థానం సంపాదించాలని వెంపర్లాడుతోంది. పూర్వం రాజ్యాధినేతలు దానిని ఆదరిస్తూ, ఉదారంగా అపారమైన ధనరాశుల్ని దానం చేస్తూ పోషించేవారు. నేడు రాజ్యాలు పోయాయి. రాజులు పోయారు. మరలా మన ప్రభుత్వాలు పాలకులు దానిని చిగురింపచేయ ప్రయత్నిస్తున్నారు. ప్రజాసంక్షేమాన్ని పక్కన పెట్టి, నిత్యం యాగాలు, పూజల పేరుతో ధర్మం పేరిట ఎంతో ప్రజాధనాన్ని బుగ్గిపాలు చేస్తున్నారు. దీనితో భవిష్యత్తు పెను ప్రమాదంలో పడింది. ఇటువంటి వినాశకర చర్యలను అందరూ ప్రతిఘటించాలి. ప్రజలధనం వృధా కాకుండా కాపాడుకోవాలి.

బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విద్యా ప్రామాణికత అమ్మభాషకు ప్రాణం



జయసూర్య

పద్దెనిమిది వందల ఆరు లో మద్రాస్‌లో తెలుగు ముద్రణాలయం ఆవిర్భవించడంతో క్రమేపీ బోధనా మాధ్యమంగా ఆంగ్ల విద్య ఉన్నప్పటికీ తెలుగు పాఠ్యగ్రంథాలు వెలుగు చూసాయి. గురజాడ, గిడుగు, కందుకూరి వంటి సంస్కరణవేత్తలు భాషను ఆయుధంగా స్వీకరించారు. సనాతన సంప్రదాయ గ్రాంథిక భాషా ధోరణులపై తిరుగుబాటు కొనసాగింది. దేశ భాషలలో విద్యాబోధనకు ప్రోత్సాహకరంగా పాఠ్యప్రణాళికలలో మార్పులుచోటు చేసుకొన్నాయి. పంచకావ్యాలు, తర్కవ్యాకరణాదుల గ్రాంథికానికి పరిమితం కాకుండా చరిత్ర, భూగోళం, ప్రకృతి భౌతిక శాస్త్రాలు, వచన సారస్వత ప్రక్రియలు ప్రవేశించాయి. 1820 నాటికి ఉపయుక్త గ్రంథకరణ దేశభాషా సభ తెలుగులో పాఠ్యగ్రంథాలలో వచన రచనకు నడుం కట్టింది. నాడు ఉపయోగించిన శిష్ట వ్యావహారికం వాడుకభాషగా రూపురేఖ లు దిద్దుకొని గ్రాంథిక వాదపు సంకెళ్లు తెంచుకొని, జనసామాన్య భాషగా అవతరించడానికి వ్యవహారిక భాషోద్యమం ఆవశ్యకంగా అవతరించింది. ఆంగ్లంలోని ప్రత్యక్ష విధాన విద్యాబోధన, విజ్ఞాన సముపార్జనకు అధునాతన శిష్ట వ్యావహారికమే ఆవశ్యకమని గిడుగు, మహోద్యమం చేపట్టవలసి వచ్చింది. 1897నాటికి గిడుగు ప్రకటించిన 'ఆంధ్ర పండిత భిషక్కుల భాషా భేషజం' వ్యావహారిక భాషా మహోద్యమానికి దారి చూపింది. 1919లో కందుకూరి అధ్యక్షునిగా గిడుగు కార్యదర్శిగా వర్తమాన ఆంధ్రభాషా ప్రవర్తక సమాజం గ్రాంథిక వాదులకు గొడ్డలి పెట్టయింది. గిడుగు ప్రచురించిన 'గద్య చింతామణి' పండిత వాదనలకు గండి కొట్టింది. ఒక్క పద్యకావ్యాలలో తప్ప తెలుగు వాడుక భాషగా క్రమేపీ, శతాబ్దం క్రితం తేటతెనుగు తేనెలొలుకు పదజాలంతో జనభాషగా, పత్రికా భాషగా విలసిల్లుతోంది.

గ్రాంథిక భాష, ప్రాచీన విలువలతో నాటి విశ్వవిద్యాలయాల్లో ప్రాచీన పాఠ్యగ్రంథాలలోకూడా తొలుత తలదాచుకొన్నా, జీవన విధానం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆంగ్లాధి పత్యానికి క్రమేపీ తెలుగు తలవంచక తప్పలేదు. తల్లి భాషతలపు లు లేని పరాయి పాలనాధిపత్యం వలన తెలుగువంటి దేశీయ భాషలకు ఊపిరిసల పని దాస్యం అనుభవించక తప్పలేదు. ఒకానొ క కాలంలోశాసన, తాళపత్ర భాష ప్రాకృతం, సంస్కృతం, ఆధుని క కాలంలో ఆంగ్ల ప్రభావం శృతి మించటంతో ప్రపంచవ్యాప్తంగా సుమారు 18 కోట్ల తెలుగు మాట్లాడే సంఖ్యాబలం 21వ శతాబ్దం ప్రస్తుతస్థితిగతులలో భాషఅంతరించే విపత్కరం ఎదుర్కొంటోంది.

అమ్మఒడి -బడిబాటతో భాష సజీవం

మాతృభాష తెలుగు, జీవద్భాషగా వెలుగు ప్రసరింపచేసే కార్యాచరణకు భాషాభివృద్ధి దిశలో అడుగులు పడాలి. ప్రపంచ తెలుగు మహాసభలలో తెలంగాణ ప్రభుత్వం సాహితీవేత్తలు తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక ప్రాచీన, ఆధునిక అంశాలను వెలుగులోకి తీసుకురావడం వరకు కృత, కృత్యతసాధించారు. కాని భాషాశాస్త్రం గురించి అంతగాపట్టించుకోలేదు. సంప్రదాయ సాహిత్యానికి సంబంధించిన పద్యానికి, అవధానం వంటి విశిష్ట ప్రక్రియలకు పట్టం కట్టడం అభినందనీయం. కాని గ్రాంథిక పరిష్వంగం నుంచి బయట పడిన వ్యవహారిక భాషకు సాహిత్యం ఎంత ప్రధానమో, భాషాభివృద్ధి అంతకంటే ముఖ్యం. పత్రికలు, ప్రసార మాధ్యమాలలో తెలుగు భాష వినియోగ తీరుతెన్నులపైవిస్తృతరీతిలో శాస్త్రవేత్తల చర్చలు భాషను వికసింపచేయాలి. పద్యం, శ్రావ్యంగా వినసొంపుగా ఉన్నా, అందరికీ అర్థంకాదు. రాసేభాషకు, మాట్లాడే యాస పలుకుబడికి వ్యత్యాసం వుంది. సులభ గ్రామ్యమైన పదాల పలుకుబడి, విపరీత పరభాషల సంసర్గం లేకుండా ప్రచారంలోకి రావాలంటే ప్రాథమిక విద్యాస్థాయిలో అమ్మఒడి తరువాత బడిబాట చదువులో సరళమైన పద్యాలతో పాటు వచన సాహితీ రీతులు, తల్లి భాషను వికసింప చేయాలి. ఒకప్పుడు పండిత భాషగా విలసిల్లిన ప్రాచీన ప్రతిభాప్రక్రియలను గౌరవించవలసినదే. కాలంతోపాటు సామాజిక జీవన శైలితో భాష కూడా మాట్లాడటం, రాయడం ఇతర దైనందిన వినియోగంలో మార్పు చెందటం సహజపరిణామం.

తెలుగులో సంస్కృతం, ఉర్దూ, ఆంగ్లం ఇతర భాషల సంసర్గంతో ఆ భాష సుసంపన్నమైంది. ఆంగ్ల ప్రభావం జీవన విధానంలో వచ్చిన పరాయీకరణ, ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో మాతృభాషలు మరుగునపడే ప్రమాదం తలెత్తింది. దేశానికి స్వాతంత్ర్యం సాధించే దిశలో నాడు స్వదేశీ ఉద్యమం ప్రాధాన్యత పొందినట్టే ప్రస్తుతం దేశీయ భాషలను రక్షించుకోవలసిన లేదా బతికించుకోవలసిన అగత్యం తలెత్తింది. సంస్కృతి, తెలుగు ఆవిర్భావానికి ప్రాణం పోసినా, ఆంగ్లం బతుకు తెరువు విద్యావిధానానికి జీవం అందించినా మాతృభాష తెలుగును నిర్జీవం చేసే దుస్థితి నుంచి రక్షించుకోవడం తక్షణ కర్తవ్యంగా చేపట్టాలి. తెలుగు సాహిత్యాన్ని రాజాశ్రయపు కౌగిళ్లలోంచి ముక్తి కలిగించిన సత్కవులు, ద్విపద, యక్షగానం ఇతర దేశికవితా మార్గాలలో ఇతర భక్తితత్వ మధుర ఫలాలను సామాన్య జనావళికి అందించిన వేల సంవత్సరాల నాటి కవితా వైభవానికి శిరస్సువంచి ప్రణమిల్లవలసినదే.

ప్రభుత్వపరంగా భాషా సాధికారత

అమ్మపాలు, తేనెలొలికే జోలపాట కారణంగానే పోతన, అన్నమయ్య, రామదాసు, త్యాగయ్య తెలుగు వెలుగుల కీర్తిపంటగా అజరామరమైనసంగీత, సాహితీ మాధుర్యసంపదను భారతావనికి అందించారు. 1824లో సి.పి బ్రౌన్ తన వేమన పద్యాల ఆంగ్ల తర్జుమా గ్రంథపీఠికలో నాటి బ్రిటిష్ దొరలవాడుకగా తెలంగాణ అనే మాట తెలుగుల ప్రాంతంగా అదే దృష్టిలో ప్రస్తావించారు. మాతృభాషా వ్యామోహం లేని ప్రాచీన కాలం క్రీ.శ 902 నాటి పంపన మహాకవి ఆంధ్రావనిలో పుట్టి తెలంగాణ నివాసిగా కన్నడ ప్రప్రథమ మహాకవిగా విలసిల్లాడు. ఇక త్యాగయ్య సంగీత మాధుర్యాన్ని తమిళనాడు తమదిగా, పట్టంకట్టి ఆరాధిస్తోంది. స్వాతంత్ర్యానంతరం భాషా సంయుక్త రాష్ట్రాల ఆవిర్భావంతో ప్రాంతీయ, మాండలిక ప్రాతిపది కన అపరిమిత భాషాభిమానం రాజకీయరంగా తలఎత్తింది. కాని తల్లి భాషను సజీవం చేసుకోవాలనే చిత్తశుద్ధి కనుమరుగైంది. తొలితెలుగు వెలుగులు ప్రభవింపచేసిన ప్రాచీన మహోన్నతకు కారణం, పంపన సోదరుడు జినవల్లభుని కురిక్యాలశిలా శాసనంలోని తెలుగు కందపద్యాలే ఆధారం. కేంద్రప్రభుత్వం 1969 జూలై17న భారతీయ భాషాసంస్థను మైసూర్‌లో స్థాపించింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూలులో పేర్కొన్నట్టుగా, స్వదేశీ భాషల పరిరక్షణ, పరిశోధనలకు అది ముఖ్యకేంద్రం. ప్రాచీన భాష కి సంబంధించిన ప్రోత్సాహ అంశాలు ఈ సంస్థ నిర్వహిస్తుంది. తమిళం, తెలుగు, కన్నడ, మళయాళ భాషలకుప్రాచీన హోదా కల్పించింది. సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్సీ ఆఫ్ క్లాసికల్ లాంగ్వేజస్' సంబంధిత కన్నడ కేంద్రాన్ని మైసూర్‌లో నెలకొల్పి, కన్నడ భాషాభివృద్ధికి ఆ కేంద్రం ద్వారా కన్నడ ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతీ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రూ. 2.4 కోట్ల నిధులు విడుదల చేస్తోంది. ఆ కేంద్రాన్ని నెలకొల్పవలసినదిగా కేంద్రాన్ని కోరు తూ ఆంధ్ర, తెలంగాణరెండు ప్రభుత్వాలు దరఖాస్తు చేసాయి. ఇరు రాష్ట్రప్రభుత్వాలు వివాదరహితంగా ఒక నిర్ణయం తీసుకోవ లసి వుంది. భాషా పరిశోధకులకు ఉద్యోగప్రోత్సాహాలు, ఆధునిక భాషల నిఘంటువుల రూపకల్పన, భాషావేత్తలకు నగదు పురస్కారాలు, పురాతన గ్రంథాలు తాళపత్ర సంపదను భవిష్యత్తు తరాలకు అర్థమయ్యే రీతిలో తర్జుమాలువంటి తెలుగుభాషాభివృద్ధిలో తెలుగు, వెనుకబడి వుంది. తెలంగాణ ప్రభుత్వ ప్రపంచ తెలుగు మహాసభలు, సమీప భవిష్యత్తులో తెలుగుకు పాఠ్యమాధ్యమం, పత్రికలు మరింత ప్రామాణిక సుసంపన్నత సాధించే దిశలో సాధికారితంగా స్ఫూర్తివంతమైన సత్కృషికి జీవం అందించినప్పుడే తెలుగు బతుకుతుంది. ❒

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

స్త్రీవాద కలికితురాయి సావిత్రిబాయి పూలే

ఎస్. అనిల్

ఎందరో మహానుభావులు అందరికి వందనాలు.. భారతజాతి చరిత్రలో స్త్రీవాద కలికితురాయి మన సావిత్రిబాయిపూలే. అంటరాని కులాలను, మహిళలను అతి దుర్మార్గంగా హింసించిన ఆనాటి గంజాయివనం లాంటి సమాజంలో మహిళారక్షణకు, వారి అభ్యుదయానికి తులసి మొక్క లా ఉదయించిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయిపూలే. మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని నయాగావ్‌లో జనవరి 3వ తేదీ 1831న సావిత్రిబాయి జన్మించారు. సావిత్రిబాయి పూలే తల్లిదండ్రులు లక్ష్మీబాయి, ఖండోజి నేవసేపాటిల్. 1840వ సంవత్సరంలో 13ఏళ్ల జ్యోతిరావుపూలేతో సావిత్రిబాయి పూలేకు వివాహం జరిగింది. అప్పుడు ఈమెకు 9ఏళ్ల వయస్సు. జ్యోతిరావుపూలే తల్లి తన చిన్నతనంలోనే మరణించడం వల్ల తన బంధులలో ఒకరైన సుగుణబాయి వద్ద పెరిగాడు. సావిత్రిబాయి, జ్యోతిరావుల వివాహంలో సుగుణబాయి పాత్ర ఉన్నతం.

మన దేశాన్ని బ్రిటిష్‌వారు పరిపాలిస్తున్న సమయంలో సమాజంలోని స్త్రీలను అణచివేస్తున్న కాలంలో మహిళా అభ్యుదయానికి, సావిత్రిబాయి పూలే మనస్సులో భావాగ్ని రగిలింది. సమాజంలోని అగ్రకులాల, అగ్రవర్ణాల ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉన్న విద్య అనే జ్ఞానవనరు, సమాజంలోని అట్టడుగువర్గాల వారికి ముఖ్యంగా స్త్రీలకు అందించాలనే సంకల్పంతో పూనెలోని బైడ్‌వాడలో జనవరి 14వ తేదీ 1848వ సంవత్సరంలో తాత్యాసాహెబ్ బీడే అనే ఒక బ్రాహ్మణుని ఇంట్లో ప్రత్యేకంగా బాలికల కోసం పాఠశాలను ప్రారంభించింది. ఇందులో రాను రాను ఆనాటి



నేడు సావిత్రిబాయిపూలే జయంతి

అట్టడుగు వర్గాలైన మహార్‌లాంటి కులాలకుచెందిన అమ్మాయిలు చేరారు. ఇది మింగుడుపడని కొంత మంది వ్యక్తులు సావిత్రిబాయిపూలేను దూషించడం మొదలుపెట్టారు. ఈపద్ధతి క్రమక్రమంగా దొంగచాటుగా ఆమె దారిలో నడుచుకుంటు పాఠశాలకు వెలుతుంటే పేడతో, రాళ్లతో కొట్టడంవరకు వెళ్లింది. అయినా ఆమె మనస్సులో మహిళా శక్తికి విద్య అనే ఆయుధాన్ని అందించాలనే సంకల్పం దృఢంగా ఉంది కాబట్టి ఈ విషయాలకు ఏమాత్రం వెనకడుగు వేయలేదు. తద్వారా తాను స్థాపించిన బాలికాపాఠశాల క్రమక్రమంగా ఎక్కువ విద్యార్థుల సంఖ్యతో ఆ సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ఈ పరిస్థితిలో అణగారిన ప్రజల మనస్సులలో సమాజంలో తాము కూడా విద్య సాధికారతను అందిపుచ్చుకోగలమనే భావన పెరిగింది. సామాజిక సేవలో ముందుండే వ్యక్తులు ఆనాడు ఎక్కువగా వెనుకబడిన తరగతులలో అణగారిన ప్రజలలో ఉన్నప్పటికి అగ్రవర్గాల ప్రభావం వల్ల వెలుగులోకి రాలేకపోయారనేది వాస్తవం. మనదేశంలో అట్టడుగువర్గం నుండి సమాజంలో ప్రజా ఆమోదాన్ని పొంది వెలు గొందిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే. ఆధునిక భారతావనిలో బ్రాహ్మణీయ, కులతత్వ సంస్కృతిపై వ్యతిరేకంగా తీవ్రంగాపోరాడిన వ్యక్తులలో పూలే దంపతులు ముందువరసలో ఉంటారు. పూలే దంపతుల సంస్కరణ ఉద్యమ ప్రభావం అంబేద్కర్ వంటి మహానుభావులపై ఎంతో ఉంది. దళితుల నీడ అంటే కిట్టని అగ్రవర్ణాల అహంకారాన్ని ఎదిరించి కుల రహిత సమాజాన్ని స్థాపించాలన్న సత్సంకల్పంతో వీరు సాగించిన పోరాటంలో ఎన్నో అవాంతరాలు, దౌర్జన్యాలు ఎదురైనా వాటికి భయపడక సమాజ మార్పుకోసం తన జీవితాన్ని అర్పించిన మహిళా మణిరత్నంలా సావిత్రబాయి ఘనత పొందారు. ఒక్కమాటలో చెప్పాలంటే మహిళా అభ్యుదయానికి తొలి దిక్సూచిగా సావిత్రి బాయి పూలేను అభవర్ణించవచ్చు. ఈ మహిళ అక్షరాయుధం మార్చి 10వ తేదీ 1897లో తుదిశ్వాస విడిచారు. మహోన్నతుల స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందాలి.

19వ శతాబ్దపు కాలంలో మహిళా హక్కులకోసం ఉద్యమించిన సావిత్రిబాయిపూలేకు మనం ఇవ్వాల్సిన గౌరవాలు కొన్ని ఉన్నాయి. తన జన్మదినమైన జనవరి 3ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి. మహిళా హక్కులకోసం, స్త్రీసాధికారత కోసం అహర్నిశలు శ్రమిస్తు న్న వారిని ప్రభుత్వం గుర్తించి చేయూత అందించాలి. దేశంలోని వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో వృత్తినే దైవంగా భావిస్తూ విశిష్ట సేవలను అందిస్తున్న ఉపాధ్యాయినులను సగౌరవంగా అవార్డులతో సత్కరించి ప్రోత్సాహాన్ని అందించాలి. పూలే దంపతుల చరిత్రను, సేవను పాఠ్యాంశాలుగా తీసుకురావాలి. ❒

ఎఫ్ఆర్‌డిఐ బిల్లు ఎవరికి లాభం?



అన్నవరపు బ్రహ్మయ్య

ఎఫ్ఆర్‌డిఐ బిల్లు డిపాజిట్ల ఇన్సూరెన్స్‌కు సంబంధించినఅంశంగా చెబుతున్నప్పటికీ ప్రభుత్వం అసలు ఉద్దేశ్యం వేరేగా ఉంది. డిపాజిట్లపై బీమా చెల్లింపు విషయం ఒక చిన్న విషయం మాత్రమే. ఒక్కమాటలో చెప్పాలంటే రుణాల ఎగవేత దారులకు మేలు చేయడంతోపాటు డిపాజిట్‌దారుల రక్షణ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోవడం ఈ బిల్లు లక్ష్యంగా చెప్పవచ్చు. ఎఫ్ఆర్‌డిఐ బిల్లు సందర్భంగా వినిపిస్తున్న పదాలు 'బెయిల్ అవుట్ - బెయిల్ ఇన్' ఏదైనా బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ దివాలా తీసే పరిస్థితిఉన్నప్పుడు బయట వనరులతో ఆ పరిస్థితి నుంచి బయటపడే ప్రయత్నం చేయడం బెయిల్‌అవుట్‌గా చెబుతారు. బయట వనరులతో కాకుండా బ్యాంక్‌లో అంతర్గతంగా ఉన్న వనరులతో దివాలా పరిస్థితులను ఎదుర్కోవడాన్ని బెయిల్ ఇన్‌గా చెబుతారు. భారతదేశంలో బ్యాంక్‌ల జాతీయకరణ తర్వాత జాతీయ బ్యాంక్‌లపై కేంద్ర ప్రభుత్వానికి యాజమాన్య హక్కులు వచ్చాయి. బ్యాంక్‌లకు సంబంధించిన లాభనష్టాలన్నింటికి కేంద్రప్రభుత్వమే బాధ్యతవహించాల్సి ఉం టుంది. అమెరికా వంటి విదేశాలలోని బ్యాంక్‌లు స్టాక్ మార్కెట్‌పై ఆధారపడి పనిచేస్తుంటాయి. అందువల్ల అక్కడి బ్యాంక్‌లు దివాలా తీయడానికి అవకాశం ఎక్కువగా ఉండటమే కాకుండా ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉండదు. భారతదేశంలో బ్యాంక్‌లన్నీ ప్రధానంగా ప్రజలు కష్టపడి పొదుపు చేసి బ్యాంకులలో దాచుకొన్న నిధులను ఆసరా చేసుకొని వ్యాపారం చేస్తున్నాయి. భారతీయ బ్యాంకులు డబ్బు దాచుకొన్నవారికి (డిపాజిట్ దారునికి) వందకి 65 పైసలు వడ్డీ చెల్లిస్తూ, రుణం తీసుకొన్నవారి నుంచి 125 వడ్డీ వసూలు చేస్తున్నాయి. (ఆయా కాలమాన పరిస్థితులను బట్టి వడ్డీ చెల్లింపు మార్పులు చేర్పులు వుంటాయి) ఈ విధానంలో బ్యాంక్‌లు అసలు దివాలా తీసే అవకాశం ఉండదు. కాని పారుబాకీలు పెరిగిపోవడం వల్ల బ్యాంక్‌లు తీవ్రంగా నష్టపోతున్నాయి.

పారుబకాయిలను బ్యాంకుల భాషలో నిరర్థక నిధులు (ఎన్‌పిఎ- నాన్ ఫెరాఫింగ్ అసెట్స్) అంటారు. 2017 జూన్ నెల నాటికి వివిధ జాతీయ బ్యాంక్‌లలో రాని బకాయిలు (ఎన్‌పిఎలు) 8.29 లక్షలకోట్ల రూపాయలకు చేరుకొన్నాయి. 2015, సెప్టెంబరు నాటికి ఈ బకాయిలు 3.51లక్షలకోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయి. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలో పారుబకాయిలు రెట్టింపు కావడం వెనుక బడాబాబుల కుట్రవుంది. బడాబాబులందరూ పాలక రాజకీయ పార్టీలకు చెందినవారే. కేంద్ర ప్రభుత్వం బడాబాబులకు చెందినకార్పొరేట్ సంస్థలకు రాయితీల రూపంలో బడ్జెట్‌లో లక్షల కోట్ల ప్రయోజనం కలిగించడమే కాకుండా తనకున్న యాజమాన్య హక్కుతో వారు తీసుకున్న వేలకోట్ల బ్యాంక్‌రుణాలను ఏదో ఒక కారణం చూపి మాఫీ చేస్తున్నారు. దాంతో బ్యాంకులు దివాలా తీసే స్థితికి చేరుతున్నాయి. ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా 1.88 లక్షల కోట్ల రూపాయల పారుబకాయిలతో మొదటిస్థానంలో ఉండగా రూ. 57,721 కోట్లతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ రెండో స్థానంలో రూ.51,019 కోట్లరూపాయలతో బ్యాంక్ ఆఫ్ ఇండియా తృతీయ స్థానంలో రూ.50,173 కోట్లతో ఐడిబిఐ మూడో స్థానంలో రూ. 46,173 కోట్లతో బ్యాంక్ ఆఫ్ బరోడా నాలుగో స్థానంలో ఉంది. ఈ విధంగా ప్రతి జాతీయ బ్యాంక్‌లో రాని బకాయిలు పేరుకుపోయాయి. ప్రయివేట్ బ్యాంక్‌ల పరిస్థితి కూడా ఇంచుమించు ఇదే విధంగా వుంది. రూ. 43,148 కోట్లతో ఐసిఐసిఐ బ్యాంక్ ప్రథమ స్థానంలోఉంది. జాతీయ బ్యాంకులపై కేంద్ర ప్రభుత్వమే యాజమాన్య హక్కులు కలిగి ఉండటంవల్ల కేంద్ర ప్రభుత్వానికి పారుబకాయిలను రద్దుచేసే అధికారం ఉన్నట్లే బ్యాంక్‌లు దివాలాతీసినప్పుడు బ్యాంక్ లాభనష్టాలతో సంబంధం లేకుండా డిపాజిట్ దారులకు వారి డబ్బు వారికి అందచేయాల్సిన బాధ్యత కూడాఉంటుంది. అయితే కేంద్రప్రభుత్వం ప్రస్తుతం ఎఫ్ఆర్‌డిఐబిల్లు ద్వారా ప్రజల డిపాజిట్ తిరిగి చెల్లించాల్సిన బాధ్యత నుంచి తప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. ఎఫ్ఆర్‌డిఐ బిల్లు అమల్లోకి వస్తే రుణాలు ఎగవేతవల్ల వచ్చే నష్టాలకు కేంద్రప్రభుత్వం బాధ్యత వహించదు. ఆయా బ్యాంక్‌లే మొదటి పేరాలో చెప్పినట్టుగా బెయిల్ ఇన్ పద్ధతిలో నష్టాలను భర్తీ చేసుకోవాల్సి ఉంటుంది. వివరంగా చెప్పాలంటే బ్యాంక్‌లు తమ నష్టాన్ని ప్రజల డిపాజిట్ చేసిన డబ్బును వినియోగించుకోవడం ద్వారా భర్తీ చేసుకోవాలి. జాతీయ బ్యాంక్ అంటే ప్రభుత్వ బ్యాంకులని, వడ్డీ తక్కువవచ్చినా వాటిలో డిపాజిట్ చేస్తే నష్టం రాదనే ఉద్దేశ్యంతో చాలా మంది ప్రజలు తాము పొదుపు చేసుకొన్న డబ్బును జాతీయ బ్యాంక్‌లలో డిపాజిట్ చేస్తున్నారు. 2017 మార్చి నాటికి ప్రజలు జాతీయ బ్యాంక్‌లలో 106 ట్రిలియన్ రూపాయలను డిపాజిట్‌చేసి బ్యాంక్‌లనుంచి సర్టిఫికెట్స్ పొందారు. ఎఫ్ఆర్‌డిఐ బిల్లు ఆచరణలోకి వస్తే జాతీయ బ్యాంక్‌లు దివాలా తీసే పక్షంలో ఆ నష్టాలు బయటపకుండా ఉండేందుకు ఆయా బ్యాంక్‌లు ప్రజల డిపాజిట్లను ప్రజలకు చెప్పకుండానే వినియోగించుకొనే అవకాశం కలుగుతోంది. అగ్రిగోల్డ్‌లో ప్రజలు డబ్బు ఫిక్సెడ్ డిపాజిట్ చేసినప్పుడు కూడా ఆ సంస్థ పొదుపు చేసిన వారికి సర్టిఫికెట్స్ జారీచేసింది. అగ్రిగోల్డ్ ప్రస్తుతం బోర్డు తిప్పడం వల్ల సర్టిఫికెట్స్‌వున్నా వాటికి డబ్బు చెల్లించే నాథుడు లేకుండాపోయాడు. అదే విధంగా జాతీయ బ్యాంక్‌లు దివాలా తీసే పక్షంలో ప్రజలకు బ్యాంక్‌లు ఇచ్చిన ఫిక్సెడ్ డిపాజిట్ సర్టిఫికెట్స్‌కు ఎటువంటి విలువ ఉండదు. ఎఫ్ఆర్‌డిఐ బిల్లు సందర్భంగా ప్రభుత్వం చెబుతున్న మరోమాట ప్రజలుచేసే డిపాజిట్స్‌కు బీమా సదుపాయంపెరుగుతుందని. బ్యాంక్‌లో డిపాజిట్స్‌కు బీమాసదుపాయం కల్పిం చాలనే లక్ష్యంతో 1976లో డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ అనే సంస్థను ఏర్పాటు చేశారు. అయితే ఈ సంస్థ ద్వారా ప్రస్తుతం కేవలం ఒక లక్షకు మాత్రమే బీమా సదు పాయం కల్పిస్తున్నారు. అంటే కోటి రూపాయలు ఫిక్సడ్ డిపాజిట్ చేసినా బ్యాంక్ దివాల తీసినప్పుడు కేవలం లక్షల రూపాయలకు మాత్రమే బీమా సొమ్ము లభిస్తుంది. ఒక బ్యాంక్‌లో లక్ష రూపాయలకు మించి వేరు వేరు సమయాలలో, వేర్వేరు మొత్తం డబ్బు ను డిపాజిట్ చేసినప్పటికీ నష్టపరిహారం మాత్రం అన్నింటికి కలిపి కేవలం ఒక లక్షకే లభిస్తుంది. ఎఫ్‌డిఆర్ఐ బిల్లు అమల్లోకి వస్తే మనం రకరకాల బ్యాంక్‌లలో డబ్బు డిపాజిట్ చేసినా, వాటన్నింటిని ఒకే డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఈ కారణంగానే ఒకే బ్యాంక్, ఒకే ఖాతా అనే ప్రచారం జరుగుతోంది. అయితే ఎఫ్ఆర్‌డిఐ బిల్లుద్వారా బీమా పరిమితిని 3.5 లక్షల వరకు పెంచే అవకాశం ఉంద ని కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ చెబుతున్నారు. కాని బిల్లులో అందు కు సంబంధించిన అంశాలు లేవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కొంతమందిఅంటే మోడీప్రభుత్వానికి అనుకూలంగా వుండే ఆర్థికవేత్తలు మాత్రం బెయిల్‌ఇన్ అంటే డిపాజిటర్ల డబ్బుకాకుండా ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు వాడుకుంటారని, అందువల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని చెబుతూ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి ఎవరూ క్లెయిమ్ చేయని సొమ్ముపై బ్యాంక్ యాజమాన్యం కాకుండా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా హక్కుకలిగి ఉంది. ఎవరూ క్లెయిమ్ చేయని సొమ్మును పది సం॥ వరకు కదల్చకుండా ఉంచాలి. ఆతర్వాత డబ్బును రిజర్వుబ్యాంక్‌లో జమచేయాల్సి ఉంటుంది. అందువల్ల బెయిల్ ఇన్ అంటే కచ్చితంగా ప్రజల డిపాజిట్లకు సంబంధించిన సొమ్మును ఉపయోగించుకొనే ప్రణాళిక గానే గమ నించాలి. అందువల్ల కొత్తగా ప్రతిపాదిస్తున్న బిల్లు అమల్లోకి వస్తే బ్యాంకుల్లో ప్రజలు ఫిక్సెడ్‌డిపాజిట్ల రూపంలో దాచుకొన్న సొమ్ములో కేవలం లక్షరూపాయలకు మాత్రమే గ్యారంటీ మిగిలిన సొమ్ముకు మాత్రం దైవాధీనం మోటారు సర్వీసే. ఎఫ్‌డిఆర్ఐ బిల్లు కార్యరూపం దాల్చితే ప్రభుత్వ బ్యాంకులు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోతాయి. దీనిని ఆసరా చేసుకొని కొన్ని ప్రైవేట్ బ్యాంకులు తాత్కాలిక ప్రయోజనాలను ఆశగా చూపించి ప్రజల నుంచి డిపాజిట్లు పొందే అవకాశం ఉంటుంది. ప్రైవేట్‌బ్యాంకులు తమ ప్రయోజనాలకు తప్ప ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వవని ప్రత్యేకంగా చెప్పాల్సినఅవసరంలేదు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం రూపొందిన ఎఫ్ఆర్‌డిఐ బిల్లు చట్టం కాకుండా చూడాల్సిన బాధ్యత విజ్ఞులైన పార్లమెంటు సభ్యులపై ఉంది. ❒

(రచయిత: రాజకీయ-సామాజిక విశ్లేషకులు)

'జన్మభూమి-మా ఊరు'లో

పవిత్ర సేవాభావంతో పాల్గొనాలి

- అభివృద్ధి, సంక్షేమంలో ప్రజా భాగస్వామ్యానికే పెద్దపీట

- గ్రామాలు, వార్డులకు టెన్‌స్టార్ రేటింగ్స్: సిఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 2, ప్రభాతవార్త: 'జన్మభూమి-మా ఊరు' ఓ పవిత్ర యజ్ఞమని, ప్రజాసేవా కార్యక్రమమని ఒకరికొకరు పోటీపడి మంచిని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు నిచ్చారు. మూడున్నరేళ్లలో అనేక సమస్యలు పరిష్కరించి చరిత్ర సృష్టించామని అన్నారు. అన్ని రంగాలలో ప్రజలే ముందు (పీపుల్స్ ఫస్ట్) అనేది ఆచరించి చూపుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని 4 విడతలుగా నిర్వహించామని తెలిపారు. ఐదో విడత జన్మభూమి మా ఊరు కూడా ఇదే స్ఫూర్తితో విజయవంతం చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తన నివాసం నుంచి 5వ విడత జన్మభూమి నిర్వహణపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజులపాటు 13 వేల గ్రామాలు, 3 వేల వార్డులలో జన్మభూమి సభలు జరపాలి. ప్రతి ఆర్టీజి సెంటర్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు. 175 నోడల్ ఆఫీసర్లను నియమించామని, జన్మభూమిపై ప్రతిరోజూ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తాను. సమర్ధంగా పనిచేసిన ఉద్యోగులు, స్వచ్ఛంద సభ్యులకు అవార్డులు ఇచ్చి సత్కరిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వార్డు, గ్రామ సభల్లో ముందుగా ప్రార్థన, సిఎం సందేశం, ప్రతిజ్ఞ, ఆజెండాపై చర్చ జరపాలని, ఫిర్యాదుల పరిష్కార నివేదిక చదివి వినిపించాలని, లబ్దిదారులకు పింఛన్లు, ఇతర ప్రయోజనాలను పంపిణీ చేయాలని సూచించారు. ఉచిత ఆరోగ్య శిబిరాలు, పశువైద్య శిబిరాలు అన్నింటినీ వరుసగా నిర్వహించాలన్నారు. గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను వేడుకగా పండుగ వాతావరణంలో జరపాలన్నారు.



అభివృద్ధి, సంక్షేమంలో ప్రజా భాగస్వామ్యానికే పెద్దపీట

ప్రజల భాగస్వామ్యం ఉంటే రియల్‌టైమ్ వండర్స్ చయవచ్చని, గ్రామ, వార్డు సభల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని అన్నారు. గ్రామాభివృద్ధిలో ఎన్నారైలు, ఎనా న్రీలు పార్టనర్లుగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో ప్రజా భాగస్వామ్యానికే పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గ్రామీణ క్రీడల నిర్వహణకు ప్రతి జిల్లాకు రూ.3లక్షలు సప్లిమెంటరీ ఫండ్ ఇస్తున్నామంటూ వాటితోపాటు పంచాయితీ నిధులను కూడా అవసరాన్ని బట్టి వినియోగించాలన్నారు. ముగ్గులపోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలన్నారు. సాధికార మిత్రల సేవలను సమర్ధంగా వినియోగించుకోవాలని కోరారు. గ్రామ, వార్డు సభలలో సాధికారమిత్రులను పరిచయం చేయాలన్నారు. సంచార జాతుల్లో అర్హులైన అందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపం పూర్తిగా నివారించాలని సూచించారు.

గ్రామాలు, వార్డులకు టెన్‌స్టార్ రేటింగ్

గ్రామాలు, వార్డులకు టెన్‌స్టార్ రేటింగ్ ఇస్తామని అన్నారు. ప్రతి ఇంటికి ఆత్మగౌరవమైన మరుగుదొడ్డి నిర్మాణం, ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్, ప్రతి ఇంటికి వంటగ్యాస్ కనెక్షన్, ప్రతిఇంటికి మంచినీటి కనెక్షన్, ప్రతి గ్రామంలో సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్, ప్రతిగ్రామానికి రోడ్ కనెక్టివిటీ, ప్రతి ఇంటికి ఫైబర్‌నెట్ కనెక్టివిటీ, ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేలు కనీస ఆదాయం, ప్రతి పాఠశాలలకు కనీస సదుపాయాలు, ప్రతి తల్లి, బిడ్డకు పోషకాహారం తదితర 10అంశాలపై రేటింగ్ ఇవ్వనున్నట్లుగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి అయ్యన్న పాత్రుడు, ప్రణాళికాశాఖ ఉన్నతాధికారులు సంజయ్‌గుప్తా, చలపతిరావు, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి రాజశేఖర్, గ్రామీణాభివృద్ధిశాఖ, పేదరిక నిర్మూలనాశాఖల కమిషనర్లు రామాంజనేయులు, కృష్ణమోహన్, అరుణ్‌కుమార్, వివిధ జిల్లా కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గగుడిలో వివాదంగా మారిన తాంత్రిక పూజలు

- తమిళనాడు, కర్ణాటక తాంత్రికులచే పూజలు

- ఆగమశాస్త్రానికి విరుద్ధంగా భైరవీ పూజ

- రంగంలో పోలీసులు - సీరియస్‌గా ప్రభుత్వం

అమరావతి, జనవరి 2, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాక ఇతర రాష్ట్రాలల్లో ప్రసిద్ధిగాంచిన బెజవాడ దుర్గ ఆలయంలో ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా పూజలు బయట రాష్ట్రాలకు చెందిన తాంత్రికులు భైరవీపూజలు నిర్వహణ వివాదంగా మారింది. కేవలం ఆలయ అధికారి తన స్వార్థప్రయోజనాలకోసమే పూజలను నిర్వహించారని ఆలయ పాలకవర్గం, భక్తుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటన తెలుసుకొన్న భక్తులు, పండితులు మంగళవారం దేవాలయానికి చేరుకొని తాంత్రికపూజలపై విరుచుకు పడుతున్నారు. ఈ దేవాలయంలో తాంత్రికపూజలు కొనసాగించడం దేవస్థాన నిబంధనలకే విరుద్ధమని తెలిసి చట్టాన్ని పరిరక్షించి భక్తుల మనోభావాలను కాపాడాల్సిన ఆ అధికారి అలా వ్యవహరించడంపై భక్తులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై రెండురోజులుగా పోలీసులు దర్యాప్తు చేస్తుండగా ప్రభుత్వంకూడా ఆలయ అధికారిపై సీరియస్‌గా ఉండడం నివేదికను కోరారు. ఆ సంఘటన వివరాల్లోకి వెళితే గతనెల 26వ తేది రాత్రి 10.15గంటల నుంచి తెల్లవారుజాము వరకు తాంత్రిక పూజలు కొనసాగించినట్లు తెలిసింది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన తాంత్రికులను పిలిపించి భైరవీపూజలను నిర్వహించినట్లు తెలుస్తోంది. 2 పూజలను నిర్వహించిన అధికారి దేవస్థానం చార్జీ తీసుకున్నప్పటినుంచి అర్చకులు, సిబ్బంది, చివరికి అధికారులతో నిత్యం ఘర్షణలకు పాల్పడడం తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ తాంత్రికపూజ విషయాని కొస్తే ప్రతినిత్యం అమ్మవారి గర్భగుడితోపాటు కార్యక్రమాలు ఉదయం 4గంటల నుంచి రాత్రి 9గంటలకు పూర్తిచేసి మూతవేస్తారు. దేవాలయంలో శైలిపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంటా, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాలరాత్రి, భైరవీ, సర్వసిద్ధి పేర్లతో అమ్మవారి పూజలు నిర్వహిస్తారు. ఆ పూజల వలన అమ్మవారు స్వరూపిణిగా ఉంటారని ఆదిశంకరాచార్యులు ఆ పేర్లను మారు ్చేసి లలితారూపాన్ని ఇచ్చి సాత్వికపూజలు నిర్వహించడం తప్ప తాంత్రిక పూజలు నిర్వహించకూడదని ఆగమ శాస్త్రం చెబుతోంది. అయితే ఆలయ అధికారి అన్ని వ్యవహారాలలో వివాదంగా మారడం అందర్ని తన చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి తాంత్రికపూజలు గుర్తుకురావడం గతనెల 26వ తేది రాత్రి 'భైరవీ' పూజలు రాత్రికిరాత్రే జరిపించడం 27ఉదయం ఆ రహస్యపూజలకు వాడిన పూజా సామాగ్రి, వివిధ ఆనవాళ్ళు 28న దేవాలయ సిబ్బందికి, అర్చకులకు కన్పించడంతో నివ్వెరపోయి గుట్టురట్టయింది. ఈ వ్యవహారం ఆనోట ఈనోటపడి విజయవాడ నగరమంతా వ్యాప్తిచెందింది. పోలీసులకు సమాచారం అందడం వారుసైతం రంగప్రవేశం చేసి దేవాలయంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా అసలు గుట్టురట్టయింది. సీసీ పుటేజిల్లో నల్గురు వ్యక్తులు కన్పించడం వారిలో కాషాయవస్త్రాలతో తాంత్రికులు మరో ఇరువురు ఆగుడికి సంబంధించిన వారేనని గుర్తించారు. ప్రతినిత్యం రాత్రి అమ్మవారి పవళింపుసేవ ముగిసిన అనంతరం గర్భగుడి మూసివేస్తారు. 3 అద ే క్రమంలో గుడిమూతవేశారు. గతనెల 26న తాంత్రికులు రాత్రి 9గంటలకు ఆలయ ప్రాంగణంలోనికి చేరుకొని ఆలయ అర్చకుడి నివాసానికి వెళ్ళి పూజలపై చర్చించినట్లు తెలిసింది. ఆలయంలోనికి ఆగుళ్ళో పనిచేసేవారినే వెంటబెట్టుకొని ఆలయ తలుపులు, గర్భగుడి తలుపులు తెరిపించి రాత్రి 11గంటల ప్రాంతంలోనికి చేరుకొని ఒకటిన్నర గంటలపాటు ఆ తాంత్రికులు అతిరహస్యంగా భైరవీ పూజలు నిర్వహించినట్లు తెలిసింది. అనంతరం తలుపులు మూసివేసి యధావిధిగా వెళ్లిపోయారు. 26న అష్టమి కావడం నవమి, దశమిలతో కూడినందున పూజకు మంచి ముహూర్తంగా భావించి కైంకర్యాలు జరిపినట్లు తెలిసింది. 27న రాష్ట్రపతి సతీమణి దర్శనం నిమిత్తం దుర్గగుడికి వచ్చారు. 26న పూజ సందర్భంగా అక్కడున్న పూజాసామాగ్రి, ఆనవాలుండగా 27 తెల్లవారు జామున 3 గంటల నుంచి ఆలయశుద్ధి కార్యక్రమాలు చేసే సిబ్బందికి, అర్చకులకు అనుమానం వచ్చినా పూజలు చేయించిన అధికారి కనుసన్నల్లోనే శుభ్రం జరగడం, అదీ రాష్ట్రపతి సతీమణి పర్యటనతో అన్ని తాత్కాలికంగా సద్దుమణిగాయి. ఈ సంఘటన పలు ప్రాంతాలకు పొక్కడంతో పోలీసులు రంగప్రవేశంచేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోలీసులు కొంతమందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారని తెలిసింది. ఆ సంఘటన పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగకపోవడంతో క్లారిటీ రాలేదు. పోలీసు అధికారులకుమాత్రం అనుమానం వచ్చి అసలు దోషులకోసం ఆరాతీస్తున్నారు. దీంతో పూజా కార్యక్రమాలను నిర్వహించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆంధ్ర ఆదర్శం: మేడా



రాజంపేటలో జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట, జనవరి 2, ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం కడపజిల్లా రాజంపేటలో జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గంలోని వీరబల్లి మండలం సానిపాయి, సుండుపల్లె మండలంలోని చిన్నగొల్లపల్లె, రాజంపేట పట్టణంలోని బాలికల కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర విభజన జరిగి 16వేలకోట్ల లోటుబడ్జెట్‌లో ఖజానా ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ఎప్పుడూ వెనుకంజ వేయలేదన్నారు. ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో కానీ, కొనసాగుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కానీ, నూతన సంస్కరణలు చేపట్టడంలో దేశానికి చంద్రబాబు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు పరిపాలన రంగంలో నేరుగా ప్రజలతో మమేకమయ్యేందుకు చేపట్టిన సుపరిపాలన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం చూసి అబ్బురపడ్డారన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే విధమైన సుపరిపాలన అందించేందుకు కేంద్ర ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని పేర్కొన్నారన్నారు. రైతులకు రుణమాఫీ చేయడం, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజలకు భీమా అందించేందుకు దేశంలోనే అత్యధికంగా చంద్రన్న భీమా కింద లబ్ధిదారులను ఎంపిక చేసి వారి జీవితం ధీమాగా ఉండేలా చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రేషన్‌కార్డులు, పక్కా గృహాలులేని పేదలు లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో అందరికీ మంజూరు చేసి పత్రాలను కూడా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు జన్మభూమి గ్రామసభలో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రిని ప్రజలు దీవిస్తే మరింత కాలం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు అంకితభావంతో పని చేస్తారని పేర్కొన్నారు. పని చేసే పాలకులను ఆదరిస్తే ప్రజలకు మంచి పాలన అందించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి ఎ.సాయిప్రతాప్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, ఆర్డీఓ వి.వీరబ్రహ్మం, వివిధ శాఖల అధికారులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భారీగా ఎర్రచందనం దుంగలు పట్టివేత

- 14 మంది అంతర్రాష్ట్ర, స్థానిక స్మగ్లర్ల అరెస్ట్

- 33 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- మూడు మండలాలలో ఏకకాలంలో దాడులు

- పోలీసులపై దాడికి యత్నం: విఠలేశ్వర్



మీడియాకు స్మగ్లర్ల వివరాలను వెల్లడిస్తున్న విఠలేశ్వర్, స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

నెల్లూరు క్రైం, జనవరి 2, ప్రభాతవార్త: జిల్లాలోని మూడు మండలాలలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో భారీగా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. 14 మంది అంతర్‌రాష్ట్ర, స్థానిక స్మగ్లర్లను పోలీసులు అదుపులో కి తీసుకొని వారి వద్ద నుండి రూ.50లక్షలు విలువచేసే 33 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ కవాతుమైదానంలోని ఉమేష్‌చంద్రకాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో క్రైం ఓఎస్డీ పి విఠలేశ్వర్ వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ పిహెచ్‌డి రామకృష్ణ ఆదేశాల మేరకు ఎర్రచందనం అక్రమ రవాణా తాకిడి ఉన్న ప్రాంతాలలో నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఈక్రమంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, రాపూరు, ఉదయగిరి, సోమశిల ఎస్‌ఐలు బగ్గ లక్ష్మణరావు, నక్కా ప్రభాకర్, బలగాని జగన్‌మోహన్‌రావుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో రాపూరు పరిధిలో నలుగురు, ఉదయగిరి పరిధిలో 5 మంది, సోమశిల పరిధిలో 5 మంది మొత్తం 14 మంది స్మగ్లర్లను అరెస్ట్‌చేశామన్నారు. వెలుగొండ అటవీ ప్రాంతంలో ఎ ర్రచందనం దుంగలను కంటైనర్ ద్వారా చెన్నైకు తరలిస్తున్నారన్నారు. ఈక్రమంలో తాము దాడులు చేయగా స్మగ్లర్లు కర్రలు, రాడ్డులతో పోలీసులపై దాడులకు ప్రయత్నించారన్నారు. అయినప్పటికీ తమ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నవారి కోసం అన్వేషణ సాగిస్తున్నట్లు తెలిపారు. రాపూరు పిఎస్ పరిధిలో కడప జిల్లా బెడుచుపల్లికి చెందిన మల్లు సుబ్బారెడ్డి, ఓర్లోపల్లికి చెందిన బండి ఓబులేసు, అనకర్ల చిన్నయ్య, ఉదయగిరి మండలం దుర్గంపల్లి గ్రామానికి చెందిన గడ్డం మల్లికార్జున, ఉదయగిరి పోలీస్‌స్టేషన్‌లో రాపూరు మండలం తెగచర్ల గ్రామానికి చెందిన వడ్లపల్లి చిన్నయ్య, నెల్లూరునగరం పొదలకూరురోడ్డుకు చెందిన సత్తూరు ధనవేలు, వేదాయపాళెం న్యూ మిలటరీకాలనీకి బోగాల ప్రశాంత్, రాజీవ్‌గృహకాలనీకి చెందిన పుట్టా శివశంకర్, రాపూరు మండలం పంగిలి గ్రామానికి దాదినేని సురేష్, సోమశిల పోలీస్‌స్టేషన్ పరిధిలో కడప జిల్లా సిద్దవటం మండలం బాక్రంపేటకు సామర్ల బాలచంద్ర, గోపవరం మండలానికి చెందిన వేరుపోతు వెంకటయ్య, ఓర్లోపల్లికి చెందిన కనగల వెంకటయ్య, ఉదయగిరి మండలం దుర్గంపల్లికి చెందిన బకీరు బుజ్జయ్య, రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన సంగటి మహేంద్రలను పోలీసులు అరెస్ట్‌చేశారు. చాకచక్యంగా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంలో కృషిచేసిన సిబ ్బందిని ఓఎస్డీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లపై గట్టి నిఘా ఉంచామని ఓఎస్డీ విఠలేశ్వర్ తెలిపారు. స్మగ్లర్ల పట్టుపడితే వారి ఆస్తులు కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా స్మగ్లర్ల జాబితా తయారుచేశామన్నారు. గత ఏడాది 34 స్మగ్లింగ్ కేసులు నమోదుచేసి 481 మందిని అరెస్ట్‌చేసి 45 వాహనాలను సీజ్ చేశామన్నారు. గత ఏడాది రూ.16కోట్లు విలువైన దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వెలుగొండ ప్రాంతాలలో కూంబింగ్ నిర్వహించడంతోపాటు ఆయా ప్రాంతాల వారికి కౌన్సిలింగ్ చేస్తున్నామన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌తోపాటు అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి 9390777727 పోలీస్ వాట్సాఫ్ నెంబర్‌కు సమాచారం అందించాలని ఓఎస్డీ విఠలేశ్వర్ తెలిపారు.

కన్నతల్లిని కడతేర్చిన కసాయి కొడుకు

- అత్యాచారయత్నం చేసి హత్య - చితకబాదిన గ్రామస్తులు



నిందితుడు సుబ్రమణ్యం

వి.కోట, జనవరి 2, ప్రభాతవార్త: మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని కన్నతల్లిని తనయుడు కడతేర్చిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. అయితే కన్నతల్లిపైనే అత్యాచారం చేసి, హత్య చేసినట్లు ప్రత్యక్ష సాక్షుల కథనం. ఎస్సై చెప్పిన మేరకు వివరాలిలా.. చిత్తూరు జిల్లా వి.కోట మండలంలోని శివునికుప్పంకు చెందిన రామకృష్ణప్ప, బెల్లమ్మ భార్యభర్తలు. వీరు కూలీ పనులు చేసి జీవనం సాగించేవారు. వీరి పెద్ద కుమారుడు సుబ్రమణ్యం (29) జులాయిగా తిరుగుతూ మద్యంకు బానిసయ్యాడు. అతని భార్య సైతం పుట్టిల్లు చేరింది. సోమవారం రాత్రి తల్లి బెల్లమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండగా డబ్బు కావాలని కోరాడు. తల్లి తన వద్ద లేదని చెప్పినా వినకుండా బ్లాంకెట్‌తో గొంతుకు వేసి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసి ఆపై బ్లాంకెట్‌ను శరీరంపై కప్పి పరారయ్యాడు. ఉదయం మనవరాలు పాఠశాలకు వెళ్లుటకు అవ్వ వద్దకు రాగా ఆమె కదలకపోవడంతో చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వగా వారు మృతి చెందినట్లు గుర్తించారు. అప్పటికే నిందితుడు రాజుపేటలో గల మద్యం దుకాణంలో ఉండడంతో గ్రామస్తులు అతన్ని పట్టుకువచ్చి స్థంభానికి కట్టి చితకబాదారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అతన్ని అదుపులో తీసుకున్నారు. కాగా కన్నతల్లిపైనే అత్యాచారంకు ఒడిగట్టాడని, గతంలో చెల్లిపై సైతం ఇలాగే చేయడంతో అతన్ని దూరంగా పెట్టినట్లు గ్రామస్తులు అంటున్నారు. సోమవారం రాత్రి కన్నతల్లిపై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. గతంలో తన చెల్లిలిపై కూడా అత్యాచారం యత్నం చేసినట్లు, దీంతో ఆమె మరో ప్రాంతానికి వలస వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. అదే విధంగా తల్లిపై మద్యం మత్తులో అత్యాచారానికి ఒడిగట్టినట్లు తెలిపారు. దీంతో గ్రామస్థులు అతనిని చితక బాది పోలీసులకు అప్పగించారు. సంఘటనా స్థలిని సి.ఐ. రాజశేఖర్ పరిశీలించారు. నిందితుని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ ఎమ్‌డి పదవికోసం ఇరువురు సీనియర్ ఐపిఎస్ అధికారులు

- ఎసిబి డిజిపి ఠాగూర్, సిపి సవాంగ్

- డిజిపి పదవికోసమే ముందస్తు ఎంమ్‌డి పదవికి పోటీ

అమరావతి, జనవరి 2, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ఆర్టీసీ ఎం.డి., విసీగా పనిచేసిన ఎం.మాలకొండయ్య మూడు రోజులక్రితమే డీజీపీగా పదోన్నతి లభించడంతో ఆయన స్థానం ఖాళీ కావడంతో ఆ పోస్టుకు ఇరువురు సీనియర్ ఐపిఎస్ అధికార్ల మధ్య తీవ్రపోటీ నెలకొంది. ఆ పోటీలో ఏసీబీ డీజిపి ఆర్.పి.ఠాగూర్, విజయవాడ సిటీ పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్‌లున్నారు. వీరువురు డీజీపీ పదవికోసం పోటీపడినా వీరికంటే సీనియర్ అధికారి 1985బ్యాచ్ ఐపిఎస్ అధికారి మాలకొండయ్యకు పదవి లభించింది. సర్వసాధారణంగా ఆర్టీసీ ఎం.డి.మరియు విసీగా పనిచేసిన వారికే డీజీపీ పదవి దక్కుతుంది. ప్రస్తుతం ఆర్టీసీ ఎం.డీ పైనే ఆ ఇరువురు అధికారులు దృష్టిపెట్టారు. ఆ పదవి దక్కించుకొనే అధికారి డీజీపీగా పదోన్నతి అధికారులు 1986 ఐపీఎస్ బ్యాచ్‌వారు కావడం రాష్ట్రేతరులు కావడంతో వారికి స్థానికంగా రాజకీయనేతల అండదండలు కూడా లేవు. అయితే ఈ ఇరువురు అధికార్లను రాష్ట్రానికి కేటాయించగా తమ సర్వీసు రాష్ట్రంలోనే కొనసాగించి 32ఏండ్ల సర్వీసును పూర్తిచేసుకొన్నారు. ఇదిలా ఉండగా ఆర్టీసీ ఎం.డి.విసీగా పనిచేసే అధికారికి ఆ బాధ్యత కత్తిమీద సాములాంటిది, కార్మికసంఘాల నేతలను గాడిలోపెట్టి నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాలంటే ఆషామాషీ కాదు. ప్రస్తుతం ఎం.డి.గా కొనసాగుతున్న మాలకొండయ్య అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఏడాదికి వెయ్యికోట్ల నష్టాలబాటలో నడిచే ఆర్టీసీని 50శాతంకు తగ్గించారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే పల్లె-వెలుగు బస్సుల రాకపోకలతోనే అధికనష్టం వస్తోంది. కిలోమీటరుకు ఆర్టీసీ రూ.36.57లు ఖర్చుపెడుతుంటే సంస్థకు మాత్రం కిలోమీటరు రూ.31.67లు వస్తోంది. ఈ మధ్యకాలంలో ఎం.డి. తీసుకొన్న చర్యలతో రూ.35.30లకు చేరుకొని దాదాపు మరో రూపాయి వరకు రాబడి రావాల్సి ఉంది. ఇక కార్మికులు, వివిధ డిపోల అధికారుల మధ్య సఖ్యతలేని కారణంగా చీటికిమాటికి సమ్మెలు, ఆందోళనతో రవాణా అస్తవ్యస్థంగా మారింది. దీంతో కఠినంగా వ్యవహరిస్తూ, కార్మిక సంఘనేతలతో సఖ్యతగా ఉండే అధికారి మాత్రమే ఆర్టీసీని లాభాలబాటలో నడపగలరు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎం.డి, విసీ రేసులో ఉన ్న ఠాగూర్, సవాంగ్‌లలో ఒకరికి మాత్రమే ప్రభుత్వ పెద్దల ఆశీస్సులున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఇరువురిలో ఏ అధికారికి ఆర్టీసీ ఎం.డి.పదవి లభించినా మరో ఆరుమాసాలలో రిటైరు కానున్న ప్రస్తుత డీజీపీ మాలకొండయ్య పోస్టు దక్కేవరకు అనుమానమేను. 2019లో ఎన్నికలు రానున్న తరుణంలో ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే అధికారికే డీజీపీ పదవి లభించనున్నది. 2017 పోలీసుయాక్టును మార్చినా తమకే డీజీపీ పోస్టు లభిస్తోందని భావిస్తే, ఈ లోపు కేంద్రప్రభుత్వానికి చెందిన యూపిఎస్సీ, క్యాట్‌లను ఆశ్రయిస్తే డీజీపీ ఎవరనేది చెప్పలేము. మొత్తం మీద రేపో, మాపో ఆర్టీసీ ఎం.డి., విసీ.ఎవరనేది తేలనుంది.

పోలవరం నిర్మాణంపై కాంగ్రెస్ పోరాటం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కమీషన్ల నడుమ నలుగుతున్న పోలవరం


- ధవళేశ్వరం నుండి పోలవరానికి పాదయాత్ర, 10న భారీ సభ

- విభజన చట్టం మేరకు 2018లోగా పూర్తీ చేసితీరాలి: రఘువీరా

కళ్యాణదుర్గం, జనవరి 2, ప్రభాతవార్త: రాష్ట్రానికి ప్రతిష్టాత్మకంగా మారిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో తమకు పేరు రావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాపత్రపడుతున్నాయని, కమీషన్ల పంపకాల్లో వచ్చిన విభేదాలతో పోలవరం ప్రాజెక్టు నలిగిపోతోందని, చట్టం ప్రకారం 2018లోగా పూర్తి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని నిర్మాణాలను పూర్తి చేయాలని పిసిసి అధ్యక్షుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి డిమాండ్ చేసారు. మంగళవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం కళ్యాణ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ పోలవరం నిర్మాణ పనులకోసం ఎస్టిమేట్లను రూ.16వేల కోట్ల నుండి రూ.58వేల కోట్లకు పెంచుకున్నారని, అయితే కేంద్రప్రభుత్వం ఇప్పటివరకూ కేవలం రూ.4వేల కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. ఇప్పట్లో ఈ ప్రాజెక్ట పూర్తీ అవుతుందన్న నమ్మకం రాష్ట్ర ప్రజలకు కలగడం లేదన్నారు. అందుకే ప్రస్తుతం మాటమార్చుతూ 2019, 20లో పూర్తీ చేస్తామంటూ ఎల్లకాలం వీరే అధికారంలో ఉంటామన్న ధోరణి వ్యక్తం చేస్తున్నారని ఎద్దేవా చేసారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారపార్టీకి బాధ్యతను గుర్తు చేసేందుకు ధవళేశ్వరం నుండి పోలవరం వరకూ ఈనెల 7,8,9తేదీల్లో పాదయాత్ర చేసి, 10వ తేదిన సామూహిక సత్యాగ్రహం నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిర్వాసితుల కంట్లో నీరు రాకుండా చూడాలని డిమాండ్ చేసారు. కాగా జన్మభూమిలో సంక్షేమ పథకాలు అందని ప్రజలు అధికార ప్రభుత్వంను నిలదీస్తున్నారన్న విలేఖరుల ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మభూమి పండగ చేసుకుందాం అంటూ ప్రకటనలు చేస్తున్నారని, అర్హత ఉన్న అందరికీ పెండింగ్‌లో ఉన్న పెన్షన్లు, పంటనష్టపరిహారం, ఉపాధి బిల్లులు, రుణమాఫీ పథకాలను సంతృప్తిస్థాయి లేకుండా పండగ ఎలా చేసుకుంటారన్నారు. ముందు నుండి తాను హెచ్చరిస్తూనే ఉన్నానని ఈ పరిస్థితులు ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదని, రాష్ట్రమంతా ఇలాంటి పరిస్థితే ఉందని, పోలీసులు లేకుండా జన్మభూమికి ఎందుకు వెళ్లలేక పోతున్నారో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. .ఈ ప్రభుత్వానికి తమ అధికారులపైనే నమ్మకం లేకపోతే ఎలా అంటూ నిలదీశారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా ఇంకా అప్పుల రద్దు ఎందుకు జరగడం లేదండీ, ఇదా పరిపాలన అంటూ అగ్రహం వ్యక్తం చేసారు. తమ పాలనలో రద్దు అంటే 24 గంటల్లో చేసి చూపించామని ప్రభుత్వమంటే అలా ఉండాలని పేర్కొన్నారు. అందుకే జన్మభూముల్లో పేదలపక్షాల, అర్హులకు న్యాయం చేసేందుకు తమ పార్టీ క్యాడర్ నడుం బిగిస్తుందని, ప్రజాస్వామ్య పద్దతుల్లో ప్రశ్నిస్తామని, న్యాయం చేయలేకపోతే ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సుధీర్, బాలా నరేంద్రకుమార్, రాంభూపాల్‌రెడ్డి, పాపంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తాంత్రిక పూజల కేసులో చంద్రబాబు ముద్దాయి

లోకేష్‌ను సిఎం చేయడమే పరమార్థం: అంబటి



విజయవాడ సిటీ, జనవరి 2, ప్రభాతవార్త: తాంత్రిక పూజల కేసులో చంద్రబాబు ముద్దాయి, లోకేష్‌ను సిఎం చేయడమే పరమార్థంగా దుర్గమ్మ ఆలయంలో పూజలు చేశారని వైసిపి అధికార ప్రతినిథి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. మంగళవారం వైసిపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమిళనాడు నుండి తాంత్రికులను తీసుకొచ్చారు. తన కొడుకు లోకేష్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని చేయడానికిచంద్రబాబు ఈ పూజలు చేయించారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోని చంద్రబాబు నాయుడు తన కొడుకును వారసత్వంగా ముఖ్యమంత్రిని చేయడం కోసం ఈ విధంగా తాంత్రిక పూజలు చేసు_న్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సామాన్యుడికొక న్యాయం మీకో న్యాయమా అని అంబటి రాంబాబు సూటిగా ప్రశ్నించారు. ప్రజలంతా ఆలయాల్లో నూతన సంవత్సరం జరుపుకునే పూజలు, అలంకారాలు వద్దని చెప్పి నిర్ణయించిన మీరు తిరుమల వెళ్ళి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేసుకున్నారని, మరి తిరుమలలో ఏవిధంగా జనవరి 1న ప్రత్యేక అలంకారాలు చేశారని మండిపడ్డారు. డిసెంబర్ 31నాడు అమ్మిన మద్యంపై రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్లను ఆదాయంగా పొందిందని, మద్యాన్ని ఆదాయ వనరుగా రాష్ట్రప్రభుత్వం తీర్చిదిద్దిందని ఆరోపించారు.

గల్ఫ్ బాధితుల కష్టాలు తీర్చడంలో సర్కార్ విఫలం

గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి రాష్ట్ర నేతలు

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: గల్ఫ్ బాధితుల కష్టాలు తీర్చడంలో టిఆర్ఎస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, గల్ఫ్ బాధితులను ఆదుకునేందుకు కేసిఆర్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా.కె. లక్ష్మణ్ విమర్శించారు. గల్ఫ్ బాధితుల వెతలపై ఆయన గవర్నర్ నరసింహన్‌ను రాజ్‌భవన్‌లో మంగళవారం కలిసి వినతిపత్రం అందించిన తర్వాత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 10 లక్షల మంది గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్నారని, ఇక్కడ ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లేక చాలామంది తెలుగువాళ్లు వలసబాట పడుతున్నారని, అక్కడ వారి జీవితాలకు భద్రత లేకుండా పోయిందని లక్ష్మణ్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యలు విన్న తర్వాత గవర్నర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఏజెంట్ల బారినపడి మోసపోయినవారు, వివిధ దేశాలకు వలసపోయి తిరిగి వచ్చిన వారు, అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతన్నారని, ఈరాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు ఎందుకు సాయం అందించడం లేదని లక్ష్మణ్ ప్రశ్నించారు.

టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే బొగ్గుబాయి..దుబాయి..ముంబాయి వలసలుండవని ప్రచారం చేసిన కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత గల్ఫ్ బాధితులకు ఎలాంటి అవకాశాలు కల్పించపోగా కనీసం మూతపడ్డ పరిశ్రమల్ని కూడా తెరిపించలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ, పంజాబ్ తరహాలో ఎన్ఆర్ఐ పాలసీ తీసుకువస్తామని



గవర్నర్ కువినతి పత్రం అందజేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు

2014లో టిఆర్ఎస్ హామీ ఇచ్చిందని రూ.500 కోట్లతో ప్రత్యేక గల్ఫ్ మైగ్రేంట్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని, కానీ ఇంతవరకు ఆదిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. గల్ఫ్ దేశాల్లో అలాగే గల్ఫ్ నుంచి తిరిగివచ్చి ఇక్కడ మృతిచెందిన వాళ్ల కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించి, బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గల్ఫ్ బాధితులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వర్తింపచేయాలని, రేషన్‌కార్డుల నుండి వారి పేర్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేద, వల్ల కార్మికులకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏజంట్ల చేతిలో మోసపోయిన వారికి డబు ్బలు తిరిగి ఇప్పించాలని, మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి రిక్రూటింగ్ వ్యవస్థపై నిరంతర నిఘా పెట్టాలని, నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

సెక్రటేరియట్‌లో కనీసం గల్ఫ్ బాధితులకు ఒక్కసెల్ కూడా లేదని, అందరికీ అందుబాటులో ఉండేలా ఎన్ఆర్ఐ సెల్, కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వటామ్‌కాం ద్వారానే గల్ఫ్ ఉద్యోగాలకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టాలని, గల్ఫ్ కార్మికులు వృద్దాప్యంలో పెన్షన్ పొందే అవకాశమున్న నేషనల్ పెన్షన్ సిస్టంకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రి సుషా ్మస్వరాజ్ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నారనీ, వేలాదిమంది బాధితులకు రక్షణగా నిలిచి సమస్యలు పరిష్కరించారని లక్ష్మణ్ గుర్తుచేశారు. విదేశీ వ్యవహారాల మంత్రి 24/7 లాగా పనిచేస్తున్నారని కొనియాడారు. కాగా గవర ్నర్‌ను కలిసిని బిజెపి ప్రతినిధి బృందంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, మీడియా కమిటీ కన్వీనర్ సుధాకర్‌శర్మ, గల్ఫ్ బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్ కెసిఆర్ మాయలో పడ్డారు

24గంటల విద్యుత్ ఓ డ్రామా
కాంగ్రెస్‌నేత రేవంత్ ఫైర్

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: కొత్తసంవత్సరం మొదటిరోజే జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మాయలోపడిపోయారని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి అన్నారు. 24గంటల విద్యుత్ అనేదే ఒక డ్రామా అని ఎద్దేవా చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్‌తో పవన్ కళ్యాణ్ భేటీపై స్పందించారు. 24గంటల కరెంటు సరఫరాపై పవన్ కళ్యాణ్ అభినందించడాన్ని రేవంత్ తప్పుపట్టారు. కెసిఆర్ అర్భాటాలకు పవన్ కళ్యాణ్ ఫ్లాటయ్యారని, ఇది అత్యంత శోచనీయమైన అంశమని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ వద్ద సరైన సమాచారం లేదని ఆయన అర్థమవుతోందని, తెలంగాణ విద్యుత్ కేటాయింపుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై గొంతెత్తిన విద్యుత్ ఉద్యోగుల జెఎసి కన్వీనర్ రఘు రాసిన పుస్తకం చదివితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఆయనకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత తమపై ఉందని, పుస్తకాన్ని పంపిస్తామని తెలిపారు. కెసిఆర్ మాయలో పడ్డారని పవన్‌కు సూచించారు. కెసిఆర్ అవినీతికి పవన్ కల్యాణ్ బ్రాండ్ అంబాసిడర్‌గా చేసుకునే ప్రయత్నం జరుగుతోందన్న విషయాన్ని గుర్తించాలని కోరారు.

24గంటలు విద్యుత్ ఇవ్వడంలో కెసిఆర్ కష్టమేమి లేదని రేవంత్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే సింగరేణి 1200మెగా వాట్‌లు, భూపాలపల్లి 600మెగావాట్‌లు, జూరాలలో 240 మెగావాట్‌లు ఇలా 2040మెగావాట్ల కరెంటు ఉత్పత్తి అయ్యే



పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉదయ్ పథకం కింద రాష్ట్రానికి విద్యుత్ కేటాయింపులు జరుపడం అదే విధంగా యుపిఎ హయాంలో చేపట్టిన చర్యలతో దేశ వ్యాప్తంగా లక్ష లాది మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్య మైందని, ఫలితంగా దేశంలో మిగులు విద్యుత్ మిగులుబాటులోకి వచ్చిందని ఇది సాధ్యమైందన్నారు. సిఎం కెసిఆర్ ప్రారంభించిన యా దాద్రి, భద్రాద్రి పవర్‌పవర్ ప్లాంటలు కొట్ల రూపాయల అవినీతితో ఇంకా శిలాఫల కం వద్దే ఉన్నాయని ఆరో పించారు. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కు మార్‌రెడ్డి ఆనాడు వాస్తవాలే మాట్లాడారని స్పష్టం చేశారు. విద్యుత్ సంస్థలకు రాష్ట్ర విభజన చట్టం ప్రకారం విభజిస్తే తెలంగాణకు 42శాతం వాటా మాత్రమే వస్తుందని, ఈ నేపథ్యంలో రాష్ట్రం చీకటిలో మగ్గిపోతుందని వెల్లడించారని గుర్తు చేశారు. దీంతో అప్పట్లో కా ంగ్రెస్ పార్టీ నేతల కృషితో సోనియాగాంధీ చొరవ తీసుకోవడంతో జనాభా ప్రకారం కాకుండా విద్యుత్ వినియోగం ఆధారంగా విద్యుత్ సంస్థల విభజన జరిగిందని చెప్పారు. హైదరాబాద్‌లో ఐటి సంస్థలు అధిక సంఖ్యలో ఉండడం, అదే విధంగా వ్యవసాయానికి అత్యధిక విద్యుత్ వినియోగం ఉంటున్న నేపథ్యంలో వాటికి అనుగుణంగా 53.89శాతం, ఎపికి 46.11శాతం విద్యుత్ కేటాయింపులు జరిగాయని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి పెరుగుదల కోసం కెసిఆర్ చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా 24గంటల కరెంట్ దేశవ్యాప్తంగా 19రాష్ట్రాల్లో కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతోందన్నారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నిరంతర విద్యుత్ అందిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం ఉదయ్ స్కీమ్‌లో భాగంగా రాష్ట్రానికి అదనపు విద్యుత్ వచ్చిందని తెలిపారు.తెలంగాణ రైతాంగానికి 24గంటల కరెంట్ సరఫరా ఎలాంటి లాభం లేదన్నారు. రాష్ట్రంలో 55లక్షల54వేల రైతులుండగా ఒక ఎకరానుంచి 5ఎకరాల లోపు ఉన్న రైతులు 90శాతం అంటే దాదాపు 48లక్షల రైతులు ఉన్నారని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అనే ముసుగులో కెసిఆర్ అవినీతికి పాల్పడుతున్నారని, రైతులకు మేలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. పవన్ కల్యాణ్ ఈ విషయాలు తెలుసుకోకుండా మాట్లాడడం బాధను కలిగించిందని చెప్పారు. తెలంగాణలో పరిపాలన ఎలా ఉందో నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ నివేదిక చూస్తే తెలుస్తుందన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ 3400మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.

తెలంగాణ నుంచి గుణపాఠం నేర్చుకోండి

కెసిఆర్‌ను అభినందించిన రాజస్థానీ పత్రిక

హైదరాబాద్,జనవరి2: కొత్త ఏడాది మొదటి రోజు నుంచి వ్యవసాయానికి ఉచిత 24 గంటల కరెంట్ సరఫరా అందజేస్తున్న దేశంలోనే మొదటి రాష్ట్ర్టంగా తెలంగాణ నిలిచిందని ఒక రాజ్‌స్తాన్ పత్రిక సంపాదకీయం రాసింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించింది. టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును అభినందించింది. ప్రతి రాజకీయ పార్టీ తెలంగాణ ప్రభుత్వం నుంచి పాఠం నేర్చుకోవాలని సూచించింది. ఈ మేరకు హిందీ భాషలో వచ్చిన సంపాదకీయాన్ని తెలుగులోకి అనువదించి సిఎం పీఆర్వోవారు మంగళవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. గత కొన్నేళ్లుగా పలు కారణాలతో దేశంలో రైతులు కష్ట కాలాన్ని ఎదుర్కొంటున్నారు. అయితే అతివృష్టి, లేదంటే అనావృష్టి ఇలా ఏదో ఒక కారణంతో రైతులు గోస పెడుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకున్న అన్నదాత మరో దారి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైతు సంక్షేమంపై ఎన్నో పార్టీలు పెద్ద పెద్ద మాటలు చెప్పాయి. కానీ అవేవీ అమలు కాలేదు. ఇదంతా ఓట్ల రాజకీయంతోనే ముడిపడి ఉంది. నిజానికి రాజకీయ నాయకులకు రైతులు గుర్తొ ్చేది కేవలం. ఎన్నికల సమయంలోనే ఇలాంటి నిరాశ,నిస్పృహలు రాజ్యమేలుతున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ఇంత పెద్ద నిర్ణయాన్ని తీసుకోవడం స్వాగతించాల్సిందే. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణను చూసి నేర్చు కోవాలి. రైతు సంక్షేమం గురించి నిజంగా ఆలోచించాలి.

అన్ని రాజకీయ పార్ట్ిలు తమ మేనిఫెస్టోలో రైతులకు వాగ్దా నాలిస్తాయి. అధికారంలోకి వస్తే అవి చేస్తాం. ఇవి చేస్తామంటూ మాటలు చెబుతాయి. ముఖ ్యంగా రుణమాఫీ ఉచిత మరియు సరిపడా కరెంట్ ఎలాంటి హామీలను మొదటి ఐదు లైన్ల్లోనే ప్రచురిస్తాయి.

కొత్త సంవత్సరంలో ఉద్యోగులు ఉత్సాహంతో పనిచేయాలి

హెచ్‌ఎండిఎ కమిషనర్ చిరంజీవులు



కమిషనర్ కుశుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: కొత్త సంవత్సరంలో ఉద్యోగులందరూ ఉత్సాహంతో పనిచేయాలని హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ కమిషనర్ టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. మంగళవారం ఉద్యోగులందరూ కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2017 సంవత్సరంలో హెచ్‌ఎండిఎ సాధించిన విజయాలు మరింత బాధ్యతను పెంచాయని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత సేవలతో హెచ్‌ఎండిఎ ఉద్యోగులందరూ పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని, తద్వారా హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దలన్న ప్రభుత్వ సాకారం చేయాలని కోరారు. కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిఎఓ శరత్‌చంద్ర, డైరక్టర్ పురుషోత్తం రెడ్డి, విజిలెన్స్ విభాగం డిఎస్‌పి రహమాన్‌తో పాటు ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమూర్తి, కుమారస్వామి, విజయ్‌కుమార్ ఉన్నారు.

వివిధ సెట్స్ కన్వీనర్ల నియామకం

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఈ సంవత్సరంలో ఆయా కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించినున్న వివిధ సెట్స్ కన్వీనర్లను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నియమించింది. ఈమేరకు మంగళవారం ఉత్తర్వులు వెలువరించింది. ఎంసెట్ కన్వీనర్‌గా జేఎన్‌టియూహెచ్ రిజిస్ట్రార్ ఎన్. యాదయ్య, ఈసెట్ కన్వీనర్‌గా జేఎన్‌టియూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. గోవర్ధన్, ఐసెట్ కన్వీనర్‌గా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం. సుబ్రహ్మాణ్యశర్మ, పీఈసెట్ కనీ ్వనర్‌గా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ, పీజీఎల్‌సెట్, లాసెట్ కన్వీనర్‌గా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ద్వారకానాథ్, పీజీఈసెట్ కనీ ్వనర్‌గా ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సమీన్ ఫాతిమా, ఎడ్‌సెట్ కన్వీనర్‌గా ఓయూ ప్రొఫెసర్ సి. మధుమతిని నియమిస్తూ ఉన్నత విద్యామండలి ప్రకటన చేసింది.

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం కోసం వివిధ కోర్సులకు నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఉన్నత విద్యా మండలి ఇప్పటికే ఖరారు చేసిన విషయం తెలిసిందే. మే 2 నుంచి 5 వరకు ఎంసెట్ ఆన్‌లైన్ పరీక్షలు జరుగనున్నాయి. మే 9న ఈసెట్, మే 17న ఐసెట్, మే 20న పీజీసెట్, మే 25న లాసెట్, మే 25న పీజీఈసెట్, మే 26న పీజీ లాసెట్, మే 31న ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో అటవీశాఖది కీలకపాత్ర

ప్రధాన అటవీ సంరక్షణ అధికారి పీకే.ఝూ

హైదరాబాద్, జనవరి, 2, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆటవీశాఖది కీలకపాత్రని ప్రధాన ఆటవీ సంరక్షణ అధికారి పీకే.ఝూ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మానస పుత్రిక హరితహారాన్ని విజయవంతం చేసే బాధ్యత కూడా ఆటవీశాఖదేనన్నా రు. ఆటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఆరణ్యభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఉద్యోగులంతా నూతన శుభాకాంక్షలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా పీకే. ఝూ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఆటవీశాఖ అధికారులు, సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణలో ఆటవీశాఖ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తుందని చెప్పారు. ఆటవీ రక్షణ, వన్యప్రాణుల మనుగడకు ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని ఉద్యోగులు, సిబ్బందికి సూచించారు. ఈ వేడుకల్లో ఆటవీశాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్ పాల్గొన్నారు.

మేడవాగు ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరపాలి

గవర్నర్‌ను కలిసి వినపతిపత్రాన్ని అందించిన వామపక్ష నేతలు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని మేడవాగు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ జరిపించాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు వామపక్ష నేతలు మంగళవారం రాష్ట్ర గ వర్నర్ ఈఎస్ఎల్.నరసింహన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించాయి. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారిని చంద్రపుల్లారెడ్డి బాట దళానికి చెందిన వారుగా పోలీసులు ప్రకటించారని తెలిపారు. ఎన్‌కౌంటర్ అనుమానాలను వ్యక్తం చేస్తూ మీడియాలో అనేక కథనాలు వచ్చాయని ఈ సందర్భంగా నేతలు గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇది నిజమైన ఎన్‌కౌంటర్ కాదని... పోలీసులు కట్టుకథలు చెప్తున్నారని ఆరోపించారు. వారిని పట్టుకొని తీవ్రంగా హింసిం చి, ఆ తర్వాత కాల్చి చంపారనే ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌కౌంటర్లో మృతి చెందిన వారు ఏ నేరాలకు పాల్పడినా... అదే వారి లక్ష్యమయినా చంపడం సరికాదన్నారు. పోలీసులు చట్టవ్యతిరేకంగా ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని గవర్నర్‌కు వివరించారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం కొనసాగుతుందన్నారు. దీన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం, చట్టాలతో పాటు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉండాలన్నారు. ఆ దిశగా పాలన సాగేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో పొట్టు రంగారావు (సీపీఐ (ఎంఎల్0 న్యూడెమోక్రసీ, చాడ వెంకట్‌రెడ్డి (సీపీఐ), డీజీ.నర్సి ంగ్‌రావు (సీపీఎం), కె. గోవర్ధన్ (సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిహెచ్.మురహరి (ఎస్‌యుసీఐ), తాండ్ర కుమార (ఎంసీపీఐ), బి.సురేంద్రారెడ్డి, (ఫ్లార్వర్డ్ బ్లాక్), ఆర్.గోవింద్ (ఆర్ఎస్‌పీ)లు ఉన్నారు.

జనవరి 6న ఛలో నేరేళ్ల

నేరేళ్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6వ తేదీన ఛలో నేరేళ్ల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వామపక్ష నేతలు తెలిపారు. ఈ మేరకు వామపక్ష పార్టీల నేతలు మంగళవారం ఒక ప్రకటనను విడుదల చే శారు. సిద్ధిపేట నుంచి నేరేళ్ల వరకు పాదయాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాను ఆరికట్టాలని, రోడ్డు ప్రమాదాలు నివారించాలని, ప్రశ్నించిన నేరేళ్ల భాగయ్యను పోలీసులు అక్రమంగా నిర్బంధించి, చి త్ర హింసలకు గురిచేసినందున ప్రభుత్వం వారికి హైదరాబాద్‌లో వైద్య సహాయం అందించకుండా ఆరు నెలలుగా తీవ్ర బెదిరింపుకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా వామపక్ష నేతలు పలు రకాల డిమాండ్లను ప్ర భుత్వం ముందుంచారు. ఇసుక రవానాపై ప్రభుత్వ పాలసీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కోటి రూపాయల విలువైన గుట్కా స్వాధీనం

శంషాబాద్, జనవరి 2,ప్రభాతవార్త: రాష్ట్రంలో నిషేధించబడిన గుట్కా పాకెట్లను గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న ముఠాను శంషాబాద్ పోలీసులు ఎస్ఓటి అధికారులు పట్టుకున్నారు. దాదాపు కోటి రూపాయల విలువైన మూడు టన్నులకు పైగా ఉన్న గుట్కా పాకెట్లతోపాటు వాటిని తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు శంషాబాద్ డిసిపి పద్మజా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డిసిఎం వాహనం నెంబర్ ఎపి02టిసి6933 వాహనం తోపాటు డ్రైవర్ వడ్డెర గంగాదరి (28) క్లీనర్ వడ్డెర నాగరాజు (35)లను అరెస్టుచేశారు. డిసిపి పద్మజా ఎస్ఓటి అడిషనల్ డిసిపి దయానంద్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అనంతపురం గోరంట్ల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన గంగాదరి అదే జిల్లా పుట్టపర్తి మండలం బాతులపల్లి గ్రామానికి చెందిన నాగరాజులు అనంతపురం నుంచి టమోటాలను డిసిఎం ాహనంలో కర్నాటక రాష్ట్రంలోని కోలార్ ప్రాంతానికి రవాణా చేస్తుంటాడు. తిరుగు ప్రయాణంలో గుట్టుచప్పుడు కాకుండా గుట్కాలను రవాణా చేస్తుంటారు. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు ఎస్ఓటి పోలీసులు శంషాబాద్ రూరల్ పోలీసులు హైదరాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారిపై తొండుపల్లి గ్రామంలోని నాగులమ్మ దేవాలయం సమీపంలో డిసిఎంను అడ్డుకున్నారు. దాన్ని పూర్తిగా తనిఖీ చేయగా చుట్టు టమోటాలతో నిండి ఉన్న బాక్సులను ఉంచి ఉంచి మధ్యలో గోనెసంచుల్లో గుట్కా పాకెట్లను దాచి పెట్టి రవాణా చేస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా గుటా ్క పాకెట్లను కరీంనగర్ జిల్లా గోదావరిఖని ప్రాంతానికి తరలిస్తున్నట్లు తెలిపారని వివరించారు. కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలోని కల్యాణ్‌నగర్‌లోని సాయికృష్ణ కిరాణా, జనరల్ స్టోర్ యజమాని చదిరాల నాగరాజు అనే వ్యాపారికి చేరవేయడానికి వెళుతున్నట్లు విచారణలో తేలిందని వివరించారు

కెసిఆర్ సమర్ధత వల్లే 24 గంటల కరెంట్

సిఎంతో పవన్‌కళ్యాణ్ భేటీకి రాజకీయ ప్రాధాన్యత లేదు: విప్ పల్లా రాజ్వేర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: సిఎం కేసిఆర్ తీసుకున్న సమర్థవంతమైన చర్యల వల్లే మూడున్నరేళ్లలో తెలంగాణ చీకట్లను తరిమేసి వెలుగులు నింపే రాష్ట్రంగా కీర్తించపడుతుందని మండలిలో ప్రభుత్వ విప్ డా. పల్లా రాజేశ ్వర్‌రెడ్డి కొనియాడారు. టిఆర్ఎల్పీలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి 12 గంటల ఒక నిమిషానికి అద్భుతమైన కాంతులు విరజిమ్ముతూ 2018 సంవత ్సరం మొదలైందని..ఇదో అద్భుత విజయమని సంతోషం వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో రాష్ట్రంలోని రైతులు, పారిశ్రామికవేత్తలతో సహా అన్నివర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మొనగాడు కేసిఆర్ అని ప్రజలు మెచ్చుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కరెంటు అడిడినందుకు రైతుల్ని కాల్చిచంపిన చరిత్ర టిడిపిదని, ఆతర్వాత అధికారంలోకి వచ్చిన కా ంగ్రెస్ కూడా ప్రజలను మభ్యపెట్టిందని, ఈరెండు ప్రభుత్వాల హయాంలో కరెంటు ఇవ్వకుండా తెలంగాణను ఆంధకారం చేశారన్నారు. విభజిస్తే తెలంగాణ చీకట్లమయవుతుందని చివరి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అన్న మాటలు ఇంకా తెలంగాణ ప్రజల చెవిలో మారుమోగుతూనే ఉన్నాయని రాజేశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో కరెంటు అంశమే ప్రధానంగా మారిందన్నారు.

రాష్ట్రం వచ్చిన తర్వాత విభజన చట్టం ప్రకారం కృష్ణపట్నం నుంచి రావాల్సిన విద్యుత్‌ఇవ్వకుండా చంద్రబాబు తొండి చేశారని, రాత్రికిరాత్రే అర్డినెన్స్ ద్వారా సీలేరు జలవిద్యుత్ కేంద్రాన్ని ఏపికి కట్టబెట్టారన్నారు. 24 గంటల కరెంటు ఇస్తే తాను స్వయంగా టిఆర్ఎస్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారి కారుగుర్తుకు ఓట్లు వేయమని అడుగుతానని విపక్షనేత జానారెడ్డి అసెంబ్లీలోనే చెప్పారని, తెలంగాణ మనచేతికి వచ్చే నాటికి కరెంటు ఇబ్బందులతో ఇన్వర్టర్ల, జనరేటర్ల మోత మోగుతుండేదని, వచ్చీరాని కరెంటుతో ఎక్కడ చూసిన పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిపోయిన మోటర్లు, స్టాటర్లు కనిపించేవని ఆయన గుర్తు చేశారు. కేసిఆర్ అధికారం చేపట్టి రెండురోజులు కూడా కాకముందే ప్రతిపక్షాలు 'ఏమైంది చత్తీస్‌ఘడ్ ఒప్పందం,కరెంటు రాదా? తీగలపై బట్టలారేసుకోవాల్సిందేనా? అని ఎగతాళి చేశారని ఆయన చెప్పారని, కానీ కేసిఆర్ అన్ని సమస్యలను అధిగమిస్తూ విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిన జైపూర్, భూపాలపల్లి విద్యుత్ ప్రాజెక్టులను పూర్తిచేసిన టిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. వార్ధా-హైదరాబాద్ లైన్‌పూర్తి చేయించేంత వరకూ కేసిఆర్ విశ్రమించలేదన్నారు. కాగా 24గంటల విద్యుత్ ఎలా సాధ్యమైందో..సిఎంద్వారా తెలుసుకోవడానికే జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ కేసిఆర్‌నుకలిశారే తప్పవారిభేటికి ఎలాంటి రాజకీయప్రాధాన్యం లేదన్నారు. విపక్షాలుఇకనైనాకుహన రాజకీయాలుమానుకోవాలని,రాష్ట్రాభివృద్ధికి రాజేశ్వర్‌రెడ్డి హితువు పలికారు.

ఆబ్కారీశాఖ ద్వారా భారీగా ఆదాయం

మంత్రి పద్మారావుగౌడ్



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: అబ్కారీ శాఖ ద్వారా ప్రభుత్వానికి లభించాల్సిన ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఎక్సైజ్‌శాఖ మంత్రి టి.పద్మారావుగౌడ్ తెలిపారు. ప్రభుత్వ విధానాలతో పాటు అధికారులు, సిబ్బంది సంయుక్త కృషే ఇందుకు ప్రధాన కారణమని ఆయన వివరించారు. రాష్ట్ర అబ్కారీశాఖ ఉన్నతాధికారులు మంగళవారం ఉదయం మంత్రి పద్మారావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పద్మారావు మాట్లాడుతూ భవి ష్యత్‌లో అబ్కారీశాఖ కార్యకలాపాలు ముమ్మరం చేయాల్సి ఉంటుందన్నారు. కల్లుగీత కార్మికులకు ప్రయోజనం కలిగించే కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. అంతేకాదు ఆయా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు జరపాల్సి ఉంటుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో అబ్కారీ కమిషనర్ ఆర్వీ చంద్రవదన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సభర్వాల్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసం దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ

మంత్రి తుమ్మల సమీక్ష



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: రాష్ట్రంలోని నిరుద్యోగులైన ఐదువందల మంది దివ్యాంగులకు వివిధ ఉద్యోగాల పోటీ పరీక్షలలో శిక్షణ ఇవ్వనున్నట్లు స్త్రీ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం ఎర్రమంజిల్ లోని ఈఎన్‌సీ కార్యాలయంలో మంత్రి తుమ్మల దివ్యాంగుల అభివృద్ధిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకుం టుందన్నారు. ఇందులో భాగంగానే పోటీ పరీక్షల్లో శిక్షణ ఇవ్వను న్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో కోటి రూపాయలను ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. శిక్షణ కావాలనుకున్న దివ్యాంగులు డిగ్రీతో పాటు నలభై శాతం అంగవైకల్యం ఉన్నవారు దరఖాఇస్తు చేసుకోవాలన్నారు. శారీరక, దృష్టిలోపం, బధిరులకు మాత్రమే ఈ శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ప్రకటించే ఉద్యోగాల కోసమే ఈ శిక్షణనిస్తున్నట్లు చెప్పారు. గతేడాది 350 మందికి శిక్షణను ఇవ్వగా వారిలో కొందరికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగాలు వచ్చినట్లు మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ శిక్షణ మూడు నెలల పాటు ఉంటుందన్నారు. శిక్షణ కోసం ఒక్క దివ్యాంగుడికి 15వేల రూపాయల స్టైఫైండ్, రీడింగ్ మెటిరీయల్ కోసం మరో 5వేల రూపాయల చెల్లించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందలనుకునే అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు నింపి జిల్లాల్లో జిల్లా అభివృద్ధి అధికారికి అందజేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో కార్యదర్శి జగదీశ్వర్‌తో, సంచాలకులు శైజలా పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ సాధనలో ఉద్యోగులు కీలకం

ఆర్టీసీ కార్మిలకు అండగా ఉంటాం: మంత్రి మహేందర్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: బంగారు తెలంగాణ సాధనలో ఉద్యోగుల పాత్ర గణనీయంగా ఉంటుందని రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, సంస్థ గుర్తింపు పొందిన కార్మిక సంఘం టిఎంయూ కార్యదర్శి అశ్వధామారెడ్డి, గౌరవ అధ్యక్షుడు థామస్‌రెడ్డి, టిఎస్టీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు కారెం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ తదితరులు మంత్రిని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రితో వారు తమసంస్థలు తదితర అంశాల మీద చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు పేదల, లబ్దిదారుల దరిచేర్చి ప్రభుత్వానికి అండగా నిలువాలని, అదే సందర్భంలో ప్రభుత్వం సైతం ఉద్యోగులకు బాసటగా నిలుస్తుందన్నారు. దీంతోపాటుగా ఆర్టీసీ బలోపేతానికి సిఎం కేసిఆర్‌ను ఒప్పించి మరిన్నీ నిధులు సమకూర్చుకుందామని ఛైర్మన్ సోమారపు సత్యనారాయణతో మంత్రి చర్చించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తాము సిఎం కేసిఆర్ ఎల్లవేళలా సిద్దంగా ఉంటామని, ఆర్టీసీ కార్మికులకు తమ కుటుంబ సభ్యులుగా చూసుకుంటామని తద్వారా సామాజిక సంస్థ ఆర్టీసీకి కాపాడున్న వాళ్లమవుతామని కార్మిక నేతలతో మహేందర్‌రెడ్డి తెలిపారు. జేటిపి పాండురంగనాయక్, వికరాబాద్ డిటిపి ప్రవీణ్‌రెడ్డి, ఎంపిఐలు రమేష్, టిఎంయూ నేతలు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో జరగాలి

జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ ఇంజినీర్లతో సిఎస్ విడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: సాగునీటి ప్రాజెక్టుల కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియను ప్రాధాన్యత క్రమంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.జోషి సూచించారు. భూ సేకరణ పనుల పురోగతి, నిధుల ఖర్చు కు సంబంధించిన అంశాలపై మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో పాటు నీటిపారుదలశాఖ ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. నిధులను ఖర్చు చేయడానికి ముందుగానే ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ఈ ఏడాది మార్చి 31లోగా ప్రాజెక్టుల భూ సేకరణకు అవసరమయ్యే నిధుల వివరాలను కూడా ఇప్పుడే సమర్పించాలని ఆదేశించారు. బాటిల్ నెక్స్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చొరవ చూపాలన్నారు. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు ను పూర్తి చేయడం వల్ల ఎంత మేరకు ఆయకట్టుకు సాగు నీరందుతుందో తనికీ చేసి తగిన నిధులను వెచ్చించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. జిల్లాలు, ప్రాజెక్టులు, గ్రామా లు సర్వే నెంబర్ల వారీగా భూ సేకరణ ప్రగతి నిధుల వినియోగంపై బుధవారం వరకు ప్రభుత్వానికి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచిం వివిధ సాగునీటి ప్రాజెక్టుల కోసం జరిగిన భూ సేకరణ, నిధుల వినియోగంపై ఈ వీడియో కాన్స్‌రెన్స్‌ను ప్రత్యేకంగా నిర్వహించారు. జిల్లాల పునర్విభజన తర్వాత కొత్త జిల్లాలకు నిధులు బదిలీ చేసిన వివరాలు కూడా పంపాలని జిల్లా కలెక్టర్లను కోరారు. దీనికి సంబంధించిన ప్రొఫార్మాలను ఇప్పటికే జిల్లాల కలెక్టర్లకు పంపించినట్లు తెలిపారు. ఆయా ప్రొఫార్మాలను అనుసరించి పూర్తి చేసిన వెంటనే పంపాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన మూడున్నరేళ్లల్లో జిల్లాలకు భూ సేకరణ కింద అంది న నిధులు ప్రాజెక్టుల వారీగా వినియోగించిన నిధుల వివరాలను క్రోడికరించాలని కోరారు. భూ సేకరణ ప్రక్రియ కోసం విసృత్తంగా పత్రికల్లో ప్రచారం జరగాలన్నారు. అదే సమయంలో భూ సేకరణకు అయ్యే వ్యయం కన్నా ప త్రికా ప్రకటనలకు ఎక్కువ ఖర్చు పెట్టే పరిస్థితికి స్వప్తి చెప్పాలన్నారు. అచితూచి పత్రికా ప్రకటనలు కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఇవ్వాలన్నారు.

మరబొమ్మలా మనిషి కారాదు



శృంగవరపు రచన

మగువ మనసు



ఈ జనరేషన్ పిల్లలకు నచ్చనివి ఏమిటి!(?) ఒకటి వినటం రెండోది చదవడం! ఇది సొంత అభిప్రాయం కాదు. సుమారు 30 ఏళ్లుగా అధ్యాపక వృత్తిలో ఉంటూ ఓ ప్రఖ్యాత పాఠశాలనునడుపుతూ మారుతున్న తరాల పిల్లల అంతరాలు లోతుగా పరిశీలిస్తున్న ఓ ఉపాధ్యాయుని అనుభవాలతో ధృవపరచబడిన సత్యం. సమాజంలో ఎప్పుడూ వెలుగులోకి వచ్చే అరాచకాలు గమనిస్తూ ఉన్నప్పుడు ఏదో తెలియని ఓ 'ప్రత్యామ్నాయ ప్రవృత్తి' ధోరణే స్త్రీ, పురుష సంబంధాలపై గాఢంగా ప్రభావం చూపుతుంది అన్న విషయం స్పష్టం అవుతుంది. దీనిని బీజాలు బాల్యంలోనే పడతాయి అన్నది ఎవరూ కాదనలేని సత్యం. బాల్యం అంటే ఏమిటి? పిల్లల ప్రపంచంలో ఎప్పుడు ఎవరు ఉంటారు? తల్లిదండ్రులు ప్రతి మనిషి జీవితంలో ఎప్పుడూ ప్రముఖ పాత్ర వహించే వ్యక్తులే. కానీ ఉపాధ్యాయులు! (?) పిల్లల లోకం వాళ్లే మరి! రోజుకి సగంపైగా వారితో గడుపుతూ, మిగిలిన రోజులో కూడా దాదాపు కాలాన్ని వారి గురించే ఆలోచించే చిన్నారులని ఎక్కువ ప్రభావితం చేసేది వారే అన్నది కూడా మనం తప్పకుండా ఒప్పుకోవాల్సిన సత్యం. ఈ రోజుల్లో అక్షరాస్యులకి కొరత ఏముంది? మరి అక్షరాల తూకం ఓ వైపు అరాచకాల పాపం ఇంకోవైపు..ఎందుకో దుస్థితి? లోతుగా పరిశీలిస్తే తరాల మార్పుతో కొట్టుకుపోతున్న ప్రవాహంలో ఏదో అవాంతరం వచ్చింది అనేది సత్యం. అదే మార్పుకి, మానవ స్పర్శకు మధ్య రగులుతున్న సందిగ్ధత సంఘర్షణ. టెక్నాలజీ..డిజిటల్ విద్యనే అసలైన విద్యగా భావిస్తున్న నేటి పరిస్థితులు మనుషులకు మెషిన్లతో, గాడ్జెట్‌లతో ఎలా మెలగాలో నేర్పిస్తున్నాయే కానీ మనుషులతో మానవత్వంతో ఎలా మసలుకోవాలో మాత్రం తెలుసుకునేలా చేయలేకపోతున్నాయ అన్నది కూడా సమకాలీన దుష్పరిణామాలను దృశ్యాలుగా చూస్తున్న తర్వాత అంగీకరించాల్సిన సత్యమే. మనిషికి ఓ వ్యక్తిత్వం రూపొందే క్రమంలో బాల్యంలోని ప్రభావాలు బలమైన పాత్రను పోషిస్తాయి. ఆ దశలో విద్యార్థిగా అతను జీవితం పట్ల అలవర్చుకున్న ఆశావాద దృక్పథమో లేక నిరాశావాదమో భవిష్యత్తుని నిర్దేశిస్తాయి. విత్తుని బట్టే కదా వృక్షం! క్షేత్రాన్ని బట్టే కదా విత్తు! బాల్యం నుండి ప్రారంభ యవ్వనదశ వరకు ఉండే కాలంలో మనుషుల ప్రభావం, పరిస్థితుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. అదే విధంగా గుడ్డిగా అవలంభించడం అనే పంథా కూడా ఉంటుంది. ఆ కీలక దశలో అనుకరణ కూడా ఉంటుంది. నేటి పరిస్థితులలో అంతర్జాల మమేకం అవుతున్న పిల్లల్ని నిజంగా బాల్యంలో ప్రభావితం చేస్తున్నవి ఏమిటి? మనుషులు కాదు గాడ్జెట్లు. మానవస్పర్శ కొరవడిన విద్య మనుషుల్లో పశుప్రవృత్తిని ప్రేరేపిస్తుంది. ఒకప్పుడు ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య ఉండే సంబంధ బాంధవ్యాలు ఓ ఇంటి వాతావరణాన్ని తలపించేవి. ఉపాధ్యాయుల తిట్లే ఆశీర్వాదాలుగా భావించేవారు అప్పట్లో దానితో అతి చిన్నచిన్న విషయాలను గురించి విపరీతంగా ఆలోచించే ధోరణికి ఆస్కారం ఉండేది కాదు. కానీ నేటి పరిస్థితుల్లో పిల్లలకు పాఠశాలల్లో ఏది తప్పో, ఏది ఒప్పో గట్టిగా మందలించే ఆస్కారం కూడా లేదు. ఇది నాణేనికి ఓ వైపు ఇంకోవైపు ఇటువైపు సమాజాన్ని లాగిన పరిణామాలను పరిశీలిస్తే ఓర్పు నశించిన ఉపాధ్యాయుల కొందరి విపరీత క్రమశిక్షణ పద్ధతులే దీనికి దారితీస్తాయని అనుకోవచ్చు. లాలిత్యం, ఆత్మీయత ధ్వనించాల్సిన వాతావరణంలో అతిక్రమశిక్షణ ఏలుతున్న ప్రవృత్తి దానికి ప్రత్యామ్నాయంగా వచ్చిన పోకడలే 'మ్యాన్ వెర్సస్ మెషిన్' ట్రెండ్‌కి దారితీసింది. 12 ఏళ్ల వయసు నుండి ఇరవై ఏళ్ల వయసు వరకు మాయలోకం ఈ వయసులో శారీరకంగా వచ్చే మార్పులు పిల్లల మనఃస్థితిపై కూడా తీవ్రంగా ప్రభావం చూపిస్తాయి. ఆ సమయంలో సరైన దిశానిర్దేశం లేకపోతే గాడితప్పే ఆలోచనలు వ్యక్తులనేకాదు సమాజాన్ని సర్వనాశనం చేస్తాయి. ఆ దశలో పిల్లలు తమ మనసులోని భావాలను నలుగురితో పంచుకోవడానికి సిగ్గుపడతారు. తమ మనసులో ఊగిసలాడే సందేహాల్ని ఎలా ఛేదించాలో తెలియక సతమతమయ్యే ఈ దశలో మానవ స్పర్శ కరువైతే తప్పొప్పుల విచక్షణ విద్య అందించకపోతే మాధ్యమాలే గురువులు అవుతాయి వారికి. సినీ మాయజాలం ఓవైపు..సోషల్ నెట్‌ర్కింగ్ ఇంకోవైపు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. బ్లూవేల్ ఉదంతాలకు మూలం కూడా ఈ మానవస్పర్శ కొరవడిన విద్యవల్లే. ఒంరితనం, వయసు ఉక్కిరిబిక్కిరి, మాధ్యమాల వెల్లువ వీటితో సహవాసం చేసే ఈ ప్రారంభ యవ్వనదశ పిల్లల్ని క్రమక్రమంగా పైశాచిక ప్రవృత్తి వైపుకు మళ్లేలా చేస్తుంది. మొదట పెంకితనం, మొండితనంతో మొదలయ్యే ఈ ధోరణులు తర్వాత పైశాచికత్వానికి దారితీస్తాయి. ఆ తరహా పైశాచిక ధోరణులే చివరికి అసమానత్వ స్థితికి దారితీస్తాయి. ఒకరిపై ఒకరు యాసిడ్‌లతో, కత్తులతో తెగబడేలా చేస్తాయి. ఓ మనిషి సంపూర్ణ వ్యక్తిత్వం బాల్యంలోనే బీజాలతోనే మొదలవుతుంది. ఇప్పుడు ఇంకో ప్రశ్న ఉదయించవచ్చు. మరి ఇంతకుపూర్వం టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందనప్పుడు ఇటువంటి ఆకృత్యాలు జరగలేదా అని. కానీ చాలావరకు జరిగిన అరాచకాలన్నీ మాధ్యమ ప్రేరేపితాలే అన్నది మాత్రం వాస్తవం. టెక్నాలజీతో మాధ్యమాల దూకుడు జెడ్‌స్పీడ్‌ను అందుకున్నాయి. ఓ మంచి పని చేయాలన్నా లేకపోతే ఓ మారణకాండకు పాల్పడలన్నా ఓ మోటివ్ అయితే కచ్చితంగా ఉంటుంది. మానవస్పర్శ వల్ల మనిషిలో ఎదుటివ్యక్తి జీవితంలో సాధ్యాసాధ్యాలు, అనుకూలాలు, ప్రతికూలాలు అర్థం చేసుకునే ప్రజ్ఞ, పరిణితి అలవడతాయి. ఆ క్రమంలో 'నాది..నాకే సొంతం కావాలి..లేకపోతే ఇంకెవరికి దక్కకూడదు..' అనే విపరీత ధోరణికి దూరంగా ఉంటారు. ఎప్పుడైతే విద్య మానవీయ కోణాన్ని మనిషిలో సం స్కారంగా రూపొందుతుందో అప్పుడు మానవత్వంతో మరో ప్రపంచం వైపు సృష్టి పయనిస్తుంది. అదేవిధంగా ప్రతి ఒకరి మధ్య తెరగా నిలబడుతున్న విపరీతమైన ఇండివిడ్యువాలిటీ అందరి మధ్య పెద్ద గ్యాప్‌ని సృష్టిస్తుంది. ఒక్కసారి ఆ తెరను దించేసి ఓ ఆత్మీయ స్పర్శతో ముందడుగు వేస్తే చాలు.. మిగిలిన సుధీర పయనం దానంతటదే ప్రకృతితో సాగుతుంది. మొదటి అడుగు విద్యదైతే వసుధైక కుటుంబ స్ఫూర్తితో నిండదా సృష్టి! ❐



పాదాంగుష్ఠానాసనం

ఆరోగ్య'యోగ'ం



ఈ ఆసనం విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుంది. జ్ఞాపకశక్తిని బాగా వృద్ధి చేస్తుంది. సిద్ధులు, యోగులు వంటివారు ఎక్కువగా దీనిని వేస్తారు.

వేసే విధానం

ఇది కుడికాలి మడమమీద ఆధారపడి ఉంటుంది. కుడిమడమ మీద కూర్చుని, ఎడమ పాదాన్ని కుడితొడమీద వేసి నమస్కారం చేయాలి. ఏదైనా వస్తువు మీద దృష్టి ఉంచి ఈ ఆసనం వేయడం మంచిది.

ఉపయోగాలు

ఈ ఆసనం వలన బాగా బరువు తగ్గుతుంది. ఈ ఆసనం కాళ్లకు బలం చేకూరుతుంది.

ఏకాగ్రత పెంపొం దుతుంది. మానసిక ప్రశాంతత కూడా కలుగు తుంది. జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుంది.

మధుమేహ వ్యాధిని కూడా తగ్గిస్తుంది. ❐

పొడిబారిన ముఖానికి

ఎన్ని క్రీములు రాసినా చర్మం ఎప్పుడూ పొడిబారినట్టుగానే ఉంటుంది కొంతమందికి. దీనికోసం బ్యూటీపార్లర్‌కి వెళ్లకుండా ఇంట్లోనే కొన్ని ఫేస్‌ప్యాక్‌లతో మీ చర్మాన్ని మృదువుగా చేసుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందాం.



◆ పొడిబారిన చర్మం ఉన్నవారు ముల్తాని మట్టిని పచ్చిపాలు, కొద్దిగా తేనెతో కలిపి ఫేస్‌పాక్‌లా వేసుకుని ఆరిన తరువాత గోరువెచ్చని నీటితో కడగాలి.

ఇలా వారానికోసారి చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

◆ అరటిపండు గుజ్జును మొహానికి పట్టించి ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగితే చర్మం మెత్తబడి, కాంతులీనుతుంది.

◆ రాత్రి పడుకునే ముందు పాలమీగడతో ఒళ్లంతా మర్దనా చేసుకుని, ఉదయాన్నే గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే చర్మంలో నిగారింపు వస్తుంది.

◆ ప్రతిరోజూ రెండు లేదా మూడు లీటర్ల మంచినీళ్లు తాగాలి.

◆ ఎక్కువగా కూరగాయలు, ఆకుకూరలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి.

◆ రక్తం శుద్ధిచేసే టానిక్స్ తీసుకోవడం మంచిది.

◆ కోల్డ్ క్రీముతో గానీ, వెన్నతో గానీ శరీరాన్ని మర్దన చేసి, గోరువెచ్చని నీటితో స్నానం చేస్తుంటే శరీరంలో తేమ శాతం పెరుగుతుంది.

◆ ద్రాక్ష, క్యారట్లు, అరటిపళ్లు ఆహారంలో ఎక్కువగా తీసుకోవాలి. వీటి గుజ్జు శరీరానికి పట్టించి ఆరిన తరువాత నీటితో కడిగితే మంచి ఫలితం ఉంటుంది.

◆ ఎండలోకి వెళ్లాల్సి వచ్చినప్పుడు కమిలిన చర్మానికి టమాటా రసం రుద్ది 10 నిమిషాల తరువాత కడిగితే చర్మం తేమగా తయారవుతుంది.

◆ మిగలపండిన అరటిపండుకు 2 చెంచాల క్యారెట్ గుజ్జు, పచ్చిపాలు కలిపి ఓ గంట నానబెట్టి తర్వాత ఆ మిశ్రమాన్ని చర్మానికి పట్టించి 20 నిమిషాల తరువాత చల్లని నీటితో కడిగితే చర్మం మెరుస్తూ ఉంటుంది.

◆ ఆల్మండ్ ఆయిల్ లేక పాలమీగడ చర్మానికి రుద్ది 15 నిమిషాలు మర్దన చేసి శనగపిండి, రోజ్‌వాటర్‌లో 4 చుక్కల నిమ్మరసం కలిపిన మిశ్రమంతో బాగా రుద్దుకొని గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

◆ 50 గ్రాముల కొబ్బరి నూనెలో 2 హారతి కర్పూరపు బిళ్లలు వేసి శరీరానికి పట్టించి సున్నిపిండితో స్నానం చేస్తే చర్మం పొడిబారినట్టుగా ఉండదు.

◆ ఆలివ్ ఆయిల్‌తో క్లే లేదా 'అవకోడో'ను కలిపి తయారుచేసిన ఫేస్‌ప్యాక్‌ను ముఖానికి వేసుకొని 10 నిమిషాలు ఆరనిచ్చి కడిగేస్తే మంచి ఫలితముంటుంది.

◆ ఎక్కువసార్లు పాలను ముఖానికి పట్టించి నీటితో కడుగుతుండాలి.

◆ గులాబీ రేకులు ఎండబెట్టి పొడిచేసి సున్నిపిండితో కలిపి నలుగు పెట్టుకుంటే చర్మం నునుపుగా ఉంటుంది.

◆ కోడిగుడ్డు తెల్లసొన, ఒక చెంచా మీగడ, ఒక చెంచా సుద్ద, ఒక చెంచా తేనె కలిపిన మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఆరిన తరువాత గోరువెచ్చని నీటితో కడిగితే పొడిచర్మం కలవారికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది.

◆ మాయిశ్చరైజర్‌ని కొద్దిగా తీసుకుని చర్మంపై మృదువుగా రాసుకుంటే మాయిశ్చరైజర్ చర్మంలోకి ఇంకి చర్మం కాంతివంతంగా ఉంటుంది.

◆ ప్రతిరోజు పరగడుపున గ్లాసుడు నీళ్లలో సగం కాయ నిమ్మరసం, రెండు చెంచాల తేనెతో తాగితే చర్మం కాంతివంతంగా ఉంటుంది. ❐

19వ పాశురం



కుత్తువిళక్కెరియ కోట్టుక్కాల్ కట్టిన్మేల్
మెత్తెన్ఱ పఞ్చశయనత్తిన్ మేలేఱి,
కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్
వైత్తుక్కిడన్ద మలర్‌మార్ పా! వాయ్
తిరవాయ్!
మైత్తడం కణ్ణినాయ్! నీ ఉన్ మణాళనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్‌కాణ్,
ఎత్తనై యేలుమ్ పిరివాత్త కిల్లాయాల్,
తత్తువమన్ట్రు తగవేలో రెమ్బావాయ్॥

పంతొమ్మిదవ పాట

నలుదెసల దీపములు వెలుగుచుండ
దంత నిర్మితమైన ధవళ మంచముపైన

తిరుప్పావై

ఎత్తైన ఒత్తైన పట్టుపరుపుపైన
శేషతల్పము పోలు శయ్యపైన
నీలలోచన హృదయాన నిదురించు స్వామి
నీల సుమ కురులతో మునిగినావేమి?
పరవశమ్మున సోలి పలుకవా ఏమి?
కల్కి! కాటుక కంట బంధింతువా ఏమి?
ఒక్క క్షణము మాధవుని వదలవా ఏమి?
సర్వజనులకు స్వామి ఐన వాని
కట్టి ఉంచుట నీకు తగదు గాని
కరుణించి, స్వామి కృప
కలుగచేయుమమ్మ!

భావం: ఆ గదిలో గుత్తిదీపములు వెలుగుచున్నవి. అందులో దంతకోళ్లు గల మంచము. వేసవిలో చల్లదనము శీతాకాలములో వెచ్చదనము ఇవ్వగల, తెల్లదనము, మెత్తదనము, పరిమళము గల విశాలమైన పడక ఉన్నది. కాటుకను విశాలమైన కనులకు అలంకరించుకొన్న నీలాదేవి పడుకొని యున్నది. ఆమె స్థనములపై, విశాల వక్షము గల కృష్ణుడు తన శరీరమును ఆనించినాడు.

ఒక క్షణమైన కృష్ణుని నీ నుండి ఎడ బాటు చేయనా? అది నీ స్వభావమునకు తగదమ్మా! అని నీలాదేవితోను, ఒక మారైనా పలకవా అని కృష్ణునితోను, వెలుపలి గోపికలు అంటున్నారు

ఫలం: పరమాత్మతత్త్వం. ❐

ముత్యాల ముగ్గు



9 చుక్కలు
5 వరకు



ఆలూరు చంద్రకళ,
జాంబాగ్,
హైదరాబాద్





సుమతి ఉన్నవ
విద్యానగర్,
హైదరాబాద్

13 చుక్కలు
7 వరకు





పద్మ పల్లమరాజు
సీతారాంబాగ్
హైదరాబాద్,
12 చుక్కలు
4 వరుసలు
4 వరకు

కనులకింపైన రంగుల్ని అందంగా మార్చితే అది రంగుల మాలికవుతుంది. ముంగిట్లో రంగవల్లిక అవుతుంది. వచ్చే నెలలో రానున్న సంక్రాంతి సందర్భంగా ముచ్చటగొలిపే ముగ్గులకు 'చెలి' ఆహ్వానం పలుకుతోంది. ఈ సూచనలు గుర్తుంచుకోండి.

- ఎ4 సైజు తెల్లకాగితంపై వేయాలి.
- ముందుగా నల్లని ఇంక్‌తో ఔట్‌లైన్ గీసిన తరువాతే ముగ్గులో రంగులో నింపాలి.
- మీరు వేసిన ముగ్గులో అటుఇటు ఎన్ని చుక్కలతో మొదలెట్టాలో స్పష్టంగా రాయండి.
- ముగ్గుతో పాటు మీ పాస్‌పోర్ట్ సైజు ఫొటోని జతచేయండి.
- ఇంటన్నెట్‌లో సేకరించి, పంపే ముగ్గులు ప్రచురించబడవు.
- స్వయంగా మీ చేతితో వేసినగా ఉండాలి.
- ముగ్గు పంపిన వారి చిరునామా ఉండాలి.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500080.
మెయిల్: cheli@vaartha.com



డైరెక్టర్ పాత్రలో హీరో

తాజాగా నారా రోహిత్ సినిమాలో హీరోకు సమానమైన పాత్రలో జగపతిబాబు కన్పించబోతుండటం విశేషం.. పరుచూరి మురళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆటగాళ్లు' సినిమాలో ఇద్దరూ నటిస్తున్నారు.. తాజా సమాచారం ప్రకారం నారారోహిత్ ఈ మూవీలో దర్శకుడి పాత్రలో కన్పించబోతున్నారు.. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కబోతున్న ఈసినిమాకు సాయి కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.. ఫ్రెండ్స్ మూవీస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈసినిమాకువిజయ్ సి.కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.



పవర్‌స్టార్ మూవీలో



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్. త్రివిక్రమ్ లేటెస్టు సెన్సేషన్ అజ్ఞాతవాసి.. జనవరి10న అత్యంత భారీ ఎత్తున రిలీజ్ కాబోతున్న విషయంతెలిసిందే.. 9వ తేదీ మిడ్ నైట్ నుంచి షోస్ ప్లాన్ చేశారు.. సెన్సార్‌బోర్డు నుంచి కూడ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ లభిస్తోంది.. పవన్ ఈసినిమాకోసం పాటడిన పాట కొడుకా.. కోటేశ్వరరావు.. ఇటీవల విడుదలై పాపులర్ అయింది.. అనిరుద్ గతంలో కూడ తాను సంగీత దర్శకత్వం వహించిన కొన్ని తమిళ సనిమా పాట్లో మెరిసిన సంగతి విదితమే.. ఈ నెల 5వ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నామని తెలిపారు.


'మూడు పువ్వులు ఆరు కాయలు'



సంభాషణల రచయి తగా పనిచేసిన రామస్వామి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రానికి మూడుపువ్వులు ఆరు కాయలు..అనే టైటిల్‌ను ఖరారు చేశారు. షూటింగ్ పూర్తయింది.. అర్జున్ యజత్, భగత్ బండారు, రామస్వామి హీరోలుగా నటించారు.. సౌమ్య వేణుగోపాల్, పావని, సీమా చౌదరి నాయికలు.. డాక్టర్ మల్లె శ్రీనివాసరావు సమర్పిస్తున్నారు..పబి భ్రన వెంకటరావు నిర్మాత. ఈసినిమా గురించి నిర్మాత మాట్లాడారు.. 'నవ్వినా ఏడ్చినా కన్నీళ్లే వస్తాయి.. ఈచిత్రంలో కడుపుబ్బా నవ్వించే హాస్యరసంతోపాటు, కంటతడి పెటిట ంచే కరుణరసం కూడ ఉంటుంది. దాదాపు నలభై చిత్రాలకు పైగా మాటల రచయితగా పనిచేసిన రామస్వామి మొదటిసారి దర్శకత్వం

ప్రేమ గొప్పదే.. జీవిత లక్ష్యం ఇంకా గొప్పది.. ప్రేమంటే చంపటమో చావటమో కాదు. చచ్చే దాకా కలిసి బ్రతకటం.. కన్నవాళ్ల కలలతోపాటు ఆశించిన లక్ష్యాన్ని చేరుకోగలిగితే ప్రతిఒక్కరి జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.. అనే కథాంశంతో స్మైల్ పిక్చర్స్ ఓ సినిమా తెరకెక్కిస్తోంది. దాదాపు 40 సినిమాలకు పైగా వహిస్తున్నారు అని చెప్పారు. షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని సమర్పకుడు డాక్టర్ మల్లె శ్రీనివాసరావు తెలిపారు చాలా చిత్రాలకు మాటల రచయితగా పనిచేశానని, దర్శకుడిగా ఇదే తన తొలిచిత్రమని మంచి కాన్సెప్ట్‌తోసకుటుంబాన్ని అలరించేలా ఉంటుందని దర్శకుడు తెలిపారు..

వైఎస్ బయోపిక్!



సినిమాల్లో జీవిత కథలకు మంచి డిమాండ్ ఉంది.. హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ ఇలా ఏ ఉడ్ అయినా బయోపిక్‌లకు మంచి ఆదరణ లభిస్తోంది.. అదేబాట లో ఇపుడు మరో బయోపిక్ టాలీవుడ్‌లో రాబోతోంది.. మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం ఆధారంగా ఓ చిత్రాన్ని తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. ఈచిత్రంలో ఆయన పాత్రలో ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి నటించనున్నట్టు సమాచారం. మహి వి.రాఘవ్ దర్శకత్వం వహించనున్నట్టు తెలుస్తోంది.

మహేష్‌కు జోడీగా


మహేష్‌బాబు హీరోగా వంశీ పైడిపల్లి తీయబోయే చిత్రానికి కథానాయికగా పూజ హెగ్డేను ఎంపికచేసినట్టు సమాచారం. పూజా హెగ్డే గతంలో డిజె, ముకుంద,సినిమాల్లో నటించారామె.. ప్రస్తుతం ఈ హీరోయిన్ బెల్లకొండ శ్రీనివాస్ హీరోగా శ్రీ వాసు దర్శకత్వంలో నటిస్తోం ది. మహేష్‌బాబు, వంశీ పైడిపల్లి దిల్‌రాజు నిర్మిస్తున్నారు. రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. ఈసినిమాలో అల్లరి నరేష్ కూడ నటించబో తున్నారు.. భారీగా తెరకెక్కబోమే.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తు న్నారు.. ఫిబ్రవరి నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. ఈసినిమాలో అల్లరి నరేష్ కూడ నటిబచబోతున్నారు.. భారీగా తెరకెక్కించబోయే ఈసినిమా ప్రీపొడక్షన్ పనులు వేగంగా జరుగుతు న్నాయి.. త్వరలో ఈసినిమాకు సంబంధించిన వివరాలు ప్రకటించనున్నారు.

మెగా హీరో సినిమాలో

వినాయక్, సాయిధరమ్‌తేజ్ సినిమా షూటింగ్ ఇటీవలే మస్కట్‌లో పూర్తయింది.. త్వరలో హైదరాబాద్ కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది.. త్వరగా చిత్రీకరణ పూర్తిచేసుకుని ఫిబ్రవరి 9న సినిమాను విడుదల చేసే ఆలోచనలో యూనిట్ ఉంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటిస్తున్న ఈసినిమాలో సప్తగిరిపాత్ర హైలెట్‌గా నిలువనుందని టాక్.. ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పాత్రలో సప్తగిరి చేసే కామెడీ చాలా బాగుంటుందని తెలుస్తోంది.. సాయిధరమ్‌తేజ్ ఈసినిమాతో హిట్ అందుకుంటారని చిత్రం యూనిట్ చెబుతోంది.. సి.కల్యాణ్ ఈ ప్రాజెక్టును ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు.. ఆకుల శివ కథ, మాటలు అందిం చటం విశేషం.. త్వరలో టైటిల్‌ను అనౌన్స్ చేయబోతున్నారు.



సంక్రాంతికి 'రంగుల రాట్నం' రాబోతోంది




2017లో 'రారండోయ్ వేడుక చూద్దాం'.. హలో వంటి సూపర్‌హిట్ చిత్రాలను అందించిన అన్నపూర్ణస్టూడియోస్ నిర్మించిన 'రంగుల రాట్నం' చిత్రం ఈసంక్రాంతికి విడుదల కాబోతోంది.. రాజ్ తరుణ్, చిత్రా శుక్లా జంటగా నటించిన ఈచిత్రానికి శ్రీరంజని దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన షూటింగ్ టోటల్‌గా పూర్తయింది.. ఫైనల్ పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్‌జరుగుతోంది.. అన్నపూర్ణ స్టూడియోస్ మళ్లీ రాజ్‌తరుణ్‌తో చేస్తున్న 'రంగుల రాట్నం' సంక్రాంతికి విడుదల కాబోతోంది..



'అల్లుడు శ్రీను'తో తెలుగు తెరకు పరిచయం అయిన బెల్లంకొండ శ్రీనివాస్ 'జయ జానకి నాయక' చిత్రంతో మంచి విజయాన్ని అందుకుని త్వరలో 'సాక్ష్యం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు..

అదృష్టంగా భావిస్తున్నా



సాక్ష్యం సినిమా గురించి?

కథపరంగా నేను ఇప్పటి వరకు చేసిన సినిమాల్లో సాక్ష్యం బెస్ట్ సినిమా అవుతుంది.. సినిమాలో 5 యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయి. పీటర్ హెయిన్స్ మాస్టర్ చాలెంజింగ్‌గా తీసుకుని వాటిని కంపోజ్ చేశారు..

సినిమాలో మీ పాత్ర గురించి చెప్పండి?

దర్శకుడు శ్రీవాస్ నా పాత్రను చాలా బాగా డిజైన్ చేశారు. .నేను వీడియో గేమ్ డిజైనర్‌గా ఈసినిమాలో కన్పిస్తా.

ఈసినిమా షూటింగ్ విశేషాలు?

మూడుపాటలు, క్లైమాక్స్ మినహా సినిమా మొత్తం పూర్తయింది.. త్వరలోనే న్యూయార్క్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది..

సాక్ష్యం అనే టైటిల్ పెట్టటానికి కారణం?

మా సినిమా ప్రకృతి చుట్టూ తిరుగుతుంది.. అందుకే ఈ టైటిల్ అయితే బాగుంటుందని పెట్టాం.

మీరు వినాయక్, బోయపాటి శ్రీను వంటి టాప్ దర్శకులతో పనిచేశారు. దాని గురించి?

నాన్న మంచితనం వలన నాకు పెద్ద దర్శకులతో పనిచేసే అవకాశం వచ్చింది.. వారి దగ్గర చాలా నేర్చుకున్నాను. కెరీర్ మొదట్లోనే వారితో వర్క్ చేయటం అదృష్టంగా భావిస్తున్నా.

మీ సినిమాలకు విమర్శకులు ఎవరు?

నా స్నేహితులు మరియు కుటుంబ సభ్యులే నా విమర్శకులు.. నేను ఎక్కువ బయట తిరగను కాబట్టి వారి సలహాలు సూచనలే పాటిస్తాను.

సాక్ష్యం ఎపుడు విడుదల అవుతుంది?

ఈ ఏడాది వేసవిలో విడుదల చేయటానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.. మే నెలలో రిలీజ్ అవ్వొచ్చు..

మీ తదుపరి చిత్రాలు?

ప్రస్తుతం నేను సాక్ష్యం సినిమాపైనే ఫోకస్ చేస్తున్నాను. కొత్తసినిమా ఒప్పుకుంటే అధికారికంగా తెలియజేస్తాను.



న్యూ ఫొటో లుక్
-తాప్సీ

అనసూయ పాత్ర అదేనా?

1985లో జరిగే అచ్చమైన పల్లెటూరి ప్రేమకథగా తెరకెక్కబోతున్న సినిమా రంగస్థలం 1985.. ఇందులో రామ్‌చరణ్ సరసన సమంత హీరోయిన్‌గా నటిస్తోంది. సుకుమార్ ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు.. ఆది పినిశెట్టి, ప్రకాష్‌రాజ్,రావు రమేష్, జగపతిబాబు తదితరులు ఈసినిమాలో ముఖ్యపాత్రల్లో కన్పించబోతున్నారు.. వారితోపాటు నటి, యాంకర్ అనసూయ కూడ ఈసినిమాలో ముఖ్యమైన పాత్రలో కన్పించనున్నారు.. ఇంతకీ ఆమెది ఏపా త్ర అనుకుంటున్నారు.. మేనత్త పాత్రట.. చరణ్‌కు మేనత్తగా కన్పిస్తుందని చిత్రం సన్నిహితవర్గాల టాక్.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించబోతున్న ఈసినిమా కొత్త షెడ్యూల్ నేడు రాజమండ్రిలో ప్రారంభంకానుంది.. మైత్రి మూవీ మేకర్స్ ఈసినిమాను నిర్మిస్తోంది.. ఇటీవలే విడుదలైన ఆడియో ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. మార్చి 30న ప్రేక్షకులముందుకు రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి

డాలర్‌తో రూపాయి జూమ్!

న్యూఢిల్లీ, జనవరి 2: డాలరుతో రూపాయి మారకం విలువలు రెండేళ్ల గరిష్టానికి చేరాయి. 63.44 రూపాయలుగా మారకం విలువలు నమోదయ్యాయి. 2015 జులై తర్వాత ఇదే గరిష్ట విలువలున్న మారకం విలువలుగా నిపుణులు చెపుతున్నారు. కొత్త సంవత్సరంలో రూపాయి మారకం విలువలు ఆశాజనకంగా మారాయి. 63.68 రూపాయల మారకం విలువలతో పెరిగాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే మారకం విలువలు 19 పైసలు పెరిగాయి. అంతర్జాతీయంగా డాలర్ విలువలు మేజర్ కరెన్సీలతో పోలిస్తే పడిపోతున్న తరుణంలో రూపాయి పటిష్టం అయింది. 63.76నుంచి 63.68లకు చేరింది. అమెరికా డాలర్‌తో మారకం విలువలు తాజాగా 20 పైసలు లాభానికి 63.48 వద్ద ముగిసాయి. మేజర్ కరెన్సీలతో పోలిస్తే డాలర్ మూడునెలల కనిష్టానికి చేరింది. మొత్తం ఆరు మేజర్ కరెన్సీలతో పోలిస్తే డాలరు విలువలు సగటున 92.162గా నిలిచాయి. తదనంతరం 92.080కి చేరింది. సెప్టెంబరు 22 నాటి కనిష్ట ధరలను నమోదుచేసింది. బ్యాంకులు, ఎగుమతిదారుల నుంచి అమెరికా డాలర్ల విక్రయాలు పెరగడమే ఇందుకు కారణంగా నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ సూచి 9.8శాతంకు దిగజారింది. 2003నాటి అధ్వాన్న పరిస్థితిని నమోదు చేసింది. 2017లో డాలర్ మళ్లీ పుంజుకుంది. అమెరికా బయటి దేశాల్లో ఆర్థికవృద్ధి పుంజుకోవడంతో అంతర్జాతీయ విలువల ఆధారంగా కరెన్సీ రేట్ పెరి



గింది. ఇతర దేశాల కేంద్ర బ్యాంకులు కఠినమైన మానిటరీ పాలసీ విధానాలను అమలుచేయడం, ఫెడ్ రిజర్వు ఇతరులమధ్య తక్కువ తేడా ఉండటం వంటివి కొంత కీలకం అయింది. 2017లో రూపాయి ఆరుశాతానికిపైగాబలపడింది. భారత్ మార్కెట్లకు పటిష్టంగా నిధులు రావడమే ఇందుకుకీలకం. డాలర్‌తోపాటు ఇతర గ్లోబల్‌కరెన్సీల మారకం విలువలను కూడా కదిలించింది. 2018 మొదటి త్రైమాసికంలో రూపాయి మారకం విలువలు డాలరుతో పోలిస్తే 63స్థాయికి చేరుతుందని అంచనా. ఫారెక్స్ సలహా సంస్థ ఐఎఫ్‌ఎగ్లోబల్ అంచనాలను బట్టి చూస్తే గ్లోబల్ వృద్ధి, అమెరికా ఫెడ్ పటిష్టమైన గణాంకాలు, ఇతర దేశాల సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలు కొంత కీలకం అవుతాయి. ఆయా బ్యాంకులు ఆస్తిఅప్పుల పట్టీలను సమన్వయంచేసుకునేందుకు పెంచే వడ్డీరేట్లే కీలకం అవుతాయని అంచనా. మొత్తంగాచూస్తే 2018లో రూపాయి మారకం విలువలు పటిష్టంగా ఉంటాయని ఐఎఫ్‌ఎ గ్లోబల్ అంచనా వేసింది.

ఐదునెలల గరిష్టానికి ఉత్పత్తిరంగం వృద్ధి



న్యూఢిల్లీ, జనవరి 2: ఉత్పత్తిరంగంలో ఐదునెలల గరిష్టస్థాయి వృద్ధి డిసెం బరు నెలలో నమోదయింది. ప్రైవేటు సర్వేసంస్థ నిక్కీ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ సర్వేను చూస్తే డిసెంబరునెలలో కొత్త ఆర్డర్లు ఎక్కువ రావడం, ప్రైవేటు సంస్థలు ధరలు పెంచుకోవడం వంటివి చూస్తుంటే ఎక్కువ ఉత్పత్తి రంగ వృద్ధి కనిపించింది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా భారత్ సమస్యల నుంచి అధిగమించి కొంత రికవరీ సాధిం చిందని అంచనా వేసింది. ధరల పెరుగుదల కారణంగా రిజర్వుబ్యాంకు వడ్డీరేట్ల తగ్గింపు నుంచి వెనకడుగు వేసింది. నిక్కీ పర్చేజింగ్‌మేనేజర్స్ సూచి ఐహెచ్‌ఎస్ మార్కెట్ నివేదిక ప్రకారంచూస్తే డిసెంబరు 54.7పాయింట్లకు చేరింది. నవంబరు నెలలో 52.6 పాయింట్లు మాత్రమే ఉన్న ఈ సూచి డిసెంబరులో ఐదునెలల గరిష్టస్థాయికి పెరిగింది. భారత్ వస్తు తయారీ వ్యవస్థ రికవరీ దశలో ఉంది. 2012 డిసెంబరు తర్వాత శరవేగంగా వృద్ధిని సాధిస్తున్నట్లు ఐహెచ్‌ఎస్ మార్కెట్ ఆర్థికవేత్త ఆష్నాదోధియా వెల్లడించారు. 2012 డిసెంబరు తర్వాత అక్టోబరు 2016 మధ్య వరకూ ఆర్డర్లు లేకపోవడం దేశీయంగాను, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ఇటీవలి కాలంలో ఆర్డర్లు పెరగడం వంటివి ఉత్పత్తి రంగ వృద్ధిని సూచిస్తున్నాయి. డిసెంబరునెలలో ఉత్పత్తిరంగంలో ఎక్కువ వేతనాలు కూడా నమోదయ్యాయి. ఆగస్టు 2012 నాటికంటే ఎక్కువ ఉపాధి కల్పన జరిగిందని అంచనా. కొత్త ఆర్డర్ల ఉపసూచీలో దేశీయ డిమాండ్‌కు కొలమానంగా ఉన్న ఈ సూచి డిసెంబరులో 56.8 పాయింట్లకు చేరింది. 2016 అక్టోబరు నాటికంటే ఎక్కువ పెరిగింది. విదేశీ డిమాండ్ కూడా జూన్ నెలనుంచి తన వేగవంతమైన డిమాండ్‌ను సూచిస్తోంది. మార్కెట్ వాతావరణానికి అనుగుణంగా రానున్న 12నెలల్లో ఈ వాతావరణం కనిపిస్తుందని దోధియా అన్నారు. మొత్తంగా ద్రవ్యోల్బణం చూస్తే కేంద్రబ్యాంకు మధ్యంతర లక్ష్యం 4శాతానికి అనుగుణంగానే వచ్చేనెలలోఉంటుందని దోధియా అంచనా వేసారు. నవంబరునెలలో రిటైల్‌ద్రవ్యోల్బణం రిజర్వుబ్యాంకు లక్ష్యం నాలుగు శాతాన్ని అధిగమించింది. ఆర్‌బిఐడిసెంబరునాటి సమావేశం మినిట్స్‌ను చూస్తే బ్యాంక్ సభ్యులు ద్రవ్యోల్బణంపై ఎక్కువ ఆందోళన చెందుతున్నట్లు కనిపిస్తోంది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
భెల్	98.00	3.16
అశోక్‌లేలాండ్	123.30	3.74
విప్రో	318.90	0.36
ఇన్‌ఫ్రాటెల్	377.85	2.11
టెక్‌మహీంద్రా	512.35	1.94
హిండాల్కో	272.05	0.29
ప్రెస్టీజ్	322.10	1.58
కోల్‌ఇండియా	270.35	1.46
ఇక్రా	3964.25	1.22
ఇండిగో	1203.05	0.09
హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు	1872.70	0.85

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

అరబిందోఫార్మా	671.85	-1.94
ఐడియా	100.75	-3.91
కోరమండల్	542.00	-3.18
డిసిబిబ్యాంకు	194.00	-1.77
రిల్‌ఇన్‌ఫ్రా	563.60	-1.61
భారతిఎయిర్‌టెల్	516.30	-2.24
బ్రిటానియా	4666.25	-1.54
హాత్‌వే	39.25	-1.51
యూనియన్‌బ్యాంకు	141.90	-2.10
ఐడిబిఐ	59.40	-1.57
ఎంఎంటిసి	71.05	-2.80

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	96
డ్రెస్డ్	(Dressed)	118
విత్ స్కిన్	(with skin)	171
స్కిన్‌లెస్	(Skinless)	195

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (3 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	350	Hyderabad
(రిటైల్ ధర రూ.4.10		(Retail Price Rs.4.10)
విజయవాడ	360	Vijayawada
గోదావరి	360	Godavari
విశాఖపట్నం	366	Visakha
వరంగల్	351	Warangal
చిత్తూరు	368	Chittoor
చెన్నై	375	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	400	New Delhi
కోల్‌కతా	400	Kolkata
బెంగళూరు	375	Bangalore
నమక్కల్	385	Namakkal

బులియన్ ధరలు

	2 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29960	29620
22 క్యారెట్లు (10గ్రా)99.5	28080	27740
వెండి .999 (కేజీ)	41623	40641
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29930	29590
22 క్యారెట్లు (10గ్రా)99.5	28050	27710
వెండి .999 (కేజీ)	41615	40633
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29950	29610
22 క్యారెట్లు	28070	27730
వెండి బార్ (కేజీ)	41633	40656
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29990	29640
22 క్యారెట్లు (10గ్రా)	28120	27760
వెండి (కేజీ)	41655	40652
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29950	29610
22 క్యారెట్లు (10గ్రా)99.5	28070	27730
వెండి .999 (కేజీ)	41623	40641
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29950	29610
22 క్యారెట్లు	28070	27730
వెండి బార్ (కేజీ)	41623	40641

ఐపిఒకు వస్తున్న బంధన్ బ్యాంకు

ముంబయి, జనవరి 2: ప్రైవేటురంగంలో రిజర్వు బ్యాంకు అనుమతించిన మైక్రోఫైనాన్స్ కంపెనీ బంధన్ బ్యాంకు ఐపిఒకు వస్తోంది. సెబీకి ఇందుకు సంబంధించిన దరఖాస్తులను అందచేసింది. ఐపిఒ జారీద్వారా సుమారు రూ.2500 కోట్లు నిధులు సమీకరించాలని నిర్ణయించింది. బంధన్‌బ్యాంకు డిఆర్‌హెచ్‌పిని సెబీకి దాఖలు చేసింది. మొత్తం 11,92,80,494 షేర్లను పదిరూపాయల ముఖ విలువ ఉన్న వాటిని ఐపిఒకు తెస్తోంది. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మూడేళ్ల పరిమితి తర్వాత ఐపిఒకు వస్తున్నట్లు వెల్లడించింది. బ్యాంకింగ్‌కార్యకలాపాల్లో మూడేళ్ల పూర్తయిన తర్వాతనే ఐపిఒకు వస్తున్నామని, మార్కెట్ వాతావరణానికి అనుకూలంగా ఈ ఐపిఒ తేదీలుంటాయని బ్యాంకు ఎండి చంద్రశేఖర్ ఘోష్ అన్నారు. ఐపిఒకు తాజా



గా9,76,63,910ఈక్విటీవాటాల్లో 1,40,50,780 వాటాలను ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ 75,65, 804 షేర్లు ఐఎఫ్‌సి, ఫిగ్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీకి చెందినవి ఉంటాయి. ఇప్పటివరకూ బ్యాంకింగ్‌రంగంలో ఇదే పెద్ద ఐపిఒగా చెపుతున్నారు. ఈ ఐపిఒ ద్వారా రూ.2500 కోట్లు సమీకరించాలని నిర్ణయించారు. బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇల్లో కూడా వీటిని జాబితా చేస్తారు. 2015 ఆగస్టు 23వ తేదీ నుంచి మైక్రోఫైనాన్స్ కంపెనీగా ఉన్న బంధన్ ఫైనాన్స్ బ్యాంకుగా మారింది. 24రాష్ట్రాల్లో 501 శాఖలను ఏర్పాటు చేసింది. సింగపూర్ సావరిన్ వెల్త్‌ఫండ్ జిఐసి, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఐఎఫ్‌సి, ఐదు శాతం వాటాలు కలిగి ఉన్నాయి. ఐఎఫ్‌సి, జిఐసి సంస్థల ప్రతినిధులు బ్యాంకుల బోర్డులో చేరారు. ప్రస్తుతం బ్యాంకుకు 840 శాఖలు 383 ఎటిఎంలు 11మిలియన్లకస్టమర్లుఉన్నారు. మొత్తం 70శాతం శాఖలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి.

ఐపిఒకు వస్తున్న లెమన్‌ట్రీ

న్యూఢిల్లీ, జనవరి 2: ఆతిథ్యరంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న లెమన్‌ట్రీ హోటల్స్ ఐపిఒ జారీకి మార్కెట్ల పర్యవేక్షణ సంస్థ సెబి అనుమతిని సాధించింది. కంపెనీ తన డిఆర్‌హెచ్‌పి దరఖాస్తులను సెబీకి సెప్టెంబరులోనే దరఖాస్తుచేసింది. గతనెల 22వ తేదీ ఇందుకు సంబంధించిన పరిశీలన చేసిన సెబి తాజాగా ఆమోదముద్రవేసింది. లెమన్‌ట్రీ హోటల్స్ పబ్లిక్ ఆఫర్ మొత్తం 19,57,97వేల షేర్లను ప్రస్తుత వాటాదారుల నుంచి విక్రయం చేస్తుంది. మేపిల్ వుడ్, విష్పరింగ్‌రిసార్ట్స్, పామ్స్ ఇంటర్నేషనల్, ఆర్‌జెకార్ప్ సంస్థలు లెమన్‌ట్రీలో ప్రస్తుత వాటాదారులుగా ఉన్నాయి. ఐపిఒ తర్వాత ఈక్విటీ మూలధనలో 24.90శాతంగా ఉంటుంది.



ఈ ఐపిఒ ఈక్విటీ వాటాలను స్టాక్ ఎక్ఛేంజిల్లో జాబితాచేయడంద్వారా ఇన్వెస్టర్లకు భద్రతనిస్తోంది. దీనివల్ల మా బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని, వాటాదారులకు నగదు లభ్యత పెరుగుతుందని లిస్టింగ్ వల్ల పబ్లిక్ మార్కెట్‌కు ఎక్కువ అవకాశం కలుగుతుందని కంపెనీ తన డిఆర్‌హెచ్‌పిలో వెల్లడించింది. కోటక్ మహీంద్ర కంపెనీ, సిఎల్‌ఎస్‌ఎ ఇండియా, జెపిమోర్గాన్ ఇండియా, ఎస్ సెక్యూరిటీస్ వంటివి కంపెనీ పబ్లిక్ ఇష్యూను పర్యవేక్షిస్తాయి. బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇల్లో ఈ షేర్లు జాబితా అవుతాయి. కంపెనీకి 40 హోటళ్లవరకూ ఉన్నాయి. 4300 గదులతో ఈ హోటళ్లు 24 నగరాల్లో ఉన్నాయి. 2002లో పాటు కేశ్వాని ఆధ్వర్యంలో స్థాపించిన ఈ కంపెనీ హోటళ్లు నాలుగు బ్రాండ్లలో ఉన్నాయి. లెమన్‌ట్రీ ప్రీమియర్, లెమన్‌ట్రీ రిసార్ట్సు, లెమన్‌ట్రీహోటల్స్, రెడ్‌ఫాక్స్ హోటల్స్ నాలుగు బ్రాండ్లలో ప్రస్తుతం కొనసాగుతున్నాయి.

మందగమనంతో ముగిసిన మార్కెట్లు

కార్పొరేట్ ఫలితాలపైనే ఇన్వెస్టర్లు

చెన్నై, జనవరి 2: కార్పొరేట్ సంస్థల ఆర్థిక ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు అప్రమత్తంగా ట్రేడింగ్ జరపడంతో మార్కెట్లు నిలకడగా కొనసాగాయి. భారత్ మార్కెట్లలో జాబితా అయిన షేర్లు కొత్త సంవత్సరంలో మందగమనంతో ట్రేడింగ్ ప్రారంభించాయి. అదే గత ఏడాది భారీస్థాయిలో లాభాలను ఆర్జించాయి. ఇన్వెస్టర్లు ఎక్కువగా కార్పొరేట్ ఆర్థిక ఫలితాలపై దృష్టిపెట్టడంతో మార్కెట్లు మందగమనంతో ముగిసాయనే చెప్పాలి. టిసిఎస్, ఇన్ఫోసిస్ సంస్థల ఫలితాలు వచ్చేవారం వెలువడనున్నాయి. ఫెడ్‌రిజర్వు డిసెంబరు సమావేశం మినిట్స్ వివరాలను కూడా ట్రేడర్లు పరిగణనలోకి తీసుకోవడంతో లావాదేవీలు మందకొడిగా సాగాయి. ఇక స్థూల ఆర్థికాంశాలను పరిగణనలోకి తీసుకుంటే ప్రభుత్వం2018/19 బడ్జెట్‌ను ఫిబ్రవరిలోనే విడుదలచేస్తోంది. రిజర్వుబ్యాంకు పాలసీ సమావేశాలను ఈ బడ్జెట్ ప్రతిబింబించనున్నది. దేశీయంగా జరిగే అంశాలు కూడా కొంతమార్కెట్లను ప్రభావితంచేస్తాయని గౌరంగ్‌షా వెల్లడించారు. 30షేర్ బిఎస్‌ఇ సెన్సెక్స్ 0.49శాతం దిగువన అంటే 33,812.26 పాయింట్లవద్ద ముగించింది. ఎన్‌ఎస్‌ఇ సూచి నిఫ్టీ కూడా 6.65 పాయింట్ల ఎగువన అంటే 10,442.20 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. బిఎస్‌ఇ అన్ని విభాగసూచీల్లో ఆయిల్ అండ్‌గ్యాస్‌సూచి 0.51శాతం దిగజారింది. ఆ తర్వాత ఎఫ్ఎంసిజి 0.42 శాతం, పిఎస్‌యు, ఇన్‌ఫ్రా సూచి 0.34శాతం చొప్పున దిగజారాయి. ఇతర



త్రా చూస్తే ఆటోరంగసూచి 0.15శాతం, విద్యుత్ 0.13శాతం, మెటల్ 0.05శాతం చొప్పున ముగిసాయి. సెన్సెక్స్ లాభాల్లో ఉన్న కంపెనీల్లో టాటామోటార్స్ 3.16శాతం, ఒఎన్‌జిసి 2.36శాతం, కోల్ ఇండియా 1.46శాతం, ఎన్‌టిపిసి 1.19శాతం, ఇండస్ ఇండ్‌బ్యాంకు 1.15శాతం, చొప్పున లాభపడితే నష్టాలు పొందినసంస్థల్లో భారతి ఎయిర్‌టెల్ 2.24శాతం, ఎస్‌బిఐ 1.35శాతం, మారుతి 1.24శాతం, ఎల్‌అండ్‌టి1.01శాతం, హీరోమోటోకార్ప్ 0.92శాతం చొప్పున ముగిసాయి. చమురు కంపెనీలు ముడిధరలు పెరగడంతో వీటిషేర్లు క్షీణించాయి. బ్రెంట్‌ముడిచమురు 67.27శాతం చొప్పున బ్యారెల్‌కు నడిచాయి. 2015మే నెల నాటిధరలను నమోదుచేసాయి. హెచ్‌పిసిఎల్ 1.98శాతం, భారత్ పెట్రోలియం 2.12శాతం చొప్పున నష్టపోయాయి. విదేశీ పోర్టుఫోలియోఇన్వెస్టర్లు 325.91కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసారు. ముందురోజు దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 1300.31 కోట్లు కొనుగోళ్లు జరిపారు. ఆసియాపసిఫిక్ షేర్లు జపాన్ బయట మార్కెట్లలో 0.5శాతంపెరిగాయి. విలువలపరంగా గత ఏడాది విలువలకంటే మూడోవంతు పెరిగాయి. జపాన్‌నిక్కీ సెలవులో మూతపడగా ఇమినీ ఫ్యూచర్స్ ఎస్‌అండ్‌పి 500 0.15శాతం పెరిగాయి. ఇక షాంఘై బ్లూచిప్స్ ఒకటిశాతం చొప్పున పెరిగాయి. కైక్సిన్‌ఇండెక్స్‌నుచూస్తే చైనా పారిశ్రామికరంగం నాలుగునెలల గరిష్టంగా అంటే డిసెంబరులో 51.5 పాయింట్లకు పెరిగిందని నిపుణులు వెల్లడించారు.మొత్తంమీద మార్కెట్లుకొత్త సంవత్సరంలో మార్కెట్లుమందగమనంతోనే ప్రారంభమయ్యాయని చెప్పకతప్పదు.

30రోజుల్లోపు ఇంటర్ కనెక్టివిటీ పాయింట్స్ ఇవ్వాలి

లేదంటే రోజుకు లక్ష జరిమానా

న్యూఢిల్లీ, జనవరి 2: టెలికాం రంగంలో ఉన్న ప్రతి ఆపరేటర్ ఇకపై ఇంటర్‌కనెక్టివిటీ పాయింట్లను దరఖాస్తుచేసుకున్న 30రోజుల లోపు కల్పించాల్సి ఉంటుందని, ఒక సర్వీస్ ప్రొవైడర్‌నుంచిమరొక సర్వీస్‌ప్రొవైడర్‌కు సేవలు పొందేందుకు టెలికాం కంపెనీల్లో ఏర్పడే ఈ ఇంటర్ కనెక్టివిటీ ఏర్పాటుద్వారా ఏకంపెనీ వినియోగదారుడైనా నిరంతరాయంగా కాల్స్ మాట్లాడుకునే సదుపాయం ఏర్పడుతున్నది. గతంలో ఈ ఇంటర్‌కనెక్టివిటీ పోర్టళ్లపరంగా ఆర్‌జియోకు ఇతరటెలికాం కంపెనీలకు ఏర్పడిన తారస్థాయి వివాదంతో ట్రాయ్ కొత్త మార్గదర్శకాలను విడుదలచేసింది. ఖచ్చితంగా దరఖాస్తు అందిన 30 రోజులలోపు అందచేయాలని ఉత్తర్వులు జారీచేసింది. ఎవ్వరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో ఖచ్చితంగా వారిపై జరిమానా విధించడం జరుగుతుంది. లేదా సంబంధిత చట్టాలు, నియమాలు, ఉత్తర్వులు, లేదా మార్గదర్శకాలను అనుసరించి చర్యలు ఉంటాయి. రోజుకు లక్ష రూపాయలు దాటకుండా జరిమానా విధించేఅవకాశం కూడా ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆర్థిక డిస్‌ఇన్సెంటివ్‌గా ట్రాయ్ అభివర్ణించింది. లైసెన్స్ ఉన్న సేవల ప్రాంతంలో నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ జరిమానా పడుతుంది. మంగళవారం ట్రాయ్ టెలికాం ఇంటర్‌కనెక్షన్ రెగ్యు



లేషన్స్ 2018 నిబంధనలను జారీచేసింది. వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి ఈ నిబంధనలు అమలులోకి వస్తాయి. ఇంటర్‌కనెక్షన్ ఒప్పందం ప్రకారం కనెక్షన్ మంజూరు, లేదా తదనంతరం పాయింట్లను పెంచుకోవడం, ఇంటర్‌కనెక్షన్ ఛార్జీలు, లేదా తొలగింపు, ఇతర ఆర్థిక పరమైన జరిమానాలు వంటి విషయాలపై ట్రాయ్ స్పష్టతనిచ్చింది. ట్రాయ్ జారీచేసిన నిబంధనలు, గతంలోని మార్గదర్శకాలు, ఉత్తర్వులను అనుసరించి ఇంటర్‌కనెక్షన్ ఛార్జీలు లేదా సెటప్ ఛార్జీలు, ఇన్‌ఫ్రా ఛార్జీలను పరస్పరం సంప్రదింపులు ఒప్పందాలద్వారా చేసుకోవాల్సినవిగా ఉన్నాయని అంచనా. అలాగే ట్రాయ్ కూడా వీటిని నిర్ణీత సమయాల్లోగా సమీక్షిస్తుంది. ఈ ఛార్జీలు సహేతుకంగాను, పారదర్శకంగాను, ఎలాంటి వివక్ష లేకుండా ఉండేటట్లు ట్రాయ్ వీటిని సమీక్షచేస్తుందని వెల్లడించింది. రిలయన్స్ జియో మార్కెట్‌లోకి ప్రవేశించిన వెంటనే ఈ పాయింట్ ఆఫ్ ఇంటర్‌కనెక్షన్స్ వివాదం వెలుగులోకి వచ్చింది. ఇతర టెలికాం కంపెనీలు తమకు కోరినన్ని ఇంటర్ కనెక్షన్ పాయింట్లు ఇవ్వడం లేదని ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేసింది.

ఎటిఎం లావాదేవీలు మరింత ప్రియం!



న్యూఢిల్లీ, జనవరి 2: సామాన్య ప్రజలపై మరోభారం పడబోతుంది. ఎటిఎం ఆపరేటర్లు, ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులు ఎటిఎం లావాదేవీల ఇంటర్-బ్యాంకు ఛార్జీలను పెంచాలని నిర్ణయిస్తున్నాయి. ఓ వైపు డిమానిటైజేషన్, మరోవైపు నిర్వహణ వ్యయాలు పెరగడంతో, ఈ మేరకు నిర్ణయం తీసుకోబోతున్నట్లు పేర్కొన్నాయి. ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇప్పటికే ఈ విషయంపై వేరువేరుగా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో దీనిపై చర్చించినట్లు తెలిసింది. ఇంటర్‌బ్యాంకు ఛార్జీని ఓ బ్యాంకు కస్టమర్ వేరే బ్యాంకు ఎటిఎంలను వాడుకున్నందుకు ఆ బ్యాంకుకు విధిస్తారు. దీంతో చిన్న ఎటిఎం నెట్‌వర్క్స్ కలిగి ఉన్న బ్యాంకులకు భారంగా మారుతోంది. వ్యయాల భారం పెరిగిపోతుంది. దీంతో బ్యాంకులు వ్యయాల్లో కొంత భాగాన్ని వినియోగదారులకు తరలించాలని ప్లాన్ చేస్తున్నాయి. ప్రైవేట్ రంగ బ్యాంకులు ఇంటర్-బ్యాంకు ఫీజులను పెంచాలని కోరుతుండగా, కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే తమ ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయని, ఒకవేళ ఇంకా వీటిని పెంచితే, తమ కస్టమర్లను కోల్పోతామని పేర్కొంటున్నాయి. ఫీజుల పెంపుకు మరో కారణం, ఎటిఎం కంపెనీలు ప్రస్తుతం ఒత్తిడిలో కొనసాగుతుండడం అని కూడా తెలుస్తోంది. డిమానిటైజేషన్ తర్వాత డిజిటల్ లావాదేవీలు పెరిగి, ఎటిఎం వాడకం భారీగ తగ్గిపోయింది. దీంతో ఎటిఎం కంపెనీలు ఒత్తిడిలో పడిపోయాయి.

ఇక ఆ చెక్‌బుక్‌లు వాడవద్దు



న్యూఢిల్లీ, జనవరి 2: స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాలో విలీనమైన ఆరు అనుబంధ బ్యాంకుల చెక్‌బుక్‌లు ఇక నుంచి చెల్లవని ఎస్‌బిఐ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ఆరు బ్యాంకులకు చెందిన ఖాతాదారులు కొత్త చెక్‌బుక్‌లను తీసుకోవడానికి 31 డిసెంరు 2017 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు 2017 సెప్టెంబరులో ఎస్‌బిఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గడువు తీరిపోవడంతో, ఇక వీటి చెక్‌బుక్ చెల్లవని ప్రకటించింది. స్టేట్‌బ్యాంకు ఆఫ్ బికనీర్, జైపూర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ మైసూర్, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ట్రావెన్‌కోర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌తో పాటు భారతీయ మహిళా బ్యాంకులు 2017 ఏప్రిల్ 1న ఎస్‌బిఐలో విలీనమైన సంగతి తెలిసిందే. వీటి విలీనంతో ఎస్‌బిఐ గ్లోబల్ టాప్ 50 బ్యాంకుల్లో ఒకటిగా చేరింది. ఐఎన్‌బి, ఎస్‌బిఐ ఎనీవేర్, ఎస్‌బిఐ మింగిల్ లేదా సమీపంలోని ఏటిఎం, బ్రాంచు వద్ద కొత్త చెక్‌బుక్‌లను కస్టమర్లు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌బిఐ తన ట్విట్టర్ అకౌంట్‌లో పేర్కొంది. చెక్‌బుక్‌లు చెల్లవనే ఫైనల్ వార్నింగ్‌ను కూడా రెండు రోజుల క్రితమే ఎస్‌బిఐ ప్రకటించింది.

మెక్‌డి, హోండాలకు జిఎస్‌టి నోటీసులు

న్యూఢిల్లీ, జనవరి 2: హార్డ్‌క్యాసిల్ రెస్టారెంట్లు, వెస్ట్,సౌత్‌లోని మెక్‌డొనాల్డ్స్, రిటైల్ లైఫ్‌స్టయిల్, హోండా డీల్స్ సంస్థలు తప్పుడు జిఎస్‌టితో వినియోగదారులను మోసం చేస్తున్నట్లు వెల్లడైంది. జిఎస్‌టి ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయకుండా, మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నందున ఈ సంస్థలపై యాంటీ-ప్రాఫిటరింగ్ చర్యలకు ఉపక్రమించినట్లు తెలిసింది. కనీసం ఐదు సంస్థలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సేఫ్‌గార్డ్స్ ఈ నోటీసులు జారీ చేసింది. వాసెలిన్ ఉత్పత్తులపై పన్ను రేటు 18శాతానికి తగ్గించినప్పటికీ, ఇంకా 28 శాతమే విధిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా హార్డ్‌క్యాసిల్ రెస్టారెంట్లపై కూడా జిఎస్‌టిరేటును 18శాతం నుంచి 5శాతానికి తగ్గించినప్పటికీ, ఒక్కకప్ కాఫీధరను రూ.142 నుంచి తగ్గించనట్లు తెలిసింది. డిసెంబరు 29నే డీజి సేఫ్‌గార్డ్స్ ఈ నోటీసులు జారీ చేసింది. కానీ ఇంకా తమకు ఎలాంటి నోటీసులు అందలేదని హార్డ్‌క్యాసిల్ రెస్టారెంట్లు చెబుతోంది. లైఫ్‌స్టయిల్ ఇంటర్నేషనల్ కూడా నవంబర్ 22న 28శాతం జిఎస్ విధించిందని, కానీ ఆ వారం ప్రారంభంలోనే జిఎస్‌టి రేటును 18శాతానికి తగ్గించినట్లు ఫిర్యాదులో తెలిసింది. ఈ విషయంపై స్పందించడానికి లైఫ్ స్టయిల్ ఇంటర్నేసనల్ స్పందించడానికి తిరస్కరించింది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనాలు తమకు అందించడం లేదని 36 మంది కొనుగోలుదారులు చెప్పడంతో, ఫిరామిడ్ ఇన్‌ఫ్రాటెక్‌కు కూడా ఈ నోటీసులు అందాయి. బారెల్లీకి చెందిన కారు డీలర్ హోండా కారు కూడా ఎక్కువ మొత్తంలో పన్నులను విధిస్తున్నట్లు తెలిసింది. ఈ అన్ని ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని, యాంటీ ప్రాఫిటరింగ్ చర్యలు తీసుకోబోతున్నారు.



ఆల్‌టైమ్ గరిష్టానికి డీజిల్ ధరలు



న్యూఢిల్లీ, జనవరి 2: దేశరాజధానిలో డీజిల్ ధరలు సరికొత్త రికార్డు స్థాయిలోకి ఎగశాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో, దేశంలో పెట్రోల్, డీజిల్, కిరోసిన్, ఇంధన ధరలు భారగా పైకి పెరుగుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు ఢిల్లీలో లీటరు డీజిల్‌ను రూ.59.70కు విక్రయించినట్లు తెలిసింది. ఇప్పటివరకు ఇదే అత్యధిక స్థాయి. కోల్‌కతా, చెన్నైలో డీజిల్ ధరలు 2014 సెప్టెంబరు నాటి గరిష్టస్థాయిలను నమోదుచేస్తున్నాయి. ముంబైలో కూడా డీజిల్ ధరలు 2017 మార్చి నాటి స్థాయిలను నమోదుచేస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, మిగా నగరాల్లో పెట్రోల్ ధరలు కూడా 2017 అక్టోబర్3నాటి అత్యధిక ధరలు పలుకుతున్నట్లు వెల్లడైంది. అంతర్జాతీయంగా క్రూడ్‌ఆయిల్ ధరలు పెరుగుతుండటంతో, కస్టమర్లకు కాస్త ఉపశమనం కల్పించడానికి పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభుత్వం అక్టోబర్ నెలలోనే ఎక్సైజ్‌డ్యూటీని రూ.2 తగ్గించింది. అదే నెలలో వంటగ్యాస్‌పై నెలవారీ పెంపెదల చేపడుతున్న ధరల నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకుంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు ఇంధన ధరలను రోజువారీ సమీక్ష చేపడుతున్న సంగతి తెలిసిందే. రోజువారీ సమీక్ష చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా ధరలు పెరగడమే తప్ప తగ్గడంకనిపించలేదు. దీంతోదేశీయంగా కూడా పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతున్నాయి.

మార్కెట్‌కు బ్రిటానియా కొత్తరుచులు

హైదరాబాద్, జనవరి 2: బ్రిటానియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఇప్పుడు సూపర్ ప్రీమియం, రుచికర ప్యూర్ మ్యాజిక్ డ్యూస్ బిస్కట్లను విడుదల చేసింది. ఈ ఉత్పత్తి నలుపు, కరకరలాడే బిస్కెట్ కాగా, పైభాగం లో చాకొలెట్ ఉంటుంది. దీనితో వినియోగదారుల రుచికిఅపురూపమైన అనుభవాన్ని అందిస్తుంది. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న చాకొలెట్, స్యాండ్‌విచ్ బిస్కట్, చాకొలెట్ చిప్ కుకీస్, సెంటర్ ఫిల్డ్ కుకీస్ తదితర బిస్కెట్లతో పోల్చితే ఇది విభిన్నతను కలిగి ఉంటుంది. బ్రిటానియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ మార్కెటింగ్ విభాగం ఉపాధ్యక్షుడు అలి హ్యారిస్ శెరె మాట్లాడుతూ భారతీయ వినియోగదారులు నూతన, వినూత్న మోడళ్లు, స్నాకింగ్ అనుభవాల కోసం వేచి చూడడం ఇటీవలి కాలంలో ఎక్కువైందని, వారికోసం ఈ ప్యూర్ మ్యాజిక్ డ్యూస్‌ను ప్రవేశపెడుతున్నామని ఆయన అన్నారు.

ఆందోళనలతో అట్టుడుకుతున్న ముంబయి

- బస్సు ధ్వంసం, రైల్‌రోకో, ట్రాఫిక్‌స్తంభన
- దళిత యువకుని మృతితో రెచ్చిపోయిన ఆందోళనకారులు

ముంబయి, జనవరి 2: మహారాష్ట్రలోని పూణేజిల్లాలో బ్రిటిష్ పేష్వా యుద్ధం ద్విశత వార్షికోత్సవం సందర్భంగా జరిగిన మాటల యుద్ధం ఉద్రిక్తంగా మారి 28 ఏళ్ల దళిత యువకుడి మృతి కారణం కావడంతో ముంబయిలో ఉద్రిక్తత పెచ్చరిల్లింది. ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చి వాహనాలను నిలిపి వేసారు, రైల్‌రోకో నిర్వహించారు. అంతేకాకుండా మాహారాష్ట్ర బస్‌సర్వీస్ బెస్ట్‌బస్‌నుసైతం నిలిపి వేసారు. ఘట్కోపర్, చెంబూరు, పోవాయ్, ములుండ్, థాణేవంటి ప్రాంతాల్లో నిరసనలు మిన్నంటాయి. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అనుయాయులు, కార్యకర్తలు వందలాది మందిగా రోడ్లపైకి వచ్చి సనస్‌వాడీ నివాసి రాహుల్ ఫతాంగేల్ మృతిపై తీవ్రనిరసన వ్యక్తం చేసారు. ఆయనకు తీవ్ర గాయాలై చనిపోయినట్లు పోలీసులు వెల్లడించడాన్ని మరింత నిరసన ప్రకటించారు. ఉద్రిక్తతలు మరింతగా తీవ్రస్థాయిక చేరడంతో ఘట్కోపర్‌లోని రమాబాయ్‌నగర్, చెంబూరు, ములుండ్‌లలో అనేక షాపులు మూతపడ్డాయి. చెంబూరు గోల్ఫ్‌కోర్స్ వద్ద ఆందోళనకారులు బస్సును ధ్వంసం చేసారు. పిఎల్ లోఖండా ఏ మార్గ్, అమర్‌మహల్ జంక్షన్ వద్ద ఆదర్శనగర్, గోవాండి వంద్ద ఆర్‌పై కార్యకర్తలు రోడ్లను బ్లాక్ చేసారు. అలాగే చెంబూరు స్టేషన్‌వద్ద రైలేల్‌రోకో నిర్వహించారు. స్థానికంగా నడిచే రైలును 25 నిమిషాలపాటు నిలిపివేసారు. దీనివల్ల హార్బర్ లైన్ సేవలు 15 నిమిషాలపాటు నిలిచిపోయాయి. కొందరు ఆర్‌పిఐకార్యకర్తలు ట్రాక్‌లపై నుంచి కదిలేందుకు నిరాకరించారు. వారంతా వెళ్లిన తర్వాతమాత్రమే సేవలు పునరుద్ధరణ జరిగింది. ఆర్‌పిఎఫ్ నుంచి భారీబలగాలు వచ్చి వారందరినీ కదిలించాల్సి వచ్చింది. ఈస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవేపై కూడా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ నిరసనలవల్లనే ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం కలిగిందని చెపుతున్నారు. చెంబూరు నాకా ఇప్పటికీ అంతరాయం కలుగుతూనే ఉంది. అయితే పరిస్థితిని ఎప్పటికప్పుడు అదుపు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు చెప్పారు. సోషల్ మీడియాలో ఏదైనా పోస్టుచేసే ముందు పోలీసులతో వివరాలు చెక్ చేసుకోవాలని ఉన్నతాధికారులు ఆర్‌పిఐ కార్యకర్తలను మందలించడం కనిపించింది. ముంబై పోలీసులు పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని చెపుతున్నారు. ములుండ్‌లో ఎక్కడా బలవంతంగా షాపులు మూయలేదని, ఈ ఆందోళనలో పాలు పంచుకున్న ఆందోళనకారులు షాపు యజమానులను మూసేయాలని విజ్ఞప్తిమాత్రం చేసారని, ప్రస్తుతం పూర్తిగా అదుపులో ఉందని సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీపాద్ కాలే వెల్లడించారు. సోమవారం జరిగిన ఘర్షణల్లో ఒక వ్యక్తి చనిపోగా మరో నలుగురు తీవ్రగాయాల పాలయ్యారు. భీమా కొరేగావ్‌లో ఈ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. 1818లో జరిగిన బ్రిటిష్, పెష్వాస్ మధ్య జరిగిన యుద్ధం సంస్మరణ దినోత్సవ సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఈ ఉద్రిక్తతలు చెలరేగాయి. పూణేలోని భీమాకొరేగావ్‌లో ప్రతి ఏటా దళితులు ఎక్కువ సంఖ్యలో చేరుకుని ఆనాడు బ్రిటిష్, దళిత సైనికుల రెజిమెంట్, పేష్వాలమధ్య జరిగిన యుద్ధం అమరవీరులను గుర్తుకు తెచ్చుకుని సంస్మరణ సభ నిర్వహిస్తారు. మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలను ఆనాడు పేష్వాలు రాజ్యం ఏలారు. దళితులు మద్దతుతో బ్రిటిష్ పాలకులు పేష్వాలపై విజయం సాధించారని, పేష్వాలను ఓడించడంలో దళితులు కీలకపాత్రపోషించినట్లు చెపుతుంటారు. అగ్రవర్ణాల అణిచివేత వైఖరికినిరసనగా ఆనాడే దళితులు ఉద్యమించినట్లు ఇప్పటికీ చెపుతుంటారు. 1927లో ఈ ప్రాంతాన్ని బిఆర్ అంబేద్కర్ సందర్శించిన తర్వాత ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తున్నారు.



సార్వత్రిక ఎన్నికలకోసం ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి భేటీ



న్యూఢిల్లీ, జనవరి 2: సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించే వ్యూహం ఎలా ఉండాలి. ఎలా అమలుచేయాలి. ఎదురైన సమస్యలు, వైఫల్యాలను అధిగమిస్తూ పార్టీనీ 2019 సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం చేసే దిశగా ఆర్‌ఎస్‌ఎస్ టాప్‌నేతలందరూ ఉజ్జయినిలో మూడురోజుల సమావేశాలు ఏర్పాటుచేస్తున్నారు. సమన్వయ్ బైఠక్‌గా చెపుతున్న ఈ మావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, ఆర్‌ఎస్‌ఎస్ ఛీఫ్ మోహన్ భగవత్ ఇతర ముఖ్యనేతలు పాల్గొంటున్నారు. దేశం మొత్తం ఇపుడు వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సంక్షోభం పైనే ఈ సమావేశంలో ఎక్కువ చర్చకు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల లోపే ఇలాంటి సమావేశాలు రెండోసారి జరుగుతున్నాయంటే ఎన్నికలకోసం పార్టీని ఇప్పటినుంచే బిజెపి సమాయత్తం చేస్తున్నట్లు స్పష్టం అవుతోంది. అమిత్‌షాతోపాటే అరుణ్ జైట్లీవంటి వారు ఆర్‌ఎస్‌ఎస్ నేతలను కలుసుకుని గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. నిత్యం జరిగే సమావేశంగానే చెపుతున్నా రెండు సంస్థలమధ్య ఆలోచనలు, అభిప్రాయాలను పరస్పరం తెలుసుకునే సమావేశంగా చెపుతున్నారు. ప్రభుత్వ విధానాలకు ప్రజల ఓటింగ్ శాతం స్పందనవంటి వాటిపై కూడా ఈ భేటీలో చర్చకు వస్తున్నట్లు అంచనా. ఆర్‌ఎస్‌ఎస్ విభాగాల ప్రకారం చూస్తే భారతీయ మజ్దూర్ సంఘ్, లఘు ఉద్యోగ్ భారతి, భారతీయ కిసాన్ సంఘ్, వంటివి కూడా ఇప్పటికే ఆర్థిక వ్యవస్థపై కొంత ఆందోళన వ్యక్తం చేసాయి. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, రైతుల్లో అసహనంవంటివి కీలకంగా వ్యతిరేకత తెస్తున్నట్లు ఈ సంఘాలు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి టాప్ బాస్‌లకు వివరించాయి. వీటన్నింటిపైనా సవరణలు తెస్తూ బిజెపి రానున్న ఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకే ఈ సమన్వయ్ బైఠక్ ఏర్పాటుచేసినట్లు సమాచారం. బిఎంఎస్, బికెఎస్ ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధివిధానాలను పునరాలోచన చేయాలని, ఎక్కువగా ఉపాధి కల్పనపై దృష్టిపెట్టాలని చెపుతున్నారు. బిజెపి పెద్ద నోట్ల రద్దువల్ల నల్లధనం కట్టడి, మనీలాండరింగ్‌వంటిని కట్టడిచేసేందుకు ఎక్కువ అవకాశం కలిగిందని చెపుతున్నా.. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకంలో ఎక్కువ వ్యతిరేకత తెచ్చింది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టిలవల్ల ఎక్కువగా సమస్యలు తలెత్తాయని, అలాగే ప్రభుత్వం సడలించిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను కూడా నష్టం తెస్తున్నట్లు బిఎంఎస్‌వంటి సంఘాలు ఆర్‌ఎస్‌ఎస్‌కు వివరించినట్లు తేలింది.

ఎక్కువ పొత్తులతో.. వచ్చే ఎన్నికల్లో విజయం ఖాయం!

కాంగ్రెస్ పార్టీ సమీక్షల్లో తర్జనభర్జనలు



న్యూఢిల్లీ, జనవరి 3: బిజెపి వ్యతిరేకశక్తులన్నింటినీ ఏకంచేయడంద్వారా 2019 సార్వత్రిక ఎన్నికలో విజయం సాధించగలమన్న ధీమా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో వ్యక్తం అవుతోంది. కొందమంది పార్టీ నేతలైతే హార్ధిక్ పటేల్, అల్పేష్ ఠాకూర్, జిగ్నేష్ మేవానీలతో సమన్వయం చేసుకోవడం కూడా అంత పార్టీకి మంచిదికాదని కొందరుసలహా ఇచ్చారు. కేవలం ఎన్నికల ముందు మాత్రమే ఈ ముగ్గురు నేతలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని, ఇదొకమంచి సాంప్రదాయమేనని ఇలాంటి నేతలను మరింతగా మద్దతు కూడగట్టాలని అధికశాతం నేతలు సూచనలు ఇచ్చారు. కాంగ్రెస్ కూటమిలో చేరినందుకుగాను భారతీయ గిరిజన పార్టీ మరో రెండు సీట్లు సాధించింది. అయితే కాంగ్రెస్ ఈ ప్రతిపక్ష ఐక్యతపై హామీ ఇస్తుందా? వాస్తవానికి 2012 ఎన్నికలతో పోలిస్తే బిజెపికి ఓట్ల శాతం కూడా పెరిగిందని చెపుతున్నారు. గ్రామీణ జిల్లాలోనైతే కాంగ్రెస్‌కే ఎక్కువ ఓటింగ్ జరిగిందని అంచనా. అసెంబ్లీలో అందుకు తగ్గట్లుగానే ఈసారి సీట్లనుసైతం పెంచుకోగలిగింది. కాంగ్రెస్ వ్యూహాలకు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల అనుభవం ఎంతైనా భవిష్యత్తు వ్యూహాలకు కలిసొచ్చింది. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఇంద్రధనుస్సు కూటమిని ఏర్పాటు చేసుకోగలిగితే ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో విజయం తథ్యం అవుతుందని అంచనా. 1996 నుంచి ఎన్నికల గణాంకాలను చూస్తే రాజకీయ కూటమిలపరంగా కాంగ్రెస్ వైఫల్యాలే బిజెపికి కలిసివచ్చాయని తెలుస్తోంది. ఆకారణంగానే బిజెపి ఏకైక మెజార్టీ పార్టీగా 2014 ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. కాంగ్రెస్ బిజెపికంటే అన్ని లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లలో పోటీచేసింది. 1996 నుంచి ఇదే క్రమాన్ని అనుసరించింది. కాంగ్రెస్ బిజెపిలు గెలిచిన ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే 2009లో మినహా బిజెపి కాంగ్రెస్‌కంటే ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఒక్క 2009 మినహా అన్నిసార్లు జరిగిన ఎన్నికల్లో బిజెపికే ఎక్కువ ఓట్లుశాతం రాబట్టిందని తెలుస్తోంది. తక్కువ ఓట్లు సాధించిన రాజకీయ పార్టీలు కూటమిలు కట్టడంద్వారా ఎన్నికల్లో లబ్ధిపొందే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు మేధావుల అంచనాలు చెపుతున్నాయి. 1996, 2009 మినహా కాంగ్రెస్ పార్టీ పోటీచేసిన సీట్లలో ఎక్కువ స్థానాల్లో డిపాజిట్లు పోగొట్టుకున్నది. కాంగ్రెస్ ఎన్నికల పనితీరు బిజెపిని శాసించే స్థాయిలోనికి రావాలంటే ఖచ్చితంగా బిజెపి వ్యతిరేక శక్తులన్నింటికీ ఒకే వేదిక పైకి తీసుకురావాలని చెపుతోంది. 1996 ఎన్నికల్లోను, 1998 ఎన్నికల్లో, 1999 ఎన్నికల్లోను, 2004, 2014 ఎన్నికల్లో కూడా పార్టీ బిజెపి కంటే ఎక్కువ స్థానాల్లోనే పోటీచేసింది. అయితే ఈ సంవత్సరాల్లో ఎక్కువ స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. గెలుపు సాధ్యంకాని స్థానాల్లో కూడా పోటీచేసి కాంగ్రెస్ ఓటమి పాలవడం బిజెపికి కలిసొచ్చింది. ఇలాంటి స్థానాల్లో కాంగ్రెస్‌కంటే బిజెపియే ఎక్కువ లాభపడినట్లు తెలుస్తోంది. 2009లో మినహా మిగిలిన ఎన్నికల్లో ఎక్కువ బిజెపికే లాభం జరిగింది. 1996 నుంచి 2014 వరకూ జరిగిన ఎన్నికల్లో ఇలాంటి సత్తాలేని స్థానాల్లో పోటీచేయడంవల్ల కాంగ్రెస్‌కు ఎక్కువ నష్టం జరిగిందని అంచనా. ఉత్తరప్రదేశ్ నుంచే చూస్తే.. 1996 నుంచి 2014 వరకూ డిపాజిట్లు కోల్పోయిన స్థానాలు 55గా ఉన్నాయి. ఒక్క 2014 ఎన్నికల్లో ఈ సంఖ్య 72 స్థానాలకు పెరిగింది. ఇక తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ (విభజన కాకముందు) కాంగ్రెస్ వరుసగా 38,35,27 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. 2014లో 27 స్థానాల్లో డిపాజిట్లు లేవు. ఇక డిఎంకె, వైఎస్సార్సీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు యుపిఎ మిత్రపక్షాలుగా ఉన్నాయి. అయితే ఎన్నికల్లో పొత్తులు లేవు. సమర్థమైన నాయకత్వం ఈ కూటములను ఏర్పాటు చేసుకోవడంద్వారా బిజెపికి గట్టిపోటీ ఇవ్వవచ్చని అంచనా. యుపిఎ-2 హయాంలో కాంగ్రెస్ కొంత అహంకారపూరిత ధోరణితో వ్యవహరించిందని అంచనా. ఇపుడు యువనేత వారసుడు యువరాజుగా పేర్కొంటున్న రాహుల్ గాంధీ ఆ పార్టీకి అధ్యక్షుడిగా వచ్చారు. మిత్రపక్షాల కూటమిని ఏర్పాటుచేసి వచ్చే ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసేందుకు ఇప్పటినుంచే ప్రణాళిక అమలు చేయగలరా? అన్నదే మిత్రుల ప్రశ్న. రాహుల్ కార్యాచరణలో మిత్రపక్షాలను ఏకంచేస్తే దేశంలో బిజెపికి ఇక ముమ్ముందు గట్టిపోటీ ఇవ్వవచ్చని నిపుణుల అంచనా.

మహిళా సంక్షేమ పథకాలపై అవగాహనకు 'నారి' వెబ్‌సైట్!



న్యూఢిల్లీ, జనవరి 2: కేంద్ర మహిళా శిశు సంక్షమశాఖ ఆధ్వర్యంలో కొత్తగా వెబ్‌పోర్టల్ 'నారి'ని ప్రారం భించారు. మహిళల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు సమాచారాన్ని ఈ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. వినియోగదారులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యుడాట్‌నారిడాట్‌ఎన్‌ఐసిడాట్‌ఇన్ వెబ్‌సైట్‌కు లాగిన్ అయి మొత్తం సమాచారం పొం దవచ్చు. నారి పోర్టల్‌లో 350 కిపైగా ఉన్న మహి ళల సంక్షేమ పథకాలను తాజా అప్‌డేట్స్‌తో వివరిస్తుంది. ఏడు విభిన్న కేటగిరీలకు ఈ స్కీంలను విభజించారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, హౌసింగ్ ఆశ్రయం, హింసాత్మక కేసులు, నిర్ణయాత్మక వ్యక్తి త్వం, సామాజిక మద్దతువంటి అంశాలపై ఈ వెబ్‌సైట్ మొత్తం వివరాలందిస్తుంది. అలాగే స్వచ్ఛంద సంస్థలకోసం ఇ-సమవాద్ అనే మరొక ముఖాముఖీ పోర్టల్‌ను ప్రారంభించారు. ఎన్‌జిఒలు ఇతర స్వ చ్ఛంద సంస్థలు ఈ మంత్రిత్వశాఖతో తమ సమాచారాన్ని పాలుపంచుకోవచ్చు. సలహాలు, సమస్యలు, ఫిర్యాదులు కూడా పరిష్కరించుకోవచ్చని స్త్రీశిశుసంక్షేమశాఖ వెల్లడించింది. ఉత్తరప్రదేశ్‌నుంచే 26న మహిళల భద్రతకోసం మొబైల్‌ఫోన్లలో ఒక ప్యానిక్ బటన్‌ను ప్రెస్‌చేసే ఫీచర్‌ను ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఇప్పటికే 2016 ఏప్రిల్ నాటికి అన్న మొబైల్ ఫోన్ల ఉత్పత్తిదారులు తమతమ ఫోన్లలో ప్యానిక్ బటన్‌లను ఏర్పాటుచేసుకోవాలని 2017 జనవరి నుంచి అమలులోకి రావాలని ఆదేశించారు. అయితే వీటి అమలుమాత్రం జాప్యం జరుగుతూ వస్తోంది. స్థానిక పోలీసులను అప్రమత్తం చేస్తూ మహిళల భద్రతకు ఈ ప్యానిక్ బటన్ టూల్ ఎంతో ఉపకరిస్తుందని అంచనా.

రాజ్యసభలో జీరో అవర్ ప్రశ్నోత్తరాల రికార్డు!

న్యూఢిల్లీ, జనవరి 2: రాజ్యసభలో గడచిన 15 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా మొత్తం 15 జాబితా అయిన స్టార్‌ప్రశ్నలు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించారు. మొత్తం 18 మంది సభ్యులు వివిధ ప్రజాప్రాధాన్యత ఉన్న అంశాలపై ప్రసంగాలు చేసారు. జీరో అవర్‌లో పూర్తిస్థాయిలోప్రశ్నలు పూర్తికావడం 15 ఏళ్ల పార్లమెంటు చరిత్రలో ఇదే మొదటిసారని నిపుణులు చెపుతున్నారు. రాజ్యసభలో మొట్టమొదటిసారిరికార్డు సృష్టించినట్లు ప్రతినిధులే చెపుతున్నారు .గతంలో ఒక్క 2002లో మాత్రమే 197వ ఎగువసభలో మొత్తం జాబితా అయిన ప్రశ్నలన్నింటినీప్రస్తావించినట్లు సమాచారం. 10 నుంచి 20 మందివరకూ సభ్యుల ప్రశ్నలను రాజ్యసభలోప్రశ్నోత్తరాలకోసం జాబితాచేసారు. అయితే రాజ్యసభ ఛైర్మన్ కూడాఅనుబంధ ప్రశ్నలు వేసేందుకు సభ్యులను ఎక్కువ మందిని అనుమతించడం కూడా ఇదే మొదటిసారి అని నిపుణులు చెపుతున్నారు. ప్రశ్నోత్తరాల సమయంపూర్తిఅయిన తర్వాత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అన్ని ప్రశ్నలు ఈరోజు పూర్తి అయ్యాయని వెల్లడించారు. జీరో అవర్‌లో సభ్యులుప్రజాబాహుళ్యం ఉన్న ప్రశ్నలనే తీసుకురావాలని, ప్రశ్నోత్తరాల సమయంలో వీటికే ప్రాధాన్యత ఎక్కువఅని ఛైర్మన్‌వివరించారు. ప్రశ్నోత్తరాలసమయంలో ఎక్కువ మంది సభ్యులు గైర్హాజరవుతుండటంపై ఛైర్మన్ మాట్లాడుతూ ఐదారుగురుసభ్యులు తమ ప్రశ్నలను వేసినా వారు సభలో లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. అయితే వారికి స్వేఛ్ఛ ఉందని, తాను ప్రశ్నించడలేనని, అయితే అదే సమయంలో తనకు బాధ్యతలున్నాయని, ఒక ప్రశ్నను దాఖలుచేసినపుడు సమయం, వనరులు కూడా కొంత ఖర్చవుతాయని, సభకు రాకపోవడం మంచి సాంప్రదాయం కాదని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అందించిన సహకారం సంతోషంగా ఉందని, సభానిర్వహణలో తాను కొంత విజయంసాధించినట్లే భావిస్తానని చెప్పారు. సభ్యుల సహకారంతోనే రాజ్యసభ ఈరోజు రికార్డు సృష్టించిందన్నారు. జిఎస్‌టి దాఖలు, భారతీయ పునరుత్పత్తి విద్యుత్‌కంపెనీలకు రేటింగ్ తక్కువ రావడం, క్రిప్టోకరెన్సీలు బిట్‌కాయిన్ వంటివాటిపై చర్చ, బ్యాంకింగ్‌రంగంలో నిరర్థక ఆస్తులు, ఔషధాలపై క్లినికల్‌ట్రయల్స్, ఎయిర్ ఇండియా నిర్వహణనష్టాలు వంటి కీలక అంశాలను సభలో చర్చించారు. మొత్తం 11 మంది సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించారు. మరో ఎనిమిది మందిని తమ ప్రత్యేక ప్రస్తావన అంశాలను చదివేందుకు అనుమతించారు. సమయాభావం వల్ల కొన్నిసార్లు సభలో అంతరాయాలవల్లనైతేనేమి ప్రత్యేక ప్రస్తావన కింద వచ్చినవాటిని హౌస్ టేబుల్‌పైనే ఉంచుతారు. వీటిని భోజనవిరామానికి ముందు ప్రస్తావిస్తారు. ఎగువసభలో నాయుడు రాజ్యసభ రికార్డు సృష్టించిందని చెప్పగానే సభలో పెద్ద ఎత్తున చప్పట్లు మారుమోగాయి. భవిష్యత్‌లో కూడా ఇదే తీరు కొనసాగాలని నాయుడు ఆకాంక్షించారు. రాజ్యసభలో గడచిన రెండువారాల్లో అనేకసార్లు వాయిదాలుపడ్డాయి. ప్రతిపక్షాల నిరసనల కారణంగా సభకు కొంత అంతరాయం కలిగింది.



కార్తీ చిదంబరం విచారణకు ఇడి సమన్లు



న్యూఢిల్లీ, జనవరి 2: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరంను ఐఎన్‌ఎక్స్ మీడియా కేసుకు సంబంధించి విచారణ కొనసాగించారు. ఈ కేసులో మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఎదు ర్కొంటుండటంతో ఇడి కార్తీ చిదంబరంకు సమన్లు జారీచేసి ఆయనను విచారించింది. తిరిగి 11న రావా లని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు వెల్ల డించినట్లు సమాచారం. ఆరోజు విచారణాధికారి కార్తీ చిదంబరం వాంగ్మూలాన్ని రికార్డు చేస్తారని చెపుతు న్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఈ దర్యాప్తు ఏజెన్సీ కార్తీపై గతేడాది మే నెలలో కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు (ఇసిఐఆర్)ను నమోదు చేసింది. అంటే పోలీస్ ఎఫ్‌ఐఆర్‌తో సమానంగా ఈ ఎఫ్‌ఐఆర్ పనిచేస్తుంది. సిబిఐ ఫిర్యాదులో కూడా కార్తీ, ఐఎన్‌ఎక్స్ మీడియా సంస్థ డైరెక్టర్లు పీటర్, ఇంద్రాణి ముక్రేజా మరికొందరిని నిందితులుగా చేర్చింది. ఇసిఐఆర్ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద వివిధ సెక్షన్ల పరిధిలో కార్తీపై కేసు నమోదు చేసారు. ఈ కేసులో చట్టవ్యతిరేకంగా జరిగిన లావాదేవీల పైనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తుందని తేలింది.

మేఘాలయలో కాంగ్రెస్‌కు మరో షాక్

- మరో ఎమ్మెల్యే రాజీనామా - మొత్తం నలుగురు ఎమ్మెల్యేలు బిజెపిలో చేరిక




షిల్లాంగ్, జనవరి 2: మేఘాలలో అధికారపక్షం కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. మంగళవారం పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే పార్టీనుంచి తొలగి భారతీయ జనతాపార్టీలో చేరేందుకు సిద్ధం అయ్యారు. మంగళవారం జరిగిన ఈ సంఘటనతో 60 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 23కి తగ్గింది. స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతుతో ఇప్పటికీ కాంగ్రెస్‌ప్రభుత్వం కొనసాగగలదని కాంగ్రెస్ ధీమాగా ఉంది. మిత్రపక్షాలు, స్వతంత్ర ఎమ్మెల్యేలు తమకు మద్దతునిస్తున్నట్లు కాంగ్రెస్ చెపుతోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేతోపాటు మరో ముగ్గురు మేఘాలయ ఎమ్మెల్యేలు బిజెపిలో చేరేందుకు నిర్ణయించారు. ఈ ఏడాది మార్చి ఆరవ తేదీతో మేఘాలయ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ కాలపరిమితి తీరిపోతుంది.ఎన్నికలకు వస్తున్న దశలోమేఘాలయలో అధికారంలోని కాంగ్రెస్‌కు ఇటీవలి కాలంలో ఎన్‌పిపి నేతృత్వంలో దెబ్బమీదదెబ్బ తగులుతోంది. పింథోర్‌ముఖార్ నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యేల అలెగ్జాండర్ ఎల్ హెక్ మరో ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామాచేసారు. వీరిలో ఒకరు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు. మరో ఇద్దరు ఇండిపెండెంట్లు అసెంబ్లీకి రాజీనామాచేసికాషాయం పార్టీలో చేరేందుకు నిర్ణయించారు. ఎన్‌సిపికి చెందిన సంభోర్ షల్లాయ్, స్వతంత్ర ఎమ్మెల్యేలు రోబినస్ సైంగ్‌కాన్, జస్టిన్ డి ఖర్‌లు రాజీనామా చేసినవారిలో ఉన్నారు. మొత్తంనలుగురు ఎమ్మెల్యేలు గోల్ఫ్‌లింక్స్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో బిజెపిలో చేరారు. కేంద్ర మంత్రి కెజె ఆల్ఫాన్స్ ఆధ్వర్యంలోను, సీనియర్‌పార్టీనాయకులు రామ్‌మాధవ్,నళిని కొహ్లిల సమక్షంలో వీరు పార్టీలో చేరారు. గతనెలలో షిల్లాంగ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ర్యాలీ జరిగిన తర్వాతనుంచి బిజెపికి ఇతర పార్టీలనుంచి వలసలు పెరిగాయి. అయితే ఇవి సాంకేతిక సమస్యలతో కొంత అమలు కాకపోవచ్చన్న అంచనాలు కూడా లేకపోలేదు. తమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తన నియోజకవర్గ ప్రజలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలోచేరాలని కోరుతున్నారని అందుకే అభివృద్ధికోసం, రాష్ట్ర అభ్యున్నతికోసం తాను పార్టీ మారుతున్నట్లు హెక్ వెల్లడించారు. బిజెపికి మాజీ అధ్యక్షునిగా ఉన్న హెక్ 1998, 2008సంవత్సరాల్లో కాషాయం పార్టీ టికెట్ పొందారు. ఆ తర్వాత 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ పొందారు. కాంగ్రెస్ టికెట్‌పై 2013లో గెలుపొందారు. ముకుల్ సంగ్మా ప్రభుత్వంలో ఆయనమంత్రిగా కూడా పనిచేసారు. మేఘాలయలో ప్రస్తుతప్రభుత్వం అభివృద్ధికి ఎంతమాత్రం పనిచేయలేదని అందుకే రాష్ట్రప్రగతికోసం తాముమోడీ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యేలు చెపుతున్నారు. ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా ఆరునెలల క్రితమే తాము బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నామని, అయితే సమన్వయ లోపంవల్ల అది సాధ్యం కాలేదని పార్టీ హైకమాండ్, రాష్ట్ర యూనిట్‌లవద్ద పెండింగ్‌లో ఉందని అన్నారు. ఇప్పటికీ తాము మరికొంత మంది ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరుపుతున్నామని, రానున్నరోజుల్లో మరికొందరు కాంగ్రెస్‌నుంచి వస్తారని బిజెపి మేఘాలయ యూనిట్ ఛీఫ్ షబున్ లింగ్డో వెల్లడించారు. గతనెలలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్‌పిపిలో చేరారు. వీరిలో ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఎన్‌డిఎ మిత్రపక్షంఅయిన నేషనల్ పీపుల్స్ పార్టీలో చేరారు. బిజెపితో తమకు టైఅప్ ఇంతవరకూ లేదని, కాంగ్రెస్‌ను అధికారం నుంచి తప్పించేందుకు భవిష్యత్తు ఎన్నికలకోసం బిజెపితో టైఅప్ పెట్టుకునే అవకాశం ఉందని అంచనాలున్నాయి. అంతకుముందు కాంగ్రెస్ ఎమ్మెల్యే పీఎం సైయిూమ్ పార్టీని వీడి కొత్తగా ఏర్పడిన ఎన్‌పిపిలో చేరారు.

అర్హులైన సిబ్బంది కరవైతే పంచాయతీలకు ఇబ్బందే

గ్రామీణాభివృద్ధి అమలు చేసే పథకాలు పేదప్రజలకు పూర్తిగా అందాలంటే ప్రతి పంచాయితీకి తప్పని సరిగా పూర్తికాలపు కార్యదర్శి అవసరమని కమిటి సూచించింది. కనీస విద్యార్హత డిగ్రీ ఉన్నవారినే కార్యదర్శులుగా నియమించాలి. తెలంగాణలో దాదాపు 5 వేల కొత్త చిన్న పంచాయితీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిచింది ఐతే అవసరమైన సిబ్బంది వనరులు సమకూరకపోతే కొత్తగా పంచాయితీలను ఏర్పాటుచేయక పోవడమే మంచిదన్న అభిప్రాయాన్ని కమిటి వెలిబుచ్చింది. కేంద్రప్రభుత్వం పథకాలను బాగా ఏయే రాష్ట్రలుకు అమలు చేయిగలుగుతా యో ఆరాష్ట్రం పనితీరునుబట్టి నిధులను కేటాయించే ప్రకియను అమలు చేయడానికి కేద్రప్రభుత్వం యోచిస్తుంది.

పంచాయితీల్లో అభివృద్ధి పథకాల ఎలా అమలు అవుతున్నాయో పర్యవేక్షించే యంత్రాంగం లో పించింది. కొత్తగా, ఎన్ని చిన్న పంచాయితీలను ఏర్పాటు చేసినా కావలసిన సిబ్బందిలేకుంటే పనులకుజవాబు దారి కానీ, పాదర్శకత కానీ కనిపించదు. ముఖ్యంగా ఇంజనీ రింగ్, అకౌంటింగ్, ఐటి సిబ్బంది తప్పనిసరిగా ఉండాలి. పంచాయితీస్థాయిలో ఈ విధంగా ఉద్యామలను నియమించే వీలు లేకుంటే కనీసం మండలస్థాయిలో నయినా ఏర్పాటు చేసి పంచాయితీలను పర్యవేక్షించ గలగాలి. ఇవన్ని కుదిరిన నాడే పంచా యితీల అభివృద్ధి ఒక కొలిక్కివస్తుందని కేంద్ర ప్రభుత్వ కమిటి సిఫార్సు చేసింది. గ్రామిణాభివృద్ధి అమలు చేసే పథకాలు పేదప్రజలకు పూర్తిగా అందాలంటే ప్రతి పంచాయితీకి తప్పనిసరిగా పూర్తికాలపు కార్యదర్శి అవస రమని కమిటి సూచించింది. కనీస విద్యార్హత డిగ్రీ ఉన్న వారినే కార్యదర్శులుగా నియమించాలి. తెలంగాణలో దాదాపు 5 వేల కొత్త చిన్న పంచాయితీలు ఏర్పాటు చేయ లని ప్రభుత్వం సంకల్పిపిచింది అయితే అవసరమైన సిబ్బం ది వనరులు సమకూరకపోతే కొత్తగా పంచాయితీలను ఏర్పాటుచేయక పోవడమే మంచిదన్న అభిప్రాయాన్ని కమిటి వెలిబుచ్చింది. కేంద్రప్రభుత్వం పథకాలను బాగా ఏ యే రాష్ట్రలుకు అమలు చేయిగలుగుతాయో ఆరాష్ట్రం పనితీరు బట్టి నిధులను కేటాయించే ప్రకియను అమలు చేయడానికి. కేద్రప్రభుత్వం యోచిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న పంచాయితీరాజ్, గ్రామిణాభివృద్ధి శాఖల సిబ్బందిలో పోటితత్వాన్ని పెంచడానికి కూడా కేంద్ర ప్రభుత్వలు సాగిస్తోంది.

పంచాయితీ రాజ్యాన్ని పరిపుష్టం చేయడానికి ఆనాటి ప్రధాని పి.వి నరసింహారావు హయాంలో కీలక రాజ్యాంగ సవరణ జరిగింది. అదే 73వ రా జ్యాంగ సవరణ చట్టం మొత్తం 29 అంశాలపై నిధులు, విధులు అధి కారాలను పంచాయితీలకు బదిలీ చేయడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యం. ఈ పాతికేళ్లలో ఈ చట్టం ద్వారా పంచాయి తీలకు ఎంతవరకు ప్రగ తి ఫలాలు అందాయో పరిశీలిస్తే ఆవేదన కలగక మా నదు. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వం గతఏడాది గ్రామోదయంలో భారత భాగ్యోదయం' అన్న సంకల్పంతో దేశవ్యాప్తంగా గ్రామాల్లో 11 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. గ్రామాల్లో సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం, పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, గ్రామాభివృద్ధి రైతుల ప్రగతి తదితర అంశాలే ముఖ్యమైన అజెండాగా పంచాయితీ స్థాయిలో జనాన్ని చైతన్యపర్చడానికి అంకురార్పణ జరిగింది. అయితే ఇదంతా, పంచాయితీరాజ్ దినోత్స వంతోనే ముగిసి పోయింది తప్ప ముందుకు సాగలేదు. ఈ సందర్భంగా లక్షా 75వేల పైగా గ్రామాలు తమ అభివృద్ధి ప్రణాళికలను కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రిత్వశాఖకు సమర్పించగలిగారు.



స్థానిక సంస్థలకు రాజ్యాం గం నుంచే అధికారాలు సంక్ర మించాలి తప్ప రాష్ట్ర శాసనసభల నుంచి కాదని మదులి మాయే, జస్టిస్ కృష్ణ య్యర్ వంటివారు సిఫార్సులు చేశారు. అయితే ఆ సిఫార్సులన్నీ కాగితాలకే పరిమి తమ య్యాయేతప్ప ఆచరణ కు నోచుకోలేదు. దీని ఫలితంగానే ఎక్కువ శాతం రాష్ట్రాల్లో పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్య మైపోయింది. అయితే యుపిఏ ప్రభుత్వహయాంలో పంచా యితీరాజ్ ప్రక్షా ళనకు కొంత ప్రయత్నం జరిగింది. న్యాయ పంచాయితీ చట్టం, ఇ-గవర్నెన్స్ వంటి సాంకే తిక పద్ధతి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధినిధి, రూరల్ బిజినెస్ హబ్స్ వంటి పథకాలు తెరమీదకు వచ్చాయి. ఇవన్నీ ఆచరణలోకి వస్తే గ్రామీణ రాజ్యం ప్రగతి పథంలో నడవడానికి వీల య్యేది. అయిదంచెల వ్యవస్థను మూడంచెల వ్యవస్థగా కుదించడానికి ప్రయత్నించినా జరగలేదు. కానీ ఇంకా గ్రా మాల్లో కనీస అవసరాలు, సౌకర్యాలకు అడ్రసు దొరకడం లేదు. ఇప్పటికీ గ్రామాల్లో నీటి సమస్య విలయతాండవం చేస్తోంది. రక్షిత పథకాలు పేరుకే తప్ప ఎండ మావు లవుతున్నాయి. తెల్లారిన దగ్గర నుంచి పొద్దు పోయే వరకు నీళ్ల వేట తప్పడం లేదు. కొన్ని మైళ్ల దూరం వెళ్లి వాగుల వద్ద చెల మల్లో, అడుగంటిన దిగుడు బావుల్లో నీటిని తోడుకుని కడవలతో ఇంటికి మోసు కొస్తున్నారు. అలానే మురికి నీటి పారుదల వ్యవస్థ పక్కాగా ఏర్పడం లేదు. చిన్న సెలయేళ్లలా వీధుల్లో మురుగు నీరు ప్రవహిస్తోం ది. రోడ్ల సంగతి చెప్పక్కర లేదు. అసలు రోడ్లు నిర్మిస్తు న్నారో లేదో తెలియడం లేదు. చెత్తను సేకరించే అలవాటు ఎవరికీ ఉండడం లేదు. చెత్త కుప్పలు అడుగడుగునా దర్శన మిస్తుంటాయి. వీటిలో ఘన, ద్రవ్య పదార్థాలను వేరు చేసే ప్రక్రియ ఎక్కడా కని పించడం లేదు. ఇలాంటి సమ స్యలు సుదీర్ఘ కాలంగా వెంటాడుతున్నాయంటే పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏ విధంగా తయారైందో స్పష్టమవుతోంది. పంచా యితీ అభివృద్ధిని కోరుతూ పదమూడో ఆర్థిక సంఘం కేటా యించిందే రూ. 30వేల కోట్లని ఇదెందుకూ సరిపోదని వేదనపడుతుంటే ఆ కేటా యింపులోనూ స్వాహారాయుళ్లు అందినకాడికి అందుకుని భోం చేశారన్న ఆరోపణలున్నాయి. ఇటువంటి పంచా యితీ లకు జీవం పోయాలన్న లక్ష్యంతో 14వ ఆర్థిక సంఘం స్థానిక సంస్థలకు ప్రాధాన్యం కల్పించి రెండు లక్షల 87వేల కోట్ల రూపాయలు కేటా యించింది. అయిదేళ్ల వ్యవధిలో ఈ నిదులు నేరుగా గ్రామపంచా యితీలకే అందుతాయి.

ఇంత వరకు బాగానే ఉన్నా ఈ నిధు లను పకడ్బందీగా ఏ విధంగా ఖర్చు చేయ గలుగు తారన్నది ప్రశ్న. పంచాయితీరాజ్ వ్యవస్థలోని లొసుగులు, బల హీన తలు ఈ నిధులను సక్రమంగా వినియోగించడానికి వీలుకల్పిస్తాయా? మైనర్ పంచా యితీకి కూడా కోటి 60లక్షల రూపాయలు అందు తాయి. నిజంగా అలా జరిగితే అంతకన్నా మహ ద్భాగ్యం ఇంకొకటి ఉండదు. ఆ నిధుల వల్ల 80 శాతం పంచ ాయితీల్లో మౌలిక సదుపాయాలు చక్కగా సమకూరడానికి అవకాశం కలుగుతుంది. అయితే దీనికి రాష్ట్ర ప్రభుత్వాల చొరవ అవసరం. దేవుడు వరమిచ్చినా పుజారి వర మివ్వ డన్నట్టు నిధుల కేటా యింపు ఎంత జరిగినా పర్యవేక్షిం చేది, సజావుగా అమలు జరిగేది రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహ కారం వల్లనే. ఆ మేరకు పంచా యితీల కార్యనిర్వహణ సామ ర్థ్యాన్ని పెంచాల్సి న అవసరం ఉందని, నిధులు సక్రమంగా వినియోగించ డానికి ఇది కీలకమని ప్రధాన మంత్రి కార్యాల యానికి గత ఏడాది జూలైలో కార్యదర్శుల బృందం అధ్యయన నివేదిక సమ ర్పించింది. ఎన్నివేల కోట్ల రూపా యల ప్రజాధనం వెచ్చించి నా సంచిలాభం చిల్లుతో సరి అన్నట్టు గత డెబ్బయ్యేళ్లుగా సాగుతోంది. పన్నెండో పంచవర్ష ప్రణాళిక మార్చితో పరిసమాప్తమైంది. ఇంత వరకు దేశాబి వృద్ధి లక్ష్యాల అమలు కోసం కేటాయించింది 200 లక్షల కోట్ల రూపాయలని లె క్కలు తేలడం ఆశ్చర్యం కలిగిస్తుంది. మరి ఈ లక్షల కోట్లు దేనికి ఖర్చయినట్టు? ఏమయినట్టు? ఇదే విధంగా ఆరు, ఎని మిది పంచవర్ష ప్రణాళి కలను గ్రామీణాభివృద్ధికే ప్రత్యే కించారు.

అయినా పల్లెలు ఎలాంటి సదుపాయాలు లేని నర కాలుగానే మిగిలిపోయాయి. స్వయం ఉపాధి కోసం ప్రధాన మంత్రి జీవనోపాధిమిషన్ స్థానికంగా తయారీ యూనిట్ల స్థాపనకు సంక ల్పించినా రాయితీ రుణాలు కల్పించినా ఎన్నో లొసుగులు, లోపాలు చోటు చేసుకోవడం శోచనీ యం. ఈదుర్గతిని నివా రించాలంటే రాజ్యాంగబద్ధ విధులు, అధి కారాలతో పంచాయితీలు పరిపుష్టం కాక తప్పదు.

-వార్త రిసెర్చ్ డెస్క్

బిసి ఉద్యోగులకు రిజర్వేషన్ల కోసం 5న భారీ బహిరంగ సభ

సైఫాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, ఇందు కోసం రాజ్యాంగ సవరణ చేసి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీన పది వేల మంది బిసి విద్యుత్ ఉద్యోగులతో భారీ మహాసభను నిర్వహించాలని రాష్ట్ర బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం నాడిక్కడ నిర్ణయించింది. ఈ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కుమారస్వామి, ముత్యం వెంకన్నగౌడ్ అధ్యక్షత వహిస్తారని సమావేశం తెలిపింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే రాజ్యాంగ సవరణ చేసి బిసి బిల్లును ప్రవేశపెట్టి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. కే ంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలలో, 244 ప్రభుత్వ రంగ సంస్థలలో 54 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తుంటే వారిలో బిసి ఉద్యోగులు కేవలం 4 లక్షల 62 వేల మంది మాత్రమే ఉన్నారని, 70 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత 56 శాతం జనాభా కలిగిన బిసిలకు ఉద్యోగాలలో కేవలం 9 శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉన్నదంటే ఈ కులాలకు ఎంత అన్యాయయం జరుగుందో అర్థం చేసుకోవచ్చునని విచారం వ్యక్తం చేశారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించడానికి చట్టపరమైన, రాజ్యాంగపరమైన ఏలాంటి అవరోదాలు, అడ్డంకులు ఏమి లేవని, గతంలో కేంద్రంలో పాలన కొనసాగించిన పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల, బిసి వ్యతిరేక వైఖరి అవలంబించడం మూలంగానే రాజ్యాంగ సవరణ చేయలేదని ఆరోపించారు. రాజ్యాంగ బద్ధమైన మండల కమిషన్ బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని సిపార్సు చేసిందని, చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ నచియప్పన్ కమిటి కూడా బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌లు కల్పించాలని సిపార్సు చేసిందని, ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జానాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ,ఎస్టీ,బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీరు ఇచ్చిందని ఆర్.క ృష్ణయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని వైపుల నుంచి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌లు కల్పించాలని సిపార్సులు, తీర్పులు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో, కార్పోరేషన్లలో, బ్యాంకింగ్, రక్షణ రంగం నుంచి మొదలుకొని రాష్ట్రపతి, ప్రధాన మంద్ర కార్యాలయాల వరకు మొత్తం అగ్రవర్ణ ఉద్యోగులు తిష్ట వేశారని, బిసి ఉద్యోగులు అటెండర్లు, వాచ్‌మెన్‌లుగానే మిగిపోతూ, ఉన్నతాధికారులుగా కాకుండా పదవి విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కమిషన్ సిపార్సు ప్రకారం కే ంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలలో 27 శాతం బిసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన తరువాత కూడా బిసి ఉద్యోగుల సంఖ్య ఏ మాత్రం పెరగకపోవడానికి కారణం ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు లేకపోవడమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఢిల్లీలో బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రధాన మంత్రిగా ఉన్నారని ఇప్పటికైనా బిసిలకు ఇవ్వవలసిన న్యాయమైన వాటా ఇవ్వకపోతే పోరాటం తప్పదని, పోరాటం చేయడానికి ఉద్యోగులు సిద్ధదంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉద్యోగులు పోరాటానికి సిద్ధం కావాలి : ఆర్.కృష్ణయ్య



మాట్లాడుతున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య

విద్యా, ఉద్యోగ నియామకాల్లో బిసిల రిజర్వేషన్‌లపై క్రిమిలేయర్ నిబంధన విధించిన తీరు బిసిలపై కక్ష కట్టినల్లుగా ఉందని, ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సీ,ఎస్టీ,వికలాంగులు, ఎన్ఎస్ఎస్, మహిళా రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ ఒక్క బిసిలకే ఎందుకు విధించారని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థికాభివ ృద్ధి కాదని, పాలనలో బిసిలకు భాగస్వామ్యం కల్పించడం ఒకటైతే, రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగం తద్వారా అధికారంలో ఈ వర్గాల సామాజిక హోదా పెంచడం మరొకటని ఆయన వివరించారు. ప్రభుత్వాలు ఇంత చిన్న విషయంలో కూడా బిసిలకు అన్యాయం చేయడం సమంజసం కాదన్నారు. ట్రాన్స్‌కో, జన్‌కో, డిస్కంల ఛైర్మన్లు, డైరెక్టర్ల పోస్టుల్లో బిసిలు ఒక్కరు కూడా లేరని, 56 శాతం జనాభా కలిగిన బిసిలకు ప్రాధాన్యత గల పోస్టులలో లేకపోవడం అన్యాయమని, ఈ అన్యాయాన్ని సరిద్దిడానికి 50 శాతం పోస్టులు బిసిలకు ఇవ్వాలని ఆర్.క ృష్ణయ్య డిమాండ్ చేశారు.

మహాబోధిలో దలైలామా ప్రార్థనలు



బోధ్‌గయ,జనవరి 2: టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా మంగళవారం యునెస్కో చారి త్రాత్మక ప్రాంతం మహాబోధి మహావిహారను సందర్శించి ప్రార్థనలు జరిపారు. బీహార్‌లోని బోధ్ గయలో ఉన్న ప్రముఖ ప్రార్థనా స్థలంగా నిలిచిన ఈ మహాబోధిలో దలూలామా ప్రపంచ శాంతికి మహాబోధి వృక్షం వద్ద ప్రార్థనలు జరి పారు. గౌతమ బుద్ధ ఈ మహాబోధి కిందనే శాంతిసమభావనలకోసం అంకితం అయినట్లు చారిత్రకసాక్ష్యాలున్నాయి. 2500 ఏళ్లక్రితం జరి గిన గౌతమ్‌బుద్ధ ప్రదేశంలో తిరిగి దలైలామా ప్రపంచశాంతికి ప్రార్థనలు నిర్వహించారు. ఈ మహావృక్షం కింద గంటపాటు దలైలామా గడిపిన తర్వాత మహాబోధి దేవాలయంలోనికి ప్రవేశించారు. లార్డ్ బుద్ధ విగ్రహం ముందు నిలుచుని ధ్యానంచేసారు. బోధ్‌గయ టెంపుల్ మేనేజ్‌మెంట్ కమిటీకి చెందిన పలువురు సాధువులు, ముఖ్య అర్చకులు సైతం దలైలామా వెంట పాల్గొన్నారు. 3వేల మందికిపైగా రక్షణ సిబ్బంది ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహించారు. ప్రస్తుతం గయలో ఉన్న పోలీస్ సిబ్బందికంటే రెట్టింపుసంఖ్యలో బందోబస్తుకు నియమితులయ్యారు. పాట్నాకు 110 కిలోమీటర్ల దక్షిణం వైపున ఉన్న బోధ్‌గయకు దలైలామా సారనాథ్‌నుంచి సోమవార ం సాయంత్రం చేరుకున్నారు. దీనితో నిఘా సంస్థలు, బీహార్ క్రిమినల్ విచారణ విభాగం (సిఐడి) కూడా దలైలామా రాక సందర్భంగా నిఘా నేత్రాన్ని పెంచాయి. బోధ్‌గయలో నెల రోజులపాటు మకాం సందర్భంగా టిబెట్ మత గురువు తన ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా కాలచక్రమైదాన్‌కు వచ్చే 50వేల మంది భక్తులనుద్దేశించి ఆయన ప్ర సంగిస్తారు. రెండు విబాగాల్లో ఆధ్యా త్మిక తం గతులు ఉంటాయి. నవరి ఐదు నుంచి ఏడవ తేదీవరకూ ఇవి నడుస్తాయి. మొత్తంగాచూస్తే జనవరి 14వ తేదీనుంచి 16వ తేదీవరకూ రెండో సెషన్ నడుస్తుంది. ప్రపంచ శాంతిబహుమతి గ్రహీత దలైలామా ఫిబ్రవరి ఒకటవ తేదీజరిగే మూడురోజుల బోధ్ వమహోత్స వ్‌లో కూడా పాల్గొంటారని సమాచారం. కాలచక్రమైదాన్‌లో దలైలామా రాకసందర్భంగా తాత్కాలిక పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేసారు. వివిధ నిఘా సంస్థల సమాచారాన్ని ఆధారంగాచేసుకుని బందోబస్తు ఏర్పాట్లుచేసినట్లు వెల్లడించారు. దలైలామా బోధ్‌గయనుంచి వెళ్లేంతవరకూ ఈ సెక్యూరిటీ కొనసాగుతుంది. 2013జులైలో కూడా మహాబోధి దేవాలయంవద్ద తొమ్మిదిసార్లు సీరియల్ బాంబుపేలుళ్లు జరిగి సంచలనం కలిగించింది. ఈ కోణంనుంచే పరిశీలించిన అధికారులు సెక్యూరిటీ ఏర్పాట్లను పెంచారు.

ఆలయ నగల చోరీ.. 9మందిపై కేసు

అసలు నగల స్థానంలో స్వామివారికి నకిలీనగలు

కాంచీపురం, జనవరి 2: తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాంచీపురం ఏకాంబరేశ్వర ఆలయంలో ఇంటిదొంగలే ఆలయ బంగారం చోరీచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఏకాంబరేశ్వర ఆలయంలో భారీ మోసం వెలుగుచూసింది. ఆలయంలో స్వామి, అమ్మవార్లకు బంగారు నగలు చేయించాలని ఆలయకమిటీ నిర్ణయించింది. నగలుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ స్తపతి, ఆలయమేనేజర్ నగ తయారీదారులకు ఆరికలోల బంగారాన్ని ఇచ్చారు. తర్వాత కొత్త బంగారునగలు చేసి స్వామికి అలంకరించారు.

ఇటీవల పోలీసుల తనిఖీల్లో రెండు పంచలోహ విగ్రహాలు పట్టుబడ్డాయి. దీనిపై విచారణ మరింతలోతుగా జరిపిన పోలీసులకు ఈ విగ్రహాలు ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలోనివని తేలింది. మరింత లోతుగా దర్యాప్తుచేస్తే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోనికి వచ్చాయి. ఆలయంలో కొందరు పంచలోహ విగ్రహాల స్థానంలో నకిలీ విగ్రహాలను పెట్టి అసలు విగ్రహాలను బయట విక్రయించారు. అంతేకాకుండా స్వామివర్ల నగలు కూడా నకిలీవని తేలింది. అసలు బంగారం మింగేసి నకిలీ గిల్ట్‌నగరలను స్వామికి అలంకరించినట్లు దర్యాప్తులో తేలింది. దీనితో పోలీసులు స్తపతి, ఆలయమేనేజర్, పూజా రీతోసహా నగల తయారీదారుతో సహా తొమ్మిది మందిపై కేసులు నమోదుచేసి మంగళవారం అరెస్టుచేసారు ప్రఖ్యాత ఆలయంలో స్వామివారి పంచలోహ విగ్రహాలు నగలు స్వాహా చేయడంపట్ల తమిళనాడులో కలకలం రేగుతోంది.

తొమ్మిది ఎయిర్‌పోర్టులపేర్లు మార్చేందుకు ప్రతిపాదనలు

రాజ్యసభలో పౌరవిమానయానమంత్రి అశోక్‌గజపతిరాజు

న్యూఢిల్లీ,జనవరి 2: దేశంలో మొత్తం తొమ్మిది ఎయిర్‌పోర్టులపేర్లను మార్చేందుకు దరఖాస్తులు వచ్చాయని పౌరవిమానయానశాఖ మంత్రి అశోక్‌గజపతిరాజు వెల్లడించారు. మదురై ఎయిర్‌పోర్టుపేరును ముతురమాలింగన్ తీవర్ ఎయిర్‌పోర్టుగా మార్చాలని ప్రశ్నోత్త ారాలస మయంలో రాజ్యసభలో సభ్యులు లేవనెత్తారు. బిజెపి సభ్యులు సుబ్రహ్మణ్యస్వామి మాట్లా డుతూ తీవర్ చేసిన విలువైన సేవలకు గుర్తుగా ఎయిర్‌పోర్టుకు ఆయన పేరును పెట్టాలని కోరారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కు అత్యంత సన్నిహితులుగా ఉన్నందువల్లనే ఆయన్ను విస్మరించారని ఆయన విమర్శించారు. వీటిపై కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ తొమ్మిది ఎయిర్‌పోర్టుల పేర్లు మార్చామని, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సిఫారసులు, అసెంబ్లీలో చేసిన తీర్మానాల ఆధారంగా ఈపేర్లను మార్చినట్లు వివరించారు. తమిళనాడు మదురై ఎయిర్‌పోర్టు పరంగా మంత్రి మాట్లాడుతూ తమిళనాటప్రభుత్వం భవనాలు, ఇతర ప్రముఖ ప్రాంతాలకు ప్రముఖుల పేర్లు పెట్టడం పట్ల అనుకూలంగా లేదని ఆయన అన్నారు. వీటిపై రాజ్యసభ ఛైర్మన్ ఎం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తమిళనాడులో రాజకీయ పార్టీల్లో ఈ వైఖరి ఉన్నదేమో గుర్తించాలని, ప్రముఖులు, వారి నాయకులు చనిపోయిన తర్వాత వారి పేర్లను పెట్టే సాంప్రదాయం ఉందోలేదో తెలుసుకోవాలని అన్నారు. తదుపరి ప్రభుత్వం వీటి పేర్లను మార్చేందుకు కృషిచేస్తుందని అన్నారు. రాజకీయ రంగానికి ఎగువన తీవార్ సేవలు అందించిన వ్యక్తి అని అన్నివర్గాలు పార్టీలకు అతీతంగా ఆయన సేవలు గుర్తుంచుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం నుంచి విచారణ నివేదిక రప్పించేందుకు విచారణ చేయించాలని సుబ్రహ్మణ్యస్వామి కోరారు. కాంగ్రెస్ సభ్యురాలు అంబికాసోని ఛండీఘర్ ఎయిర్‌పోర్టుకు భగత్‌సింగ్‌పేరును పెట్టాలని, శిరోమణి అకాళిదల్ నరేష్‌గుజ్రాల్ కూడా ఇదే ప్రస్తావన తెస్తే పంజాబ్, హర్యానా అసెంబ్లీలు తీర్మానించి పంపించాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి వివరించారు. ఔరంగాబాద్ ఎయిర్‌పోర్టు పేరును కూడా మార్చాలన్న ప్రతిపాదన వచ్చిందని, చెపుతూ కేంద్ర మంత్రి ఇలాంటి ప్రతి పాదనలు తొమ్మిదివరకూ వచ్చాయని, వీట న్నింటినీ పౌరవిమానయానశాఖ పరిశీలించాల్సి ఉందని అన్నారు.

మద్రాస్ హైకోర్టులో మాజీ ఆర్థిక మంత్రి చిదంబరానికి ఊరట

ఐటి రీ ఎసెస్‌మెంట్ నోటీసులను కొట్టివేసిన కోర్టు



చెన్నై,జనవరి2,ప్రభాతవార్త: పలు కేసులతో సతమతమవుతున్న కేంద్ర మాజీ ఆర్థికమంత్రి చిదంబరానికి మంగళవారం మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. 2010-11 అసెస్‌మెంట్ ఇయర్‌కు గాను ఆయన కుటుంబం సమర్పించిన ఆదాయపన్ను రిటర్నును తిరిగి అసెస్‌మెంట్ చేసేందుకు ఆదాయపన్ను శాఖ ఇచ్చిన నోటీసులను మంగళవారం మద్రాసు హైకోర్టు త్రోసిపుచ్చింది. 2008-09,2009-10 ఆర్థిక సంవత ్సరాలకు గాను వ్యవసాయ ఆదాయం ఖాతాలో చూసిన ఆదాయం వ్యవసాయనికి సంబంధించినది కాదని వ్యాపారంగా పరిగణించాల్సి ఉంటుందని.. అందుకు గాను రీ ఎసెస్ చేయాలంటూ ఆదాయ పన్ను శాఖ చిదంబరం కుటుంబానికి నోటీసులు ఇచ్చింది. అయితే గత ఏడాది నవంబరులో 2008-09 ఆర్థిక సంవత్సరానికి ఇచ్చిన నోటీసులను మద్రాసు హైకోర్టు కొట్టివేసింది.

తాజాగా మంగళవారం న్యాయ మూర్తి టి.యస్. శివజ్ఞా నం 2009-10 లకు ఇచ్చిన నోటీసులను త్రోసిపుచ్చారు. దీంతో చిదంబరం కుటుంబానికి కొంత ఊరట లభించినట్లైంది.

బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా హైదరాబాద్

ప్రకటించిన స్వచ్ఛ్ భారత్ మిషన్

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త హైదరాబాద్ నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా స్వచ్ఛ్ భారత్ మిషన్ ప్రకటించింది. స్వచ్ఛ్ సర్వేక్షణ్-2018 జనవరిలో నెలలో జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరాన్ని ఓడిఎఫ్‌గా ప్రకటించడం జిహెచ్ఎంసి అధికారులకు మరింత స్ఫూర్తినింపింది. ఈ సందర్భంగా పరిశుభ్రత, ప్రాముఖ్యత నగర ప్రజలకు తెలిపే విధంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఓడిఎఫ్ నగరంగా గుర్తించడం పట్ల మేయర్ బొంతు రాంమోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దిన్‌లు హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్ 27,28 తేదీలలో స్వచ్ఛ్ భారత్ మిషన్ క్వాలిటీ కంట్రోల్ ప్రతినిధి బృంద ం హైదారాబాద్‌నగరంలోని వివిధ ప్రాంతాల్లో స్వయంగా ప్రకటించి బహిరంగ మూత్ర విసర్జనపై తనిఖీలు నిర్వహించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛ్ భారత్ మిషన్ సోమవారం రాత్రి ఓడిఎఫ్ నగరాలుగా ప్రకటించిన నగరంలో హైదరాబాద్ మహానగరానికి కూడా చోటు దక్కింది. నగరాన్ని మలమూత్ర విసర్జన రహితంగా తీర్చిదిద్దడానికి కొన్ని నెలలుగా అనేక వినూత్న కార్యక్రమాలకు జిహెచ్ఎంసి అమలు చేయడంతో పాటు ఈ ఉద్యమంలో స్థానికులు, కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం చేసింది. సిఎస్ఆర్ కింద 40 షీ టాయిలెట్లను జిహెచ్ఎంసి ఏర్పాటుచేయడంతో పాటు షీ-టాయిలెట్ల మహిళా అంటెండెంట్లు, టాయిలెట్ల దత్తత, ప్రత్యేక డ్రెస్ కోడ్, టాయిలెట్ల స్పాన్సర్ , మరుగుదొడ్ల కావు, గౌరవ గృహాలు, పారిశుధ్య కార్మికులకు హ్యాండ్‌వాష్ లిక్విడ్‌లు, అనధికార లే అవుట్‌లలో టాయిలెట్ల నిర్మాణం, లాఠీ సిటీ కారక్రమం, బహిరంగ మూత్ర విసర్జనపై స్పెషల్ డ్రైవ్, క్రికెటర్ సురేష్‌రైనా చిత్రాలతో ప్రచారం, గులాబి పూల ద్వారా చైతన్యం, నేనేమారుతాను అంటూ పది సూత్రాల ప్రతిజ్ఞ, అందమైన ముగ్గులు, ఆకర్షణీయమైన నినాదాలతో పబ్లిక్ టాయిలెట్లు, వినూత్నంగా దీపావళి ఇలా చెప్పుకుంటూ చాలా కార్యక్రమాలనుచేసింది.

అందుబాటులో అదనపు టాయిలెట్లు

ప్రస్తుతం నగరంలో 382 టాయిలెట్లు, మరో 74 పబ్లిక్ టాయిలెట్లు, 24 షీ టాయిలెట్లు నిర్మాణంలో ఉన్నాయి. గాంధీగిరి ద్వారా నగరంలోని పెట్రోల్ పంపులు, హోటళ్లు, రెస్టారెంట్లలోని టాయిలెట్లను నగర ప్రజానిక ఉపయోగించుకునేలా ఒప్పించడమే కాకుండా సంబంధిత యజమాన్యాలు ఉచితంగా టాయిలెటను ఉపయోగించుకునే అవకాశం ఉందనే బోర్డులను కూడా ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే 259 పెట్రోల్ బంకులు, 257 రెస్టారెంట్లు తమ టాయిలెట్లను ఉపయోగించుకునేందుకు లిఖిత పూర్వకంగా అంగీకరించాయి.

బహిరంగ మూత్ర విసర్జన నివారణకు లాఠీ...సిటీ

హైదరాబాద్ నగరంలో మూత్ర విసర్జన చేసే ఖాళీ స్థలాలు, మలుపులు, ఇతర సమస్యాత్మక ప్రాంతాలను ప్రత్యేక గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసింది. బహిరంగ మూత్ర విసర్జన చేసేవారిని సిసి కెమెరాల ద్వారా గుర్తించి జరిమాన విధించడం, తిరిగి మూత్ర విసర్జన చేయకుండా పూలదండలతో సన్మానించడం తదితర చర్యలను చేపట్టింది. ఎన్నో ఉపాయాలను అనుసరించడంతో పాటు లాఠీ, సిటీ అనే వినూత్న విధానాన్ని పలు ప్రాంతాలలో అమలు చేస్తున్నారు. ప్రధానంగా నగరంలోని 135 బిఓటి, 109 ప్రీ ప్యాబ్రికేట్, 46 సులభ్ కాంప్లెక్స్, 57 ఇంజనీరింగ్ టాయిలెట్లు, 20 షీ టాయిలెట్లు, 20 కమ్యునిటీ టాయిలెట్లు ఉన్నాయి. ప్రధానంగా వాణిజ్య ప్రాంతాల్లో ప్రతి అరకిలోమీటరుకు ఒక టాయిలెట్లు నగర వాసుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చారు. అన్ని రకాలుగా టాయిలెట్ల ఉన్నప్పటికీ పక్కనే బహిరంగంగా మూత్ర విసర్జన చేసే వారిని నివారించడానికి లాఠీ, సిటీ అమలుచేస్తున్నారు. ప్రతి ఓపెన్ డెఫికేషన్ స్థలం వద్ద జిహెచ్ఎంసి కార్మికులచే నిఘా ఏర్పాటుచేసి వారికి ఒక విజిల్‌తో పాటు చిన్న కర్ర కూడా అందిస్తున్నారు. ఎవరైతే టాయిలెట్‌ను ఉపయోగించకుండా మూత్ర విసర్జన బహిరంగంగా చేస్తున్నారో వారిని గుర్తించి వెంటనే విజిల్ వేయడం ద్వారా పలువురి దృష్టిపడేలా చేస్తున్నారు. దీంతో పాటు చేతి కర్రతో గట్ ్టిగా శబ్దం చేయడం ద్వారా బహిరంగ మలమూత్ర విసర్జను నివారించే చర్యలు చేపట్టారు.

నగరంలో పబ్లిక్ టాయిలెట్ అటెండర్లకు డ్రెస్ కోడ్

టాయిలెట్లలో కొన్ని టాయిలెట్లు సరైన పద్ధతిలో నిర్వహణ లేకపోవడం, టాయిలెట్లు చూడడానికి బాగలేకపోవడంతో ఇక్కడికి రావడానికి ప్రజలు వెనకంజు వేస్తున్నారు. ఈవిషయాన్ని గమనించిన కమిషనర్ అక్కడ ఉండే అటెండర్లకు ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను వర్తింప చేశారు. దీంతో పాటు టాయిలెట్ల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పొచ్చు. నేనే మారతాను...అంటూ పది సూత్రాల ప్రతిజ్ఞ

నేనే మారుతాను..ప్రతిజ్ఞ

22రహదారులపై ఉమ్మివేయను

బహిరంగ మూత్ర విసర్జన చేయను

మాంసం కొనుగోలుకు టిఫిన్ బాక్సు తీసుకుని వెళ్తాను,

ప్లాస్టిక్ బ్యాగు వాడను

కూరగాలు కేవలం జూట్ బ్యాగ్, క్లాత్ బ్యాగులోనే తీసుకుని వస్తాను

పాన్ ఉమ్మిని బహిరంగ ప్రదేశాల్లో వేయను

సిగిరేట్ పీకను బహిరంగ ప్రదేశాల్లో వేయను

ఇంట్లో చెత్తను తడి, పొడిగా తప్పని సరిగా వేస్తాను,

తడి చెత్తతో ఎరువు తయారు చేస్తాను

చెత్తను బహిరంగ ప్రదేశంలో, నాలాల్లో వేయను

ఇంటి నిర్మాణ వ్యర్థాలను బహిరంగ ప్రదేశంలో వేయను

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కంకణ బద్ధుడనై ఉంటాను

ప్రజలే పోలీసులకు అంతిమ బాసులు

ప్రజల్లో పోలీసులకున్న గౌరవాన్ని పెంపొందించాలి...

ప్రజల నుంచి ఎలాంటి లంచాలు ఆశించవద్దు..

ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం:డిజిపి మహేందర్‌రెడ్డి

సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 2 ప్రభాతవార్త ప్రజల్లో పోలీసులకున్న గౌరవాన్ని పెంపొందించేసేందుకు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరముందని తెలంగాణ డిజిపి మహేందర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజలే పోలీసులకు అంతిమ బాసులని, ప్రజల నుంచి ఎలాంటి టిప్స్‌గాని, లంచాలుగాని ఆశించవద్దని జంట కమిషనరేట్ల పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌ను మంగళవారం సందర్శించిన ఆయన మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో సైబరాబాద్ కమిషనర్ సందీప్‌శాండిల్య, రాచకొండ కమిషనర్ మహేష్‌భగవత్‌తోపాటు జంట కమిషనరేట్లకు చెందిన పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా డిజిపి పోలీసు అధికారులనుద్దేశించి మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్న అభిప్రాయం ఉండేదని, కాని ప్రభుత్వ విధానాలు పోలీసుల పనితీరుతో అది దురభిప్రాయమేనని తేటతెల్లమైందన్నారు. దేశంలోనే నేడు తెలంగాణ పోలీసులు నెంబర్‌వన్‌గా నిలిచారని, ఈ ఘనతను ఇకముందు సైతం కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమల్లోవుందని, పోలీసులు ప్రజలతో మరింత మర్యాదగా మెలగాలన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాసనాలద్వారా పోలీసులు నియమించబడతారని, దీని ద్వారా ప్రజలే పోలీసులను నియమించుకున్నారని భావించి వారికి సేవకులుగా పనిచేయాలన్నారు. ప్రజలు కట్టే పన్నులతోనే ప్రభుత్వం పోలీసులకు జీతాలిస్తుందని, ప్రజల రక్షణే మన ప్రాధాన్యం కావాలని, ప్రజలే పోలీసులకు నిజమైన బాసులని పేర్కొన్నారు. ప్రజలు పోలీస్‌స్టేషన్లకు వచ్చేందుకు భయపడొద్దంటే పోలీసులు వారితో స్నేహితుల్లా మెలగాలన్నారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేసినప్పుడే వారి ఆదరాభిమానాలు చూరగొనవచ్చని తెలిపారు. పోలిసింగ్‌లో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రయత్నించాలన్నారు. హైదరాబాద్ నగరం రాష్ట్రానికి గుండెకాయవంటిదైతే సైబరాబాద్ ఐటికి ఆయువుపట్టులాంటిది కాబట్టి నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాల్సి వుంటుందన్నారు. శాంతి భద్రతలు ఉన్నచోటనే పెట్టుబడులకు ఆస్కారం ఉంటుందని, తద్వార ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఇందుకోసం పోలీసులు సమిష్టి కృషితో ముందుకు సాగాలని సూచించారు. పని విభజనకోసం నగరవ్యాప్తంగా మూడు కమిషనరేట్లు ఉన్నప్పటికీ మూడు కమిషనరేట్లలో ఒకే విధమైన సేవలు, విధానాలు, ఒకేరకమైన పద్ధతులు ఉండాలన్నారు. లోకల్ పోలీసులు చేదించలేనివి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేధించాలి కాని అన్నిటికీ టాస్క్‌ఫోర్స్‌ను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. పోలీసులు వ్యవస్థీకృత నేరాల నివారణపై దృష్టిసారించాలని, కేసుల విషయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజం (ఎస్‌ఒపి)ను అమలు చేయాలన్నారు. తెలంగాణలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో ఒకేంకమైన సేవలు అందుబాటులో ఉండా లన్నారు. పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో ప్రజలను అవమానించడం, కించపర్చడం చేయరాదన్నారు. నగరంలో ఎక్కువగా ఇతం ప్రాంతాల వారు నేరాలకు పాల్పడి తప్పించుకుంటారని, అయితే కార్డన్‌సర్చ్ ద్వారా అలాంటివారిని అదుపులోకి తీసుకోవడం సులు వవుతుందన్నారు. ఒక సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని అభిప్రా యపడ్డారు. హైదరాబాద్‌లో గత మూడేళ్ల కాలంలో 40శాతం హత్యలు తగ్గాయని పేర్కొన్నారు. 2018లో టెక్నికల్ పోలిసింగ్‌పై దృష్టిసారించాలని, ఈసంవత్సరాన్ని ఇయరాఫ్ టెక్నాలజీ, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీస్‌గా ప్రకటించారు. పోలీసుల లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకే టిఎస్‌యాప్‌ను అభివృద్ధి చేశామన్నారు. టిఎస్‌కోప్స్ యాప్‌లో నేరగాళ్ల ఫోటోలను నిక్షిప్తం చేయనున్నామని, ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాలను జియో ట్యాగింగ్ చేశామన్నారు. నేనుసైతం ప్రాజెక్టులో భాగంగా నగరంలో పదిలక్షల సిసి కెమెరాలను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పోలీసులు నాలుగు విషయాలను గుర్తుంచుకోవాలని, ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, పని పద్ధతులను మెరుగుపర్చుకోవడం, పనిలో పోటీతత్వాన్ని కలిగివుండడం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం ఇందులో ముఖ్యమైనవన్నారు. రాష్ట్రంలో 14వేల మంది కొత్త కానిస్టేబుళ్లకోసం ఇప్పటికే ప్రభుత్వానికి ఉత్తర్వులు పంపామన్నారు. ముందుగా సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో వందశాతం, మిగతా వాటిల్లో 50శాతం పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే పోలీసులకు అవసరమైన అన్నిరకాల సదుపాయాలను అందిస్తుందని, ప్రజల నుంచి ఎలాంటి లంచాలు, టిప్స్ ఆశించవద్దని సూచించారు. ఈసందర్భంగా సైబరాబాద్, రాచకొండ కమిషనర్ల పనితీరును ప్రశంసించారు. అనంతరం సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య, రాచకొండ కమిషనర్ మహేశ్‌భగవత్ మాట్లాడుతూ తాము కమిషనర్లుగా నియామకమైన తర్వాత తమ కమిషనరేట్ల పరిధిలో సాధించిన విజయాలను వివరించారు. ఈకార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సిపి షానవాజ్‌ఖాసిం, రాచకొండ జాయింట్ సిపి తరుణ్‌జోషి, సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి ఎ.ఆర్.శ్రీనివాస్, మాదాపూర్ డిసిపి విశ్వప్రసాద్, సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి జానకిశర్మిల, బాలానగర్ డిసిపి శేఖర్, శంషాబాద్ డిసిపి పద్మజ, రాచకొండ కమిషనరేట్ డిసిపిలు, జంట కమిషనరేట్లకు చెందిన ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులనుద్దేశించి ప్రసంగిస్తున్న తెలంగాణ డిజిపి మహేందర్‌రెడ్డి

రాజ్యసభలో తలాక్ బిల్లు నెగ్గేలా కాంగ్రెస్ సహకరించాలి

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్ కుమార్

బిల్లులో అంతా స్పష్టంగానే ఉంది

సవరణలు లేకుండా పాస్ అయ్యేందుకు కాంగ్రెస్సే కీలకం

సాఫీగా నెగ్గేందుకు అన్ని పార్టీలను సంప్రదిస్తున్నాం



న్యూఢిల్లీ,జనవరి2,ప్రభాతవార్త బుధవారం రాజ్యసభ ఆమోదం కోసం రానున్న ట్రిపుల్ తలాక్ వ్యతిరేక బిల్లు ముస్లిం మహిళా(వివాహ హక్కుల రక్షణ) బిల్లును లోక్‌సభలోలానే ఏలాంటి ఆటంకాలు లేకుండా నెగ్గేలా చూడాలని కేంద్రం అన్ని రాజకీయ పక్షాలను మంగళవారం కోరింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ...రాజ్యసభలో బిల్లు నెగ్గేందుకు తాము కాంగ్రెస్‌తో సహా దేశంలోని అన్ని రాజకీయ పక్షాలతో విస్తృతంగా సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. లోక్ సభలో కాంగ్రెస్ సవరణలకు పట్టుబట్టినా ఓటింగ్ కోరలేదని.. రాజ్యసభలోకూడా సవరణలకు పట్టు పట్టకుండా బిల్లు సాఫీగా నెగ్గెందుకు కాగ్రెస్ సహకరించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు రాజ్యసభ సభ్యురాలు రేణకా చౌదరి స్పందిస్తూ.. దేశంలోని మహిళల సర్వతోభివృద్ధికి ఆత్మగౌరవానికి తమ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ చట్టంలోని అన్ని క్లాజులూ అన్ని వర్గాల ముస్లిం మహిళలకు రక్షణగా నిలవాలని అన్నారు. సభలో చర్చ జరిగే తీరు, చట్టం అమలుపై ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధిని బట్టి అంతా ఉంటుందని అన్నారు. తాము మహిళా రక్షణ విషయంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. బిజెపి మిత్రపక్షం అయిన శివసేవ పార్టీ ప్రతినిధి స్పందిస్తూ..ట్రిపుల్ తలాక్ రద్దు చట్టంపై ఓ కమెటీ వేయాలని డిమాండ్ చేసారు. శివసేన డిమాండ్‌ను ప్రభుత్వం తోసిపుచ్చింది. ఇప్పటికే ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరిగిందని, బిల్లులో అన్ని విషయాలు స్పష్టంగా ఉన్నప్పుడు కమెటీ అవసరం లేదని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

రాజకీయం విప్లవంతెస్తా : రజనీకాంత్

రజనీ వెబ్‌సైట్‌కు 10 లక్షల వ్యూస్

3 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు



చెన్నై,జనవరి2,ప్రభాతవార్త తమిళనాట రాజకీయాలను సమూలంగా మారే ్చందుకే తాను రాజకీయ రంగ ప్రవేశం చేసానని..తాను ఆశించిన మార్పును ఓ విప్లవంలా తమిళనాట తీసుకు వస్తానని తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ అన్నారు. రాజకీయ ప్రవేశ ప్రకటన రెండురోజుల అనంతరం చెనైలో కొద్ది మంది విలేకరులతో జరిపిన ఇష్టాగోష్టిలో ఆయన పాల్గొంటూ...స్వాతంత్ర్యోద్యమంలో తమిళనాడు పాత్ర అద్వితీయమని అన్నారు. అప్పట్లో తరచూ మహాత్మాగాంధీచే ప్రసంశలు పొందిన తమిళనాడు.. ఇప్పుడు రాజకీయంగా శూన్యం దిశగా పయనించ కూడదన్నారు. తన పార్టీ మార్పుకోసమే పనిచేస్తుందన్నారు. ఇప్పుడు రాజకీయాలు మారితేనే భవిష్యత్తు తరాలకు మంచి ఫలితాలు అందుతాయని అన్నారు. సోమవారం ప్రారంభించిన రజనీమంద్రం వెబ్‌సైట్‌కు ఒక్కరోజులోనే భారీగా పది లక్షల వ్యూస్ వచ్చాయి. ఇప్పటివరకు మూడు లక్షల మంది వెబ్‌సైట్‌లో రిజిస్ట్రర్ అయ్యారు. విలేకరులు రజనీ వ్యక్తిగత జీవితంపై ప్రశ్నలు అడగగా అన్నీ సమయం వచ్చినపుడు చెబుతానని అన్నారు. సుమారు దేశ వ్యాప్తంగా యాభైవేల రజనీకాంత్ అభిమాన సంఘాలున్నాయి. ఒక్కోసంఘంలో రమారమి సగటున 25మంది సభ్యులున్నారని.. ఇప్పుడు వెబ్‌సైట్‌లో లక్షలాది మంది రిజిస్ట్రర్ అవుతున్నారని వెబ్‌సైట్ సభ్యత్వ నమోదు అధికారి ఒకరు తెలిపారు.

గిరిజన కుంభమేళాగా మేడారం జాతర

కేంద్ర మంత్రి ఓరమ్‌తో మంత్రి ఇంద్రకరణ్ భేటీ



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర గిరిజన శాఖ మంత్రి జ్యూవల్ ఓరమ్‌కు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందని పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి ఇంద్రకరణ్ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలాచారి, ఎంపీలు సీతారాంనాయక్, నగేశ్, పొంగులేటి శ్రీనివాసరెడితో కలిసి మంగళవారం కేంద్ర మంత్రి ఓరామ్‌ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ తమ విజ్ఞప్తికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారని తెలిపారు. గత ఏడాది 90 లక్షల మంది ఈ జాతరలో పాల్గొన్నారనీ, ఈ సంవత్సరం దాదాపు కోటి భక్తులు హాజరవుతారని భావిస్తున్నట్లు చెప్పారు. ఉత్తర భారత్‌లో జాతీయ గిరిజన వనజ్ ఉత్సవ్ పేరుతో పండుగ నిర్వహిస్తోందనీ, అలాగే తెలంగాణలో జరిగే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందనీ, రాష్ట్ర ఏర్పాటు తరువాత ఈ జాతర నిర్వహణకు రూ. 160 కోట్లను మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ జాతరకు సంబంధించి రూ. 80 కోట్లను మంజూరు చేసిందనీ, జనవరి 1 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే ఈ ఉత్సవాలకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నదని తెలిపారు. ఈనెల 18న ఉప ముఖ్యమంత్రి కడియం, మంత్రి చందూలాల్ ఆధ్వర్యంలో మేడారం జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.

మధుకోడాకు జైలుశిక్షపై స్టే

న్యూఢిల్లీ,జనవరి 2: బొగ్గుకుంభకోణం కేసులో మూడేళ్ల శిక్షపడిన జార్ఖండ్ మాజీముఖ్యమంత్రి మధుకోడాకు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. హైకోర్టు ఆయనకు విధించిన శిక్షపై జనవరి 22వ తేదీవరకూ స్టే మంజూరుచేసింది. అంతేకాకుండా కోడా అప్పీలు పై సిబిఐ వివరణ కోరింది. జస్టిస్ అనుమల్హోత్రా మాట్లాడుతూ కోడాపై విధించిన రూ.25 లక్షల జరిమానా ఉత్తర్వులపై కూడా స్టే విధించారు. ఈనెలలో తదుపరి విచారణ జరిగేంతవరకూ ఆయనకు బెయిల్ మంజూరుచేస్తున్నట్లు వెల్లడించారు. అయితే ఈసమయంలో ఆయన దేశం దాటి వెళ్లకూడదని షరతులు విధించారు. ఈకేసులో తనకు విధించిన జై లుశిక్షను రద్దుచేయాలని, అంతేకాకుండా తనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని, హైకోర్టులో తన అప్పీలు పెండింగ్‌లో ఉన్నంతకాలం తనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కోల్‌కత్తా కేంద్రంగా ఉన్న వినిఐరన్ అండ్ స్టీల్ ఉద్యోగ్ (విసు)కు బొగ్గక్షేత్రాల కేటాయింపుల్లో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలపై సిబిఐ కేసున మోదుచేసింది. దిగువకోర్టు కోడాకు మూడేళ్ల జైలు 25 లక్షల జరిమానా విధించింది. అయితే విచారణకోర్టు మాజీ ముఖ్యమంత్రికి ఈనెల 18వ తేదీవరకూ బెయిల్ మంజూరుచేసింది.

తన అప్పీలులో మధుకోడా విచారణకోర్టు ఉత్తర్వుల్లో తనను దోషిగా చూపించడం చట్టప్రకారం చెల్లదని అభ్యర్థించారు. సిబిఐ కౌన్సెల్ తరన్నుమ్ చీమా తన వాదనల్లో జరిమానా,జైలుశిక్షలపై స్టే విధించడాన్ని వ్యతిరేకించారు. అయితే తాత్కాలిక బెయిల్‌ను మాత్రం ఆయన వ్యతిరేకించలేదు. ఈనెల 22వ తేదీవరకూ కోడాకు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసారు. అలాగే విసుల్ కంపెనీపై రూ.50లక్షల జరిమానా విధించిన ఉత్తర్వులను కూడా హైకోర్టు తదుపరి విచారణతేదీవరకూ వాయిదా వేసింది. బొగ్గుకుంభకోణం కేసుల్లో దిగువకోర్టు విధించిన శిక్షలు,జరిమానాలపై అన్ని అప్పీళ్లను ఈనెల 22వ తేదీనే విచారిస్తామని హైకోర్టు వెల్ల డించింది. బొగ్గుశాఖ మాజీ కార్యదర్శి హెచ్‌సి గుప్తా, జార్ఖండ్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎకె బసు, జోషిలు మూడేళ్లపాటు జైలుశిక్షకు గుర య్యారు. రాజ్రా ఉత్తర బొగ్గుక్షేత్రం కేటా యింపుల్లో అవినీతి వెల్లువెత్తిందన్న ఆరోపణలు అభియోగాలు వీరిపై నమోదయ్యాయి. దిగువ కోర్టు విసుల్‌పై రూ.50 లక్షలు, కోడాపై రూ.25 లక్షలు, గుప్తాపై లక్షరూపాయలు జరిమానా విధించారు. యుపిఎ హయాంలో ఈ బొగ్గు కుంభకోణం ప్రకంపనలు స1ష్టించింది. బసుపై కూడా లక్షరూపాయలు జరి మానా విధించారు. రెండునెలలపాటు చటపరంగా నిందితులకు బెయిల్ మంజూరయింది. అంతేకాకుండా వీరు హైకోర్టులో అప్పీలు చేసేందుకు కూడా వీలు చిక్కింది. ఇప్పటివరకూ 30 బొగ్గక్షత్రాలకేటా యింపు కుంభకోణాలపై ప్రత్యేక కోర్టు విచారణచేసింది. 12మంది వ్యక్తులు, నాలుగు కంపెనీలు వీటిలో దోషులుగా తేలారు.

వైభవంగా అరుణ్‌సాగర్ జర్నలిస్టు అవార్డుల ప్రదానోత్సవం

జర్నలిస్టులు తమ ఆరోగ్యంమీద దృష్టిపెట్టాలి : మంత్రి హారీష్‌రావు



సభలో మాట్లాడుతున్న హారీష్‌రావు, తుమ్మల, అల్లం నారాయణ, పల్లా, శివారెడ్డి, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి తదితర అతిథులు

నాంపల్లి, జనవరి 2 ప్రభాతవార్త : సమాజంలో జర్నలిస్టులు, పోలీసులు తమ ఆరోగ్యాలను లెక్కచేయకుండా పనిమీదనే దృష్టిసారించి తమపనే పరమావధిగా భావిస్తారని, జర్నలిస్టులకు పనిఒత్తిడి ఎక్కువగా ఉండి సమయపాలన ఉండదని, ఈ పోటీతత్వంలో ఒక పత్రికకంటే ఒక పత్రిక, ఒక ఛానల్‌కంటే మరోఛానల్ వార్తలు ఇంకా వేగంగా ప్రసారం చేయాలని, అందించాలి, సెన్సేషనల్స్ ఉండాలి, తమ టాలెంటును రుజువు చేసుకోవాలనే పనిఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారని, అయితే తమ భార్య, పిల్లలు, కుటుంబాన్ని, భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని తమ ఆరోగ్యంపట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జర్నలిస్టులకు సూచించారు. అరుణ్‌సాగర్ మధ్యవయస్సులో చనిపోయిన వ్యక్తి అని, ఆయన ఆరోగ్యంపట్ల శ్రద్ధచూపకపోవడమే కారణమని, మనం గొప్ప జర్నలిస్టును కోల్పోయామని ఆయన అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన ఉత్తమ జర్నలిస్టులకు అరుణ్‌సాగర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, మహిళా స్త్రీ సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీనియర్ సంపాదకులు, అవార్డుల జూరీ సభ్యులు కె.శ్రీనివాస్, కట్టా శేఖర్‌రెడ్డి, గోరటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ ఈరోజుల్లో విద్య అనేది కూటికోసం, ఉద్యోగం కోసం, డబ్బు సంపాదించడం కోసం అనుకునే రోజుల్లో విద్య అనేది ఒక సంస్కారం నేర్పుతాది, సామాజిక బాధ్యతను నేర్పుతాది అనేది వాస్తవమైన విషయమైతే దానికి నిలువుటద్దం వంటివాడు జర్నలిస్టు అరుణ్‌సాగర్ అన్నారు. ఆయన డబ్బు సంపాదనకంటే ఒక సంస్కారాన్ని, సామాజిక బాధ్యతని ఆయన వ్రాసిన రచనల్లో చేశామన్నారు. ముఖ్యంగా పోలవరంలో మునిగిపోతున్న జాతుల గురించి వ్రాసిన కవితల పుస్తకం వాస్తవాలను గ్రహించి వ్రాసారన్నారు. అయితే ఆయన వ్రాసిన పుస్తకాన్ని అరుణ్‌సాగర్ చనిపోయిన తర్వాత చదివానన్నారు. ఇలాంటి కార్య క్రమాలను చేపట్టడం ద్వారా వారి ఆత్మకుశాంతి చేకూరుతుందని, వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి ఇలాంటి అవార్డులు తోడ్పడుతాయని అన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి అరుణ్‌సాగర్ క్రియేటివ్ జర్నలిస్టు అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నా జిల్లా చిత్తూరు మండలంలో అరుణ్‌సాగర్ తల్లిదండ్రులుండడం, అక్కడి ఆదివాసీలతో ఆయన జీవనం పెనవేసుకుపోవడం, ఆయన రచనల్లో, మాటల్లో, చేతల్లో ఆ ప్రాంతాన్ని ప్రతిబింబించేటట్లుగా జీవితాన్ని గిరిజనులతో, వామపక్ష భావాలతో రంగరించి మంచి పేరుతెచ్చుకున్నారని కొనియాడారు. ఆయన అకాలమరణం జర్నలిజానికి తీరనిలోటని అన్నారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ తన అధ్యక్షోపన్యాసంలో అరుణ్‌సాగర్ పేరుమీద ప్రింట్ మీడియాలో నలుగురికి ప్రథమ, ద్వితీయ, రెండు తృతీయ అవార్డులు, ఎలక్ట్రానిక్ మీడియాలో ముగ్గరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్, కట్టా శేఖర్‌రెడ్డిలు జ్యూరీ సభ్యులుగా వీటి ఎంపిక జరిగిందన్నారు.

ఈ అవార్డులకు ఎంపిక చేసేందుకు వచ్చిన కథనాలన్నీ గ్రామీణ వాతావరణం, నిర్వాసితులు, వలసలు అన్నిటికితోడు నేడు మారుతున్న క్రమం, ప్రత్యేకంగా తెలంగాణలో ప్రతిబింబిస్తున్న కథనాలు వచ్చాయన్నారు. మొదటి బహుమతి పి.కిష్టయ్య కథనం 'మరణమూ ఒక నేరమేనా', ద్వితీయ బహుమతికి శివరామకృష్ణయ్య కథనం 'ఎడారి బ్రతుకు చిత్రం', తృతీయ బహుమతికి కట్టా నరేంద్రాచారి కథనం 'ఒకరోజు వెలుగు', కోలా నాగేశ్వరరావు కథనం 'గిరిజనుల కన్నీటి సాగరం', అలాగే ఎలక్ట్రానిక్ మీడియాలో మొదటి బహుమతి యాజులు కథనం 'కాకీలు చింపిన బస్తర్', రెండవ బహుమతి నరేంద్రాచారి కథనం 'ఆ నలుగురు', మూడవ బహుమతి మాణికేశ్వర్ కథనం 'ఒక తండ్రి ఒక కూతురు'లకు అతిథుల చేతులమీదుగా అరుణ్‌సాగర్ ఉత్తమ జర్నలిస్టు అవార్డులను ప్రదానం చేశారు. చివరిగా అరుణ్‌సాగర్ సాహితీ పురస్కారాన్ని ప్రముఖ రచయిత, గాయకుడు గోరటి వెంకన్నకు అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు.

కాల్పుల ఒప్పందం అమలు చేస్తేనే సూడాన్‌లో శాంతి

సూడాన్‌పై అమెరికా,బ్రిటన్,నార్వేల ఒత్తిడి


అంతర్యుద్ధంతో ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతోంది



అంతర్యుద్ధం వల్ల వలసపోతున్న దక్షిణ సుడాన్ ప్రజలు

జుబా(సుడాన్),జనవరి2,ప్రభాతవార్త అంతర్యుద్ధంతో అట్టడుగిపోతున్న దక్షిణ సుడాన్ ప్రాంతంలో శాంతి నెలకొనేలా అక్కడి రాజకీయపార్టీలు కాల్పుల విరమణ ఒప్పందాన్న ఉల్లంఘించకూడదని అమెరికా, బ్రిటన్, నార్వేలు సుడాన్‌ను కోరాయి. అంతర్యుద్ధంతో ప్రజలు అల్లాడుతున్నారని, ప్రజలకు శాంతి అభివృద్ధి అవసరమని అన్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా దక్షిణ సుడాన్ ప్రాంతం సుడాన్‌నుండి విడివడాలని పోరాటం చేస్తోంది. వారికి గతంలో అమెరికా, బ్రిటన్, నార్వేలు మద్దతు నిచ్చాయి. 2013లో అధ్యక్షుడు సల్వాకిర్ ఉపాధ్యక్షుడిని పదవినుండి తొలగించటంతో అంతర్యుద్ధం మొదలైంది. ఉత్తర,దక్షిణ ప్రాంత పార్టీల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం 2016 అల్లర్ల వల్ల ఇరువురూ ఉల్లంఘించటంతో అక్కడ యుద్ధవాతావరణం నెలకొంది. తాజాగా సుడాన్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకొలిపే ఉద్దేశ్యంతో గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు పక్షాలు పాటించాలని అమెరికా,బ్రిటన్,నార్వేలు ఇరు ప్రాంతాలపై ఒత్తిడి తెచ్చాయి.

ఇంటర్‌లో గ్రేడింగ్ విధానం రావాలి:డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి



విద్యా వ్యాపారాన్ని తగ్గించి.. ప్రమాణాలు పెంచాలి... ప్రైవేటు విద్యను నిర్వీర్యం చేయాలన్న ఆలోచన లేదు

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త ఇంటర్ బోర్డును దేశంలో మొదటి స్థానంలో నిలపాలని..గ్రేడింగ్ విధానం రావాలని డిప్యూటీ సిఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఆకాంక్షించారు. ప్రగతిపథంలో ఇంటర్ విద్య అన్న సదస్సులో మంగళవారం ఆయన మాట్లాడారు. ఇంటర్‌లో మార్కుల విధానం తొలగించి గ్రేడింగ్ విధానం తీసుకరావాలన్నారు. విద్యా వ్యాపారాన్ని తగ్గించి..విద్యా ప్రమాణాలు పెంచే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ప్రైవేటు విద్యను నిర్వీర్యం చేయాలన్న ఆలోచనగానీ, కక్షగానీ ప్రభుత్వానికి లేదని కడియం స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడమే ప్రభుత్వం ముందున్న లక్ష్యమన్నారు. తెలంగాణలో చదివిన విద్యార్థి ప్రపంచంలో ఎవరితోనైనా పోటీ పడేవిధంగా ఉండాలన్నారు. వేసవి సెలవుల్లో ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా జే.ఈ.ఈ, నీట్ పరీక్షల కోచింగ్ ఇస్తా మన్నారు. కార్పొరేట్ ర్యాంకులకు పోటీగా ప్రభుత్వ కాలేజీలకు ర్యాంకులు రావాలన్నారు. గత మూడు సంవత్సరాల్లో ఇంటర్ మౌలిక వసతులపై 350 కోట్లు ఖర్చు చేశామని కడియం తెలిపారు. మరో 350 కోట్లు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. గత మూడేళ్లగా ఇంటర్‌లో విద్యార్థుల నమోదు పెరగడానికి లెక్చరర్ల కృషినే కారణమని మంత్రి కొని యాడారు. లెక్చరర్లు బోధనను ఉద్యోగ బాధ్యతతోపాటు సామాజిక బాధ్యతగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. పూర్వా శ్రమంలో తాను జూనియర్ లెక్చరర్‌ననీ..నా పూర్వాశ్రమం వర్ధిల్లాలని ఎప్పుడూ కోరుకుంటా నని డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి వివరించారు.

పార్టీలకు అతీతంగా అర్హులందరికి పథకాలు అందాలి

పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వం లక్ష్యం

5వ విడత జన్మభూమి-మాఊరు

ప్రారంభ సభలో మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి,అనంతపురం జిల్లా జనవరి 02, ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులందరికి అందించాలని రా ష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మం త్రి పరిటాల సునీత అన్నారు. మండల పరిధిలోని బసినేపల్లి గ్రామంలో 5వ విడత జన్మభూమి మాఊరు కార్య క్రమాన్ని మం త్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అధికారులను గ్రామాలకు జన్మభూమి-మాఊరు అనే కార్య క్రమం ద్వారా పంపుతున్నామన్నారు. కావున ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు.

గతంలో నాలుగు విడతలుగా జన్మభూమి-మాఊరు కార్య క్రమాల్లో వచ్చిన అనేక అర్జీలను పరిష్కరించడం జరిగిందన్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా సాధికారిక మిత్రులను ఎంపిక చేయడం జరిగిందని ఒక్కొక్కరు 35 కుటుంబాలను సంభందించి పని చేస్తారన్నారు. వీరు ఈ కుటుంబాలకు ప్రభుత్వం నుండి అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన వారికి అందే విధంగా చూస్తారన్నారు. రా ష్ట్రం విడిపోయి అర్థికంగా అనేక ఇబ్బందులో ఉన్నప్పటికి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చేందుకు రా ష్ట్ర ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తునా న్నడన్నారు.ఆయన అడుగు జాడల్లోనే తాము పని చేసు



జన్మభూమి-మాఊరుసభలో మాట్లాడుతున్నమంత్రి పరిటాల సునీత

న్నామన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలకు తెలుగుదేశం పార్టీ పాలనలోనే న్యాయం జరుగుతుందన న్నరు. చంద్రన్న మాట ఇస్తే దానిని తప్పక అమలు చేస్తా రని మంత్రి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీల్లో దశల వారిగా అమలు చేస్తున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రా ష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను లబ్ధిపొందిన వారు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమం త్రి త్వరలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు చం ద్రన్న పెళ్ళికానుక అనే పథకాన్ని అమలు చేస్తారని దీనిని త్వరలో ప్రకటిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలను ప్రతి కుటుంబం లబ్ధిపొందిందన్నారు. రైతులు వారి పొలాల్లో ఫారంపాండ్‌లను తవ్వుకోవాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటాలని మం త్రి ప్రజలకు సూచించారు. కార్య క్రమం ముందు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం శాఖల వారిగా వారి వారి చేసిన ప్రగతిని చదివి వినిపించారు. ఆటల పోటీలు,ముగ్గుల పోటీల్లో గెలుపొందిన బాలబాలికలు,మహిళలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామానికి చేరుకున్న మం త్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేం ద్రాన్ని మం త్రి పరిశీలించారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గం ప్రత్యేకఅధికారివెంకటేశ్వర్లు,పశుసం వర్థక శాఖ జేడీ సన్యాసిరావు,ధర్మవరం ఆర్డీవో బాలానాయక్, తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో రామాంజనేయులు, ఈవోఆర్డీ విజయభాస్కర్,ఏపీఎం నాగేం ద్ర,ఎంపీపీ అమరేంద్ర,జెడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, స్థానిక సర్పంచ్ చిన్న నరసింహులుతో పాటు ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నటరాజుగా వెలసిన శివునికి అభిషేకిస్తున్న దృశ్యం

ముక్కంటికి వేడి నీళ్లతో అభిషేకం

శ్రీకాళహస్తి, జనవరి 2 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వయంభువుగా వెలసిన భోళాశంకరునికి ఆరుద్ర సందర్భంగా మంగళవారం వేడినీళ్ళతో అభిషేకం జరిపారు. ఆరుద్ర అంటే ముక్కంటీశుని జన్మనక్షత్రమని అందుకే విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వామి జన్మదినం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలతో పాటు విశేష అలంకారాలు నిర్వహించారు. సుమారు రెండు గంటలు మూలవిరాట్టుకు వేడినీళ్ళతో అభిషేకం జరపగా, ఆ సమయంలో ఉత్సవర్ల దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని చక్కగా ముస్తాబుచేశారు. ఆలయ కంచు గడప నుంచి పూలతో ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారు. పలురాతి స్థంబాలకు చేసిన అలంకారాలు భక్తుల్ని ఆకట్టుకున్నాయి. వేకువ జామున 3గంటలకు జేగంటతో ఆలయాన్ని తెరిచి శుద్ధి నిర్వహించారు. 3.30గంటలకు గోపూజ జరిపి, సుప్రభాతసేవ నిర్వహించారు. అనంతరం భకు_్తలను సర్వదర్శనానికి అనుమతించారు. 4.15గంటలకు మొదటి కాలాభిషేకం జరిపారు. పట్టణానికి చెందిన వేలాది మంది భక్తులతో పాటు తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన శివభక్తులు శివ.. శివా.. అంటూ పవిత్ర సువర్ణముకి నదిలో స్నానమాచరించి మోక్షగోపురం గుండాస్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ డి.భ్రమరాంబ, ఎఇఓ శ్రీనివాసులురెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ పిఆర్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలుః-

ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ముక్కంటీశుని మూలవిరాట్టు ముందు సంప్రదాయబద్ధంగా స్థానిక ఆచారం మేరకు ఉద్దిపిండితో లింగాన్ని తయారు చేశారు. వేదపండితులు వేదమంత్రాలను ఘోషిస్తుండగా స్థానిక స్థానాచార్యులు ఆదేశాలతో ఆలయ ఉప ప్రధానార్చక సంబంధం గురుకుల్ నేతితో అభిషేకం జరిపారు. దీనినే లింగోద్భవ అభిషేకం అంటారు. ఇది మహాశివరాత్రి లింగోద్భవ దర్శనం లాంటిదని ప్రాశాస్త్యం. ఈ దర్శనం కోసం భక్తులు పడిగాపులు పడ్డారు. వచ్చిన ప్రతి భక్తునికి లింగోద్భవ అభిషేకం దర్శనం లభించేటట్లు ఇఓ డి.భ్రమరాంబ పర్యవేక్షించారు. తమిళనాడు భక్తులకు మంగళవారం స్వామి జన్మనక్షత్రం రావటంతో ఆలయంలో ఎటు చూసినా భక్తులే శివనామస్మరణతో దద్దరిల్లింది. దర్శనాలకు సంబంధించి తరువాత జరిగిన నటరాజుస్వామి అభిషేకాల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ఇన్సెపెక్టర్లు సుదర్శనం, నాగభూషణం పర్యవేక్షించారు. అనంతరం పట్టణంలో ఊరేగింపు జరిపారు.

ఐక్యమత్యంతోనే అభివృద్ధిసాధ్యం: మంత్రి కాలవ

రాయదుర్గం అనంతపురం జిల్లా జనవరి 03 ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ఐక్యమత్యంతో చర్చలు జరిపినప్పుడే అభివృద్ధి సాధ్యమని గ్రామీణ గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మత్రి కాలవ శ్రీనివాసులు సూచించారు. నియోజక వర్గంలోని డి హిరేహాళ్ మండలం ఓబుళాపురం గ్రామంలో సర్పంచు వెంకటేసులు అధ్యక్షతన ఐదవ విడుత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతితిగా పాల్గొని ప్రభుత వ్య సంక్షేమ పథకాలు అభివృద్ధిపై పలు అంశాలు వివరించారు. ముందుగా వివిధ ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జెడ్పీచేర్మేన్ పూల నాగరాజుతో కలసి పరిశీలించి అనంతరం అధికారులు, ప్రజలచే జన్మభుమి ప్రతిజ్ఞ చేయించారు. సాధికార మిత్రులు ఇంటింటికి వెళి ్ళ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని తెలిపారు. జన్మభూమి సమావేశాలు రాజకీయ సమావేశాలుగా మారకుడదని వినూత్నరీతిలో ఆయన ప్రజలకు సమస్యలు పరిష్కారం, అభివృద్ధి పనులు చర్చించుకొని ముందుకు సాగేలా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి పనికి ప్రభుత్వం ఆధార పడకుండా ప్రజలు తమ పరిధిలోని పనులను చేసుకొనేలా తయారు కావాలని మంత్రి సూచించారు. మనది చిన్న రాష్ట్రం అవసరాలు అధికం ఆర్థిక వనరులు స్వల్పంమని ప్రజాభిప్రాయలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధిపై దృష్టి సారించి



జన్మభూమి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాలవ

గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నాడని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యలకు పెద్దపీట వేస్తూ వాళ్ళ అభిమాన్ని పొందడానికి ప్రజలు ఆనందంగా జీవించడానికి సీఎం అహర్నిషలు పాటుపడుతున్నారని ఇది అందరు గుర్తించాలని ఆయన చెప్పారు. ప్రధానంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి చ oద్రబాబు ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రజలు సీఎంను రించాల్సి న అవరం ఎంతైనవుందని ఆయన తెలిపారు. ప్రజలు జన్మభూమి ప్రతి గ్రామంలోనూ పండుగలా జరగాలని ప్రతి కుటుంబము ప్రతి వ్యక్తి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కాలన్నద్దే సీఎం లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారలు కార్యక్రమానికి విచే ్చశారని ప్రజలు తమ సమస్యలపై ధరఖాస్తులు ఇచు ్చకోవాలని ఆయన వివరించారు. అర్హులు పక్కాఇళ్ళు, ఫించన్లు, బియ్యంకార్డులు తదితర అవసరాలకు అధికారులకు ధరఖాస్తులు చేసుకోవాని తెలిపారు.


జన్మభూమితో సమస్యలు పరిష్కారం: జెడ్పీ పూల

జన్మభూమి- మాఊరు కార్యక్రమంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలన్న సదుద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జెడీ ్ప చేర్మేన్ పూల నాగారజు సూచించారు. కార్యక్రమంలో ప్రతిజ్ఞ విధంగా ప్రతి ఒక్కరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. పింఛన్లు, రైతురుణమాఫీ, ఎన్టీయార్ పక్కా గృహాలు ఇలా అనేక సంక్షేమ పథకాలు అరు ్హలకు అందజేసేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిచడం జరిగిందని ఈ అవకాశ రాష్ట్రం లోటుబడ్జెట్‌తో ఉన్నప్పటికి రాష్ట్రాభివృది ్ధ కుంటుపడకుండా ప్రజల సంక్షేమాన్ని విస్మరించకుండా పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడుని ప్రజలు ఆశీర్వధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామకృష్ణారెడి, హౌసింగ్ పీడీ సెల్వరాజు, ప్రత్యేక అధికారి పరంధామయ్య, ప్రజలు పాల్గొన్నారు.

లక్కీడిప్‌లో శ్రీవారి ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల

జనవరిలో తోమాల48, 45 పూరాభిషేకం టిక్కెట్లు

తిరుమల,జనవరి 2 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని భక్తులు అదృష్టంకొద్దీ ఇష్టమైన సేవలో వీక్షించేందుకు వీలుగా టిటిడి ఆర్జితసేవా టిక్కెట్లను ప్రతిరోజూ లక్కీడిప్‌లో వుంచింది. భక్తులు ఈ అదృష్టాన్ని పరీక్షించుకుని తమ ఇష్టమైన సేవలో పాల్గొని ఇష్టదైవాన్ని తనివితీరా ప్రార్ధించే అవకాశం కల్పించబడింది. ఆయా ఆర్జితసేవలకు ముందురోజు సాయంత్రం 5గంటలలోపు సిఆర్‌వోసమీపంలోని విజయాబా ౹్యంకు కౌంటర్‌లో లక్కీడిప్ ద్వారా టిక్కెట్లుకేటాయిస్తారు. ఉదయం 11గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు భక్తులుతమ వ్యక్తిగత వివరాలు, వేలిముద్రలను,సెల్‌నంబర్‌ను కంప్యూటర్‌లో పొందుపరచాలి. ఆర్జితసేవా టిక్కెట్లకు ఎంపికైన భక్తుడికి సెల్‌నంబర్‌కు సమాచారం అందుతుంది. 2018 జనవరి నెలకు సంబందించి టిటిడి విడుదలచేసిన ఆర్జితసేవా టిక్కెట్లలో 48తోమాల, 45 పూరాభిషేకం సేవాటిక్కెట్లు ఆయా రోజుల్లో భక్తులకు అందుబాటులో వుంటాయి. కాగా ఈనెలలో అర్చన, వస్త్రం అందుబాటులోలేవు.



మూగమైనర్‌పై డ్రైవర్ లైంగికదాడి

కామాంధుడికి బలైన గిరిజన తోటమాలి

నిందితుని అదుపులోకి తీసుకున్న పోలీసులు

అత్యాచారానికి వెలకట్టిన పంచాయతీ పెద్దలు

గాజువాక (విశాఖపట్నం), జనవరి 2, ప్రభాతవార్త: పలువురు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న విఎస్ఈజెడ్ అత్యాచారానికి వేదికయ్యింది. కేంద్రం అనుమతులతో నడుస్తున్న విశాఖ స్పెషల్ ఎకానమీ జోన్ లో మైనర్ గిరిజన మూగమ్మాయి లైంగిక దాడికి గురి అయ్యింది. గతనెల 30న జరిగిన అత్యాచారం పంచాయతీల మధ్య నలిగి మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు చేరింది. విఎస్ఈజెడ్‌లోను హెచ్‌బిఎల్ కంపెనీలో కాంట్రాక్టు బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్న చింతాడ విశ్వనాథంకు కామదాహం పెరిగింది. దీంతో ఆ కంపెనీలో అరుకు ప్రాంతానికి చెందిన తోటమాలినిగా పనిచేస్తున్న ఒక మూగ అమ్మాయి విధులు ముగించుకుని తిరుగుప్రయాణం అవుతున్న సమయంలో కామాంధుడు మైనర్‌ను ఒక మూలకు తీసుకువెళ్లాడు అతని వెంట వెళ్లిన మూగఅమ్మాయిని విశ్వనాథ్ అత్యాచారానికి ఒడుగట్టాడు. డిసెంబర్30న శనివారం సాయం త్రం ఈతంతు అంతా ఆ ప్రాంతంలోను మూరుమూల కార్యకలాపాలు సాగించాడు. అమ్మాయికి నోరులేక ఏమి అనలేని స్థితిలో లైంగికదాడికు బలి అయ్యింది. అమ్మాయి శరీరంపై దుస్తులు తీసి నగ ్నంగా విశ్వనాథం విశ్వరూపం చూపించాడు. నోరులేనిది ఎవరికి చెప్పదని చెప్పిన ఎవరు అడిగిన వారు లేరనుకున్నాడో ఏమోగాని డ్రైవర్ తన నిర్వాకాన్ని ప్రదర్శించాడు. అడ్డుకోబోయిన ఆ మూగఅమ్మాయిని చితకబాధినట్టు తెలిసింది. లైంగిక వాంచను నెరవేరాక నోరుఎత్తితే బాగుండదన్న సంకేతాన్ని ఇచ్చినట్టు కనపడుతోంది. లైంగికవాంచ తీర్చుకున్న ఆమానవ మృగం ఆదిమానవుడులా ఆ మూగమ్మాయి వెంట నగ్నంగా పరుగులు తీశాడని ఆరోపణలు వినపడతునా ్నయి. ఆ మైనర్‌కు జరిగిన నష్టాన్ని కొందరు అక్కడున్న సెక్యూరిటీ పెద్దలు పంచాయతీ నిర్వహించి బాధిత మైనర్‌కు లక్షరూపాయలు, సెటిల్‌మెంట్ గ్యాంగ్‌కు 25వేలు చొప్పున సదరు డ్రైవర్ నుంచి పుచ్చుకున్నారు. అమ్మాయి మానానికి వెలగట్టిన వ్యక్తులకు మానవత్వం లేకపోయిందా అనిపించుకున్నారు. ఈ విషయం బయటకు పొక్కకుండా పార్టీపేరుతో 25వేల రూపాయలు తీసుకుని సంబరాలు చేసుకున్నారు. కాని ఆ విషయం అక్కడతో నోరుమూయించాలని అనుకున్న పంచాయతీ పెద్దలకు నోట్లో వెలక్కాయపడింది. ఈ విషయం నగరపోలీస్ కమిషనర్ దృష్టికి వెళ్లిందని తెలుసుకున్న వారిలో బెదురు పట్టుకుంది. ఈ క్రమంలో బాధిత మైనర్ తోటమాలి మంగళవారం దువ్వాడ పోలీసులకు జరిగిన నష్టాన్ని వాళ్లు చేసిన నిర్వాకాన్ని వివరిస్తూ ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలో దిగిన పోలీసులు కామాంధుడు చింతాడ విశ్వనాథ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. మంగళవారం సాయిం త్రం సదరు వ్యక్తిపై ఎస్సీఎస్టీ, అత్యాచారం, ఇతర కేసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధిత మైనర్‌ను వైద్యపరీక్షలకు కెజిహెచ్‌కు తరలించారు. నిందుతుడిపై ఎస్సీఎస్టీ, నిర్భయ కేసులతో పాటు కంపెనీలో బాలకార్మికులను విధుల్లో పెట్టుకున్నందుకు కంపెనీపై బాల కార్మికచట్టం కేసులను దువ్వాడ పోలీసులు నమోదు చేశారు. దువ్వాడ సెజ్‌లో జరిగిన లైంగిక దాడిపై నగరపోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించారు.

లోకం సుభిక్షంగా వుండాలి

పాలిమర్‌పీఠాధిపతి విద్యాధీశతీర్థస్వామి

తిరుమల,జనవరి 2 ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, లోకం సుభిక్షంగా వుండాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామివారిని ప్రార్ధించినట్లు ఉడిపి ఫెజావర్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాదీసతీర్థస్వామి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర ్శనార్థం శిష్యగణంతో కలసి మంగళవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించు కున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు,పేష్కార్ రమేశ్, ఓఎస్‌డి డాలర్‌శేషాద్రి,గురురాజారావు శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటం అందజేశారు. నూతన సంవత్సరం క్యాలెండర్,డైరీలను బహుకరించారు.



శ్రీవారిని దర్శించుకున్న సాలిమర్ పీఠాధిపతి విద్యాదీసతీర్థస్వామి

8,9,10 తేదీల్లో ఒంగోలు జాతి వృషభాల బల ప్రదర్శన

భారతదేశపు ఆవులు, గేదెలు ప్రదర్శన, పాల పోటీలు

గోజాతి సంవర్ధక అసోసియేషన్ అధ్యక్షులు రంగరాజు వెల్లడి

తాడేపల్లిగూడెం,జనవరి 02,ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జనవరి 8,9,10 తేదీలలో మూడు రోజులు పాటు జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభముల బలప్రదర్శన, భారత దేశపు ఆవులు,గేదెలు ప్రదర్శన, పాల పోటీలు నిర్వహిస్తు న్నట్లు దేశీయ గోజాతి సంవర్థక అసోసియేషన్ అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు (రంగరాజు) వెల్లడించారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెదతాడేపల్లిలోని భారతీయ విద్యాభవన్స్ ప్రాంగణంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించే ప్రదేశంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత ఐదేళ్లుగా ఈ పోటీలు నిర్వహి స్తున్నామని, గతంలో రెండుసార్లు భీమవరంలోను, రెండుసార్లు రాజమండ్రిలోను నిర్వహించామని ఈసారి తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్నట్లు రంగరాజు చెప్పారు. దేశీయ గోజాతి సంపదను అభివృద్ధి చేసి భవిష్యత్తు తరాలకు తెలియజేయడానికి తామంతా ఒక సంఘంగా ఏర్పడడం జరిగిందన్నారు. ఇటీవల బ్రెజిల్ వెళ్లి అధ్యయనం చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా ఇలా అన్ని రాష్ట్రాలు తిరుగుతూ ఎప్పటికప్పుడు గోజాతిలో వస్తున్న ఆధునిక ఉత్పత్తులను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మన దేశంలోని ఉత్తరాత్రి రాష్ట్రాల్లో పశుసంపద బాగా ఉంటుందని, ఆ స్థాయిలో మనం ఎందుకు చేయలేకపోతున్నామని ఆలోచన చేయడం జరిగిందన్నారు. అక్కడ గోవులు తిరగడం కోసం వాటికి ప్రత్యేకించి గ్రామం మొత్తం విస్తీర్ణంలో పదవ వంతు విస్తీర్ణాన్ని గో భూమిగా కేటాయిస్తారని చెప్పారు. దానివలన గోజాతి నిలబడిందని రంగరాజు అభిప్రాయపడ్డారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 9 గంటలకు జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభముల బల ప్రదర్శన (బండ లాగుడు పందెం) పోటీలు ప్రారంభ మవుతాయని చెప్పారు. సీనియర్స్, సబ్ జూనియర్స్, వ్యవసాయ విభాగం ఇలా మూడు కేటగిరీలుగా పోటీలు జరుగుతాయన్నారు. ప్రతీ విభాగంలోనూ తొమ్మిది నగదు బహుమతులు ఉంటాయని, ఇవి కాకుండా పోటీలలో పాల్గొన్నవాటికి గెలుపోటములతో నిమిత్తం లేకుండా కన్సొలేషన్ బహుమతిగా రూ.10 వేలు నగదు అందించడం



జరుగుతుందని రంగరాజు వివరించారు. ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభముల బలప్రదర్శన (బండ లాగుడు) పోటీలలో పాల్గొనేందుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 70 నుంచి 80 జతల పందెం ఎడ్లు పాల్గొంటాయని అంచనా వేస్తున్నామన్నారు. ఇక ఒంగోలు జాతి ఆవులు, ముర్రా జాతి గేదెలు ప్రదర్శన, పాల పోటీలుకు సంబంధించి 400 నుంచి 500 వరకు ఆవులు, గేదెలు వస్తాయని అంచనా వేస్తున్నామన్నారు. పాల పోటీలలో పాల్గొనేందుకు వచ్చే ఆవులు, గేదెలు నుండి 8వ తేదీ సాయంత్రం పాలు పితికి పొదుగులు ఖాళీ చేస్తామని, తిరిగి 9వ తేదీ ఉదయం 6 గంటలకు, అదే రోజు సాయంత్రం 6 గంటలకు, మళ్లీ 10వ తేదీ ఉదయం 6 గంటలకు పాలు తీసి ఆ మూడు పూటలు ఇచ్చిన పాలను బట్టి పోటీలకు పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. 9వ తేదీ ఉదయం నుంచి 10వ తేదీ సాయంత్రం వరకు ఆవులు, గిత్తలు, గేదెలు, పెయ్యిలు, దున్నపోతులు నుంచి బ్రీడ్ సెలక్షన్ ఉంటుందన్నారు. దీనికి కనీసం 5 ఉండాలని, అలాగే పాల పోటీలకు కనీసం 11 ఉండాలని సూచించారు. 8వ తేదీ ఉదయం పోటీలు ప్రారంభోత్సవంలో రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, నరసాపురం యంపి గోకరాజు గంగరాజు, తాడేపల్లిగూడెం యంపిపి గన్నమని దొరబాబు, పశు సంవర్ధక, మత్స్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.యస్.వి.ప్రసాద్, జిల్లా కలెక్టరు కాటంనేని భాస్కర్, పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ జి.సోమశేఖరం, ఎపిఎల్‌డిఎ సిఇఓ డాక్టర్ పి.డి.కొండలరావులు పాల్గొంటారు. 10వ తేదీన జరిగే ముగింపు సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖా మంత్రి సిహెచ్.ఆదినారాయణరెడ్డి, రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, తాడేపల్లిగూడెం యంపిపి గన్నమని , ఎపిఎల్‌డిఎ సిఇఓ డాక్టర్ పి.డి.కొండలరావులు పాల్గొంటారని రంగరాజు వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో క్యాటిల్ బ్రీడర్ అసోసియేషన్ కార్యదర్శి, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ెంకట్రావు, ్యత్యనారాయణమూర్తిలు పాల్గొన్నారు.

ఏడాదిన్నరలో 77 శాతం పూర్తి చేయడం సాధ్యమా!

పోలవరం ప్రతిపాదించింది బ్రిటిష ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసి రెడ్డి

తిరుపతి,జనవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం నిర్మాణ పనులు 2019 మార్చి లోపు ఏ విధంగా పూర్తి చేస్తారని పిసిసి ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు పోలవరం పనులు 23 శాతం మాత్రమే పూర్తయ్యిందని తెలిపారు. ఆయన పోలవరంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం తిరుపతిలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేర్కొంటున్నట్లుగా 2019 మార్చి లోపు పూర్తి చేయాలని డిమాండు చేశారు. దీనిపై ఈనెల ఏడవ తేదీ నుంచి 9వ తేదీ వరకు పిసిసి అధ్యక్షుడు రఘువీరా రెడ్డి నేతృత్వంలో మహా పాదయాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర దవళేశ్వరం వద్ద ప్రారంభించి, పోలవరం వరకు సాగుతుందని తెలిపారు. పదవ తేదీన సామూహిక సత్యాగ్రహం చేపడుతామని తెలిపారు. పోలవరం కోసం కృషి చేసిన వారిలో కాంగ్రెస్ నాయకులే అధికమన్నారు. పోలవరం ప్రాజెక్టు చరిత్ర గురించి వివరించారు. 1942లో బ్రిటిష్ ప్రభుత్వం పోలవరంను ప్రతి పాదించారని తెలిపారు. 1981లో అప్పటి ముఖ్యమంత్రి అంజయ్య శంకుస్థాపన చేశారని తెలిపారు. తరువాత తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. 2004లో వైఎస్ ప్రభుత్వం 2300 కోట్లు, రోశయ్య, కిరణ్ ప్రభుత్వాలు 2810 కోట్ల రూపాయలు చొప్పున 5136 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. 85 శాతం కుడికాలువ, 40 శాతం ఎ్యడమ కాలువ పనులు పూర్తి చేయడంతో పాటు 90 శాతం అనుమతులు సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం విభజన దశలో సంబంధిత చట్టం 90వ ప్రకరణ మేరకు పోలవరం నిర్మాణ బాధ్యతలను కేం_్రదమే చేపట్టాలని కూడా యుపిఎ ప్రభుత్వమే చట్టంలో పెట్టిందని తెలిపారు.

తెలుగు రాష్ట్రాలను గవర్నర్ సమానంగా చూడాలి: విష్ణుకుమార్‌రాజు

ఆంధ్రప్రదేశ్‌పై వివక్ష తగదు

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త :తెలుగు రాష్ట్రాలను గవర్నర్ నరసింమాన్ సమానంగా చూడాలని, ఒక రాష్ట్రాన్ని ఒక విధంగాను, మరొక రాష్ట్రాన్ని మరొక విధంగా చూడడం తగదని ఎపి బిజెపి శాసనసభ పక్షం నేత పి.విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యనించారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేసే ఫైల్ వ్యవహారంలో గవర్నర్ తీరును తప్పుబట్టారు. గవర్నర్ హైదరాబాద్‌లో వుండడం వల్ల తెలంగాణ పట్ల మొగ్గు చూపడం వల్ల ఆంధ్రప్రదేశ్ నష్టపోయే ప్రమాదం వుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేసే ఫైల్‌కు అసెంబ్లీ ఆమోదం తెలిపిందని, మంత్రి వర్గం కూడ ఆమోదం తెలిపిన ఫైల్‌ను గవర్నర్ వద్దకు పంపారని అన్నారు. గతనెల 4వ తేదిన పంపిన ఫైల్‌కు గవర్నర్ ఆమోదం ఇంకా తెలిపలేదన్నారు. దీని వల్ల ఆంధ్రప్రదశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజ వేస్తున్నారని, ఇక్కడ నాళా కింద 9 శాతం పన్ను వసూలు చేసు_్తన్నారని, భూమి కొనుగోలు చేసి దానిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేయవలసిన అవసరం వుందన్నారు.

ఎస్‌ఆర్‌ఎస్పీ అధికారులు, కాంట్రాక్టర్లు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారు

సిఎల్‌పి ఉపనేత జీవన్‌రెడ్డి

ప్రభాతవార్త ,జనవరి 2 ప్రతినిధి, ఎస్‌ఆర్‌ఎస్పీ అధికారులు, ఇంజనీర్లు, కంట్రాక్టర్లు కలిసి ప్రజాదనాన్ని దోచుకుంటున్నారని సిఎల్‌పి ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డాడు. ఎస్‌ఆర్‌ఎస్పీ కాలువ, మరమత్తులు, చెరువుకట్ట మరమత్తులలో నాణ్యత లోపంతో కుంగి పోవడంతోపాటు ఎస్‌ఆర్‌ఎస్పీ నీరు చివరి పంట భూములకు అందజేయాలని జగిత్యాల జిల్లాలోని ధరర్ క్యాంప్‌లోని నీటిపారుదల శాఖ ఈఈ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మంగళవారం ధర్నా చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో కాంట్రాక్టర్లు ఎస్‌ఆర్‌ఎస్పీ అధికారులు నాణ్యత లోపాలతో పనులు చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. మ్యాడారం చెరువు కట్టనిర్మించిన కొద్దిరోజులకే కుంగిపోవడం ఎస్ఆరెస్పీ అధికారులు, కంట్రాక్టర్ల పనితనానికి నిదర్శనం అన్నారు. ఇది ముమ్మాటికి మాన తప్పిదమని ఇలాంటి వారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ఎంత వరకు సమంజసం అని ప్రభుత్వంపై మండిపడ్డాడు. జగిత్యాల మండల తప్పిన్నపేట రైతులకు నీరు అందడం లేదని అలాగే సారంగాపూర్ మండలంలో ఎస్‌ఆర్‌ఎస్పీ కాలువ మరమత్తులంటూ రైతులకు నీరు నిలుపుదల చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. కాలువల వెంట ఏమైనా మరమ్మతు_లు ఉంటే తరువాత చేసుకోవాలని పేర్కొన్నారు .

ఆరోగ్య కేంద్రాల్లో వసతి,ప్రసూతి సేవల కరవు

మహిళా శిశుసంక్షేమానికి తెలుగు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఈసారి ప్రత్యేక శ్రద్ధ చూపించడం మెచ్చ దగింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేద గర్భిణులకు ఆర్థి కంగా వైద్యపరంగా ఆదుకోడానికి ప్రయత్నించడం మంచి పరిణామం. అయితే వాస్తవంగా ప్రసూతి సేవలు క్షేత్రస్థాయిలో ఏవిధంగా అందుతు న్నాయో పరిశీలిం చడం, లోపాలు సరిది ద్దగలిగే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయ డం అవసరం. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 45 శాతం లోపు గర్భిణులకే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందుతు న్నాయని జాతీయ కు టుంబ ఆరోగ్య సర్వే గత ఏడాది వెల్లడిం చింది. నవజాత శిశు జననాలలో ప్రతి వెయ్యి జననాలకు తెలంగాణలో 28 శిశుమర ణాలు, ఆంధ్రలో 35 శిశుమ రణాలు వరకు మరణాల సంఖ్య తగ్గిం దని సర్వే వెల్లడించింది. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వసతుల కొరత వెంటా డుతోంది. ప్రసవించిన బాలింతలను ఒక్కరోజైనా వసతి సమకూర్చలేని స్థితిలో ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఈ కారణం గానే మతాశిశుమరణాల సంఖ్యకు అంతులేకుండాపోతోంది. సామా జిక ఆరోగ్య కేంద్రాల్లో 80 శాతంపైగా వైద్యనిపుణుల కొరత పీడి స్తోంది. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా వసతి సదుపాయాలు మెరుగుపర్చితేనే కాని ప్రసూతి సేవలు సక్రమంగా అందవు. యుపిఎ ప్రభుత్వ హయాంలో జననీ సురక్షా యోజన (జెఎస్‌వై) పేరున నగదు బదిలీ పథకాన్ని అమలులోకి తెచ్చినా లక్ష్యాల మేరకు కొనసాగలేదు. ఈ పథకం ప్రవేశపెట్టిన తరువాత ఆస్పత్రుల్లో కాన్పుల సంఖ్య 40.8 శాతం నుంచి 78.7 శాతానికి పెరిగింది. కానీ ప్రసవం తరువాత వైద్యపర్యవేక్షణ లోపించడంతో చెప్పుకోదగ్గ ప్రయోజనం కనిపించలేదు. మనదేశంలో ఏటా నెలలు నిండక ముందే 35లక్షల మంది శిశువులు జన్మిస్తున్నా వారిలో నెలరోజులు కాకుండానే మృతి చెందుతున్న శిశువుల సంఖ్య మూడు లక్షల వరకు ఉంటోంది. అందు వల్ల నవజా త శిశువులు జన్మించిన తరువాత వారిని రక్షించు కోవడం ఒక ఎత్తు అయితే బాలింత లను కాపాడుకోవడం మరో ఎత్తు అవుతోంది. ప్రతి కాన్పు స్త్రీకి ప్రాణగండంగా ఉంటోంది. ప్రసవ సమ యంలో రక్త స్రావం విప రీతంగా జ రగడం, దీనికి తోడు పౌష్టికాహార లోపం, ఇతర అ నారోగ్య సమ స్యలు తోడు కావడంతో దేశంలో ఏటా 45 వేలమంది తల్లులు కనుమూ స్తున్నా రు. ఇలా జరగకుండా నివారించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మాతాశిశు సంరక్షణకు దీక్షా కంకణం కట్టుకుని చిత్తశుద్ధిగా కార్యాచరణ నెరవేర్చాలి. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ కాలుష్యం వల్ల లక్షలాది మంది శిశువులు ప్రాణాలు కోల్పో తున్నారు. ఏటా 17 లక్షల మంది పసిపిల్లలు చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రతి నాలుగు శిశుమరణాల్లో ఒకటి వాతావరణ కాలుష్యంవల్లే సంభవిస్తోంది. ఏటా 2.70 లక్షల మంది పుట్టిన నెలలోపే మరణిస్తు న్నారు. 3,61,000 మంది డయేరి యాతో చనిపోతుండగా 5,70,000 మంది న్యూమోనియా వంటి శ్వాససంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు.

ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వసతుల కొరత వెంటాడుతోంది. ప్రసవించిన బాలింతలను ఒక్కరోజైనా వసతి సమకూర్చ లేని స్థితిలో ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఈ కారణం గానే మతాశిశుమరణాల సంఖ్యకు అంతులేకుండాపోతోంది. సామా జిక ఆరోగ్య కేంద్రాల్లో 80 శాతంపైగా వైద్యనిపుణుల కొరత పీడి స్తోంది. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా వసతి సదుపాయాలు మెరుగుపర్చితేనే కాని ప్రసూతి సేవలు సక్రమంగా అందవు. యుపిఎ ప్రభుత్వ హయాంలో జననీ సురక్షా యోజన (జెఎస్‌వై) పేరున నగదు బదిలీ పథకాన్ని అమలులోకి తెచ్చినా అలక్ష్యాల మేరకు కొనసాగలేదు.



26వారాల ప్రసూతి సెలవులు మహిళా ఉద్యోగులు 26 వారాల పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు పొందే లా కేంద్రప్రభుత్వం చట్టాన్ని ఇటీవలనే సవరించింది. మొదటి ఇద్దరు బిడ్డలను ప్రసవించినప్పుడు 26 వారాల సెలవు మం జూరవుతుంది. మూడో బిడ్డ ప్రసవించినప్పుడు 12 వారాలు మాత్రమే సెలవు మంజూరు అవుతుంది.గత పదేళ్లలో దేశవ్యా ప్తంగా శిశుమరణాల రేటు తగ్గిందని జాతీయ కుటుంబ ఆరో గ్యసర్వే వెల్లడించింది. 2005-06లో ప్రతి వెయ్యి మందికి శిశువులకు 57మంది చనిపో యేవారు. 2015-16 నాటికి ఆ రేటు 41కి పడిపోయింది. త్రిపుర, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, అరుణాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశాల్లో శిశుమరణాల రేటు 20 శాతానికి పైగా తగ్గింది. ఆస్పత్రుల్లో ప్రస వాల రేటు 38.7 శాతంనుంచి 78.9శాతానికి పెరిగింది.ఇక అనవ సరంగా సిజేరియన్ శస్త్రచికిత్సలు చేస్తున్నారు. దీనివల్ల ఆ యా కుటుంబాలు వ్యయ ప్రయాసాలకు గురికావలసి వస్తోం ది. 2005- 06లో 8.5 శాతంగా ఉన్న జాతీయసగటు సిజేరియన్ శస్త్ర చికిత్సలు 2015-16 నాటికి 17.2 శాతానికి పెరిగాయి. ప్రయివేట్ రంగంలో 2005-06లో 27.7 శాతంగా ఉండగా, 2015-16 నాటికి 40 శాతానికి చేరాయి. బాలింతల మరణాలు, శిశుమరణాలు ఇటీవల కాలంలో తగ్గు ముఖం పడుతున్న సంగతి వాస్త వమే. అయినా అవి ఇంకా ఆందో ళన కరస్థాయిలోనే ఉన్నాయి. మన దేశంలో లక్షకు 167 మంది బాలింతలు మరణిస్తున్నారు. శిశుమరణాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రతి వేయి మంది పిల్లలకూ 39మంది కళ్లు తెరవకముందే కనుమూస్తు న్నారు. జపాన్, స్వీడన్, లాంటి దేశాల్లో వెయ్యికి రెండు మరణా లు కూడా లేవు. ప్రభుత్వ ఆస్ప త్రుల్లో బిడ్డలను కని, క్రమం తప్పకుండా టీకాలు వేయించే తల్లుల ఖాతాలకు రూ. 6000 బదిలీ చేస్తామని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటిం చారు. మొత్తం ప్రసవాల్లో నాలుగోవంతు ప్రభుత్వా సుపత్రుల్లో జరిగినా ఈ మేరకు ఏడాదికి రూ.5వేల కోట కుపైగా వ్యయమవుతుందని నిపుణులు చెబుతున్నారు.ఈ లెక్కన జాతీయ ఆరోగ్య పథకాలకు కేటాయించిన రూ. 27,153 కోట్లలో సింహభాగం బాలింతలకే వెళ్తుంది. మిగిలిన మొత్తంతో వైద్యసదు పాయాలు కల్పించడం సాధ్యంకావడం లేదు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో ప్రసవానికయ్యే వ్యయం కనీసం రూ. 15000 నుంచి రూ. 20వేల వరకు ఉంటోంది. భారతదేశంలో పురిటి సౌకర్యాలు పరిశుభ్రంగా ఉండాల్సి న అవసరం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. సెప్సిస్ లేదా మెనింజిటిస్ వల్ల నవజాతశిశువులు 4,21,000 మరణిం చారని స్పష్టమయింది. 2013లో ఇది 16 శాతం కనిపిం చింది. ఏటా నవజాత శిశువులు 56,524 మంది చనిపో తున్నారని అంచనా. మొద టిశ్రేణి మందులకు లొంగని ప్రభావమే అని పరిశోధకులు పేర్కొన్నారు. దేశంలో నవజాత శిశువులు పుట్టిన 72 గంటల్లోనే బ్యాక్టీరి యా సూక్ష్మక్రిముల ప్రభావానికి గురై మరణిస్తున్నారు. మందు లకు లొంగని ఈ క్రిముల వల్లనే ఈ వైపరీత్యం జరుగుతోందని అధ్య యనంలో వెల్లడయింది. ఇటువంటి పసిబిడ్డల మరణాలలో దాదా పు 26 శాతం 'సెప్సిస్' మందుకు లొంగని సూక్ష్మక్రిముల వల్లనే జరిగినట్టు అధ్యయనంలో తేలింది. న్యూమోనియా, సెప్సిస్ వంటి వ్యాధులు నవజాత శిశువులకు రావడం సహజం. వీటిని మొదట్లోనే గుర్తించినా సరైన వైద్య, చికిత్స జాగ్రత్తలు తీసుకున్నా వీటివల్లనే చనిపోతున్నారు. దీనికి కారణం ఈ వ్యాధులకు వాడే మందులు పనిచేయకపోవడమే. భారతదేశ జనాభాలో మందులకు లొంగని బాక్టీరియా ఉందనడానికి ఇదో నిదర్శనంగా అధ్యయన బృందం నాయకుడు డాక్టర్ వినోద్‌పాల్ వివరించారు.

నవజాతశిశువులు 88,636 మందిని 2011జూలై నుంచి మూడేళ్ల పాటు ఈ అధ్యయన బృందం పరిశీలించింది. ఢిల్లీలోని ఎయిమ్స్, సఫ్దర్‌జంగ్ ఆస్పత్రులు, మౌలానా అజాద్ మెడికల్ కాలేజీల నుంచి ఈ బిడ్డలను తీసుకుని ఇంటెన్సి కేర్‌యూనిట్‌లో భద్రంగా చేర్చి పరిశీలించారు. మొత్తం 88వేల మంది పసిబిడ్డలో 13350 మంది ని అధ్యయనం చేశారు. సూక్ష్మ బ్యాక్టీరియాలో 'క్లెబ్‌స్టెల్లా ఎసినెటో బాక్టర్' ఇకోవి అనే బాక్టీరియాక్రిములు సగానికి సగం అంటువ్యాధు లతో కలుస్తాయని వెల్లడయింది. ఈ శిశువుల్లో 1934 బిడ్డలు మందులకు లొంగనివారయ్యారు. 496మంది చనిపోయారు. మం దులకు లొంగని బ్యాక్టీరియా ప్రభావమే దీనికి కారణం. ఇదివరకు ఈ బ్యాకీరియా మందులకు లొంగేది. 181 కేసుల్లో బహుళ మందుల ప్రతిఘటన బ్యాక్టీరియా ఎసినెటో బాక్టెర్‌లో అత్యధికం ఉంది. 82శాతం వరకు ఈ ప్రతిఘటన కనిపించింది. క్లెబిసెయిల్లా బాక్టీరియా 54 శాతం, ఈ కోలి బాక్టీరియాలో 38 శాతం మందు లకు లొంగని మొండితనం కనిపించాయి. నవజాత శిశువులు జన్మిం చిన 72 గంటల్లో ప్రాణాంతక అంటువ్యాధుల ప్రభావం ఈ అధ్యయనంలో తేలింది. -వార్త రీసెర్చ్ డెస్క్

కొలువు కోల్పోయిన ఉద్యోగులకు ఊతం ఇచ్చిన 'టి-హాబ్'

2017లో అంకుర పరిశ్రమలపై మొగ్గు చూపిన ఐటీ ఉద్యోగులు

బడా సంస్థల్లో ఉద్యోగానికి భద్రత కరవవడంతో రూటు మార్చుతున్నారు

పలు సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన ఉండడంతో, స్టార్టప్‌లలో సులువుగా రాణిస్తున్న ఐటీ నిపుణులు



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:ఐటీ ఉద్యోగులకు 2017 సంవత్సరం దిగమింగని భాధను మిగిల్చిందని చెప్పవచ్చు. ప్రస్తుతం.. ప్రపంచంలో నడుస్తున్న కంప్యూటర్ కాలానికి ఐటీ రంగం సేవలు ఎంతో ముఖ్యమైనవి. కానీ కొన్ని సంస్థలు చేపట్టిన పద్దతుల వలన 2017లో ఐటీ రంగం తీవ్ర సంక్షోభానికి గురైంది. వాస్తవానికి ఐటీ రంగంలో, ఇతర రంగాలు కంటే వేతనాలు అధికంగా అనిపించినప్పటికీ, ఉద్యోగం చేయటం అనేది ఒత్తిడితో కూడిన పని. తరచూ ప్రాజెక్టు పనులు చేస్తూ, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండేవారు ఎంతో మంది ఉన్నారు. కానీ ఈ తరుణంలో కొన్ని సంస్థలు ఆటోమేషన్, నైపుణ్యం పేరిట చాలా మంది ఉద్యోగులను కొలువు నుంచి తొలగించిన విషయం తెల్సిందే. తొలగించబడ్డ ఉద్యోగులలో అధిక శాతం సీనియర్ నిపుణులు ఉన్నారు. వీరిలో ఇప్పటికి చాలా మంది ఉద్యోగులు సందిగ్ధంలోనే ఉన్నారు. ముఖ్యంగా భాగ్యనగరంలో ఈ తీవ్రత అధికంగా ఉంది. చాలా మంది ఉద్యోగులు కుటుంబాలను పోషించలేక మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారు. మరి కొంత మంది ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని ఇతర రంగాలపై ఆధారపడి పనిచేసుకుంటున్నారు. ఇంకొందరు ఐటీరంగంపై ఆసక్తితో ఈ రంగంలోనే ఉంటూ...ఏదో ఒకటి చేయాలని తపిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలే కాలంలో ఉపాధి కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, ఆవిష్కరణలు, ప్రోత్సాహం వంటి అంశాలను పరిగణిలోకి తీసుకొని ఐటీనిపుణులు స్టార్టప్ వైపు దృష్టి సారిస్తున్నట్లు ఇటీవలే ఓ ప్రముఖ కంపెనీ నుంచి తొలగింపబడ్డ ఐటీ సీనియర్ నిపుణుడు వెల్లడించాడు. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు స్టార్టప్‌ల మీద దృష్టి పెట్టారు. నగరంలో వివిధ ఐటీ కంపెనీలలో తొలగించబడ్డ ఉద్యోగులు, కొత్తగా ఐటీరంగంలోకి వచ్చే వాళ్లు స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేయడంలో ఆసక్తి చూపుతున్నారు. వాస్తవంగా గతంలో ప్రతి ఏడాది 5శాతం ఉన్న తొలగింపులు, 2017 సంవత్సరంలో 10 నుంచి 15శాతానికి పెరిగాయి. అది అధిక వేతనం, సీనియర్లనే తొలగించారు. దాంతో కొంత మంది నిరుత్సహానికి గురైనా, మరి కొంత మంది స్టార్టఫ్, నూతన సాఫ్ట్‌వేర్లను తయారు చేయడానికి ఆసక్తి చూపారు. తొలగించబడ్డ ఉద్యోగుల్లో అనేక మందికి పలు సాఫ్ట్‌వేర్ల మీద అవగాహన ఉండటంతో, స్టార్టప్స్‌లలో సులువుగా రాణించగలం నమ్మకాన్ని ఏర్పరుచుకున్నారు. ప్రస్తుత కాలంలో కొన్ని బడా కంపెనీలు, స్టార్టఫ్ కంపెనీలు తయారుచేసిన సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయటానికి ఆసక్తి చూపుతున్నట్లు సైబర్‌టవర్‌లో ఉన్న ఓ ప్రముఖ కంపెనీ సీనియర్ మేనేజర్ చెబుతున్నాడు. ఇటీవలే కాలంలో కంప్యూటర్ల డేటాను నాశనం చేసే మాల్వేర్‌ల నుంచి రక్షించే సాఫ్ట్‌వేర్‌లను కూడా స్టార్టప్ కంపెనీల నుంచే కొనుగోలు చేయటంతో నగరంలో స్టార్టప్‌కంపెనీలు డిమాండ్ పెరిగింది. పెద్దకంపెనీల నుంచి తొలగించబడ్డ ఉద్యోగులు కొందరు ఒక గ్రూప్‌గా తయారై... స్టార్టప్‌కంపెనీలను మొదలు పెడుతునారు. ఇప్పటివరకు ఐటీశాఖ అనుమతులు, ప్రోత్సాహం కోసం వచ్చిన ధరఖాస్తుల్లో అధిక సంఖ్యలో ఇదే తరహాకి చెందిన వారు ఉన్నారని అధికారులు చెబుతున్నారు. రెండేళ్ల కిందట స్థాపించిన టీహబ్ చాలా తక్కువ వ్యవధిలోనే దేశంలోనే అతి పెద్ద ఇంక్యూబేటర్ సెంటర్‌గా పేరును సొంతం చేసుకుంది. నగరంలో ఈ టీహబ్ స్టార్టప్‌లకు వేదికగా మారింది. ఇప్పటికే చాలా మంది యువ ఇంజనీర్లు ఐటీ కంపెనీలలో కొలువు కంటే స్టార్టప్‌ల మీదనే దృష్టి పెడుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి ఐటీ కంపెనీలలో తొలగింపులు పెరగడంతో నగరంతో పాటు, వివిధ రాష్ట్రాల వారు కూడా స్టార్టప్‌ల పైనే మొగ్గు చూపుతున్నారు. ఈ హబ్‌లో కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు సృష్టించే వారికి, ఆధునిక హంగులు, సాంకేతిక టెక్నాలజీతో కూడిన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. దాంతో కొత్త ఆలోచనలు కల్గిన, నూతన ఇన్వేస్టర్ల నిపుణులు ఇక్కడ గ్రూప్ డిస్కర్షన్స్ చేసి కొత్త కొత్త సాఫ్ట్ వేర్‌లకు పునాది వేస్తున్నారు. ఇక్కడ ప్రభుత్వం తరపున కూడా ప్రోత్సాహం లభించటంతో నైపుణ్యం గల ఐటీ నిపుణులు అధిక సంఖ్యలో టీహబ్‌ను సంప్రదిస్తున్నారు. ఇటీవలే కాలంలో ఓ ప్రముఖ కంపెనీ నుంచి తొలగించబడ్డ ఉద్యోగి, టీహబ్‌లో ప్రవేశించి తక్కువ కాల వ్యవధిలోనే ముంబాయి, తదితర ప్రాంతాల కొన్ని కంపెనీలకు సర్వర్లకు సపోర్ట్ చేసే సాఫ్ట్‌వేర్లను తయారుచేశాడు. అతని ప్రతిభకు దేశ స్థాయిలో గుర్తింపు లభించింది. దాంతో చాలా మంది ఐటీ నిపుణులు స్టార్టప్‌వైపు మొగ్గు చూపుతున్నారని సీనియర్ ఐటీ నిపుణులు చెబుతున్నారు. ఈ టీహబ్‌లో దేశం నుంచే కాకుండా అంతర్జాతీయ ఇన్వెస్టర్లు కూడా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. చాలా మంది విదేశీ ప్రతినిధులు భారతదేశంలో తమ బ్రాండ్‌పేరిట వ్యాపారాలు సాగించాలని తపనతో హబ్‌లో స్టార్టప్‌లు మొదలు పెడుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో విదేశీ స్టార్టప్‌లు టిహబ్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం కూడా నైపుణ్యం గల వారికి టీహబ్ ద్వారా సహకారాన్ని, ప్రోత్సహాన్ని ఇస్తుందని విదేశీ ఇన్వెస్టర్లు వెల్లడించారు. టీహబ్‌లో మనదేశానికి చెందిన స్టార్టప్‌లే కాకుండా యుకే, యుఎస్, కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, నెదర్లాండ్స్, ఇజ్రాయేల్, స్వీడన్, నార్వే, తదితర దేశల స్టార్టప్‌లు కూడా ఉన్నాయి. ఈ హబ్‌లో దాదాపు 500కు పైగా స్టార్టప్‌లు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. చాలా మంది విద్యార్థులు కూడా చదువుకుంటూనే... కొత్త సాఫ్ట్‌వేర్‌లు సృష్టించాలనే ఆలోచనతో టీహబ్‌లోరిజి స్ట్రేషన్స్ చేసుకుంటున్నారు. ఈ రేండేళ్లలో స్టార్టప్‌ల పెట్టుబడిదారుల నుంచి సుమారు రూ. 91.65 కోట్లు నిధులు సమకూరయని హబ్ అధికారులు చెబుతున్నారు.

ప్రజలతో పోలీసులకు సత్సంబంధాలు

డిజిపి మహేందర్ రెడ్డి సూచన

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: పోలీసులు ప్రజలతో అను నిత్యం మంచి సంబంధాలు కలిగి వుండాలని డిజిపి మహేందర్ రెడ్డి అన్నారు. ఈ సంబంధాలే పోలీసులకు శ్రీరామరక్షగా వుంటాయని ఆయన తెలిపారు. యూసుఫ్‌గూడలోని స్పెషల్ పోలీసు బెటాలియన్‌లో మంగళవారం నాడు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను డిజిపి కట్ చేశారు. స్పెషల్ పోలీసు విభాగానికి సంబంధించిన కమాండంట్లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డిజిపి మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు జవాబుదారిగా వుండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖకు అందిస్తున్న సహాయ సహకారాలు అ న్యమని ఆయన తెలిపారు. స్పెషల్ పోలీసుల పనితీరును డిజిపి కొనియాడారు. శాంతి భద్రతల విభాగం పోలీసులకు చేదోడు వాదోడుగా వుంటన్న స్పెషల్ పోలీసు లు మరింత అకుంటిత దీక్షతో పనిచేయాలని ఆయన కోరారు.

పుణే దాడులకు ముగ్గురు నేతలే కీలకం!

ముంబై బంద్‌కు అంబేద్కర్ మనవడి పిలుపు



ముంబయి,జనవరి 2:పూణెలో జరిగిన ఘర్షణల్లో ఒక దళితయువకుని మృతి, మరో నలుగురికి గాయాలు అయిన సంఘటనపై చెలరేగిన ఉద్రిక్తతలకు సంబంధించి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ ముంబాయి బంద్‌కు పిలుపునిచ్చారు. అల్లర్లను కట్టడిచేసేందుకు ముంబై నగర పోలీసులు సుమారు 100మందికిపైగా ఆందోళన కారులను అదుపులోనికి తీసుకున్న సంఘటనపట్ల ఆయనతీవ్రనిరసన వ్యక్తంచేసారు. ఆర్థికరాజధానికిసైతం పూణె నిరసనలు ఎగబాకాయి. ప్రకాష్ అంబేద్కర్ మాట్లాడుతూ సుమారు 250కిపైగా దళిత సంఘాలు ఈ బంద్‌కు మద్దతునిస్తున్నట్లు వెల్లడించారు. అంబేద్కర్‌మాట్లాడుతూ పూణె అల్లర్లకు ప్రధానంగా ముగ్గురు స్థానిక నాయకులే కారణమని అన్నారు. గతంలో కూడా వీరే ఉద్రిక్తతలను రెచ్చగొట్టారన్నారు. శంభాజీ భిడే, మిలింద్ ఏక్‌గోటే, ఘుగేష్ ఈ ముగ్గురే కీలకమని అన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఈ ఉద్రిక్తతలపై న్యాయవిచారణకు ఆదేశించడాన్ని ఆయన స్వాగతించారు. అయితే విచారణచేసే న్యాయమూర్తి దళితుడై ఉండకూడదని, అయితే విచారణ న్యాయమూర్తి అవసరమైనే శిక్షించే అధికారాలు కలిగి ఉండాలని ఆయన కోరారు. భారిపా బహుజన్ మహాసంఘ్ పార్టీ నాయకుడైన అంబేద్కర్ ఈ సంఘటనలపై పూర్తి విచారణచేయాలని కోరారు.రిపబ్లికన్‌పార్టీనుంచి వేరుపడి బిబిఎం ప్రత్యేక పార్టీగా 1999లో అవతరించింది. సోమవారం నాటి ఘర్షణలఫలితంగా ముంబై పరిసరాల్లో 40 వాహనాలు ద్వంసం అయ్యాయి. ఎన్‌సిపి కూడా మహారాష్ట్ర పాలనా యంత్రాంగం వీటిని కట్టడిచేయడంలో ఘోరంగా విఫలం అయిందని ఆరోపించారు. పాలనాయంత్రాంగం ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేదని 200 ఏళ్లనాటి విజయవేడుకలను శాంతియుతంగా ఎందుకు జరపనీయలేదని, కేవలం అధికారుల లోపం వల్లనే విషప్రచారం జరిగి ఘర్షణలకు దారితీసిందని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ పేర్కొన్నారు.

'రిజిస్ట్రేషన్ల' బాధ్యతలు తహశీల్దార్లకే!



- సబ్ రిజి(స్ట్రార్ల అధికారాలకు కత్తెర
- ఆస్తుల క్రయ విక్రయదారులకు మరింత చేరువ
- సాంకేతిక సమస్యలు అధిగమించడమే సమస్య
- యధావిధిగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు

హైదరాబాద్,జనవరి 2 ప్రభాతవార్త: నగరంలో ఇటీవల జరిగిన భూకుంభకోణాలు దృష్టిలో ఉంచుకుని స్టాంప్‌లు,రిజిస్ట్రేషన్ శాఖ అదికారాలకు కత్తెర వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది.సంక్రాంతి పండగలో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తుంది.మియాపూర్ భూదందా రిజిస్ట్రేషన్ అధికారుల పాత్ర ఉండటంతో ఇకా నుంచి అలాంటి అక్రమాలకు పాల్పకుండా ఉండేందుకు వారికి ముక్కుతాడు వేసి రెవెన్యూశాఖకు అప్పగించేందుకు ప్రయత్నాలు సాగిస్తుంది.ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ఈశాఖ నుంచే మరింత ఆదాయం వస్తుంది, ఒకసారి రద్దుచేస్తే ఆదాయానికి గండిపడుతుందని దశలవారీగా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు అదికారులు వెల్లడిస్తున్నారు.గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్ జిల్లాలో 12 , రంగారెడ్డి , మేడ్చల్ జిల్లాల శివారు ప్రాంతాల్లో 16 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, వాటిని రోజుకూ రూ.3కోట్ల వరకు ఆదాయం వస్తుంది.దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక భారం పడకుండా మెల్లగా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తగ్గించనుంది.రిజిస్ట్రేషన్ కార్యాలయాలు స్థిర ఆస్తుల రిజిస్ట్రేషనతో పాటు వివాహ నమోదు, ఎన్‌కంబర్స్ మెంంటు, గిఫ్ట్‌డీడ్ , బాగస్వామ్య ఒప్పందాల వంటి దాదాపు 30రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నాయి. అయితే వీటిలో ముఖ్యమైనది భూములు, ఇళ్లు , ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ మాత్రమే. అయితే నిబంధనల ప్రకారం ఆస్తిని విక్రయించి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే పేరు మార్పిడికి సంబందిత తహసీల్దార్ కార్యాలయాలకు అనుసంధానం ద్వారా సమాచారం బదిలీ జరగాలి. నిర్ణీత గడువులోగా మ్యూటేషన్ చేసి ఆస్తి మార్పిడి, పట్టామార్పిడి వంటివిపూర్తి చేయాలి. కానీ రిజిస్ట్రేషన్ కార్యాలయాలో జరిగిన లావాదేవీలకు పేరుమార్పిడి చేయడంలో ఆలస్యమవుతోంది. ప్రభుత్వానికి ఆస్తి మార్పిడి,పట్టా మార్పిడికి తగిన రుసుములు చెల్లించినా ఫలితం ఉండటం లేదు. ఈకారణంగా ఆస్తులను విక్రయించిన వ్యక్తులు తిరిగి విక్రయాలు జరపడంతో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. అమాయకులు మోసపోతు న్నారు. ఒకేభూమిని ఇద్దరికి .ముగ్గురికి ము ్యటేషన్ జరపడంతో సర్వే నెంబర్లు వాస్తవ విసీ ్ణర్ణం కంటే రికార్డులో అధికంగా నమోదవుతోంది. ఇటువంటి విషయాలే ప్రభుత్వం జరుపుతున్న భూశుద్దీకరణలో వెలుగు చూడటంత ముఖ్యమంత్రి కెసిఆర్ రిజిస్ట్రేషన్లు రెవెన్యూ రికార్డుల మ్యూటేషన్ల బాధ్యతలను తహసీల్దార్లకే అప్పగించి రెవెన్యూశాఖను ప్రక్షాళన చేయడానికి సిద్ధమైన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

మరింత భారమంటున్న తహసీల్దార్లు:

తాము ఇప్పటికే 60రకాలు సేవలు అందిస్తున్నామని మళ్లీ రిజిస్ట్రేషన్ పనులు కూడా ముడిపెడితే మరింత భారంగా మారుతుందని,దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని తహసీల్దార్ల సంఘం నాయకులు పేర్కొంటున్నారు. ప్రసుత్తం రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డాక్యుమెంటు రైటర వ్యవస్థ కొనసాగుతుంది.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ డాక్యుమెంటరీ రైటర్ల వ్యవస్థ నిషేదం ఉన్న అమలవ్వడం లేదు.ఈవ్యవస్థ అనధికారికం గా కొనసాగుతూనే ఉంది.రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనే డాక్యుమెంట్ల స్కానింగ్‌కు,ఇతర పనులకు ఆలస్యం జరుగుతున్న నేపథ ్యంలో ప్రభుత్వం ఆలోచనకు అనుగుణంగా తహసీల్దార్ల కు రిజిస్ట్రే ్షన్ బాద్యతలు ఇస్తే ఏమేరకు తహసీల్దార్ కార్యాలయాల్లో సేవలందుతాయో వేచిచూడాల్సిందే.

అప్పు చెల్లించమన్నందుకు మారణాయుధాలతో దాడి



కేసు వివరాలు వేల్లడిస్తున్న ఆసిఫ్‌నగర్ ఏసిపి అశోక్ చక్రవర్తి, ఇనిస్పేక్టర్ అంజయ్య.

మెహిదీపట్నం,జనవరి 2 ప్రభాతవార్త: ఇచ్చిన అప్పు చల్లించమన్నందుకు ఇంట్లోకి చోరబడి మారణాయుదాలతో రౌడీషీటర్ బృందం దాడిచేసి నగదు,బంగారం లూటి చేసి ఎత్తుకేళ్ళిన ఘటన లంగర్‌హౌస్ స్టేషన్ పరిధిలోని డిఫేన్స్ కాలనీలో చోటుచేసుకుంది.మహ్మాద్ అబ్దుల్ హాకీం పిర్యాదు మేరకు లంగర్‌హౌస్ స్టేషన్ ఇనిస్పెక్టర్ అంజయ్య నేతృత్వంలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు లంగర్‌హౌస్ చేరువు వద్ధ అమ్ముతో మరో నలుగురిని అదుపులోకి తీసుకుని అరేస్ట్ చేశారు.ఆసిఫ్‌నగర్ ఏసీపీ అశోక్ చక్రవర్తి తెలిపిన వివరాలు.. లంగర్‌హౌస్ స్టేషన్ పరిధిలోని డిఫేన్స్ కాలనీలో నివసించే మహ్మాద్ అబ్దుల్ హాకీం వద్ద అదే ప్రాంతానికి చేందిన సయ్యద్ జమీర్ అమ్ము అనే వక్తి రోజువారి వడ్డీకి 2నెలల క్రితం 20 వేల రూపాయలు తీపుకున్నాడని,డబ్బు తిరిగి చేల్లించాలని వారం రోజులుగా వత్తి వత్తిడి చేశాడు.గత నెల 27న అమ్ము ఇంటికి వేళ్ళి డబ్బులు చేల్లించమని అడగడంతో ఇద్దరి మద్య వాగ్వివాదం జరిగింది.హాకీం తనను తిట్టాడనే కోపంతో అమ్ము హాకీంను అంతమొందిచాలని నిర్ణయించుకోగ, అమ్ము తన బందువులతో కలసి మారణాయుదాలతో వస్తున్న విశయం గమనించిన హాకీం బాత్‌రూంలో దాక్కోనగా ఇంట్లోకి చోరబడిన వారు ఇంట్లోని దర్వాజాలు విరగ్గోట్టి,ఇంట్లోని సామాన్లను ద్వంసం చేసి కుటింబీకులను కోట్టి హాకీం బార్య మెడలో గల బంగారు గొలుసుతో పాటు 80 వేల రూపాయలు దోచుకేళ్లారు.ఈ కేసులో లంగర్‌హౌస్ చేరువు వద్ధ సయ్యద్ జమీర్ అమ్ము,సయ్యద్ ఇమ్రాన్,మహ్మాద్ గౌస్,మహ్మాద్ కరీం, జాహేద్ ఖాన్‌లను అదుపులోకి తీసుకుని అరేస్ట్ చేసి వారి వద్ద నుండి తల్వార్,ఇనుపరాడ్లు,హాకీస్టిక్స్ ,కర్రలను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.మరో ఇద్దరు నిందితులు మహ్మాద్ అబ్దుల్ కలీం,షేక్ అల్తాఫ్ పరారీలో ఉన్నారని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన నేరాలు

మొత్తం మీద నేరాల్లో 12.93 పెరుగుదల...మహిళలపై 18.30 శాతం పెరుగుదల
అత్యాచారాలు 24.25 పెరుగుదల...చీటింగ్ కేసుల్లో 20.41 పెరుగుదల
ఎస్ఎస్టిలపై 5.45 శాతం పెరుగుదల...సైబర్ నేరాలు 110 శాతం పెరుగుదల

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: ఉమ్మడి ఎపి నుంచి వేరుపడి మూడున్నరేళ్ల క్రితం ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో గడచిన ఏడాది మొత్తం మీద నేరాల సం ఖ్య పెరగడం పోలీసులను సైతం కలవర పరుస్తోంది. ఓవైపు విజిబుల్ పోలీసింగ్ రాష్ట్ర వ్యాప్తంగా పెరిగినట్లు కనిపిస్తున్నా నేరగాళ్లు మాత్రం కాలర్ ఎగరవేస్తూ ఎప్ప టికప్పుడు కొత్త తరహాలో నేరాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతూనే వున్నారు. 2017 ఏడాదికి సంబంధించి పోలీసు శాఖ విడుదల చేసిన నేరాలకు సంబంధిం చిన గణాంకాల జాబితాలో హత్యలతో కూడిన బందిపోట్లు, హత్యలు, నకిలీ కరెన్సీ చలామణి, సాధారణ చోరీలు మినహా పోలీసు పరిభాషలో వున్న మిగతా 10 అం శాలలో నేరాల పెరుగుదల భారీగానే వుండడం గమనార్హం. మహిళలపై జరిగిన నేరాల్లో హత్యలు, ఆత్మహత్యలకు ప్రేరేపించిన కేసులు మినహా మిగతా ఎనిమిది అం శాలలో భారీ పెరుగుదల వుంది. ఎస్సి, ఎస్టిలకు సంబంధించిన కేసుల్లో హత్యలు, అల్లర్లు, పిఓఎ చట్టం కేసులు మినహా మిగతా అన్ని అంశాలలో కేసుల సంఖ్య భారీగా పెరిగింది. సైబర్ నేరాల్లో కూడా భారీగా పెరుగుదల వుండడం విశేషం. రోడ్డు ప్రమాదాల సంఖ్యలో స్వల్పంగా పెరుగుదల వుండగా మృతుల సంఖ్య కూడా కొద్దిమేర పెరిగింది. నేరాల పెరుగుదలకు అనేక కారణాలున్నట్లు పోలీసు శాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న పోలీసు శాఖ భ విష్యత్తులో వీటిపై దృష్టి సారించి ఫలితాలు సాధించేందుకు కసరత్తులు చేబట్టింది.

రాష్ట్ర వ్యాప్తంగా 2015 నుంచి 2017 వరకు జరిగిన అన్ని రకాల నేరాల వివరాలు

నేరాల వివరాలు	2015	2016	2017 నవంబరు వరకు	నేరాలపెరుగుద తగ్గుదలవివరాలు
హత్యలతో కూడిన	85	80	39	-48.00
బందిపోట్లు బందిపోటు దోపిడీలు	37	62	55	+10.00
దోపిడీలు	361	635	735	+23.74
దొంగతనాలు	5001	4691	4367	+3.41
సాధారణ చోరీల	14121	12006	11121	+1.52
హత్యలు	1061	952	691	-20.76
అల్లర్లు	533	488	483	+387
కిడ్నాపులు, నిర్బంధించడం	754	793	1009	+34.00
అత్యాచారాల	1117	278	1414	+24.25
దాడికి సంబంధించిన కేసులు	14573	15521	15168	+6.04
చీటింగ్	7334	7909	8836	+20.41
క్రిమినల్ బీచ్ఆఫ్ ట్రస్ట్	559	571	543	-8.89
నకిలీ కరెన్సీ కేసులు	42	52	36	-26.53
ఇతర ఐపిసి కేసులు	54869	59132	62931	+14.38
మొత్తం నేరాల సంఖ్య	100447	104190	107428	+12.93

ఎస్సి ఎస్టిలపై జరిగిన కేసుల వివరాలు

హత్యలు	28	39	29	-23.68
అత్యాచారాలు	147	200	202	+6.88
దాడి కేసులు	155	187	184	+57.26
అల్లర్ల కేసులు	04	02	01	-50.00
ఇతర కేసులు	651	840936		+30.91
పిసిఆర్ యాక్ట్ కేసులు	01	00	02	---
పిఓఎ కేసులు	393	352	233	-39.32
మొత్తం కేసుల సంఖ్య	1379	1618	1587	+5.45

రోడ్డు ప్రమాదాల వివరాలు

రోడ్డు ప్రమాదాల సంఖ్య	21252	22411	20378	+1.5
మృతుల సంఖ్య	7110	7219	5963	+9.73
క్షతగాత్రుల సంఖ్య	22948	24217	21697	+1.61
రవాణా కేసులు	56,28,137	71,07, 173	75,64,561	+17.25
ఫీజు వసూళ్ల వివరాలు	రూ 101 కోట్లు	రూ.124 కోట్లు	రూ.163 కోట్లు	+43.60

మహిళలకు సంబంధించిన నేరాల వివరాలు

వరకట్నపు హత్యలు	75	66	53	+6.00
వరకట్న మరణాలు	259	254	232	+4.98
ఆత్మహత్యలకు పురిగొల్పడం	577	560	453	-8.30
వరకట్న వేధింపులు	6765	6839	7020	+15.03
హత్యలు	335	236	156	-26.42
డిపి కేసులు	02	04	07	+75.00
అత్యాచారాలు	1117	1278	1414	+24.25
కిడ్నాపులు, నిర్భంధించడం	507	587	682	+23.10
మహిళలను వేధించడం	3492	3651	4268	+30.40
బహు భార్యత్వ కేసులు	317	270	243	+4.74
మొత్తం నేరాల సంఖ్య	13446	13745	14528	+18.30

సైబర్ నేరాల వివరాలు

సైబర్ నేరాలు 2016లో 513గా నమోదు కాగా 2017లో 1136కు పెరిగింది. ఇదే సమయంలో స్నాచింగ్ కేసులు 2016లో 958 జరగగా 2017లో 705కు త గ్గాయి. బ్యాంకుల్లో దోపిడీల ఘటనలు 2016లో 18 జరగగా 2017లో పదికి తగ్గాయి. ఎటిఎం చోరీలు 2016లో 101 జరగగా 2017లో 69కి తగ్గాయి. వైట్ కా లర్ నేరాలు 2016లో 7987గా వుండగా 2017లో 9418కి పెరిగింది. చీటింగ్ కేసులు 2016లో 7338గా వుండగా 2017లో 8836కు పెరిగింది. నక్సలైట్ల కా ర్యకలాపాలు 90 శాతం తగ్గినట్లు పోలీసు గణాంకాలు తేల్చాయి.

పార్టీల విరాళాలకు ఇకపై ఎన్నికల బాండ్లు!

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ

న్యూఢిల్లీ, జనవరి 2: రాజకీయపార్టీలకు విరాళాలిచ్చే కార్పొరేట్లు, దాతల విరాళాలను కేంద్రంక్రమబద్ధీకరిస్తోంది. ఎన్నికల్లో నిధుల సమీకరణను కట్టడిచేసే లక్ష్యంతో మంగళవారంకేంద్ర ఆర్థికశాఖ కొత్తగా ఎన్నికల బాండ్ల విడుదలకు సంబంధించిన విధివిధానాలను వెల్లడించింది. భారతీయ స్టేట్‌బ్యాంకు నుంచి ఈ బాండ్లను దాతలు కొనుగోలుచేసి వాటిని రాజకీయ పార్టీలకు అందించవచ్చని, పార్టీలు వాటిని సంబంధిత బ్యాంకు ఖాతాల్లో నగదుకు మార్చుకునే సౌకర్యం ప్రకటించారు. నగదురూపంలో రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాలనుచట్టబద్ధంచేసేందుకుగాను కేంద్రప్రభుత్వం ఎన్నికల బాండ్లను ప్రవేశపెట్టింది. భారతీయస్టేట్‌బ్యాంకు ఎంపికచేసిన శాఖల్లో పదిరోజులపాటు ప్రతి ఏటా జనవరి, ఏప్రిల్,జులై, అక్టోబరు నెలల్లో అందుబాటులో ఉంటాయి. ఈ బాండ్లు 15రోజుల కాలపరిమితితో మాత్రమే ఉంటాయి. వీటిపై దాతలపేర్లు, కొనుగోలుచేసేవారి పేర్లు కూడా ఉండవు. అయితే బ్యాంకుశాఖలవద్ద కొనుగోలుదారుడు కెవైసి నిబంధనలను భర్తీచేయాల్సి ఉంటుందని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ వెల్లడించారు. లోక్‌సభలో వీటి వివరాలను వెల్లడించారు. 2017-18 ఆర్థికసంవత్సర బడ్జెట్‌లోనే జైట్లీ ఎన్నికల బాండ్లను ప్రకటించారు.

బర్ధన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలి

సిపిఐ కేడర్‌కు సురవరం పిలుపు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: విప్లవ యోధుడు, సీపీఐ అ గ్రనేత కామ్రేడ్ ఏబీ.బర్ధన్ ఆశయాల సాధనకు ప్రతినభూనాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముఖ్దూంభవన్‌లో బర్ధన్ ద్వితీ య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా బర్ధన్ చిత్రపటానికి సురవరం పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం సురవరం మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని, కార్మికోద్యమాన్ని విస్తరిం పజేయడంలో బర్ధన్ నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. విద్యార్థి దశలోనే మార్క్సిజం సిద్ధాంవతానికి ఆకర్షితులై ఎఐఎస్ఎఫ్‌లో చేరి జాతీయ నాయకుడిగా దేశమంతా పర్యటించి బలమైన విద్యార్థి, ఉద్యమాన్ని నిర్మించార ని తెలిపారు. తర్వాత కార్మిక సంఘాలను నిర్మాణం చేసి వారి హక్కుల సాధన కోసం అనేక పోరాటాలకు నేతృత్వం వహించారని తెలిపారు. కార్మికులకు ఎన్నో హక్కులను సాధించిన ఘనత ఆయకున్నదన్నారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుధీర్ఘకాలం పాటు బాధ్యతలు నిర్వహించి, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. బర్ధన్ భౌతికంగా తనముందు లేకున్నా ఆయన ఆశయాలు మన ముందున్నాయని... వాటి సా ధన కోసం నిరంతరం ఉద్యమాలు చేయడమే వారికి నిజమైన నివాళిలర్పి ంచినట్లన్నారు. నేడు దేశంలో మతోన్మాదం పేట్రేగి పోతుందని, దేశ సమైక్యతకు, సమగ్రతకు తీరని భంగం వాటిల్లుతుందని ఈ పరిస్థితులలో వామపక్ష, ప్రజాస్వామ్య లౌకిక శక్తులు సమైక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు మల్లేపల్లి ఆదిరెడ్డి, నేతలు రత్నాకర్‌రావు, సుధాకర్, వెంకట్రాములు, నరసింహా పాల్గొన్నారు.

రేయాన్స్ కంపెనీకి ప్రభుత్వం అల్టిమేటం

10న జరిగే సమావేశానికి సిఇఒ రావాలి
కార్మికులను నిర్లక్ష్యం చేస్తే యాజమాన్యంపై చర్యలు తప్పవు
మంత్రులు కడియం, నాయిని, చందూలాల్‌ను కలిసిన యూనియన్ల ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: రేయాన్స్ ఫ్యాక్టరీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అల్టిమెట్టం జారీ చేసింది. సంక్రాంతి పండుగ సందర్భంగా పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ఒక నెల జీతాన్ని చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ నెల 9వ తేదీ లోపు కార్మికులకు జీ తాలను చెల్లించాలని డెడ్‌లైన్‌ను విధించింది. ఆ తర్వాత 10వ తేదీన సచివాలయంలో జరిగే సచివాలయానికి పరిశ్రమ సీఈవో హాజరుకావాలని ఆదేశించింది. ఫ్యాక్టరీ మూతపడి రెండేళ్ల గడుస్తున్నా కార్మికుల సమస్యలను తిర్చ డం లేదని రేయాన్స్ ఫ్యాక్టరీ యూనియన్ల జేపీసీ నేతలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, చందులాల్‌ను ఆశ్రయించారు. దీంతో ఆయా మంత్రులు మంగళవారం సచివాలయంలో రేయాన్స్ కంపెనీకి చెందిన యూనియన్ల నాయకులతో పాటు కంపెనీ ప్రతినిధులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీ (బిల్ట్ - బల్లాపూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్) కార్మికుల ప ట్ల కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్య దోరణిపై ఉప ముఖ్యమంత్రి కడియం, హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, పర్యాటకశాఖ మంత్రి చందులాల్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ మూతపడడం వల్ల కార్మికులకు ప ని లేకపోవడంతో దాదాపు 750 మంది రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కార్మికులకు 9వ తేదీలోపు సంక్రాంతి పండుగ కోసం కనీసం ఒక నెల జీతం చెల్లించాలని మంత్రులు ఆదేశించారు. ఫ్యాక్టరీ మూతపడి రెండుళ్ల గడుస్తున్నా కార్మికులను సమస్యలను తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్య దోరణిని యూనియన్ల ప్రతినిధులు మంత్రులకు వివరించారు. 32 నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఇవ్వమని అడిగితే ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప జీతాలు చెల్లించడం లేదని ఆవేదనను వెలిబుచ్చారు. జీతాలు లేక కా ర్మికులు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని తమ గోడును వినిపించుకున్నారు. దీనికి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరితో పాటు మంత్రులు నాయిని, చందులాల్‌లు తీవ్రస్థాయిలో ఆగ్రహించారు. ఈ నెల 9వ తేదీలోపు కార్మికులకు ఒక నెల జీతం ఇచ్చి మిగిలిన జీతాన్ని ఎప్పటి వరకు ఇస్తారో స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. ఇందుకోసమే కంపెనీ సీఈఓ ఈ నెల 10వ తేదీన జరిగే సమావేశానికి రావాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ రెండింటి లో ఏ ఒక్క దాంట్లో ఫైలయినా చర్యలు తీవ్రంగా ఉంటాయని మంత్రులు హెచ్చరించారు. రేయాన్స్ ఫ్యాక్టరీ మూతపడకూడదని, కార్మికులు ఇబ్బందులకు గురికావద్దని మూడేళ్ల కిందట ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వద్ద జరి గిన సమావేశంలో క ంపెనీ యాజమాన్యం అడిగిన ప్రతి డిమాండ్‌ను సీఎం అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రులు గుర్తు చేశారు. సీఎం వద్ద జరిగిన సమావేశంలో సీఎం కేసీఆర్ అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించినప్పటికీ చాలా ఆనందంగా ఉందని, త్వరలోనే కంపెనీని ప్రారంభిస్తామని చెప్పిన యాజమాన్యం ఇప్పటి వరకు దానికి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఈ విషయాన్ని తాము సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు చెప్పారు. రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చినా కంపెనీ యాజమాన్యం ఫ్యాక్టరీని ప్రారంభించకపోగా 32 నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం మంచిది కాదన్నారు. కంపెనీ ప్రతినిధులు తమ తీరును మార్చుకోకపోతే చ ట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అన్ని రకాల చర్యలను ఏకకాలంలోనే తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో కార్మికశాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్, జాయింట్ కమిషనర్ భాగ్యనాయక్, డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, మేనేజర్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

భూమి పుట్టినప్పుడే జానపదం పుట్టింది

కౌన్సిల్ ఛైర్మన్ స్వామిగౌడ్



సభలో మాట్లాడుతున్న స్వామిగౌడ్,

రవీంద్రభారతి, జనవరి 2 ప్రభాతవార్త : తెలంగాణ గడ్డమీద జనులు పాడుకునే పాటలే జానపదాలని, భూమిపుట్టినప్పుడే జానపదం పుట్టిందని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ అన్నారు. జానపదులను, జానపదాలను మరిచిపోతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జానపద కళాకారుల చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రవీంద్రభారతిలోని ప్రధాన కళామందిరంలో రాష్ట్రస్థాయి ప్రతినిధుల సదస్సు, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, హైదరాబాద్ వారి ప్రమాదభీమా కార్డుల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కనకమామిడి స్వామిగౌడ్ ముఖ్యఅతిథిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, హైదరాబాద్ ముఖ్యప్రాంతీయ అధికారి ఎస్.ఎల్.వెంకట్రావు, ప్రాంతీయ అధికారి సరళ, ఆనంద్‌వర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జానపద కళాకారులు తమ పాటలతో ఉద్యమాన్ని ఉర్రూతలూగించారని, వారిని అన్నివిధాలా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంలో తన పూర్తి సహాయసహకారాలుంటాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జానపద ఉత్సవాలను నిర్వహించి, అందులో ఆయా జిల్లాల జానపద కళాకారులకు అవకాశం, ప్రాధాన్యతనివ్వాలని, అప్పుడు వారికి ప్రోత్సాహం లభిస్తుందని సూచించారు. డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసం చేస్తూ జానపద కళాకారులందరికీ సొంత ఇల్లు కల్పించాలన్నదే తన ముఖ్యలక్ష్యమని, తప్పక అందరికీ ఇళ్లు వచ్చేలా కృషిచేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెల్లరేషన్ కార్డులున్న జానపద కళాకారులందరికీ ప్రభుత్వ ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని, తెల్లరేషన్ కార్డులు లేని ఆయా జిల్లాలవారు రాష్ట్ర జానపద సంఘాన్ని సంప్రదిస్తే వారికి కూడా రేషన్‌కార్డులు వచ్చేవిధంగా కృషిచేస్తామన్నారు. అలాగే జానపద కళాకారులకు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రెండున్నర లక్షల వరకు ప్రమాదభీమ సౌకర్యం కలిగించడం జరిగిందన్నారు. కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరించే దిశగా తనవంతు ప్రయత్నం చేస్తానని రమణాచారి అన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్‌గౌడ్ మరణించిన జానపద కళాకారుల కుటుంబాలకు రాష్ట్రం, జిల్లా సంఘం ద్వారా ఆర్థిక సహాయం అందించిన వివరాలను తెలిపారు. కళాకారులందరికీ ఇళ్లస్థలాలిచ్చి పక్కా ఇళ్లనిర్మించి ఇవ్వాలని లేదా నిర్మాణానికి 5లక్షలు మంజూరు చేయాలన్నారు. కళాకారులకు తెల్లరేషన్ కార్డులతోపాటు హెల్త్‌కార్డులివ్వాలన్నారు. ఈ సందర్భంగా అతిథుల చేతులమీదుగా జానపద కళాకారులకు ప్రమాదభీమా కార్డులను అందజేశారు.

ఏ సర్వే చూసినా కాంగ్రెస్‌కే అధికారం

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా పార్టీకి 70కి పైగా స్థానాలు
టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


గాంధీ భవన్‌లో సమావేశమైన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ర ంలో అన్ని వర్గాలు కా ంగ్రెస్ వైపే ఉన్నారని, ఏ సర్వే చూసినా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టమవుతోందని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో 70కిపైగా స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, ఎన్నికల నాటికి మరిన్ని స్థానాలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఉత్తమ్ అధ్యక్షతన టిపిసిసి కార్యవర్గ సమావేశం జరిగింది. అదే విధంగా ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ కుంతియా నేతృత్వంలో టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క, సిఎల్‌పినేత జానారెడ్డి, మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ, మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మాజీ కేంద్ర మంత్రులు సర్వే సత్యనారాయణ, బలరాంనాయక్, మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డిలు సమావేశం అయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశ వివరాలను మీడియాకు వెల్లడించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమైందని, రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. కెసిఆర్ సొంత సర్వేలో కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉందని అన్నారు. పార్టీలో ప్రతి రోజు పెద్దఎత్తున వివిధ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు చేరుతున్నారని తెలిపారు. సంక్రాంతి ముందు మంచి రోజులు లేవని సంక్రాంతి తరువాత ఇతర పార్టీ లనుంచి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ పెద్దనాయకులు, పలువురు సిట్టింగ్‌లు కూడా తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు.ఎఐసిసి అధ్యక్షులు రాహుల్‌గాంధీ ఈనెల నాలుగోవారంలో తెలంగాణలో పర్యటించే అవకాశం ఉందని తెలిపారు. వరంగల్‌లో దళిత, గిరిజన, బిసి ఆత్మగౌరవసభ పేరుతో భారీ సభ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. కెసిఆర్ పాలనలో దళిత, గిరిజన, బిసిలకు తీవ్ర అన్యాయం, అవమానాలు జరుగుతున్నాయన్నారు. ఎవరి ఆత్మగౌరవ పోరాటంతో తెలంగాణ వచ్చిందో వారికే అన్యాయం జరగడం సగటు తెలంగాణ వాదిగా తీవ్రంగా కలిచివేస్తోందన్నారు. రాహుల్‌గాంధీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎఐసిసి నుంచి డిసిసి వరకు పార్టీ పునర్‌నిర్మాణం జరుగుతుందని, మళ్లీ కొత్త నియామకాలు చేయాల్సి ఉంటుందన్నారు. భారీ ప్రక్షాళ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో చేపట్టిన విద్యుత్ ప్రాజెక్టుల వల్లే దేశంలోని 26రాష్ట్రాల్లో మిగులు విద్యుత్ సాధ్యమైందన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్క యూనిట్ కూడా కొత్తగా ఉత ్పత్తి చేయలేదన్నారు. అలాంటప్పుడు కెసిఆర్ ఎలా 24గంటల విద్యుత్‌ను ఇవ్వగలుగుతున్నారని ప్రశ్నించారు. జైపూర్, భూపాలపల్లి, జూరాల, పులిచింతల విద్యుత్ ప్రాజెక్టులు ఎవరి హయాంలో నిర్మాణం జరిగిందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. సినీనటుడు పవన్ కల్యాణ్‌కు విద్యుత్ ప్రాజెక్టులపై అవగాహన లేదని, ఏది తెలుసుకోకుండా ముఖ్యమంత్రి బాగా పని చేస్తున్నారని అంటున్నారని విమర్శించారు.

టిఆర్ఎస్, ఎంఐఎం నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు

హాజరైన కుంతియా, ఉత్తమ్, జైపాల్‌రెడ్డి, షబ్బీర్‌అలీ

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో కెసిఆర్ అబద్దా లు, మోసాలతో పాలన చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టిఆర్ఎస్ ఎత్తుగడలను తిప్పికొట్టి అసలు స్వరూపాన్ని ప్రజలకు చెప్పాలని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మహబూబ్‌నగర్ నియోజకవర్గం మన్వాడ మండలం జెడ్‌పిటిసి నారాయణమ్మ, ఆమె కుమారుడు సురేందర్‌రెడ్డితో పాటు వందలాది మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ప్రకాశంహాల్‌లో ఎంఐఎం మాజీ కార్పొరేటర్ బిలాల్‌తో పాటు వందలాది మంది ఎంఐఎం కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఎన్నికల మందు అనేక హామీలు ఇచ్చి ఏఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. నేడు ప్రజలు, అని ్న వర్గాలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని యువకులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు, విప్లవ సంఘాలు, రైతు సంఘాలు ఇలా ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు.
ఎఐసిసి ఇంచార్జ్ ఆర్‌సి కుంటియా మాట్లాడుతూ తెలంగాణలో కా ంగ్రెస్ బలంగా మారుతోందని అన్ని పార్టీలలో ఉన్న యువకులు, రైతులు, విద్యార్థులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ మాటలు, మూటల ముఖ్యమంత్రిగా మారారని విమర్శించారు. తెలంగాణలో టిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యాలు పెరిగిపోయాయని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చిన్నారెడ్డి, సంపత్‌కుమార్, మహబూబ్‌నగర్ డిసిసి అధ్యక్షులు ఒబేదుల్లా కోత్వాల్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

డ్రగ్ మాఫియాను కాపాడేందుకే కెసిఆర్‌ను పవన్ కలిశారు

విహెచ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుతో భేటీ అయిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత వి.హనుమంతరావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ కల్యాణ్ తెలంగాణ దేశానికే అదర్శమని అన్నారని, ఏ విషయంలో ఆదర్శమో ఆయనే చెప్పాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని, పవన్ కల్యాణ్‌కు దమ్ముంటే ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు తనతో వస్తే రైతుల వద్దకు తీసుకెళ్తానని చెప్పారు. ఇసుక మాఫియాను అడ్డుకుంటే నేరేళ్ళలో ఎస్సీ,బిసి యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి గొడ్డును బాదినట్లు బాదారన్నారు. గిట్టుబాటు ధర అడిగిన పాపానికి ఖమ్మం జిల్లాలో గిరిజన రైతులకు సంకెళ్లు వేశారని విమర్శించారు. కెసిఆర్ ఇచ్చిన దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఫీజు రియెంబర్స్‌మెంట్ హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. కెసిఆర్ పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల్లో అవినీతితో కెసిఆర్ పాలన సాగుతోందని ఆరోపించారు. గొల్లకురుమ సంఘాల భవనాల శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్, కురుమ సామాజికవర్గానికి చెందిన మాజీ కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపి దత్తాత్రేయను ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. దత్తాత్రేయకు మంత్రి పదవి పోగానే పక్కనపెట్టారని ఇలా కెసిఆర్ ఎవరినైనా వాడుకొని వదిలేస్తారని విమర్శించారు.
రాష్ట్రపతి కార్యక్రమంలో కెసిఆర్, పవన్ కల్యాణ్ కలిసినప్పుడే తనకు డౌట్ వచ్చిందన్నారు. డ్రగ్స్ మాఫియాను కాపాడేందుకే కెసిఆర్‌ను పవన్ కలిశారని ఆరోపించారు.


ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందిస్తున్న సిఎం కెసిఆర్

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు కెసిఆర్ అభినందనలు

హైదరాబాద్,జనవరి2: జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విభాగంలో కేంద్రం అందించిన అత్యున్నత అవార్డులు అందుకున్న తెలంగాణ వాలంటీర్లను టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు మంగళవారం అభినందించారు. 2016- 17 సంవత్సరానికి కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అందించిన ఎన్ఎస్ఎస్ అవార్డుల్లో తెలంగాణ రాష్ట్రం నాలుగు దక్కించుకుంది.ఉత ్తమ యూనిట్ అవార్డు మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్‌కు, ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డు అనురాగ్ గ్రూప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.మల్లేశ్, ఉత్తమ వాలంటీర్లుగా ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి చెందిన తగరపు నవీన్, జెఎన్‌టియు(హెచ్)కు చెందిన పటుకూరి లలిత్ ఆదిత్య గత నెలలో అందుకున్నారు. వీరిని సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎంఎస్ఎన్‌రెడ్డి, ప్రభుత ్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.
పిఆర్‌టియు డైరీని ఆవిష్కరించిన కెసిఆర్
ప్రగతి భవన్‌లో పిఆర్‌టియు డైరీని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆవిష్కరించారు. మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీలు పూల రవీందర్, జనార్ ్దన్‌రెడ్డి, పిఆర్టీయు అధ్యక్షుడు నరోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీని ఎప్పటికప్పుడు సమీక్షించాలి

వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : రాష్ట్రంలో రైతులకు ఎరువుల పంపిణి విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి అన్నారు. జనవరి 1 వరకు పిఓఎస్ యంత్రాల ద్వారా భారీ సంఖ్యలో ఎరువులను పంపిణి చేసినట్లు చెప్పారు. ఈమేరకు ఆయన మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ్రంలోని అన్ని జిల్లాలలో కేవలం పిఓఎస్ యంత్రాల ద్వారా మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. రైతులకు ఆధార్ ఆధారిత కొనుగోలు చేసేలా అవగాహన కలిగించాలనీ, దీని ద్వారా ఎరువుల విక్రయాలను పారదర్శకంగా నిర్వహించాలంటూ ఆదేశించారు. ఎరువుల విక్రయాలకు ఆధార్ కార్డు తప్పనిసరి అనే భావనను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కలిగించాలన్నారు.

నెట్స్‌లో చెమటోడ్చుతున్న టీమిండియా



కేప్‌టౌన్: సఫారీ గడ్డపై టెస్టు సిరీస్‌ను గెలిచి చరిత్ర సృష్టించాలని టీమిండియా ఉవ్విళూరుతోంది. మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆతిథ్య దక్షిణాఫ్రికాతో కేప్ టౌన్ వేదికగా తొలి టెస్టు మ్యాచ్ జరగనుంది. తొలి టెస్టు కోసం టీమిండియా తీవ్రంగా నెట్స్‌లో శ్రమిస్తోంది. తొలి టెస్టు ఆరంభంకానున్న నేపథ్యంలో ఇండోర్ నెట్స్‌లో టీమిండియా ప్రాక్టీస్ చేస్తుండగా తీసిన వీడియోని బిసిసిఐ తన అధికారిక ట్విట్టర్‌లో అభిమానులతో పంచుకుంది. ఇప్పటివరకు సఫారీ గడ్డపై ఒక్క టెస్టు సిరీస్‌ని గెలవని సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టెస్టు సిరీస్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కెప్టెన్‌గా గతేడాది ఒక్క టెస్టు సిరీస్‌ను కూడా చేజార్చుకోని విరాట్ కోహ్లీ, అదే జోరుని ఈ ఏడాది కూడా కొనసాగించాలని ఉవ్విళ్లూరుతున్నాడు. గత రెండురోజులుగా కేప్ టౌన్‌లో వర్షం పడుతుండటంతో ఇండోర్‌లో ఏర్పాటు చేసిన నెట్స్‌లో భారత్ ప్రాక్టీస్ చేస్తున్న తీరును రోహిత్ శర్మ అభిమానులకు వివరించారు.

బౌలింగ్ కోచ్‌గా ఆశిష్ నెహ్రా కొత్త బాధ్యతలు



న్యూఢిల్లీ: కొద్ది నెలల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ప్రస్తుతానికి కామెంటేటర్‌గా వ్యవహారిస్తున్నాడు. అంతేకాదు, త్వరలో బౌలింగ్ కోచ్ అవతారమెత్తనున్నాడు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అగ్రిమెంట్లు అన్ని పూర్తయ్యాయి. ఇక బాధ్యతలు స్వీకరించడమే మిగిలి ఉంది. ఇంతకీ నెహ్రా బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించనున్న జట్టు ఇదే. ఐపిఎల్‌లో డానియేల్ వెట్టోరి ప్రధాన కోచ్‌గా వ్యవహారిస్తోన్న జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు చెందిన ఈ జట్టు చేస్తున్న సన్నాహాల్లో భాగంగా ఈ ఏడాది సీజన్ కోసం ఆశిష్ నెహ్రాను బౌలింగ్ కోచ్‌గా ఎన్నుకుంది. దాంతో పాటు మెంటార్‌గాను అతడు బాధ్యతలు నిర్వహించనున్నాడు. ఆశిష్ నెహ్రాతో పాటుగా దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు గ్యారీ కిర్‌స్టన్ ఆర్‌సిబి బ్యాటింగ్ మెంటార్, కోచ్ బాధ్యతలు అప్పగించారు. ఆర్‌సిబికి డానియల్ వెటోరీ ప్రధాన కోచ్‌గానే కొనసాగనున్నాడు. జనవరి 27, 28న ఈ ఏడాది ఐపిఎల్ ఆటగాళ్ల వేలం బెంగుళూరులో జరగనుంది. ఈ వేలం కోసం అభిమానులు పెద్ద సంఖ్యలో ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు ఐపిఎల్‌లో నెహ్రా చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ డేర్ డెవిల్స్, ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరుపున ఆడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గ్యారీ బిగ్‌బాస్ లీగ్‌లో హోబర్ట్ హరికేన్స్ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. గత మూడు ఐపిఎల్ సీజన్లలో గ్యారీ ఢిల్లీ డేర్ డెవిల్స్‌కు కోచ్‌గా ఉన్న సంగతి తెలిసిందే.

ఇరవై తొమ్మిదేళ్ల తర్వాత కోర్టులో అడుగుపెట్టిన క్యాష్



న్యూఢిల్లీ: ఇరవై తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ వింబుల్డన్ చాంపియన్ పాట్ కాస్ కోర్టులో అడుగుపెట్టి కాలాన్ని వెనకి z తిప్పాడు. పెర్త్‌లో జపాన్ వర్సెస్ అమెరికా పోటీలో ఆశ్చర్యకరంగా హోప్‌మ్యాన్ కప్ మిక్సింగ్ టీమ్‌లో మాజీ వింబుల్డన్ ఆటగాడు సిద్ధమయ్యాడు. ప్రస్తుతం జాక్ సాక్ అమెరికాకు చెందిన కొకొ వాండెవెగే అనే మహిళకు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. వీరిద్దరూ కలిసి మిక్స్‌డ్ డబుల్స్ ఎగ్జిబిషన్‌లో భాగంగా ఆస్ట్రేలియన్ మాడిసన్ ఇంగ్లిస్, జపాన్‌కు చెందిన యూచీ సుగితల బృందంతో తలపడనున్నారు. పెర్త్ ఏరెనా స్టేడియంలో ఉద్విగ్నమైన ఈ రోజున జాక్ పాక్ ప్రత్యర్థి సుగితను ఎదుర్కొన్నాడు. ఆ మ్యాచ్ జరుగుతున్న సమయంలో జాక్ తన నడుముకు గాయం అవడంతో మ్యాచ్ నుంచి తప్పుకోవలసి వచ్చింది. 1987లో ఆడిన వింబుల్డన్ చాంపియన్ కప్ అనంతరం 1989 హోప్‌మన్ కప్ వరకు ఏ మ్యాచ్‌లో ఆడలేదు. సుగిత, ఇంగ్లిస్‌ల ద్వయం మొదటి టై బ్రేక్ కాక ముందు 2-1 స్కోరును సాధించారు. మూడో రౌండ్ పూర్తయ్యేసరికి 3-0తో ఆధిక్యంతో ఉన్నారు. ఇదిలా ఉంచితే జాక్ 0-4, 4-3(5-2), 4-0తో మూడో రౌండ్‌లో మ్యాచ్‌ను గెలిచాడు. మొత్తంగా క్యాష్ ఇప్పటికీ తిరుగులేని మనిషిలా నిలిచి కోర్టులో జయకేతనం ఎగురవేశాడు.

కోహ్లీ సేనకు కోచ్‌గా మిథాలీరాజ్




ముంబయి: అదేంటీ మిథాలీ రాజ్ భారత మహిళల క్రికెట్ జట్టు సారథి కదా. ఇప్పుడు కోహ్లీ సేనకు కోచ్ ఏంటని అనుకుంటున్నారా..! బాలీవుడ్ కింగ్ షారూఖ్ ఖాన్ తాజాగా మిథాలీరాజ్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఈనేపథ్యంలో మిథాలీని భారత పురుషుల జట్టు ప్రధాన కోచ్‌గా చూడాలనుకుంటున్నాం అని అన్నాడు. ఇంతకీ ఈ ప్రశ్నకు మిథాలీ ఏమని సమాధానం ఇచ్చిందంటే తాజాగా షారూక్ ఖాన్ - మిథాలీరాజ్ స్టార్ ప్లస్‌లో ఓ కార్యక్రమం కోసం బుల్లితెరను పంచుకున్నారు. ఈనేపథ్యంలో షారూక్ అడిగిన కొన్ని ప్రశ్నలకు మిథాలీ బదులిచ్చారు. మైదానంలో తాము ఆడుతున్నంత సేపు...మన జట్టు ట్రోఫీతో తిరిగి వస్తుందని ప్రతి ఒక్కరు భావిస్తుంటారు. అందుకే క్రీజులో ఉన్నంతసేపు ఆటపైనే దృష్టి అంతా. మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికే చూస్తామని మిథాలీ ఒక ప్రశ్నకు బదులిచ్చింది. అనంతరం షారూక్, మిథాలీని టీమిండియా పురుషుల జట్టు ప్రధాన కోచ్‌గా చూడాలనుకుంటున్నామని అనగా నేను ఎప్పుడూ బెస్ట్ ఇవ్వాలనే కోరుకుంటానని బదులిచ్చింది.

కోర్టులో కుప్పకూలి నిష్క్రమించింది



బ్రిస్బేన్: వెనిజులా క్రీడాకారిణి గార్బైన్ మగురుజా అనూహ్య పరిణామాల నడుమ బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు. తీవ్ర వేడిమికి తట్టుకోలేక మ్యాచ్ మధ్యలోనే ఆమె కోర్టులో కుప్పకూలిపోయారు. మంగళవారం సెర్బియా క్రీడాకారిణి అలెక్జాండ్రా క్రునిక్‌తో రెండో రౌండ్‌లో గార్బైన్ తలపడింది. మ్యాచ్ మధ్యలో వేడికి తట్టుకోలేక ఆమె అస్వస్థతకు గురయ్యారు. అయితే ఆమెకు చికిత్స అందజేయగా, మళ్లీ మ్యాచ్ కొనసాగింది. తర్వాత 2-1తో సెట్స్ గెలుచుకున్న గార్బైన్...మూడో సెట్ హోరాహోరీగా జరుగుతున్న సమయంలో మళ్లీ కుప్పకూలిపోయింది. ఈసారి కోలుకునే అవకాశాలు కనిపించకపోవడంతో ఆమె ఓటమిని అంగీకరించింది. దీంతో క్రునిక్‌ను విజేతగా ప్రకటించారు. క్వార్టర్ ఫైనల్‌లో క్రునిక్ సొరానా కిర్‌స్టియా లేక అనస్తానిజా సెవాస్తోవాలో ఎవరో ఒకరితో తలపడనుంది. ఇక ప్రపంచ ర్యాంక్ 2 క్రీడాకారిణి అయిన ముగురుజా టోర్నీ నుంచి నిష్క్రమించడంతో నంబర్ 1 ర్యాంకు సాధించాలన్న ఆమె కల కిష్టతరంగా మారంది త్వరలో ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ ఉన్న నేపథ్యంలో రిస్క్ చేసే ఉద్దేశం లేకనే వైదొలిగినట్లు ముగురుజా ప్రకటించారు. కాగా, జనవరి 15 నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ ప్రారంభం కానుంది.

పిఎస్‌ఎల్ ముందు ఐపిఎల్ చాలా తక్కువ : అబ్దుల్ రజాక్



లాహోర్: ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించిన ఐపిఎల్ నచ్చలేదంట, ఈ పాక్ క్రికెటర్‌కి. మూడో సంవత్సరం పూర్తి చేసుకుంటున్న పాకిస్తాన్ సూపర్ లీగ్ చాలా బాగుంటుందని, నాణ్యమైన ఆట ఆడేందుకు అవకాశం ఉంటుందని సొంత గొప్పలకు పోతున్నాడు. అబ్దుల్ రజాక్. విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐపిఎల్ ఈ ఏడాది 11వ సీజన్‌ను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాగా పిఎస్‌ఎల్ రెండు సీజన్లు ముగించుకుని ఈ ఏడాది మూడో సీజన్‌కు రంగం సిద్ధం చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో పాక్ మాజీ ఆటగాడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ, పిఎస్‌ఎల్ టోర్నీ ఎంతో నాణ్యమైనది. నా వరకు ఇది ఐపిఎల్ కంటే మెరుగైన టోర్నీ. అంతర్జాతీయ క్రికెటర్లతో కలిసి ఆడాలనుకున్న వారికి పిఎస్‌ఎల్ వేదిక చాలా అనువైనది. పిఎస్‌ఎల్‌లో ఆడాలని నాకు ఉంది. నాఫిట్‌నెస్‌ను బాగా మెరుగుపరుచుకుని వచ్చే ఏడాది పిఎస్‌ఎల్‌లో ఆడేందుకు సిద్ధమవుతా అంటూ రజాక్ ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు. ఈ ఏడాది పిఎస్‌ఎల్-3వ సీజన్ ఫిబ్రవరి 22 నుంచి మార్చి 25 వరకు జరగనుంది. టోర్నీలో మ్యాచ్‌లు అన్ని దుబాయ్‌లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్‌ని ప్రత్యేకంగా మార్చి 25న కరాచీలో భారీ బందోబస్తు మధ్య నిర్వహించనున్నారు. ఇదిలా ఉంటే, ఐపిఎల్ 11వ సీజన్‌కు కూడా షెడ్యూల్ ఖరారైంది. ఏప్రిల్ 4 నుంచి మే 31 వరకు జరగనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాడు. ఐపిఎల్ 10కి సంబంధించిన వేలాన్ని బెంగుళూరులో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్నారు.

గాంధీ,మండేలా ప్రోమో విడుదల



కేప్‌టౌన్: భారత్,దక్షిణాఫ్రికా రెండు బ్రిటీష్ పాలనలో నలిగిన దేశాలే. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి రెండు దేశాల మధ్య చారిత్ర సంబంధాలు ఉన్నాయి. గాంధీ మహాత్ముడు న్యాయ వాదిగా తొలుత ఇక్కడే కేసులు వాదించారు. ఫస్ట్‌క్లాస్ టికెట్ ఉన్నా తెల్లదొరలు అహంకారంతో ఆయన్ను రైలు నుంచి గెంటి వేయడంతో అవమానం ఎదుర్కొన్నాడు.దీంతో బ్రిటిష్ వారిపై పోరాడాలని భారత్‌కు వచ్చి అహింసాయుతంగా పోరాటం సలిపారు. భారత మాతను బానిససంకెళ్ల నుంచి విముక్తి చేశారు. అలాగే దక్షిణాఫ్రికాలో గాంధీజీని ఆదర్శంగా తీసుకుని నెల్సన్ మండేలా అహింసాయుత పోరాటంతో జాతివివక్ష పాలనను అంతం చేశారు. ప్రస్తుతం మూడు టెస్టుల సిరీస్ కోసం కోహ్లీసేన దక్షిణాఫ్రికా చేరుకున్న విషయం తెలిసిందే. జనవరి 5న కేప్‌టౌన్‌ల తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా క్రికెట్ సంఘం ఒక వీడియో ప్రోమోను విడుదల చేసింది. అందులో భారత్-దక్షిణాఫ్రికా మైత్రికి చిహ్నంగా గాంధీమహాత్ముడు, నెల్సన్ మండేలా పోరాటా లను చేర్చింది. రెండు జట్ల మధ్య 1992లో జరిగిన తొలి సిరీస్ జ్ఞాపకాలను ఉంచింది. ఇప్పుడీ ప్రోమో అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంతకుముందు రెండుదేశాల మధ్య జరిగిన సిరీస్‌లను ఫ్రెండ్‌షిప్ సిరీస్‌లు అనేవారు. ఇప్పుడు ఆపేరును ఫ్రీడమ్ సిరీస్‌గా మార్చేశారు. రెండు దేశాల వలసపాల నలో బాధలు అనుభవించాయి. అలాగే క్రికెట్‌ను విపరీతంగా అభిమానిస్తాయి. అందులోనూ నిషేధం తర్వాత సఫారీలతో తొలిసిరీస్ ఆడింది భారతే. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పేరు మార్చేశారు. 1992లో అజారుద్దీన్ సారథిగా టీమిండియా దక్షిణాఫ్రికాలో అడుగుపెట్టింది. సఫారీల జట్టుకు క్లైవ్ రైస్‌సారథి. నాలుగుటెస్టుల సిరీస్ గెలవని టీమిండియా ఈ సారి ఎలాగైనా విజేతగా నిలవాలని పట్టుదలతో ఉంది. కోహ్లీ సారథ్యంలోని బృందం బ్యాటింగ్,బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో పటిష్టంగా ఉన్న సంగతి తెలిసిందే.

ఆనంద్‌కు భారతరత్న ఇవ్వాలి: మాస్టర్ సూర్య శేఖర్

శ్రీమతి ప్రోత్సాహంతో ప్రపంచ ర్యాపిడ్ ఈవెంట్‌లో పాల్గొన్నా: ఆనంద్





ప్రభాతవార్త స్పోర్ట్ ప్రతినిధి: లెజెండరీ విశ్వనాథన్ ఆనంద్‌కు అత్యున్నత పురస్కాం భారతరత్నఅవార్డు ఇవ్వాలని ప్రఖ్యాత గ్రాండ్ మాస్టర్ సూర్య శేఖర గంగూలీ డిమాండ్ చేశాడు. ఇటీవలే రియాద్ వేదికగా జరిగిన వరల్డ్ ర్యాపిడ్ చెస్ చాంపియన్ షిప్‌లో విశ్వనాథన్ ఆనంద్ విజేతగా నిలిచిన సంగతి తెలి సిందే.ఆ తర్వాత ఇదే వేదికగా జరిగిన బ్లిట్జ్ టోర్నీలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ మెగా ఈవెంట్‌లో 48 ఏళ్ల ఆనంద్ నిర్ణీత 21 రౌండ్‌లు పూర్తయ్యాక 14.5 పాయింట్లతో సెర్గీ కర్జాకిన్ (రష్యా)తో కలిసి సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాడు. కాగా, మెరు గైన ట్రైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకులు ప్రకటించగా కర్జా కిన్‌కు రెండో స్థానం, ఆనంద్‌కు మూడో స్థానం లభించాయి. దీంతో ఒక్కొక్కటి మూడు నిమిషాల నిడివిగల 21 గేముల్లో ఓడిపోయాయి. 16 పాయింట్లతో నార్వేకు చెందిన మాగ్నస్ కార్ల్‌సన్ బ్లిట్జ్ టోర్నీ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా 2009 ఆసియా చాంపియన్, ఆరుసార్లు ఇండియన్ చాంపి యన్ అయిన సూర్య శేఖర గంగూలీ తాజాగా కోల్‌కతాలో మీడియాతో మాట్లాడుతూ రాపిడ్ చెస్‌లో 15 గేమ్‌లు, బ్లిట్జ్ టోర్నీలో 21 గేములు ఆడాడు. రాపిడ్ చెస్ రౌండ్లలో ఒక్కో గేమ్‌కు గాను 15 నిమిషాల సమయం ఉంటుంది. అదే బ్లిట్జ్ టోర్నీలో ఒక్కో గేమ్‌కు కేవలం 3 నిమిషాలు మాత్రమే ఉంటుంది. 21 రౌండ్ల వరకు ఆడిన ఆనంద్ ఎంతో నిబద్ధతో అద్భుతమైన ప్రణాళికలను రచించాడని పేర్కొన్నాడు. మూడు నిమిషాల నిడివిగల 21 గేముల్లో ఆనంద్ తొమ్మిదింటిలో విజయం సాధించి, 11 గ్రేమ్‌లను డ్రా చేసుకున్నాడు. ఒక్క గేమ్‌లో మాత్రమే ఓడిపోయాడు. 48 ఏళ్ల వయసులో కూడా ఇంత అద్భుతంగా ఆడాటంటే నమ్మశక్యం కావడం లేదు. కార్ల్‌సన్‌తో గేమ్ ఆడుతున్న సమయంలో నేను డిన్నర్ చేస్తున్నా. నాసెల్ ఫోన్లలో ఆనంద్ గేమ్‌ను చూస్తూనే ఉన్నా. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత మాతో కలిసి ఆనంద్ డిన్నర్ చేశాడు. ఈ సమయంలో ఆనంద్ కాస్తంత ఉద్వేగానికి గురయ్యాడని తెలిపాడు. ఈ గెలుపు ప్రపంచ చెస్‌లోనే ఓ నూతన అధ్యాయమని గంగూలీ చెప్పుకొచ్చాడు. ఆనంద్ సాధించిన ఎన్నో అద్భుత విజయాలను నేను చూశా. అయితే ఈ విజయం మాత్రం 2025లో మహేంద్ర సింగ్ ధోని సెంచరీ లేదా డబుల్ సెంచరీ చేసిన దానితో సమాన మని ప్రశంసల వర్షం కురిపించాడు. వరల్డ్ ర్యాంకింగ్స్‌లో ఆనంద్ ఇప్పటికీ తన స్థానాన్ని పదిలం చేసుకుంటున్నాడు. విశ్వనాథన్ ఆనంద్‌కు భారతరత్న ఎందుకు ఇవ్వకూడదు? ఈ అవార్డు పొందేందుకు అతడు ఇంకా ఎన్ని గేముల్లో విజయం సాధించాలి. ఈ వయసులో కూడా ఆనంద్ ఈ ఘనత సాధించాడంలే అద్భుతం అని కొడియాడాడు.

శ్రీమతి పోత్సాహంతోనే ప్రపంచ ర్యాపిడ్ ఈవెంట్‌లో పాల్గొన్నా: ఆనంద్: న్యూఢిల్లీ: ఇటీవలే ప్రపంచ ర్యాపిడ్ చెస్‌లో ప్రపంచలోనే నెంబర్‌వన్‌గా నిలిచిన విశ్వనాథన్ ఆనంద్ ఆ గొప్పదనమంతా శ్రీమతికే ఆపాదిస్తున్నాడు. ఈవయస్సులో కూడా తాను పాల్గొనడానికి కారణం తన భార్య ఇచ్చిన ప్రోత్సాహమే అంటున్నాడు. తొలినాళ్లలో ఈ పోటీల్లో పాల్గొనడానికి దాటేసిన ఆనంద్ ఈ సారి ఎందుకు పాల్గొన్నాడో అతని మాటల్లో ఇంతకుముందు లండన్‌లో జరిగిన రెండు టోర్నమెంట్‌లు ఘోరంగా ఓడిపోవడంతో నేను హాలిడే టూర్ కోసమని కేరళ వెళ్లేందుకు నిశ్చయించుకున్నాను. లండన్ టోర్నమెంట్ ఘోర వైఫల్యానంతరం అటునుంచి అటే స్పెయిన్‌లో ఉన్న నాఫ్రెండ్‌తో కలిసి టూర్‌కి వెళ్లేందుకు సిద్ధమయ్యాను. సరిగ్గా అదే సందర్భంలో అంతర్జాతీయ సమాఖ్యకు చెందిన ఓ ప్రతినిధి నన్ను ప్రపంచ ర్యాపిడ్ చెస్‌లో పాల్గొనమంటూ ప్రతిపాదన తీసుకొచ్చాడు. ఆ విషయం తెలిసిన నా శ్రీమతి అరుణ నిదానంగా నా మనసు ప్రయత్నం చేసింది. కొన్ని రోజుల తర్వాత నేను ఆడాలని నిర్ణయం మార్చుకోవడం,విజేత అవడం అంతా చాలా బాగా జరిగిందంటూ విశ్వనాథన్ ఆనంద్ మీడియా సమావేశంలో పేర్కొన్నాడు. ఇంకా మాట్లాడుతూ.....గేమ్ టై బ్రేక్ పడిన సమయంలో నా భార్యకు ఫోన్ చేశాను. ఆఖరి రౌండ్ ముగించిన వారిలో నేను ముందున్నానని చెప్పా. ప్రత్యర్థులు గురించి ఆలోచిస్తే టెన్షన్‌గా ఉందన్న భావనను తన ముందుంచాలని అన్నారు. దానికి స్పందించిన ఆమె అసలు కంగారు పడవద్దు. నీ ఏకాగ్రత కోల్పోవద్దంటూ సలహా ఇచ్చిందట. ట్రైబ్రేక్ తర్వాత ఆడిన ఆటలో ఆనంద్ ప్రత్యర్థి ఫెడొసివ్‌ని చిక్కుల్లో పడేసి గెలిచిన సంగతి తెలిసిందే.

కొత్త వత్సరానికి గొప్ప శుభారంభం

పూణె: పూణెలోని మలంగె బాలెవాడీ స్టేడియం వేదికగా జరుగుతున్న టెన్నిస్ మ్యాచ్‌లో రామ్‌కుమార్ రామనాథన్ తన ప్రతిభను చాటాడు. టాటా ఓపెన్ మహారాష్ట్ర లో పురుషుల సింగిల్స్‌లో చెన్నైకు చెందిన రామ్‌కుమార్ ప్రత్యర్థి రొబర్టో క్వాలీస్‌తో ఆడి రెండు రౌం డ్లలో వరుస విజయాలను చేజిక్కించుకున్నాడు. ప్రపంచ స్థాయిలో 148వ ర్యాంకు ఉన్న రొబర్టో కార్నల్ మ్యాచ్‌కు వైల్డ్ కార్డ్‌తో ప్రవేశం దొరికింది. బలమైన ప్రత్యర్థులు ఉంటే మ్యాచ్ మాంచి రసవత్తరంగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. అందుకే అతన్ని వైల్డ్ కార్డో మ్యాచ్‌కి ప్రవేశించడానికి అనుమతినిచ్చారు. వారి అంచనా తప్పలేదు. మొదటి రౌండ్‌లో 7-6, 6-2 స్కోరులను చేసేందుకు పరిస్థితులు అనుకూలించాయి. మొదటి రౌండ్ గట్టి పోటీ ఇచ్చినా టై బ్రేక్ పూర్తయి రెండ రౌండ్‌కి వచ్చే సరికి నాలుగు పాయింట్ల తేడాతో స్కోరుతో రామ్ కుమార్ విజయం సాధించాడు. 2018 సంవత్సరానికి ఓ శుభారంభాన్నిచ్చాడు. అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో ఫ్రెంచ్‌మన్ గిల్స్ ఈ సీజన్‌ను యూఎస్ఏకు చెందిన టెన్నిస్ సాండ్‌గ్రెన్‌తో తలపడి 6-4, 6-1తేడాతో విజయాన్ని సాధించాడు. గిల్స్‌కు 2017 పూర్తిగా అసంతృప్తిని మిగిల్చినా కొత్త సంవత్సరం కొంత ఊరట నిచ్చింది. మొదటి రౌండ్‌లో రికార్డో ఓజెదా లారా ఆరో ప్రత్యర్థి దిగిన జిరి వెసెలీ ఓడించి గేమ్‌కు వ్రైలెట్‌గా నిలిచాడు. వారిద్దరి మధ్య జరిగిన గేమ్ లో 6-3, 7-6పాయింట్లతో విజయాన్ని సాధించాడు.

ఫుట్‌బాల్ యువ ఆటగాడు ఫెర్నాండేజ్ ఆత్మహత్య

గోవా: మైదానంలో నిత్యం పరుగులుపెట్టే వారు ఎంత ఆరోగ్యంగా ఎప్పుడూ గెలవాలనే కసిత పోరాడే ఆటగాళ్లు బోలెడంత తెగువతో పోరాడుతారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆటల్లో ఒకటైన ఫుట్‌బాల్ ఆటగాళ్ల జీతాలు కూడా అదేస్థాయిలో ఉంటాయి. అన్ని ఉన్నా, అదేదో లేదన్నట్లు ఈయువక్రీడాకారుడు ఆత్మహత్యకు ఎందుకు పాల్పడాల్సి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోవాకు సంబంధించిన స్పోర్టింగ్ క్లబ్‌డె గోవా ఆటగాడైన అవెరిస్టో ఫెర్నాండేజ్ (21) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డిసెంబర్ 31 అర్ధరాత్రి ఇంట్లోంచి బయిటకు వెళ్లాడు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పార్టీకి వెళ్లిన ఫెర్నాండేజ్ తెల్లవారుజాము నాలుగుగంటల సమయంలో ఇంటికి తిరిగొచ్చాడు. ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్న వ్యక్తి తెల్లవారి ఎంతసేపైనా తలుపులు తీయలేదు. కిటికీఅద్దాలను తొలగించిన కుటుంబసభ్యులకు అతను శవమై వేలాడుతూ కనిపించాడు. దాంతో పోలీసులను పిలిపించి కేసునమోదు చేశారు. ఈవిషయమై విచారణ చేపట్టినట్లు పనాజీ ప్రాంతానికి చెందిన ఎస్ఐ సంతోష్ దేశాయ్ తెలిపారు. ఇంతకుముందు ఎస్ఈఎస్ఏ ఫుట్‌బాల్ అకాడమీలో చేరిన అవెరిస్టో అండర్ 15జట్టులో ఆడాడు. మూడేళ్ల అనంతరం అదే అకాడమీకి చెందిన అండర్ 20జట్టులో చేరాడు. తను మంచి స్ట్రైకర్ సామర్థ్యం కలవాడని జట్టు సభ్యులు పేర్కొన్నాడు. గోవా తరుపున 2010-2011కుగాను అండర్ 16జట్టు ఆడిన బిసి రాయ్ జాతీయ టోర్నమెంట్‌లో ఆడాడు.గోవా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోమ్స్ క్రీడాకారుడి మృతి చెందిన వార్త విన్న వెంటనే షాక్‌కు గురయ్యాడు. గోవా జట్టుకు అతని మృతి తీరని లోటంటూ విచారం వ్యక్తం చేశారు.



జాతీయ కబడ్డీ మహిళా విభాగంలో పోటీపడుతున్న తెలంగాణ క్రీడాకారిణిలు, సీనియర్ పురుషుల విభాగంలో పోటీ పడుతున్న క్రీడాకారులు

జాతీయ సీనియర్ కబడ్డీలో తెలంగాణ జట్లు ఔట్

ఫతేమైదాన్,జనవరి 2ప్రభాతవార్త: తెలంగాణ కబడ్డీసంఘం ఆధ్వర్యంలో జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న 65వ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ పురుషుల,మహిళల తెలంగాణ జట్లు అవుటయ్యావి. ఈ చాంపియన్‌షిప్‌లో కర్ణాటక హర్యాన జట్టు దూసుకుపోతున్నాయి. మంగళవారం నాడు ఇక్కడ జరిగిన లీగ్ మ్యాచ్‌ల పురుషులు విభాగంలో మహారాష్ట్ర 68-20తో గుజరాత్‌పై, రాజస్తాన్ 45-15తో ఆంధ్రప్రదేశ్‌పై, ఉత్తరాఖండ్ 51-23తో పంజాబ్‌పై,రాజస్తాన్ 45-43తో జార్ఖాండ్‌పై, హిమాల్ ప్రదేశ్ 44-18తో బిఎస్ఎన్ఎల్‌పై, బిహార్ 39-27తో తమిళనాడుపై, ఒరిస్సా 49-39తో అస్సాంపై, గుజరాత్ 44-37తో పాండిచ్చరిపై, పంజాబ్ 60-15తో త్రిపురపై, బిహార్ 45-43తో చెండిఘడ్‌పై, బిఎస్ఎన్ఎల్ 41-34తో మనిపూర్‌పై, ఆంధ్రప్రదేశ్ 44-37తో చతీష్‌ఘడ్‌పై, మహారాష్ట్ర 48-23తో పాండిచ్చెరిపై విజయం సాధించాయి.

మహిళా లీగ్ మ్యాచ్‌లో హర్యాన 65-10తో పాండిచ్చెరిపై, ఉత్తరప్రదేశ్ 27-26తో వెస్ట్ బెంగాల్‌పై,కేరళ 20-19తో చతీష్‌ఘడ్‌పై, హిమచల్ ప్రదేశ్ 39-21తో ఢిల్లీపై, గుజరాత్ 35-11తో ఉత్తరాఖండ్‌పై, మధ్యప్రదేశ్ 54-27తో జార్ఖండ్‌పై, ఒరిస్సా 27-21తో గుజరాత్‌పై గెలుపొందాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.